अनराता वि० రంగువేయని; ప్రేమలో పడని
अनरीति॰ स्त्री० అనుచిత వ్యవహారము
अनरूप॰ वि० అసమానమైన; కురూపియైన
अनर्गल॰ वि० నిరాటంకము; ధారాళము
अनर्थ॰ वि० హానికరమైన; అర్థములేని; నీచమైన; వ్యతిరేకార్థమునిచ్చు
अनर्थक॰ वि० అర్థములేనిది; ప్రయోజనములేని; पुं० అతకనిమాట
अनर्थकारी॰ वि० వ్యతిరేకార్థమిచ్చునట్టి, మిక్కిలిహానికరమైన
अनर्ह॰ वि० అర్హముకానిది; అనుపయుక్తము
अनल॰ पुं० అగ్ని; అగ్నిదేవుడు
अनलख॰ वि० కంటికికనుపించనిది
अनलचूर्ण॰ पुं० తుపాకిమందు, बारूद
अनलहक़॰ पुं० అహంబ్రహ్మాస్మి; నేనే భగవంతుడనే వాడు
अनलेख॰ वि० అగోచరము; अगोचर॰
अनलेखा॰ वि० అసంఖ్యాకము
अनल्प॰ वि० ఎక్కువ; విస్తారము
अनवगत॰ वि० తెలియబడనిది; अज्ञात
अनवट॰ पुं० గానుగ ఎద్దుకళ్ళ గంత; కాలిమెట్టె
अनवद्य॰ वि० నింద్యముకాని; లోపములేని
अनवधान॰ वि० నిర్లక్ష్యముగల; అజాగ్రత్తగల; पुं० నిర్లక్ష్యము; అజాగ్రత్త
अनवधि॰ वि० అంతులేనిది; क्रि० वि० ఎల్లప్పుడు

अनवय॰ पुं० కులము; వంశము; అన్వయము

अनवरत॰ क्रि० वि० ఎల్లప్పుడు; ఎడతెంపులేకుండా

अनवलंब॰ वि० నిరాధారమైన; पुं० స్వేచ్ఛ

अनशन॰ पुं० ఉపవాసము; उपवास

अनश्वर॰ वि० నశించనిది; अविनाशी

अन-सखरी॰ स्त्री० నేతివంటకము; पक्की रसोई

अनसहन॰ वि० ఓర్పులేని; సహించజాలనిది

अनसुना॰ वि० వినపట్టది; నిర్లక్ష్యంచబడినది

अनहद॰ वि० దెబ్బతగలని; నిరాధారమైన; తనంతటతామగా ధ్వనించునది

अनहद-नाद॰ पुं० ఓంకారనాదము

अनहित॰ वि० హానికరమైన, पुं० కీడు విరోధము

अनहितू॰ पुं० అపకారి; वि० కీడుకోరువాడు

अनहोता॰ वि० దరిద్రుడు; అసాధారణము; విచిత్రము; అసంభవము

अनहोना॰ वि० అసంభవము; అలౌకికము

अनहोनी॰ वि० स्त्री० అసంభవము; అలౌకికము; स्त्री० అసాధారణమైన సంగతి

अनाकानी॰ स्त्री० వెనుకముందాడుట; పెడచెవినిబెట్టుట

अनागत॰ वि० రానిది; లేనిది; అద్భుతమైనది; జరుగబోవునది; తెలియనిది क्रि० वि० అకస్మాత్తుగా

अनाचार॰ पुं० చెడ్డనడవడి; దుర్మార్గము

अनाचारी॰ वि० దుర్మార్గుడు; कुचाली

अनाज॰ पुं० ధాన్యము; नाज

अनाड़ी॰ वि० తెలివిలేని; అజ్ఞాని; అయోగ్యుడు; అమాయకుడు

अनाथ॰ वि० అసహాయుడు; దీనుడు; पुं० నిరాధారవ్యక్తి; తల్లితండ్రులు లేనివాడు

अनादर॰ पुं० అగౌరవము

अनादि॰ वि० నిత్యమైనది; ఆదిలేనిది

अनाहत॰ वि० అవమానింపబడిన

अनाना॰ स० क्रि० తెప్పించుట; मँगाना

अनाप-शनाप॰ पुं० అసంబద్ధప్రలాపము; वि० నిరర్థకమైన

अनापा॰ वि० అపరిమితము; కొలవబడనిది

अनाम॰, अनामक॰ } वि० ప్రేరుప్రఖ్యాతులులేని

अनामय॰ वि० ఆరోగ్యముగల; पुं० ఆరోగ్యము

अनामा॰ वि० పేరుప్రఖ్యాతులులేని; पुं० ఉంగరపు వ్రేలు

अनामिका॰ स्त्री० ఉంగరపు వ్రేలు

अनायास॰ क्रि० वि० ప్రయాసలేక ఆయాసము లేకుండా; అకస్మాత్తుగా

अनार॰ पुं० దానిమ్మకాయ లేక చెట్టు
अनारदाना॰ पुं० ఎండబెట్టినపుల్ల దానిమ్మగింజలు
अनारी॰ वि० దానిమ్మరంగుగల; తెలివిలేని; నేర్పులేని; అయోగ్యుడు; అమాయకుడు
अनावश्यक॰ वि० అనవసరమైనది; అప్రయోజనమైనది
अनावृत॰ वि० తెరువబడియున్న; ఆవరింపబడని
अनावृत्त॰ वि० మరలరానిది; మరలచెప్పబడనిది
अनावृष्टि॰ स्त्री० బొత్తిగా వానలేకపోవుట
अनासक्त॰ वि० ఆశలులేని; కోరికలులేని
अनासक्ति॰ स्त्री० కోరికలు లేకుండుట; ఆశ లేకుండుట
अनास्था॰ स्त्री० అశ్రద్ధ; నమ్మకములేమి
अनाह॰ पुं० పొట్టఉబ్బుజబ్బు; वि० దిక్కులేనివాడు
अनाहक॰ क्रि० वि० వ్యర్థముగా नाहक
अनाहत॰ वि० దెబ్బతగలని; पुं० ఓంకారనాదము
अनाहार॰ पुं० ఉపవాసము; లంకణము; वि० నిరాహారము
अनाहूत, वि० ఆహ్వానింపబడని; अनिमंत्रित
अनिंद्य, वि० నిందింపదగని; దోషములేని; ఉత్తమమైన
अनिच्छा, स्त्री० కోరికలేమి; అయిష్టము
अनिच्छित, वि० కోరనిది; ఇష్టముకానిది
अनिच्छुक, वि० కోరిక లేనివాడు
अनित्य॰ वि० అస్థిరమైనది
अनिमंत्रित॰ वि० ఆహ్వానింపబడని
अनिमा. स्त्री० दे० अणिमा
अनिमिष॰, अनिमेष॰ } क्रि० वि० రెప్పవేయకుండా; నిరంతరము; पुं० దేవత; చేప
अनियंत्रित, वि० అడ్డులేని; నిగ్రహములేని
अनियम॰ पुं० నియమములేమి
अनियमित॰ वि० అనిశ్చితము; అనిర్దిష్టము; అక్రమము
अनियाउ॰ पुं० అన్యాయము; అత్యాచారము
अनियारा॰ वि० పదనుగలది; पैना
अनिर्दिष्ट॰ वि० నిర్దేశింపబడనిది
अनिर्वच॰, अनिर्वचनीय॰ } वि० వర్ణింపవీలులేని; చెప్పదగనిది
अनिर्वाच्य, वि० ఎన్నుకొనదగని; వర్ణింపవీలులేని
अनिल॰ पुं० గాలి हवा
अनिवार॰ वि० నివారింపవీలులేనిది; తప్పనిసరియైనది
अनिवारित॰ वि० అడ్డగింపబడని; తప్పని సరియైనది

अनिवार्य॰ वि० తప్పని; సరియైనది; अत्यावश्यक

अनिष्टक॰ पु० కీడు; ఆపద

अनी॰ स्त्री० దెప్పిపొడుపు; కొన; మొన; లజ్జ; సేన; సమూహము

अनीक॰ पु० యుద్ధము; సైన్యము; సమూహము; वि० చెడ్డది

अनीठ॰ वि० చెడ్డది; ఇష్టముకానిది

अनीठि॰ स्त्री० కోపము; చెడుగు; बुराई

अनीत॰ स्त्री० అన్యాయము; దుర్మార్గము

अनीति॰ स्त्री० అవినీతి; అన్యాయము; అత్యాచారము; మోసము; తప్పుపని

अनीह॰ वि० నిర్లక్ష్యముగల; విరక్తి చెందిన

अनु॰ क्रि० वि० ఇప్పుడు అవును; పరి; ఇకముందు. उप० ఒక ఉపసర్గము. ఇది 'తరువాత', 'వలె', 'ప్రతి యొక్క'; 'మాటిమాటికి', 'తో', 'కూడా' మొ॥ అర్థముల నిచ్చును. पु० అణువు

अनुकंपा॰ स्त्री० దయ, दया

अनुकथन॰ पु० సంభాషణ, వర్ణన; చెప్పుట

अनुकारण॰ पु० అనుకరించుట; నకలు

अनुकरणीय॰ वि० అనుకరించదగినది

अनुकर्ता॰ पु० అనుకరించువాడు

अनुकूल॰ पु० ఇష్టము; ఒక అర్థాలంకారము; वि० అనుకూల్యముగలది; क्रि० वि० వైపుగా; అభిముఖముగా

अनुकूलता॰ स्त्री० సంతోషము; ఇష్టము

अनुकूलना॰ अ० क्रि० సంతసించుట; అనుకూలమగుట

अनुकृत॰ वि० అనుసరింపబడిన; నకలు చేయబడిన

अनुकृति॰ स्त्री० నకలు; అనుకరణము; ఒక కావ్యాలంకారము

अनुक्त॰ वि० చెప్పబడనిది अकथित

अनुक्ति॰ स्त्री० అనుచితమైనమాట; మాట్లాడకుండుట

अनुक्रम॰ वि० క్రమబద్ధమైనది; पु० క్రమము; వరుస; విషయసూచిక

अनुक्रमणिका॰
अनुक्रमणी॰ } स्त्री० విషయసూచిక Index

अनुक्षण॰ क्रि० वि० ప్రతిక్షణము; ఎడతెంపులేక

अनुग॰ पु० అనుచరుడు; మిత్రుడు; वि० వెంటవచ్చునట్టి

अनुगत॰ पु० సేవకుడు; वि० అనుకూలము; విధేయుడగు

अनुगति॰ स्त्री० వెంబడించుట; అనుకరణము

अनुगम॰ पु० ఒకతర్క శాస్త్రలక్షణము; Induction

अनुगमन॰ पु० వెంబడించు; సహగమనము; అనుకరణము

अनुगामी॰ पु० మిత్రుడు; సేవకుడు; శిష్యుడు; वि० వెంటవచ్చువాడు

अनुगृहीत॰ वि॰ కృతజ్ఞుడు, एहसानमंद
अनुग्रह॰ पु॰ దయ; వరము; సహాయము; అనిష్టనివారణము
अनुग्राहक॰ वि॰ దయగల, मेहरबान
अनुग्राही॰ वि॰ దయగల; पु॰ సంరక్షకుడు
अनग्राह्य॰ वि॰ కనికరింపదగిన
अनुचर॰ पु॰ మిత్రుడు; సేవకుడు
अनुचित॰ वि॰ తగనిది; చెడ్డది
अनुच्छेद॰ पु॰ పేరా; Paragraph
अनुज॰ पु॰ తమ్ముడు; छोटा भाई
अनुजा॰ स्त्री॰ చెల్లెలు
अनुजात॰ पु॰ తమ్ముడు
अनजाता स्त्री॰ చెల్లెలు
अनुजीवी॰ वि॰ ఆశ్రితుడు; పరాధీనుడు
अनुज्ञप्त॰ वि॰ అనుమతింపబడిన; ఆజ్ఞాపింపబడిన; पु॰ సేవకుడు
अनज्ञप्ति॰ स्त्री॰ ఆజ్ఞాపించుట; అనుమతించుట
अनुज्ञा॰ स्त्री॰ ఆజ్ఞ; అనుమతి
अनुज्ञात॰ वि॰ ఆజ్ఞాపింపపడిన
अनुज्ञापक॰ पु॰ ఆజ్ఞాపించువాడు
अनुज्ञापन॰ पु॰ ఆజ్ఞాపించుట; అనుమతించుట
अनज्ञापित॰ वि॰ అనుమతింపబడిన; ఆజ్ఞాపింపబడిన
अनुतप्त॰ वि॰ దుఃఖితుడు; వేడెక్కినది
अनुताप॰ पु॰ వేడిమి; దుఃఖము; పశ్చాత్తాపము

अनुत्तरित॰ वि॰ జవాబివ్వబడనిది
अनुत्तीर्ण॰ वि॰ పరీక్షలో ఉత్తీర్ణుడుకాని
अनुदत्त॰ वि॰ అంగీకరింపబడిన; క్షమింపబడిన; గ్రాంటు రూపముగాయివ్వబడిన; త్రిప్పియివ్వబడిన
अनुदात्त॰ वि॰ తుచ్ఛము; స్వల్పము; पु॰ వేదమునందలి స్వరవిశేషము
अनुदान॰ पु॰ చందా; ప్రభుత్వమిచ్చు విరాళము, Subsidy
अनुदार॰ वि॰ లోభి; భార్యకు లోబడియుండువాడు
अनुदिन॰, अनुदिवस॰ } क्रि॰ वि॰ ప్రతిదినము
अनुद्यमी॰ वि॰ సోమరి, आलसी
अनुद्योग॰ पु॰ పనిలేమి; సోమరితనము
अनुद्योगी॰ पु॰ సోమరి; పనిపాటలేనివాడు
अनद्वेग॰ वि॰ దిగులులేని, पु॰ బాధలేమి
अनुनय॰ पु॰ ప్రార్థన; వేడుకొనుట; వినయము
अननयी॰ वि॰ విధేయుడు, विनयी
अनुनाद॰ पु॰ ప్రతిధ్వని, गूँज
अनुनादित वि॰ ప్రతిధ్వనించినది
अनुनासिक॰ वि॰ ముక్కుతోపలుకబడునది Nasal
अनुपजीवनीय॰ वि॰ జీవనాధారములేని
अनुपदवी॰ स्त्री॰ మార్గము
अनुपपत्ति॰ स्त्री॰ అసమర్థత; సహేతుకము కానిది; ఇబ్బంది; దారిద్ర్యము; అననుకూలము

अनुपम॰ }
अनुपमेय॰ } वि॰ పాటిలేనిది; ఉపమా
వరహితము

अनुपयुक्त॰ वि॰ నిరుపయోగమైన

अनुपयोगिता॰ स्त्री॰ అయోగ్యత; ప్రయోజనములేమి

अनुपयोगी॰ वि॰ పనికిరానిది; వ్యర్థము

अनुपलक्षित॰ वि॰ తెలియబడనిది; గుర్తింపబడనిది [బడనిది

अनुपलब्ध वि॰ పొందబడనిది; తెలియ

अनुपलब्धि॰ स्त्री॰ ప్రాప్తించకపోవుట; తెలియకుండుట

अनुपस्थित॰ वि॰ హాజరుకానిది; లేనిది

अनुपस्थिति॰ स्त्री॰ గైరుహాజరు; పరోక్షము [Ratio

अनुपात॰ पुं॰ త్రైరాశికము; నిష్పత్తి,

अनुपातक॰ पुं॰ మహాపాపము

अनुपान॰ पुं॰ మందుతోకూడ చేర్చిపుచ్చుకొనెడి వస్తువు

अनुपाय॰ वि॰ ఉపాయము తెలియని

अनुपालन॰ पुं॰ ఆజ్ఞను శిరసావహించుట; సేవచేయుట

अनुपेत॰ वि॰ గురుదీక్ష పొందనివాడు; ఉపనయనము కానివాడు

अनुप्राणन॰ पुं॰ ప్రేరణ; స్ఫూర్తి; ఊపిరివిడుచుట

अनुप्राणित॰ वि॰ జీవించుచున్న; ప్రేరేపింపబడిన; పోషింపబడిన; సమర్థింపబడిన

अनुप्राशन॰ पुं॰ భోజనము

अनुप्रास॰ पुं॰ వర్ణసామ్యము; శబ్దసామ్యము కలిగియుండునట్లుచెప్పినయొక శబ్దాలంకారము

अनुबंध॰ पुं॰ బంధనము; ఒప్పందము; సంబంధము; చుట్టరికము; ఫలితము; ఆరంభము; చుట్టము

अनुबंधन॰ पुं॰ సంబంధము; క్రమము; చుట్టరికము

अनुबंधपत्र॰ पुं॰ ఒప్పందపు పత్రము; ఒడంబడిక

अनुबोधन॰ पुं॰ జ్ఞప్తిచేయుట

अनुभवना स॰ क्रि॰ అనుభవించుట

अनुभाव॰ पुं॰ ప్రభావము; నిశ్చయము; రసపరిణామమందలి ఒకదశ

अनुभूत॰ वि॰ అనుభవింపబడినది

अनुभूति॰ स्त्री॰ అనుభవము; పరిజ్ఞానము

अनुभोग॰ पुं॰ అనుభవము; భోగము

अनुमति॰ स्त्री॰ ఆజ్ఞ; సమ్మతి

अनुमरण॰ पुं॰ సహగమనము; సహమరణ

अनुमान॰ पुं॰ అంచనా; ఊహ

अनुमानतः॰ क्रि॰ वि॰ ఉజ్జాయింపుగా

अनुमानना॰ स॰ क्रि॰ అంచనావేయుట

अनुमानित॰ }
अनुमित॰ } वि॰ అంచనావేయబడినది; ఊహింపబడినది

अनुमिति॰ स्त्री॰ అంచనా; ఊహ

अनुमेय॰ वि॰ ఊహింపదగినది

अनुमोदन॰ पुं॰ సంతోషము; ఆమోదము

अनुमोदित॰ वि॰ ఆమోదింపబడినది

अनुयायी॰ पुं॰ శిష్యుడు; సేవకుడు; वि॰ వెంబడించువాడు

अनुयोग॰ पुं॰ ప్రశ్న; విచారణ; జిజ్ఞాస

अनुरंजक॰ वि॰ సంతోషపెట్టునట్టి; సంతృప్తి కలుగజేయునది

अनुरंजन॰ पुं॰ అనురాగము; ప్రీతి; మనోరంజనము

अनुरंजित॰ वि॰ సంతోషించిన; తృప్తి చెందిన

अनुरक्त॰ वि॰ అనురాగముగల; पुं॰ ప్రీతిగలవాడు

अनुरक्ति॰ स्त्री॰ అనురాగము; భక్తి; ప్రేమ;

अनुरत॰ वि॰ అనురాగముగల; अनुरक्त

अनुरति॰ स्त्री॰ అనురాగము; अनुरक्ति

अनुराग॰ पुं॰ భక్తి; ప్రేమ; శ్రద్ధ; ఎరుపురంగు

अनुरागी॰ वि॰ ప్రేమగల; భక్తిగల

अनुरूप॰ वि॰ అనుగుణము; తగినది

अनुरूपक॰ पुं॰ విగ్రహము; బొమ్మ

अनुरूपता॰ स्त्री॰ పోలిక; అనుకూల్యము; సామ్యము

अनुरूपना॰ अ॰ क्रि॰ అనుగుణముగా నుండుట; स॰ क्रि॰ అనుగుణముగా చేయుట

अनुरोध॰ पुं॰ ప్రార్థన; ఆటంకము; అనుసరణము; వేడుకొనుట; ప్రేరణ

अनुलंबन॰ पुं॰ ఉద్యోగమునుండి తొలగింపబడుట

अनुलंबित॰ वि॰ ఉద్యోగమునుండి తొలగింపబడిన,

अनुलेपक॰ पुं॰ నలుగుపెట్టువాడు; అలుకువాడు; పూయువాడు

अनुलेपन॰ पुं॰ లేపము; అలుకుట; నలుగుపెట్టుట

अनुलोम॰ वि॰ అవరోహణ క్రమము గలది

अनुवर्ती॰ वि॰ అనుసరించి నడుచువాడు

अनुवादक॰ पुं॰ తర్జుమాచేయువాడు

अनुवादित॰ वि॰ తర్జుమాచేయబడినది

अनुवाद्य॰ वि॰ అనువదింపదగినది; అనువదింపబడనున్నది

अनुवृत्ति॰ स्त्री॰ అంగీకారము; విధేయత; ఆవృత్తి; పెన్షన్

अनुशासक॰ पुं॰ ఆజ్ఞాపించువాడు; అధికారి

अनुशासन॰ पुं॰ ఆజ్ఞ; ఉపదేశము; క్రమశిక్షణ

अनुशीलन॰ पुं॰ నిరంతరమననము; గాఢాధ్యయనము; చింతన

अनुश्रुत॰ वि॰ పారంపర్యముగాలభించినది

अनुश्रुति॰ स्त्री॰ పారంపర్యము వినుచున్నకథ; వినికిడి

अनुषंग॰ पुं॰ దయ; మిశ్రణము; సంబంధము శబ్దముల పరస్పర సంబంధము

अनुषंगिक॰ वि॰ సంబంధించిన; లభించిన; తప్పని సరియైనది

अनुषंगी॰ वि॰ సంబంధించిన; అనురాగముగల; తప్పనిసరిగా జరుగునది

अनुषक्त॰ वि॰ సంబంధించిన; అనురాగముగల; కలసియున్న

अनुषक्ति॰ स्त्री॰ రాజభక్తి; బాధ్యత; భక్తి; సంబంధము

अनुष्ठाता॰ वि॰ पु॰ కార్యారంభము చేయువాడు

अनुष्ठान॰ पु॰ వేదోక్తవిధి; ఆచారము; దేవతారాధన; కార్యారంభము

अनुष्ठित॰ वि॰ ఆచరింపబడినది; వేదోక్తముగ జరుపబడినది

अनुष्ठेय॰ वि॰ ఆచరింపదగినది; చేయదగినది

अनुसंधान, पु॰ పరిశోధన; ప్రయత్నము; అన్వేషణ

अनुसंधानना॰ स॰ क्रि॰ పరిశోధించుట; జాడతీయుట [నాడు

अनुसंधि॰ स्त्री॰ కుట్ర; రహస్యమంత

अनुसरण, पु॰ అనుకరణము; అనుసరించుట

अनुसार॰ क्रि॰ वि॰ తగినరీతిగా; అనుగుణముగా; ఆవిధముగా; पु॰ అనుసరణము; పరిణామము

अनुसारी॰ वि॰ అనుసరించునట్టి; అనుగుణమైనది

अनुस्वार, पु॰ బిందువు; సున్న

अनुहरना॰ स॰ क्रि॰ అనుసరించుట; అనుకరించుట

अनुहरिया॰ स्त्री॰ ఆకృతి; वि॰ సమానము; తగినది

अनुहार, वि॰ సమానమైన; అనుకూలము; पु॰ పోలిక; ప్రతికృతి; स्त्री॰ ఆకృతి

अनुहारक, वि॰ అనుకరించువాడు

अनुहारना॰ स॰ क्रि॰ పోల్చుట

अनुहारी॰ वि॰ అనుకరించువాడు

अनुहार्य॰ वि॰ అనుకరింపదగినది; పోల్చదగినది

अनूठा॰ वि॰ అద్భుతమైన; శ్రేష్ఠమైన

अनूढ, वि॰ అవివాహితుడు

अनूढ़ा॰ स्त्री॰ పెండ్లికానిస్త్రీ

अनूदित॰ वि॰ అనువదింపబడిన; చెప్పబడిన

अनून॰ वि॰ సమగ్రము; అధికము न+ऊन తక్కువకానిది

अनूप॰ वि॰ సాటిలేని; సుందరమైన; पु॰ జలసమృద్ధిగల చోటు

अनेरा॰ वि॰ వ్యర్థము; నీచము; నిరంకుశుడు; क्रि॰ वि॰ వ్యర్థముగా

अनेस॰ वि॰ చెడ్డ; ఇష్టముకానిది; पु॰ దిగులు; సందేహము

अनैक्य॰ पु॰ అనైక్యత; భేదాభిప్రాయము

अनैतिक॰ वि॰ నీతిలేని; నీతిబాహ్యమైనది

अनैस॰ पु॰ చెడుగు. बुराई॰ वि॰ చెడ్డ; పనికిమాలిన

अनैसना॰ अ॰ क्रि॰ అలుగుట; కోపపడుట

अनैसा, वि० అప్రియమైన; చెడ్డ; ఇష్టముకాని

अनैसे, क्रि० वि० చెడుతలంపుతో

अनेहा, पु० ఉపద్రవము; అశాంతి

अनोखा, वि० అద్భుతమైన; అందమైన; క్రొత్త; సాటిలేని

अनोखापन, पु० అద్భుతము; సౌందర్యము; క్రొత్తదనము

अनौचित्य, पु० అనర్హత; తగనిది

अन्न, पु० అన్నము; ధాన్యము; वि० ఇతరము

अन्नकूट, पु० దీపావళి మరుసటిరోజు పండుగ

अन्नक्षेत्र, } पु० అన్నసత్త్రము
अन्नछेत्र, }

अन्न-जल, पु० బ్రతుకుతెరువు; తినుబండములు

अन्नदाता, पु० రక్షకుడు; పోషకుడు

अन्नप्राशन, पु० బిడ్డలకు మొట్టమొదట అన్నము తినిపించెడియొక శుభకర్మము

अन्नसत्र, पु० బీదలకు అన్నదానముచేయుచోటు

अन्ना, स्त्री० తల్లి; దాది

अन्य, वि० ఇతరము; వేరయిన; మరియొక

अन्यतः, क्रि० वि० మరియొకదానినుండి; మరియొకచోటునుండి; వేరువిధముగా

अन्यत्र, क्रि० वि० మరియొకచోట

अन्यथा क्रि० वि० అట్లుకానిచో; వేరువిధముగా

अन्य पुरुष, पु० ప్రథమ పురుషము; Third person ఇతరుడు

अन्यमनस्क, वि० దిగులుగానున్నవాడు; పరధ్యానములోనున్న

अन्यान्य, वि० వేర్వేరు; ఇతరము

अन्याय, पु० నీతిలేమి; అత్యాచారము; वि० న్యాయములేనిది; నీతిలేనిది

अन्यायी, वि० అన్యాయముచేయువాడు; దుర్మార్గుడు

अन्यारा, वि० అద్వితీయము, అభిన్నము; అధికము; మొనతేలియున్న क्रि० वि० ఎక్కువగా

अन्यास, क्रि० वि० అకస్మాత్తుగా; సులభముగా

अन्योक्ति, स्त्री० ఒక అర్థాలంకారము

अन्योन्य, सर्व० పరస్పరము; पु० ఒక అర్థాలంకారము

अन्वय, पु० కులము; పొందిక; పరస్పర సంబంధము

अन्वयागत, वि० వంశానుగతమైనది

अन्वित, वि० చేరిన; కూడుకొనిన; అన్వయింపబడినది

अन्वीक्षण, पु० } అన్వేషణ; మననము; చూచుట
अन्वीक्षा, स्त्री० }

अन्वेषक, पु० పరిశోధకుడు; వెదకువాడు

अन्वेषण, पु० } వెదకుట; పరిశోధన
अन्वेषणा, स्त्री० }

अन्वेषित, वि० పరిశోధింపబడినది; వెద కబడినది

अन्वेषी, पुं० పరిశోధకుడు: వెదకువాడు

अपंग, वि० వికలాంగుడు; అంగహీనము

अप, उप० విరుద్ధార్థమునిచ్చు ఉపసర్గము: सर्व० తమరు

अपकर्म, पुं० నీచకార్యము

अपकर्ष, पुं० అపకీర్తి; పతనము

अपकाजी, वि० స్వార్థపరుడు

अपकारिता, स्त्री० కీడుచేయుట

अपकृत, वि० అపకారము చేయబడిన వాడు पुं० హాని

अपकृति, स्त्री० కీడు: అపకారము

अपकृष्ट, वि० అధమము; పతితుడు; మానమర్యాదలులేని [రహితము

अपक्रम, पुं० క్రమభంగము: वि० క్రమ

अपक्रमण, पुं० అసమ్మతిసూచనగా బయటకు వడచుట Walk—out

अपक्व, वि० పండనిది; పచ్చిది

अपगत, वि० పోయినది; గడచినది; చనిపోయినది

अपगति, स्त्री० నాశనము; దురదృష్టము

अपगा, स्त्री० నది: नदी

अपगुण, पुं० దోషము: ऐब

अपघात, पुं० హత్య: ఆత్మహత్య: మోసము; కొట్టుట

अपच, पुं० అజీర్ణము: बदहजमी

अपचय, पुं० హాని: తక్కువ; నష్టము: గౌరవము

अपचायित, वि० పూజింపబడిన; గౌరవింపబడిన [తప్పు; హాని

अपचार, पुं० అపథ్యము: చెడ్డనడవడి;

अपचारक, पुं० } తప్పుచేయువాడు:
अपचारी, वि० } నీచుడు

अपजश, } पुं० అపకీర్తి; बदनामी
अपजस, }

अपटु, वि० రోగి; అసమర్థుడు

अपठित, वि० చదువనిది; నేర్పబడనిది: Nondetailed

अपढ़ वि० చదువులేనివాడు: अशिक्षित

अपत, वि० సిగ్గులేని: ఆకులులేని: నీచుడు: स्त्री० ఆపద

अपतई, स्त्री० సిగ్గులేమి: నీచత్వము

अपताना, अ० क्रि० సిగ్గులేకుండా ప్రవర్తించుట

अपति, स्त्री० వితంతువు; దుర్గతి: అవమానము; సిగ్గులేమి: తుంటరితనము; జంజాటము; ఆపద, वि० శక్తిలేనిది; సిగ్గులేని

अपतियारा, वि० కపటస్వభావముగల; విశ్వాసము లేని

अपत्य, पुं० సంతానము; బిడ్డ

अपथ, पुं० చెడుమార్గము: తప్పుత్రోవ

अपथ्य, वि० హానికరమైన: పథ్యముకానిది

अपनपौ, पुं० ఆత్మీయత; చైతన్యము; ఆత్మగౌరవము: గర్వము

अपना, सर्व० తన; మేము: మనము; पुं० ఆత్మీయుడు; బంధువు

अपनाना, स० क्रि० ్సదిగా చేసుకొనుట; తనపక్షములో చేర్చుకొనుట; ఆశ్రయమిచ్చుట

अपनापन, पु०
अपनापा, पु०
अपनायत, स्त्री० } ఆత్మీయత; స్వాభిమానము

अपभ्रँश, पु० పతనము; శబ్దముల వికృతరూపము; చెఱుపు స్త్రీ० అపభ్రంశభాష

अपभ्रंशित,
अपभ्रष्ट, } वि० పతనమైన; చెడిపోయిన; వికృతము

अपमान, पु० అవమానము; अनादर

अपमानना, स० क्रि० అవమానించుట

अपमानित वि० అవమానింపబడిన; निंदित

अपमानी, पु० అపకీర్తిగలవాడు; అవమానించువాడు [త్రోవ

अपमार्ग, पु० చెడుమార్గము; ప్రక్క

अपमार्गी, पु० దుర్మార్గుడు; పాపాత్ముడు

अपमृत्यु, स्त्री० అకాలమృత్యువు; గండము

अपयश, पु० అపకీర్తి; बदनामी

अपरंच, अव्य० ఇంకను; మరియు; తరువాత

अपरंपार, वि० అనంతము; అపారము

अपर, वि० పడమటి; వెనుకటి; మరియొక

अपरदिशा, स्त्री० పడమరదిక్కు; पश्चिम

अपराजित, वि० ఓడింపబడని; पु० శివుడు; విష్ణువు

अपराध, पु० పాపము; దోషము; తప్పు

अपराधी, पु० పాపి; నేరస్థుడు

अपराह,
अपराह्न, } पु० పగటిమూడవజాము

अपरिग्रह पु० దానముస్వీకరించకుండుట; అవసరమునకు మించి స్వీకరించకుండుట

अपरिग्राह्य, वि० స్వీకరింపదగనిది

अपरिचित, वि० పరిచయముకాని; తెలియని

अपरिच्छन्न, वि० అభేద్యము; సంబంధించిన; అంతులేని [లేనిది

अपरिमित, वि० అత్యధికము; అంతు

अपरिमेय, वि० ఊహింపవీలులేనిది; లెక్కలేనిది

अपरिष्कृत वि० చక్కబెట్టబడని; కురూపముగల; శుభ్రముచేయబడని

अपरिहार्य, वि० అనివార్యము; వదలకూడనిది; తప్పనిసరి

अपरूप, वि० అపూర్వము; కురూపి; पु० వికృతాకారము

अपलक, क्रि० वि० ఏకధాటిగా; రెప్పవేయక; वि० రెప్పవేయని

अपलाप, पु० వ్యర్థప్రలాపము; మరుగుమాట

अपलापी, वि० వదరుబోతు. మాటను మరుగుపరచువాడు

अपवचन पुं० దుర్భాషలాడుట

अपवाद, पुं० నింద; చెడ్డపేరు; మినహా యింపు; ప్రతివాదము

अपवादक, अपवादी, पुं० పరులనిందించువాడు; బాధించువాడు; వాది

अपव्यय, पुं०, अपव्ययिता, स्त्री० దుబారా ఖర్చు फिज़ूलखर्ची

अपव्ययी, वि० దుబారాఖర్చు పెట్టువాడు

अपशब्द, पुं० దుర్భాష; తిట్టు; అశుద్ధ శబ్దము

अपसगुन, पुं० అపశకునము

अपसौन, पुं० అపశకునము

अपस्नान, पुं० శవస్నానము

अपस्मार, पुं० మూర్ఛరోగము; స్మారకములేమి

अपस्मारी, पुं० మూర్ఛరోగి

अपस्वर, पुं० తప్పుస్వరము; కర్కశ స్వరము

अपस्वार्थी, वि० స్వార్థపరుడు

अपहत, वि० చంపబడిన; నాశముచేయబడిన

अपहास, पुं० ఎగతాళి; उपहास

अपहृत, वि० అపహరింపబడిన

अपांग, वि० వికలాంగుడు; पुं० క్రీగంటి చూపు

अपाक वि० పండనిది; ఉడకనిది; पुं० అజీర్ణము; పచ్చిదనము

अपाच्य, वि० వండుటకు వీలుకానిది; జీర్ణముకానిది

अपात्र, वि० పనికిమాలిన; యోగ్యములేని

अपादान, पुं० తొలగించుట; వేరుచేయుట; పంచమీ విభక్తి

अपार, वि० అత్యధికము; అనంతము

अपार्थ, वि० నిష్ప్రయోజనము; पुं० అర్థములేనిమాట

अपावन, वि० అపవిత్రము; మురికిగానున్న

अपाहज, अपाहिज, वि० पुं० వికలాంగుడు; పనికిరాని; సోమరి

अपि, अव्य० మరియు; కూడ; సరిగా; నిశ్చయముగా; అయినప్పటికీ

अपिच, अव्य ఇంకనూ; కాని

अपितु, अव्य० అంతేకాకుండ; కాని; किन्तु

अपीन, वि० సన్నని; పలుచని

अपील, स्त्री० వేడుకొనుట; పైకోర్టుకు అపీలుచేసుకొనుట

अपुनपो, अपुनपौ, पुं० ఆత్మీయత; ఆత్మగౌరవము; చైతన్యము; గర్వము

अपूत, वि० పుత్రులులేనివాడు; అపవిత్రము; पुं० చెడ్డపుత్రుడు

अपूरना, स० क्रि० నింపుట; పూర్తిచేయుట

अपूरा, वि० నిండిన; పూర్తియైన [వైన

अपूर्ण, वि० నిండని; పూర్తికాని; తక్కు

अपूर्व, वि० అద్భుతమైన; సాటిలేని

अपेक्षा, स्त्री० ఆశ; కోరిక; ఆవశ్యకత; अव्य० కంటె; కన్న

अपेक्षाकृत, अव्य० కంటె; కన్న; निस्बतन्

अपेक्षित, वि० కోరబడిన

अपेक्ष्य, वि० కోరదగిన; కోరబడిన

अपेच्छा, स्त्री० అభిలాష; ఆశ; ఆవశ్యకత

अपेय, वि० త్రాగదగనిది

अपैठ, वि० లోతైన; అగమ్యము; వికటము

अप्रकृत, वि० అసాధారణమైన; కృత్రిమమైన

अप्रचलित, वि० వాడుకలో లేనిది

अप्रच्छिन्न, वि० అవిభక్తమైనది; अविभक्त

अप्रति, वि० అద్వితీయమైన; अद्वितीय

अप्रतिबंध, वि० అడ్డులేని; पुं० అడ్డులేమి

अप्रतिबद्ध, वि० అడ్డులేని; ఇష్టము వచ్చినట్లు [డైన

अप्रतिभ, वि० నివ్వెరపోయిన; దుఃఖితు

अप्रतिभट, वि० ఎదుర్కొనజాలని; पुं० సాటిలేనిశూరుడు

अप्रतिम, वि० సాటిలేని; అద్వితీయము

अप्रतिरथ, वि० నిరుపమానము; पुं० సాటిలేనిశూరుడు

अप्रतिष्ठ, वि० నీచమైన; అస్థిరమైన

अप्रतिष्ठा, स्त्री० అగౌరవము; అపకీర్తి

अप्रतिष्ठित, वि० పేరుప్రఖ్యాతులులేని; ప్రతిష్ఠింపబడనిది

अप्रतिहत, वि० నిరాక్షేపము; ఓడింపబడని; అడ్డులేని

अप्रत्यक्ष, वि० అగోచరము; రహస్యమైన

अप्रत्याशित, वि० ఆకస్మికము; ఆశించనిది; అనుకొనని

अप्रमत्त, वि० జాగ్రత్తగల; जागरूक

अप्रमेय, वि० అనంతము; అమితము; తెలియశక్యముకానిది

अप्रयुक्त, वि० వాడుకలో లేనిది; ఉపయోగింపబడనిది

अप्रशस्त, वि० ప్రసిద్ధికెక్కని; శ్రేష్ఠముకాని

अप्रसंग, पुं० అసందర్భము; సందర్భము లేని; సంబంధములేని

अप्रसन्न, वि० తృప్తిజెందని; కోపము గానున్న

अप्रसन्नता, स्त्री० కోపము; అతృప్తి

अप्रस्तुत, वि० సంబంధించనిది; హాజరు గాలేని; సిద్ధముగాలేని; ముఖ్యముకాని; ఉపమానము

अप्राकृत, } वि० అస్వాభావికము;
अप्राकृतिक, } అలౌకికము; విశేషమైనది; అసాధారణము

अप्राप्त, वि० లభించనిది; దుర్లభమైనది

अप्राप्य, वि० పొందశక్యముకానిది; లభించనిది

अप्रामाणिक, वि० నమ్మదగని; తలతోకలేని, దృష్టాంతములేని

अप्रासंगिक, वि० అసందర్భమైనది
अप्रिय, वि० ఇష్టముకాని; స్నేహములేని
अप्सर, } स्त्री० అప్సరస; మిక్కిలి
अप्सरी, } సుందరి
अफगान, पुं० ఆఫ్ఘనిస్థాన్ నివాసి;
अफजल, वि० దయగల; శ్రేష్ఠమైన
अफज़ूं, पुं० ఆధిక్యము; वि० అధికము; రక్షింపబడిన
अफनाना, अ० क्रि० తెర్లుట; కుపితుడగుట
अफयून, स्त्री० నల్లమందు; अफीम
अफयूनी, पुं० నల్లమందుతినువాడు; अफीमची
अफरन, स्त्री० పొట్టఉబ్బుట
अफरना, अ० क्रि० పొట్టఉబ్బుట; తృప్తిగాభోంచేయుట; విసుగుచెందుట
अफरा, पुं० పొట్టఉబ్బుబబ్బు
अफरात, स्त्री० ఆధిక్యము
अफराव, पुं० పొట్టఉబ్బుట
अफरीदी, पुं० పఠాన్‌జాతి విశేషము
अफलातून, पुं० గ్రీకుతత్వవేత్త ప్లేటో; అహంభావముగలవాడు
अफ़वा, } स्त्री० వదంతి किवदंती
अफ़वाह, }
अफ़शां, पुं० పిటబిందువులు
अफ़शा, वि० వెల్లడయినది
अफ़सर, पुं० ఆఫీసరు; ప్రధానాధికారి; నాయకుడు
अफ़सरी, स्त्री० అధికారము; ప్రాధాన్యము
अफ़साना, पुं० కథ; నవల
अफ़साना नवीस, } पुं० కథారచయిత; नवలాకారుడు
अफ़साना निगार, }
अफ़साना, चा, पुं० చిన్నకథ
अफ़सूं पुं० గారడి; గారడివాడు
अफसोस, पुं० పశ్చాత్తాపము; దుఃఖము
अफीफ, वि० సదాచార సంపన్నుడు
अफीम, स्त्री० నల్లమందు
अफीमची, } पुं० నల్లమందుతినువాడు
अफीमी, }
अब, क्रि० वि० ఇప్పుడు; ఇప్పుడే
अबखरा, पुं० ఆవిరి; జ్వరములు, बुखार का बहु०
अबटन, पुं० తలంటు; నలుగు, उबटन
अबतर, वि० నశించిన; చెడిపోయిన
अबतरी, स्त्री० నాశము; చెడిపోవుట
अबतें, क्रि० वि० ఇప్పటినుండి; ఇకనుండి
अबद्ध, पुं० పొసగనిమాట; वि० బంధింపబడని; స్వతంత్రమైన
अबधू, वि० మూర్ఖుడు; पुं० సన్యాసి; యోగి
अबरक, } पुं० అభ్రకము, अभ्रक
अबर , }
अबल, वि० బలహీనము; कमजोर
अबलक, } वि० పలువన్నెలుగల पुं० పలువన్నెలుగల గుఱ్ఱము
अबलख, }
अबलखा, पुं० ఒకనల్లనిపక్షి విశేషము, Starling

अबला, स्त्री० స్త్రీ: वि० బలములేనిది

अबवाब, पुं० పన్ను; అదనపుపన్ను

अबाती, वि० గాలిలేని (దోటు); తానుగా వెలుగునది

अबाद, वि० నిర్వివాదము

अबादान, वि० సమృద్ధము; నివసించుచున్న

अबादानी, स्त्री० జనసంఖ్య; సభ్యత; ఆధిక్యము; అభ్యుదయము; నివాసము

अबाध, वि० అపారము; నిర్విఘ్నము; బాధలేని

अबाधित, वि० నిరాక్షేపము; బాధలేని; స్వతంత్రము

अबाध्य वि० అనివార్యము; అడ్డగింప శక్యముకాని

अबीर, पुं० గులాం; బుక్కా, గులాల

अबीरी, वि० ఎరుపురంగుగల

अबुध, वि० మూర్ఖుడు; मूर्ख

अबुहाना, अ० क्रि० వదరుట; దయ్యము పట్టినందువలన కాలుచేతులు ఆడించుట లేక అరచుట

अबू, पुं० తండ్రి, बाप

अबूझ, वि० మూర్ఖుడు; అమాయకుడు

अबूत, वि० నిష్ప్రయోజనము; అమాయకుడు

अबेर, स्त्री० ఆలస్యము, देर

अबेश, वि० ఎక్కువ; కొంచెము

अबेस, वि० ఎక్కువ; अधिक

अबैन, वि० మౌనముదాల్చిన

अबोध, वि० అమాయకుడు; మూర్ఖుడు

अबोल, वि० మౌనముగానున్న; చెప్ప శక్యముకాని; అనిర్వచనీయము पुं० అశుభవాక్కు; क्रि० वि० మౌనముగా

अबोला, पुं० అలిగి లేక దుఃఖమువలన మాట్లాడకుండుట

अब्ज, वि० నీటినుండి పుట్టినది; पुं० తామర; చంద్రుడు; శంఖము; కర్పూరము; నూరుకోట్లు

अब्जद, पुं० అరబ్బీవర్ణమాల

अब्जयोनि, पुं० బ్రహ్మ; ब्रह्मा

अब्जा, स्त्री० ముత్యపుచిప్ప; లక్ష్మి

अब्द, पुं० సేవకుడు; సంవత్సరము; మేఘము; ఆకాశము; वि० నీరునిచ్చునది

अब्दकोश, पुं० సంవత్సరమున కొకసారి ప్రకటించెడి పుస్తకము, Year book

अब्धि, पुं० సరస్సు; సముద్రము; ఏడుసంఖ్య

अब्धिज, पुं० శంఖము; చంద్రుడు; वि० సముద్రమునుండి పుట్టిన

अब्बा, पुं० తండ్రి, बाप

अब्बाजान, पुं० తండ్రిగారు, पिताजी

अब्र, पुं० మేఘము, बादल

अब्रू, स्त्री० కనుబొమ, भौं

अभंग, अभंगी, वि० అఖండము; నశింపనిది; భంగముకానిది

अभक्त, वि० భక్తిలేని; అవిభక్తము

अभग, वि० దురదృష్టవంతుడు, भाग्यहीन

अभद्र, वि० అశుభమైన; అసభ్యమైన; पु० కీడు; శోకము, పాపము

अभय, पु० నిర్భీతి; అభయదానము; वि० నిర్భయము

अभयपद, पु० మోక్షము

अभव्य, वि० అశుభమైన; కాజాలనిది; అయోగ్యమైన; అందముగా లేని

अभाक्त, वि० రసజ్ఞత లేని; రుచిగా లేని; पु० మోటుమనిషి

अभाग, पु० దురదృష్టము; अभाग्य

अभागा, वि० దురదృష్టవంతుడు

अभागी, वि० ఆస్తిలో వాటాకు హక్కు లేనివాడు; దురదృష్టవంతుడు

अभाग्य, वि० దురదృష్టవంతుడు; पु० దురదృష్టము

अभाव, पु० లోపము; లేమి; మరణము

अभावना, वि० వచ్చనిది; ఇష్టములేనిది

अभावी, अभाव्य, } वि० కాజాలనిది

अभास, पु० సంకేతము; ప్రతిబింబము; విద్యాజ్ఞానము; పీడ

अभिघट, पु० ప్రాచీనవాద్య విశేషము

अभिघात, पु० దెబ్బకొట్టుట; హాని

अभिचर, पु० సేవకుడు; స్నేహితుడు; సహాయుడు

अभिचार, पु० హింసార్థమైన హోమ కర్మము

अभिजात, वि० కులీనుడు; విద్యావంతుడు

अभिजाति, स्त्री० కులీనత

अभिजित, वि० జయించిన; पु० ఒక నక్షత్రము; లగ్నవిశేషము

अभिजिति, स्त्री० జయము; జయించుట

अभिज्ञ, वि० తెలివిగలవాడు; నేర్పరి

अभिज्ञा, स्त्री० గుర్తించుట; జ్ఞాపకము; జ్ఞానము

अभिज्ञात, वि० గుర్తింపబడిన

अभिज्ञान, पु० గురుతు; లక్షణము; స్మృతి; తెలివి

अभिताप, पु० భావావేశము; బాధ; దుఃఖము; కలత

अभिदत्त, वि० బట్వాడాచేయబడిన, Delivered

अभिदान, पु० బట్వాడా; Delivery

अभिदिष्ट, वि० ప్రస్తావింపబడిన; నిర్దేశింపబడిన; సంబంధించిన; సంప్రదింపబడిన

अभिदेश, पु० ప్రసక్తి; అన్వయము; సంబంధము; సంప్రదించుట; సూచన

अभिदेश-ग्रन्थ, पु० ఒక విషయమును గురించి వివరముగా తెలియపరచు గ్రంథము; Reference book

अभिधा, स्त्री० వాచ్యార్థమును తెలుపు శబ్దశక్తి; శబ్దశక్తులు మూటిలో ఒకటి

अभिधान, पु० పేరు; శబ్దకోశము; సంజ్ఞ; హోదా

अभिधानक, पु० ధ్వని; आवाज

अभिधायक, पु० వాచ్యార్థమును తెలిపెడు శబ్దము

अभिधेय॰ वि॰ ప్రతిపాదింపదగినది; చెప్పదగినది; అభిధాశక్తిచే తెలియదగినది; पुं॰ పేరు; భావార్థము; విషయము

अभिनंदन॰ पुं॰ ప్రశంస; సంతోషము; ధన్యవాదము

अभिनंदन पत्र॰ पुं॰ స్వాగతపత్రము

अभिनंदना, स॰ क्रि॰ పొగడుట अ॰ क्रि॰ సంతోషించుట

अभिनंदनीय, अभिनंद्य॰ } वि॰ ప్రశంసింపదగిన

अभिनंदित॰ वि॰ ప్రశంసింపబడిన

अभिनय॰ पुं॰ నటనము; అంగన్యాసాదులచే అర్థమును సూచించుట

अभिनव॰ वि॰ క్రొత్త; ఆధునికమైన

अभिनिर्णय॰ पुं॰ న్యాయసభతీర్పు; కోర్టుతీర్పు

अभिनिर्णायक॰ पुं॰ పంచాయితీసభ; జూరీ

अभिनिर्याण॰ पुं॰ బయలుదేరుట; ప్రయాణము

अभिनिविष्ट॰ वि॰ శ్రద్ధగల; పట్టుదలగల; నిమగ్నమైన

अभिनिवेश॰ पुं॰ పట్టుదల; శ్రద్ధ; గౌరవ; దృఢసంకల్పము; మరణభయము

अभिनिष्पत्ति॰ स्त्री॰ సిద్ధి; పూర్తి

अभिनिष्पन्न॰ वि॰ సిద్ధించిన; పూర్తియైన

अभिनीत॰ वि॰ అలంకరింపబడిన; అభినయింపబడిన; న్యాయసంగతమైన; యోగ్యమైన; సమీపమునకు తేబడిన

अभिनेतव्य॰ वि॰ ప్రదర్శింపదగినది (నాటకము)

अभिनेता॰ पुं॰ వేషధారి; నటుడు; Actor

अभिनेत्री॰ स्त्री॰ నటి; Actress

अभिनेय॰ वि॰ ప్రదర్శింపదగినది (నాటకము)

अभिन्न, वि॰ భేదములేని; అవిభక్తము

अभिन्नता॰ स्त्री॰ గాఢమైత్రి; ఏకరూపము; భేదములేమి

अभिपन्न॰ वि॰ ఆపదలోనున్న; శరణుజొచ్చిన; అంగీకరింపబడిన

अभिपुष्ट॰ वि॰ రూఢిచేయబడిన; ఆమోదింపబడిన

अभिपुष्टि॰ स्त्री॰ రూఢిపరచుట; ఆమోదించుట

अभिप्रेत, वि॰ కోరబడినది; తలంచబడినది

अभिभव, पुं॰ అవమానము; పరాజయము

अभिभावक॰ पुं॰ సంరక్షకుడు; ఓడించువాడు वि॰ రక్షించునట్టి; ఓడించునట్టి

अभिभावित॰ वि॰ అణచబడినవాడు; ఇతరులకు లోబడినవాడు

अभिभूत॰ वि॰ పరాజితుడు; చకితుడు; దుఃఖితుడు

अभिमंत्रण॰ पुं॰ పిలుపు; ఆహ్వానము; మంత్రశుద్ధి

अभिमंत्रित॰ वि॰ మంత్రోచ్చారణతో శుద్ధిచేయబడిన; ఆహ్వానింపబడిన

अभिमत॰ पु० కోరిక; అభిప్రాయము; సమ్మతి; वि० ఇష్టమైనది

अभिमति॰ स्त्री० గర్వము, కోరిక; అభిప్రాయము; మర్యాద

अभिमान॰ पु० గర్వము; అహంకారము

अभिमानी॰ वि० అహంకారి; గర్విష్ఠి

अभिमुख, वि० ఎదురుమొగమైనట్టి; क्रि० वि० ఎదుట; వైపు

अभियान॰ पु० దండెత్తుట; యుద్ధభూమికిపోగిపోవుట

अभियुक्त॰ वि० నేరారోపణచేయబడినవాడు पु० నేరస్థుడు; ప్రతివాది

अभियुक्ति॰ स्त्री० ఫిర్యాదు; నేరమారోపించుట; వ్యాజ్యము

अभियोक्ता, पु० వాది; నేరారోపకుడు

अभियोग॰ पु० నేరవిచారణ; నేరారోపణ; వ్యాజ్యము; ఫిర్యాదు

अभियोगी, पु० వాది अभियोक्ता

अभियोज्य, वि० నేరమారోపింపదగిన; వ్యాజ్యమాడదగిన

अभिरक्षक, पु० సంరక్షకుడు; పోషకుడు

अभिरक्षण, पु०
अभिरक्षा. स्त्री० } సంరక్షణ; పోషణ

अभिरत, वि० అనురక్తుడు; కలిసియున్న

अभिरति, स्त्री० సంతోషము; అనురాగము

अभिरना॰ अ० क्रि० ఢీకొనుట; పోట్లాడుట स० क्रि० కలుపుట

अभिराम, वि० మనోహరమైన; पु० సుఖము; శివుడు; ఆనందము

अभिरुचि, स्त्री० కోరిక; అత్యాసక్తి

अभिलषण. पु० అభిలషించుట

अभिलषित, वि० అభిలషించినది, वांछित

अभिलाख, स्त्री० అభిలాష; इच्छा

अभिलाखना॰ स० क्रि० అభిలషించుట, चाहना

अभिलाष॰ पु०
अभिलाषा॰ स्त्री० } కోరిక; चाह

अभिलाषी॰ वि० पु० కోరికగలవాడు

अभिलिखित॰ वि० వ్రాయబడినది; చెక్కబడినది

अभिलेख, पु० శిలాలేక తామ్రశాసనము

अभिलेखन॰ पु० జ్ఞాపకార్థము వ్రాయుట; పుస్తకములో కెక్కించుట

अभिलेखपाल॰ पु० రికార్డులను భద్రపరచువాడు

अभिलेखालय॰ पु० రికార్డులను భద్రపరచుగది

अभिवंचित, वि० మోసపోయిన

अभिवंदन, पु०
अभिवंदना॰ स्त्री० } నమస్కారము; స్తుతి

अभिवंदनीय,
अभिवंद्य, } वि० నమస్కరింపదగిన; స్తుతింపదగిన

अभिवक्ता॰ पु० ప్లీడరు

अभिवचन, पु० ప్లీడరువాదన

अभिवदन॰ पु० నమస్కారము; प्रणाम

अभिवाद॰ पु० నమస్కరించుట, प्रणाम-करना

अभिवादक॰ पु० నమస్కరించువాడు

अभिवादन॰ पु० నమస్కరించుట; శ్రద్ధాంజలి; స్తుతి [వాడు

अभिवादित॰ वि० నమస్కరింపబడిన

अभिवाद्य॰ वि० నమస్కరింపదగిన

अभिव्यंजक॰ वि० సూచించునది: వ్యక్తపరచునది

अभिव्यंजन॰ पु० } స్పష్టపరచుట;
अभिव्यंजना॰ स्त्री० } వ్యక్తపరచుట;
Expression

अभिव्यंजित॰ वि० వ్యక్తీకరింపబడినది

अभिव्यक्त॰ वि० ప్రకటింపబడినది; తెలియజేయబడిన

अभिव्यक्ति॰ स्त्री० వ్యక్తీకరణము; తెలియజేయట

अभिशंसन॰ पु० } నేరము రూఢిపర
अभिशंसा, स्त्री० } చుట: శిక్షవిధించుట

अभिशंसित॰ वि० దోషిగా తీర్మానింపబడిన; శిక్షింపబడిన

अभिशप्त॰ } वि० నిందమోపబడిన
अभिशस्त॰ } వాడు, శపింపబడినవాడు

अभिशस्ति॰ स्त्री० నిందమోపుట: ఆపద; నిందించుట

अभिशाप॰ पु० శాపము: నిందమోపుట

अभिषंग, पु० నిందమోపుట: ఆపద; అవమానము: ఒట్టు: తిట్టు: ఆలింగనము: ఓటమి; దయ్యముపట్టుట

अभिषिक्त, वि० పట్టాభిషిక్తుడు: అభిషేకింపబడినవాడు

अभिषेक॰ पु० పట్టాభిషేకము; స్నానము: అభిషేకము

अभिषेचन॰ पु० నీళ్లచిలుకరించుట: అభిషేకము

अभिसंध, } पु० మోసగాడు: నిందించు
अभिसंधक, } వాడు

अभिसंधान, पु० మోసపుచ్చుట: లక్ష్యము: ఉద్దేశ్యము; మాట

अभिसंधि॰ स्त्री० కుట్ర: మోసము: అభిప్రాయము; మాట

अभिसर॰ पु० స్నేహితుడు; శిష్యుడు: అనుచరుడు

अभिसार, पु० ప్రియునికలిసికొనుటకు పోవుట

अभिसारना, अ० क्रि० ప్రియునికలిసికొనుటకుపోవుట

अभिसारिका, } स्त्री० ప్రియునికలిసి
अभिसारिणी॰ } కొనుటకు సంకేతస్థలమునకు పోవుస్త్రీ

अभिसारी॰ पु० ప్రియురాలిని కలిసికొనుటకు సంకేతస్థలమునకు పోవువాడు

अभिहित: वि० చెప్పబడినది: उक्त

अभी॰ क्रि० वि० ఇప్పుడే: ఇప్పుడుకూడా: నేటివరకు

अभीक, वि० నిర్భయుడు: క్రూరుడు: కాముకుడు

अभीत॰ वि० భయములేని: निडर

अभीति· स्त्री० నిర్భీతి; निर्भीकता.
अभीप्सा· स्त्री० తీవ్రాభిలాష
अभीप्सित, वि० కోరబడినది; वांछित
अभीप्सी, वि० కోరికగలవాడు; इच्छुक
अभीर पु० గొల్లవాడు; ఒకఛందమ్ము
अभीरू, वि० భయములేని; निडर
अभीष्ट· वि० వచ్చిన; కోరబడినది
अभुआना, अ० क्रि० గణముపూనుట; భూతమావేశించుట
अभुक्त. वि० తినబడనిది; అనుభవింప బడనిది; చిల్లర మార్చబడనిది
अभू· क्रि० वि० दे० अभी
अभूत, वि० అసాధారణము, ఇదివరలో జరగనిది; లేనిది [మైనది
अभूतपूर्व, वि० అద్భుతమైనది; అపూర్వ
अभेद पु० భేదములేమి; రూపకాలంకార విశేషము
अभेद्य· वि० విడదీయరాని
अभेय, पु० भेदములేమి; एकता
अभेव· ఐక్యత
अभै· पु० అభయము; अभय
अभ्यंग पु० దేహమునకు చమురురా
अभ्यंजन చుకొనుట; తలంటు; నలుగు పెట్టుట; తైలము; లేపనము
अभ्यंतर. पु० అంతఃకరణము; నడిమిభాగము; वि० లోపలిది; क्रि० वि० లోపల
अभ्यर्थन· पु० స్వాగతము; దరఖా
अभ्यर्थना, स्त्री० స్తువేడుట; కోరుట

अभ्यर्थनीय· वि० కోరదగినది
अभ्यर्थित· वि० కోరబడినది
अभ्यर्थी· वि० కోరువాడు; వేడుకొను వాడు; దరఖాస్తుదారుడు
अभ्यर्थ्य· वि० కోరదగినది
अभ्यसन· पु० అభ్యాసముచేయుట
अभ्यसित· वि० అభ్యసింపబడినది;
अभ्यस्त· అభ్యసించినవాడు; నేర్పరి; అలవాటుపడినవాడు
अभ्यागत· पु० అతిథి, मेहमान
अभ्यास पुस्तक· स्त्री० వ్రాతపుస్త కము; Exercise book; Note book
अभ्यासी· वि० అభ్యసించువాడు
[illegible] पु० [illegible]ము లేచి నిలచుట
अभ्युत्थित· वि० అభివృద్ధిజెందిన; స్వాగతార్థమైలేచి నిలబడిన
अभ्युदय· पु० అభివృద్ధి: ఉదయించుట
अभ्युदित· वि० అభివృద్ధిజెందిన; ఉదయించిన; సూర్యోదయవేళ నిద్రించు వాడు
अभ्र· पु० బంగారము; ఆకాశము; మేఘము
अभ्रक· पु० అభ్రకము; अबरक Mica
अमंगल· पु० అశుభము वि० అశుభమైనది
अमंद· वि० చురుకైన; గొప్ప
अमचूर· पु० ఎండబెట్టినమామిడిచూర్ణము; వరుగు
अमजद· वि० గొప్ప; ఉన్నతమైన

अमद॰ पुं० సంకల్పము; కోరిక; वि० గంభీరమైన; మదములేని

अमन॰ पुं० భద్రత; శాంతి

अमन-अमान॰ पुं० శాంతిభద్రతలు

अमनिया॰ वि० పవిత్రమైన; శుద్ధమైన; स्त्री० వంటపని

अमनैक॰ पुं० అధికారి; నాయకుడు; హక్కుదారుడు; वि० మర్యాదలేని, మొండిపట్టుదలగల

अमनैकी॰ स्त्री० అధికారము; నాయకత్వము

अमर॰ पुं० దేవత; वि० చావులేని

अमरख॰ पुं० కోపము; ఓర్వలేనితనము

अमरण॰ पुं० అమరత్వము

अमरता॰ स्त्री० దైవత్వము; అమరత్వము

अमरपक्ष॰, अमरपख॰ } पुं० పితృపక్షము, पित्रृपक्ष

अमरपद॰ पुं० మోక్షము, मोक्ष

अमरबेल॰ पुं०, अमरवल्लरी॰ स्त्री० } జ్యోతిష్మతీలత; ఎక్కుడుతీగ

अमरस॰ पुं० మామిడి పండ్లరసము

अमरसी॰ वि० బంగారువన్నెగల

अमरांगना॰ स्त्री० అప్సరస; దేవపత్ని

अमराई॰ स्त्री०, अमराउ॰ पुं० } మామిడితోట; దేవతల ఉద్యానవనము

अमराज॰ पुं० అనేకరోగములు; मर्ज़ का बहु

अमरालय॰ पुं० స్వర్గము; स्वर्ग

अमरी॰ स्त्री० దేవకన్య; దేవపత్ని

अमरीकी॰ वि० అమెరికాయొక్క; पुं० అమెరికానివాని

अमरूत॰, अमरूद॰ } पुं० జామచెట్టు; జామపండ

अमरेश॰ पुं० ఇంద్రుడు; इंद्र

अमर्त्य॰ वि० చావులేని; దివ్యమైన; पुं० దేవత

अमर्ष॰ पुं० కోపము; ఓర్వలేనితనము

अमर्षी॰ वि० కోపిష్ఠి; ఓర్వలేనివాడు

अमल॰ वि० దోషములేని; స్వచ్ఛమైన; पुं० నిర్మలము; అభ్రకము; ఆచరణ; వ్యవహారము; మత్తు; పీరబ్రహ్మ; పరిపాలనాకాలము; ప్రయోగము; కార్యము

अमलदारी॰ स्त्री० రాజ్యాధికారము; పరిపాలనాకాలము

अमलपट्टा॰ पुं० అధికారపత్రము

अमला॰ स्त्री० లక్ష్మి; బొడ్డుకాడ; నేలయుసిరికచెట్టు; पुं० పనివారల సమూహము; ఆఫీసర్లు

अमलाफैला॰ पुं० పనివారల సమూహము; కోర్టులోనిపనివారు

अमलारा॰ वि० నిషాలోనున్న; నిషాకలుగజేయునది

अमली॰ वि० వాడుకలోనున్నది; అమలులోనున్నది; నిషాకలుగజేయునది; पुं० చింతపండు; మత్తుపదార్థము; సేవించువాడు

अमाइन॰ पं॰ తలపాగాలు. इमाम का
अमात्य॰ पुं॰ మంత్రి; मंत्री [बहु॰
अमान॰ वि॰ అత్యధికము; అంతులేని; గర్వములేని; గౌరవములేని; पुं॰ శాంతి; రక్షణ; శరణు
अमानत॰ स्त्री॰ తాకట్టు. धरोहर
अमानतदार॰ पुं॰ తాకట్టుపెట్టువాడు; కోర్టుఅమీనా
अमानतनामा॰ पुं॰ తాకట్టుపత్రము
अमाना॰ अ॰ क्रि॰ ఇముడుట; నిండుట; గర్వించుట
अमानी॰ स्त्री॰ పోరంబోకుభూమి; రోజు కూలిపని; वि॰ గర్వములేని
अमानुष॰ वि॰ పైశాచికము; అలౌకికము; మనుష్యకృతముకానిది पुं॰. మనుష్యేతరప్రాణి; దేవత; రాక్షసుడు మొ॥
अमानुषिक॰ } वि॰ పైశాచికము; అలౌకికము; పశువులవలె;
अमानुषी॰ } మానవశక్తికి మించినది
अमानुषीय॰ } वि॰ అలౌకికము
अमानुष्य॰ }
अमामा॰ पुं॰ తలపాగ; साफा
अमारी॰ स्त्री॰ అంబారి; हौदा
अमाल॰ पुं॰ అధికారి; పరిపాలకుడు
अमालनामा॰ पुं॰ పనివారల కార్యవివరములు వ్రాసియుంచు పుస్తకము
अमावट॰ स्त्री॰ మామిడితాండ్ర
अमावना॰ अ॰ क्रि॰ ఇముడుట; నిండుట; మిడివిపడుట
अमिट॰ वि॰ నశించనిది; స్థిరమైనది
अमित॰ वि॰ అత్యధికము; మితములేని
अमिताभ॰ वि॰ అత్యంత తేజస్సుగల; पुं॰ బుద్ధభగవానుడు
अमिय॰ पुं॰ అమృతము. अमी
अमियमूरि॰ स्त्री॰ సంజీవని మూలిక
अमिल॰ वि॰ లభ్యముకానిది; సాటిలేని; పొందికలేని
अमिली॰ स्त्री॰ పగ; వైమనస్యము; చింతపండు
अमिष॰ वि॰ నిశ్చలమైన; కపటములేని; पुं॰ నిషాక్షపట్యము
अमी॰ पुं॰ అమృతము. अमिय
अमीकर॰ } पुं॰ చంద్రుడు. चंद्रमा
अमीकला॰ }
अमीत॰ पुं॰ శత్రువు; दुश्मन
अमीद॰ वि॰ పేరుప్రతిష్ఠలుగల; पुं॰ నాయకుడు
अमीन॰ पुं॰ కోర్టుఅమీనా; రెవిన్యూఇన స్పెక్టరు. वि॰ నమ్మదగిన
अमीना॰ वि॰ కోర్టుఅమీనాకు సంబంధించిన; విశ్వసింపదగిన
अमीर॰ पुं॰ ధనవంతుడు; అధికారి; నాయకుడు; ఆఫ్గనిస్తాన్‌రాజు బిరుదు
अमीर-उल-बहर॰ पुं॰ జలసేనాధిపతి. नौ-सेनापति
अमीरजादा॰ पुं॰ ధనవంతునికుమారుడు; రాజకుమారుడు; కులీనుడు [వలె
अमीराना॰ वि॰ ప్రభులరీతి; ధనవంతుల

अमीरी॰ स्त्री॰ ధనాఢ్యత, क्रि॰ ధనికుల కుతగినది; సంపన్నత
अमीरुल अस्कर॰ पु॰ సేనాధిపతి
अमीव॰ पु॰ శత్రువు; రోగము; పాపము; దుఃఖము; నాశనము
अमुक॰ वि॰ ఫలాన; ఒకానొక, फलाँ
अमूमन॰ वि॰ సాధారణమైన
अमूर्त्त॰ वि॰ రూపములేని, దేహరహితుడు; पु॰ ఆకాశము; వాయువు; పరమేశ్వరుడు; కాలము; ఆత్మ
अमूर्त्तिमान॰ वि॰ రూపములేని; అగోచరమైన
अमूल॰ वि॰ ఆధారములేని; వేరులేనిది; మొదలులేని
अमूलक॰ वि॰ అమూల్యమైన; అసత్యమైన; మొదలులేని
अमूल्य॰ वि॰ వెలలేనిది: మిక్కిలివిలువైనది
अमृत॰ वि॰ చావనిది; శాశ్వతమైనది; पु॰ అమరత్వము; అమృతము
अमृतक॰ पु॰ అమృతము
अमृतकर॰ पु॰ చంద్రుడు; चंद्रमा
अमृतत्व॰ पु॰ అమరత్వము; మోక్షము
अमृतमूरि॰ स्त्री॰ సంజీవనిమూలిక
अमृतांशु॰ पु॰ చంద్రుడు, चंद्रमा
अमेजना॰ स॰ क्रि॰ కలుపుట; अ॰ क्रि॰ కలియుట
अमेठना॰ स॰ क्रि॰ మెలియబెట్టుట, उमेठना

अमेय॰ / अमेव॰ वि॰ అపరిమితము; తెలియజాలనిది
अमेह॰ पु॰ మూత్రముపడకుంపుట
अमैठना॰ स॰ क्रि॰ మెలియబెట్టుట, अमेठना
अमोघ॰ वि॰ గురితప్పనిది; వ్యర్థము కానిది
अमोरी॰ स्त्री॰ మామిడిపిందెలేత మొక్క
अमोल॰ / अमोलक॰ वि॰ అమూల్యమైన; మిక్కిలివిలువగల
अमोला॰ पु॰ మామిడి మొక్క
अमोही॰ वि॰ కఠినహృదయుడు; మొగమోటములేనివాడు; విరక్తుడు
अमौलिक॰ वि॰ స్వతంత్రరచనకానిది; వేరులేనిది; యదార్థముకానిది
अम्जद॰ वि॰ మిక్కిలి పవిత్రమైన; పూజ్యుడు
अम्जाद॰ पु॰ పూజ్యులు; बुज़ुर्ग लोग
अम्मामा॰ पु॰ తలపాగ; साफा
अम्मारी॰ स्त्री॰ అంబారి, हौदा
अम्ल॰ वि॰ పుల్లని; पु॰ పులుపు
अम्लजन॰ पु॰ ప్రాణవాయువు, Oxygen
अम्लपित्त; पु॰ పైత్యరోగము; Acidity
अम्लान॰ वि॰ వాడనిది; నిర్మలమైనది; మాయనిది
अम्लिका॰ / अम्लीका॰ स्त्री॰ పులితేపు; చింతచెట్టు
अम्हौरी॰ स्त्री॰ శరీరపుపేలుడు
अयन॰ पु॰ మార్గము; గృహము; ఉత్తరదక్షిణాయనములు

अयश, पुं० అపకీర్తి; बदनामी

अयशी, वि० అపకీర్తి గల; बदनाम

अया, वि० స్పష్టమైన; గోచరమైన; ప్రకటింపబడిన

अयाचित, वि० కోరబడనిది; అడుగబడనిది

अयाची, वि० యాచించనివాడు; अयाचक

अयाल, पुं० గుఱ్ఱపు లేక సింహపుజూలు; పిల్లలుపాపలు; కుటుంబము

अयुक्त, वि० అసంబద్ధమైన; వేరైన; తగనిది

अयुक्ति, स्त्री० గడబిడ; అనౌచిత్యము; పొరపాటు

अयुग / **अयुगल** / **अयुग्म** } वि० బేసియైన; ఒంటరియైన

अयोग, पुं० ఎడబాటు, అనౌచిత్యము; సంకటము; वि० చెడ్డది; తగనిది

अयोग्य, त्रि० నీచుడు; అయోగ్యుడు; తగనిది

अयोग्यता, स्त्री० అయోగ్యత్వము; అనౌచిత్యము

अय्यार, वि० మిక్కిలి ధూర్తుడు

अय्याश, वि० విలాసి; వ్యభిచారి

अरंड, पुं० ఆముదము, एरंड

अरई, स्त्री० ములుకోల; చేమదుంప

अरक, पुं० రసము; చెమట; ఆసవము; సూర్యుడు

अरकटी, पुं० కూలీని పట్టువాడు

अरगज़ा, पुं० ఒక సుగంధ లేపనము

अरगट, वि० సాటిలేని; భిన్నమైన

अरगनी, स्त्री० గుడ్డలదండెము; अलगनी

अरगल, पुं० గడియ; ब्योंडा

अरगला, पुं० గడియ; అటంకము

अरघा, पुं० అర్ఘ్యపాత్రము; శివలింగాధారము

अरघान, पुं० సువాసన महक

अरचना, स० क्रि० పూజించుట, अर्चना

अरचल, पुं० అటంకము, अड़चन

अरज, स्त्री० నివేదనము; ప్రార్థన; వేడుకోలు

अरजना, स० क्रि० పొందుట; ప్రార్థించుట

अरज़ी, स्त्री० దరఖాస్తు; वि० దరఖాస్తుదారుడు; నివేదించుకొనువాడు

अरणा, पुं० అడవిఎనుబోతు

अरण्यरोदन, पुं० వృథాపని; మొర ఆలకించువారు లేక పోవుట

अरत, वि० తృప్తి చెందని; విరక్తుడు

अरति, स्त्री० విరక్తి; దిగులు; वि० దిగులునొందినవాడు

अरथाना, स० क्रि० అర్థమువివరించుట

अरथी, स्त्री० పాడె; पुं० యాచకుడు; వాది; సేవకుడు, ధనవంతుడు; కాలిబంటు; वि० కోరికగలవాడు; వేడుకొనువాడు

अरदन॰ पुं० వినాశము; పీడనము; హింస

अरदना॰ स० क्रि० నలుపుట; త్రొక్కుట; కాళ్ళతో త్రొక్కిచంపుట

अरदली, पुं० భిళ్ళబంట్రోతు; An orderly

अरदाबा॰ पुं० నలుగుడు; वि० నలుపబడినది

अरध॰ पुं० సగభాగము, क्रि० वि० లోపల

अरना, पुं० అడవిఎనుబోతు; अ० क्रि० ఆగుట; తటపటాయించుట; హఠము చేయుట

अरपना॰ स० क्रि० అర్పించుట

अरब॰ पुं० నూరుకోట్లు; అరేబియా దేశము; అరేబియానివాసి; గుఱ్ఱము; ఇంద్రుడు

अरबरी॰ स्त्री० తొట్రుపాటు; భయము

अरबी॰ पुं० అరేబియానివాసి; అరేబియా దేశపు గుఱ్ఱములేక ఒంటె; स्त्री० అరబ్బీభాష

अरब्बी, पुं० అరేబియానివాసి; అరేబియా గుఱ్ఱము లేక ఒంటె

अरम॰ वि० నీచము; నీచుడు

अरमान॰ पुं० తీవ్రాభిలాష; ఆశ

अरराना॰ अ० क्रि० గోడలు చెట్లు మొ॥ ధ్వనిచేయుచు విరిగిపడుట

अररि॰ }
अररी॰ } स्त्री० తలుపు; దరవాజా

अरवा॰ पुं० పచ్చిబియ్యము

अरविंद, पुं० పద్మము; తామర

अरवी॰ स्त्री० చామదుంప. घुइयाँ

अरसन-परसन॰ पुं० दे० अरस-परस

अरसना॰ अ० क्रि० వదులగుట; మందగించుట; శిథిలమగుట

अरसना-परसना स० क्रि० కౌగిలించుకొనుట; తాకుట

अरस-परस, पुं० ఒకవిధమైన దాగుడుమూతలాట

अरसा॰ पुं० సమయము; ఆలస్యము; వ్యవధి

अरसाना॰ अ० क्रि० బద్ధకించుట; अलसाना

अरसी॰ स्त्री० అవిసెచెట్టు లేక కాయ. अलसी

अरसीला॰ }
अरसौंहा॰ } वि० పాలుమాలిన; బద్ధకించిన

अरस्तू॰ पुं० గ్రీకుతత్వవేత్త అరిస్టాటిల్ (క్రీ. పూ. 384–322) ఇతడు ప్లేటో శిష్యుడు, అలెగ్జాండరుకు గురువు

अरहट॰ पुं० బావిగిలక, रहट

अरहन॰ पुं० సెనగపిండి. बेसन

अरहना॰ स्त्री० పూజ. पूजा

अरहर॰ स्त्री० కందులు. तुअर

अराअरी॰ स्त्री० స్పర్ధ अड़ाअड़ी

अराज॰ }
अराजक॰ } वि० అరాజకము; విప్లవకారుడు; पुं० విప్లవము.

अराजकता॰ स्त्री० అరాజకత్వము; విప్లవము

अराजी, स्त्री० భూమి, धरती

अराड़, पु० కట్టెలదుకాణము; కట్టెలు మొ॥ వాని ప్రోగు

अरात, } पु० శత్రువు; కామక్రోధాది
अराति, } షడ్రిపులు; ఆరుసంఖ్య

अराम, पु० విశ్రాంతి; తోట

अरारुट, }
अरारूट, } पु० పాలగుండయను పదార్థము; Arrow-Root-
अरारोड, } అమెరికాలో పైరగుయీ వేరునకు బాణపువేరుఅనిపేరు; బాణపు ఆలుగువలన కలిగిన గాయమునకు దీని పచ్చి వేరు రసమును వాడెదరు. ఈ వేరునుండి పిండికూడా తయారు చేసెదరు

अराल, वि० వంకరైన; पु० మదపుటేనుగు; శిరోజములు

अरावल, पु० అగ్రగామిసేన

अरिंद, पु० శత్రువు; दुश्मन

अरिंदम, पु० శత్రునాశకుడు

अरि, पु० శత్రువు; కామక్రోధాదులు; చక్రము; ఆరుసంఖ్య

अरित्र, पु० చేత్రాటెడుప్పు

अरिष्ट, पु० కీడు; పురిటిల్లు; దేశోపద్రవము; కల్లు; అపశకునము; కాకి; వేపచెట్టు; వెల్లుల్లి; చావుగురుతు; वि० అశుభమైనది

अरु, अव्य० మరియు, और

अरुई, स्त्री० చామదుంప, घुइयाँ [లేమి

अरुचि, स्त्री० రుచిలేమి; ఏవగింపు; ఆకలి

अरुचिकर, वि० రుచించనిది, ఇష్టము కానిది

अरुचिर, } वि० రుచిలేనిది; ఇష్టముకా
अरुच्य, } నిది; అసహ్యమైనది

अरुज, वि० రోగములేని; तंदुरुस्त

अरुण, वि० కొంచెమెరుపుగలది; पु० కొంచెము ఎరుపురంగు; సూర్యుడు; సూర్యసారథి; సంధ్యారాగము

अरुणाई, स्त्री० ఎరుపు लालिमा

अरुणार्चि, पु० సూర్యుడు; सूरज

अरुणिमा, स्त्री० ఎరుపు, लाली

अरुणी, स्त्री० ఉషఃకాలము; ఎఱ్ఱనియావు

अरुणोदल, पु० పద్మరాగమణి

अरुणोपल, पु० మాణిక్యము; A ruby

अरूरना, अ० क्रि० వ్యథజెందుట; బాధపడుట; स० क्रि० బాధపెట్టుట

अरूलना अ० क्रि० నొప్పికలుగుట; తెగుట; గీచుకొనుట

अरेरना, } स० क्रि० రాపిడికలుగజే
अरेहना, } యుట, रगड़ना

अरोग, }
अरोगी, } वि० ఆరోగ్యముగల, स्वस्थ
अरोग्य, }

अरोहना, अ० क्रि० ఎక్కుట; चढ़ना

अरोही, वि० ఎక్కిన; ఉచ్చస్థాయిగల; ఆరోహుడు

अर्क, पु० సూర్యుడు; ఇంద్రుడు; రాగి; విష్ణువు; జిల్లేడు; కషాయము; పండ్రెండుసంఖ్య; స్ఫటికము; పండితుడు

अर्क, पुं० రసము; చెమట

अर्करेजी, स्त्री० కఠినపరిశ్రమ

अर्गल, पुं० పెద్దయల; ప్రతిబంధము; గడియమ్రాను; తలుపు

अर्गला, स्त्री० తలుపుగడియ; ఏనుగును కట్టివేయు గొలుసు

अर्गलिका, स्त्री० చిన్నగడియ

अर्गली, स्त्री० दे० अर्गला

अर्घ, पुं० పూజ; వెల

अर्घ-पतन पुं० ధరలుపడిపోవుట, Depreciation

अर्घेश्वर, पुं० శివుడు, शिव

अर्घ्य, वि० పూజింపదగిన; ఎక్కువ వెలగల; पुं० పూజకుతగిన వస్తువు; తేనెవిశేషము

अर्चक, पुं० పూజారి

अर्चन, पुं० } పూజ; సత్కారము
अर्चना, स्त्री० }

अर्चनीय } वि० పూజింపదగిన; సత్కరింపదగిన
अर्चमान }

अर्चा, स्त्री० పూజ; ప్రతిమ

अर्चि, स्त्री० కిరణము; అగ్నిజ్వాల; వెలుగు

अर्चित, वि० పూజింపబడిన; సత్కరింపబడిన; पुं० విష్ణువు

अर्च्य, वि० పూజింపదగిన; पूजनीय

अर्ज, पुं० నివేదన; ప్రార్థన; వెడల్పు

अर्जक, वि० సంపాదించువాడు [నము

अर्जन, पुं० సంగ్రహించుట; సంపాద

अर्जनीय, वि० సంగ్రహింపదగినది; సంపాదింపదగినది [వాడు

अर्जमंद, वि० గొప్పపదవియందున్న

अर्जित, वि० సంపాదింపబడినది; సంగ్రహింపబడినది

अर्जी, स्त्री० దరఖాస్తు, प्रार्थनापत्र

अर्जी-दावा, पुं० వాదికోర్టులో దాఖలు చేయుఅర్జీ

अर्जी-नवीस, पुं० అర్జీలువ్రాయువాడు

अर्णव, पुं० సముద్రము; ప్రవాహము; సూర్యుడు; నాలుగుసంఖ్య

अर्त्तन, पुं० రోత; वि० దుఃఖమునొందిన

अर्ति, स्त्री० దుఃఖము; పీడ; వింటికొప్పు

अर्थ, पुं० ధనము; శబ్దార్థము; ప్రయోజనము; కారణము

अर्थक, वि० ఆర్థికమైన; శబ్దార్థసంబంధమైన

अर्थकर, वि० లాభదాయకమైన; ధనోపార్జనచేయునట్టి

अर्थदंड, पुं० జరిమానా जुरमाना

अर्थना, स्त्री० ప్రార్థన; దావా; వేడుకొనుట; स० क्रि० వేడుకొనుట; యాచించుట

अर्थ-न्यायालय, पुं० సివిల్‌కోర్టు

अर्थपिशाच, पुं० మహాపిసినిగొట్టు

अर्थमंत्री, पुं० ఆర్థికమంత్రి, वित्तमंत्री

अर्थवेद, पुं० శిల్పశాస్త్రము;

अर्थशास्त्र, पुं० ఆర్థిక శాస్త్రము; Economics

अर्थशास्त्री, पुं० ఆర్థిక శాస్త్రవేత్త; Economist

अर्थसचिव, पुं० ఆర్థికమంత్రి; अर्थमंत्री

अर्थात, अव्य అనగా, यानी

अर्थित, वि० కోరబడిన; యాచింపబడిన

अर्थी, पुं० యాచకుడు, వాది; ధనవంతుడు; వేడుకొనువాడు स्त्री० పాడె.
अरथी, वि० కోరికగలవాడు

अर्थ्य; वि० ధనవంతుడు; వేడదగినది; తగినది; पुं० సిలాజిత్తు

अर्दली, पुं० బిళ్ళబంట్రోతు, अरदली

अर्द्ध, **अर्ध**, } पुं० సగభాగము; वि० సగము, आधा

अर्द्धक, **अर्धक**, } वि० సగము, आधा

अर्द्ध-जल, **अर्ध-जल**, } पुं० శవస్నానము

अर्द्धाली, **अर्धाली**, } स्त्री० హిందీచౌపాయీ ఛందములోని రెండుచరణములు

अर्पना, स० क्रि० అర్పించుట; దానమిచ్చుట

र्पित, वि० అర్పింపబడిన; దానమివ్వబడిన

र्, पुं० పదికోట్లు

र्ब-खर्ब, वि० లెక్కలేనన్ని

र्ब-दर्ब, पुं० సిరిసంపదలు; ఆస్తి

अर्बुद, पुं० పదికోట్లు; మేఘము; ఆరావళీపర్వతములు; దద్దు; వాపు

अर्भक, पुं० బాలుడు; మూర్ఖుడు; वि० అల్పమైన

अमान, पुं० కోరిక; ఆశ

अरबर, पुं० వ్యర్థప్రసంగము [డుట

अर्राना, अ० क्रि० మూల్గుట; ధడాలునపడుట

अर्वाचीन, वि० ఆధునికము; ఇప్పటిది; నవీనము

अर्श, पुं० స్వర్గము; ఆకాశము; మూలవ్యాధి, Piles

अर्सा, पुं० సమయము; కాలము; ఆలస్యము

अर्ह, वि० యోగ్యమైన; తగిన; పూజింపదగిన; पुं० ఇంద్రుడు; ఔచిత్యము; విష్ణువు

अर्हण पुं०, **अर्हणा** स्त्री०, **अर्हन** पुं० } పూజ, గౌరవించుట

अलंकृत, वि० అలంకరింపబడిన; కావ్యాలంకారయుక్తమైన

अलंघनीय, **अलंघ्य**, } वि० దాటశక్యముకానిది; దృఢమైనది; అతిక్రమింపవీలులేనిది

अलक, पुं० ముంగురులు; జూలు; ज़ुल्फ

अलकतरा, पुं० తారు, Coal-tar

अलकाब, पुं० बहु० బిరుదులు

अलकावलि, **अलकावली** } स्त्री० ముంగురులు; జూలు వెంట్రుకల కుచ్చు;

अलकत, **अलकतक**, } पुं० పారాణి; లక్క; लाख

अलक्षित॰ वि॰ చూడబడని; తెలియని
अलक्षेन्द्र॰ पु॰ అలెగ్జాండరు
अलक्ष्य॰ वि॰ అదృశ్యమైన; గుర్తువేయ బడనిది; కనిపించనిది
अलख॰ वि॰ అగోచరము; पु॰ పరమేశ్వరుడు
अलखित॰ वि॰ చూడబడని; తెలియనిది
अलग॰ वि॰ వేరయినది; దూరమైనది; భిన్నమైనది
अलगनी॰ स्त्री॰ బట్టలారవేయుత్రాడు; దండెము
अलगरज॰ वि॰ నిర్లక్ష్యభావముగల
अलगरजी॰ वि॰ నిర్లక్ష్యభావముగల; స్వార్థపరుడు, स्त्री॰ నిర్లక్ష్యము
अलगाऊ॰ वि॰ వేరుచేయునది, వేరుచేయువాడు
अलगाना॰ स॰ क्रि॰ వేరుచేయుట; తొలగించుట; ఏరుట
अलगाव॰ पु॰ వేర్పాటు; पार्थक्य
अलगैब॰ वि॰ రహస్యమైన [గ్రోవి
अलगोजा॰ पु॰ ఒక విధమైన పిల్లన
अलगोझा॰ } पु॰ సమష్టికుటుంబపు
अलग्योझा॰ } వేర్పాటు
अलतमिश॰ स्त्री॰ అగ్రగామిసేన पु॰ సేనానాయకుడు; ఆరుసంఖ్య
अलता॰ पु॰ పారాణి
अलपाका॰ पु॰ द॰ అమెరికాలోని ఒంటెలాంటి జంతువు; ఈజంతువు బొచ్చుతో నేసిన వస్త్రము
अलफा॰ पु॰ ఫకీరులు ధరించు చేతులులేని చొక్కా
अलफाज॰ पु॰ శబ్దములు लफज का बहु॰
अलबत्ता॰ क्रि॰ वि॰ నిస్సందేహముగా; మిక్కిలిబాగుగా; కాని; అవును
अलबिदा॰ पु॰ గుడ్ బై; రంజాన్ మాసపు చివరి శుక్రవారము
अलबी-तलबी॰ स्त्री॰ అరబీ, ఫారసీ మొ॥ అత్యంత క్లిష్టమైన భాషలు
अलबेला॰ वि॰ అందమైన; షోకిల్లా; సాటిలేని; విలాసి पु॰ టెంకాయ హుంకా
अलब्ध॰ वि॰ పొందబడనిది; లభింపనిది
अलम्॰ अव्य॰ చాలినంత; पर्याप्त
असम॰ पु॰ దుఃఖము; వేదన; గుర్తు; బల్లెము; జండా; ఖ్యాతి
अलमअंगेज॰ वि॰ వేదనకల్గించునది
अलमदार॰ पु॰ సేనముందునడచుధ్వజవాహకుడు
अलमस्त॰ वि॰ చీకూచింతలేని; మదించిన
अलमस्ती॰ మదము; మత్తు; నిర్లక్ష్యము
अलमारी॰ स्त्री॰ అలమర; గూడు; Almirah
अलमास॰ पु॰ వజ్రము हीरा
अललटप्पू॰ वि॰ ఊహామాత్రమైన, సరిలేని; కపోలకల్పనమైన
अलल-बछेड़ा॰ पु॰ గుఱ్ఱపుపిల్ల; దుడుకుతనముగలవాడు

अलल-हिसाब॰ क्रि० वि० లెక్క వ్రాయకుండా; ఉచితముగా

अललाना॰ अ० क्रि० బిగ్గరగా అరచుట

अलवाँत॰ }
अलवाँती॰ } स्त्री० బాలెంతరాలు जच्चा

अलवाई॰ वि० स्त्री० ఇటీవలయీనినది (పశువు)

अलवान॰ पु० ఉన్నిశాలువా

अलविदा॰ पु० दे० अलबिदा

अलस॰ वि० సోమరియైన; బడలిక జెందిన

अलसना॰ अ० क्रि० బద్ధకించుట; బడలిక జెందుట

अलसान॰ पु० బడలిక; పాలుమాలిక; సోమరితనము [జెందుట

अलसाना॰ अ० क्रि० బద్ధకించుట; బడలిక

अलसानि॰ स्त्री० బడలిక; పాలుమాలిక; సోమరితనము

अलसुबह॰ क्रि० वि० తెల్లవారుజామున

अलसी॰ स्त्री० అవిసెచెట్టులేకకాయ, तीसी॰ वि० సోమరియైన आलसी

अलसेट॰ स्त्री० ఆటంకము; టాలాటోలీ చేయుట

अलसेटिया॰ वि० ఆటంకపరచునట్టి; టాలాటోలీచేయవాడు

अलसौंहा, బద్ధకించిన; బడలిక జెందిన

अलस्सबाह॰ }
अलस्सुबह॰ } क्रि० वि० పెందలకడ; తెల్లవాద జామున

अलहक॰ क्रि० वि० వాస్తవముగా; అవును

अलहदगी॰ स्त्री० వేరుపడుట; వేర్పాటు

अलहदा॰ वि० వేరయిన; अलग

अलहदी॰ वि० సోమరి; आलसी

अलान, पु० ఏనుగును కట్టి వేయు మేకు లేక గొలుసు; బంధనము; సంకెల; తీగలు లేక మొక్కలకు పోటిగా నిలబెట్టెడి గుంజ

अलानिया॰ क्रि० वि० బహిరంగముగా; खुल्लमखुल्ला

अलाप, पु० రాగాలాపన; సంభాషణ

अलापना॰ अ० क्रि० రాగమాలాపించుట; పాడుట; సంభాషించుట

अलापी॰ वि० మాట్లాడువాడు; రాగమాలాపించువాడు; పాటపాడువాడు

अलाबु॰ }
अलाबू॰ } स्त्री० సొరకాయ लौकी

अलार॰ पु० తలుపు; ఆవము; చలిమంట

अलाल॰ वि० సోమరి, सुस्त

अलाव॰ पु० చలిమంట; పెద్దగవ్వ

अलावा॰ क्रि० वि० అంతేకాక, తప్ప सिवा

अलिजर॰ पु० నీళ్ళకుండ

अलिंद॰ पु० ఇంటి ముందున్న అరుగు; గోడచూరు; ఇంటికప్పు; తుమ్మెద

अलि; తేలు; కోకిల; గండుతుమ్మెద; स्त्री० చెలికత్తె

अलिक॰ पु० లలాటము; माथा

अली॰ स्त्री० చెలికత్తె; పంక్తి; पु० గండుతుమ్మెద

अलीक, वि० కల్పితము; అప్రియము; మర్యాదలేని; పు० లలాటము; అబద్ధము; అప్రతిష్ఠ

अलीज़ा, वि० అధికము; మిక్కుటము बहुत-सा

अलीम, वि० నొప్పికల్గించునది; पु० సర్వజ్ఞుడు; భగవంతుడు

अलील, वि० జబ్బుగానున్న, बीमार

अलीह, वि० తగనిది; అసత్యము

अलेख, वि० బోధపడనిది; తెలియనిది, కనిపించినది; వ్రాయశక్యముకానిది

अलेखा, वि० విచిత్రమైన; చూడబడనిది; వ్యర్థమైన; లెక్కింపశక్యముకాని

अलेखी, वि० లెక్కలేని;

अलोक, वि० నిర్జనము; కనిపించనది; ఏకాంతము; पु० అపకీర్తి; ప్రకాశము; పాతాళాదిలోకములు

अलोकन, पु० అదృశ్యము

अलोकना, स० क्रि० ప్రకాశింపజేయుట; చూచుట अ० क्रि० ప్రకాశించుట

अलोकनीय, वि० కనిపించనిది.

अलोना, वि० ఉప్పులేని; రుచిలేని

अलोल, वि० స్థిరమైనది; ఇచ్ఛలేని

अलोलुप, वि० ఆకాంక్షలేని

अलौकिक, वि० అద్భుతమైన; అమానుషము; ఈ లోకమునకు సంబంధించనిది

अल्तफ, वि० మిక్కిలిమృదువైన; మెత్తని

अल्तमिश, स्त्री० అగ్రగామిసేన; पु० సేనానాయకుడు; ఆరుసంఖ్య

अल्ताफ, पु० కృప; कृपा

अल्प, वि० తుచ్ఛము; స్వల్పము; చిన్న

अल्पशः, क्रि० वि० నెమ్మదినెమ్మదిగా; కొంచెము కొంచెముగా; క్రమక్రమముగా

अल्ल, पु० వంశము లేకకులము పేరు [గుప్త, చౌదరి, శాస్త్రి, రెడ్డి మొ.]

अल्लम-गल्लम, पु० వ్యర్థప్రలాపము अंडबंड

अल्ला, पु० భగవంతుడు स्त्री० తల్లి; పరాశక్తి

अल्लाना, अ० क्रि० అరచుట; అల్లాడుట; चिल्लाना

अल्लामा, पु० మహాపండితుడు स्त्री० పోట్లాటగత్తె

अल्लाह, पु० భగవంతుడు ख़ुदा

अल्लाहताला, पु० సర్వశ్రేష్ఠుడగు భగవంతుడు

अल्लाहबेली, स्त्री० దేవుడేదిక్కు.

अल्लाहो अकबर, पु० దేవుడు గొప్పవాడు

अल्हजा, पु० గప్పాలు, गप

अल्हड़, वि० లోకానుభవములేని; దుడుకుతనముగల; पु० లేగదూడ

अव, उप ఒకఉపసర్గము; क्रि० वि० మరియు और

अवकलन, पु० చూచుట; గ్రహణము; కలుపుట; తెలుసుకొనుట

अवकलना, अ० क्रि० మనసుకుతట్టుట; स० क्रि० గ్రోగుచేయుట; చూచుట

अवकलित, वि० చూడబడిన; పొందబడిన; దృష్టమైనది; తెలియబడినది

अवकाश, पु० శూన్యస్థానము; తీరుబడి; ఆకాశము; విరామము; దూరము

अवकाश-ग्रहण, पु० ఉద్యోగవిరమణ, Retirement

अवकीर्ण, वि० చెల్లాచెదరయిన; పొడి చేయబడిన

अवगत, वि० క్రిందపడినది; తెలియబడినది

अवगति, स्त्री० తెలివి; దుర్గతి; జ్ఞానము

अवगाह, पु० లోతుప్రదేశము; మునక; అపాయకరమైనచోటు; ఇబ్బంది, वि० అసంభవము; కఠినమైన; లోతైన

अवगाहन, पु० పరిశోధన; మునుక; మధించుట

अवगाहना, अ० क्रि० మునుకవేయుట; స్నానముచేయుట; स० क्रि० గ్రహించుట; పరిశోధించుట; ఆలోచించుట; మధించుట

अवगुंठन, पु० ముసుగు; చాటు; బుర్కా

अवगुंठनवती, स्त्री० ఘోషాస్త్రీ

अवगुंठित, वि० ముసుగువేయబడిన; దాచబడిన

अवगुंफन, पु० గ్రుచ్చుట; కూర్చుట; అల్లుట

अवगुंफित, वि० కూర్పబడిన; అల్లబడిన

अवगण, } पु० దుర్గుణము; లోపము
अवगुन, }

अवघट, वि० దుర్గమమైన; కఠినమైన

अवघात, पु० కొట్టుట; దంచుట

अवचट, स्त्री० ఇబ్బంది; కఠోరము; क्रि० वि० అకస్మాత్తుగా; పొరపాటుగా; కష్టముగా

अवच्छद, } पु० మూత; ముసుగు; కప్పు
अवच्छाद, }

अवच्छिन्न, वि० ఛేదింపబడిన; వేరుచేయబడిన

अवच्छेद, पु० అంశము; పరిచ్ఛేదము; వేరుపాటు; వ్యాప్తి

अवज्ञा, स्त्री० తిరస్కారము; పరాజయము; అవమానము

अवज्ञात, वि० తిరస్కరింపబడిన; అవమానింపబడిన; ఓడిపోయిన

अवज्ञेय, वि० అవమానింపదగిన; తిరస్కరింపదగిన

अवटीट, वि० చప్పటముక్కుగలవాడు

अवडेर, पु० గోల; జగడము

अवडेरना, स० क्रि० ఇబ్బందిపెట్టుట

अवडेरा, वि० తిరమరుగుగల; झंझट-वाला

अवतंश, } पु० శిరోభూషణము; కర్ణభూషణము; కిరీటము; అలంకారము; శ్రేష్ఠుడు
अवतंस, }

अवतरण, पु० దిగుట; దాటుట; సందర్భము; రేవు

अवतरणछत्र॰ पुं० గాలిగొడుగు: ఆకాశ ఛత్రము

अवतरणिका॰ स्त्री० పీఠిక; ప్రస్తావన

अवंतरणी॰ स्त्री० పరిపాటి; ప్రస్తావన; రీతి [చుట

अवतरना॰ अ० क्रि० పుట్టుట: అవతరిం

अवतरित॰ वि० అవతారముదాల్చిన; క్రిందికిదిగిన; అనువదింపబడిన; పుట్టిన

अवतार॰ पुं० దిగుట; సృష్టి; అవతారము: నీళ్లరేవు: అనువాదము; సరోవరము: జన్మము

अवतारना॰ स० क्रि० పుట్టించుట: అవతారముదాల్చుట

अवतारी॰ वि० అవతరించిన; దిగిన; దైవాంశగల; అసాధారణశక్తిగల

अवतीर्ण वि० దిగిన; అవతరించిన: దాటబడిన; ఉత్తీర్ణుడయిన

अवदशा॰ स्त्री० దుర్దశ

अवदाघ॰ पुं० గ్రీష్మఋతువు: వేడిమి

अवदात॰ पुं० తెలుపు; పసుపువన్నె; वि० తెల్లనిది: పసుపుపచ్చనిది; నిర్మలము

अवदान॰ पुं० పవిత్రకార్యము; శక్తి; అతిక్రమము; ఖండము: పరాక్రమము: విభాజనము

अवदान्य॰ वि० పరాక్రమవంతుడు: పిసినిగొట్టు

अवदीर्ण॰ वि० కలతపెట్టబడిన: చీల్చబడిన

अवद्य॰ वि० నికృష్టమైన: పాపి: దోషి: నీచము; पुं० అపరాధము; పాపము: నింద

अवधान॰ पुं० హెచ్చరిక; మనోయోగము; గర్భము: ధ్యానము

अवधारण॰ पुं० నిశ్చయము; విచారణ: శబ్దార్థము నిర్ణయించుట

अवधारणीय॰ वि० నిశ్చయింపదగిన; విచారణీయము

अवधारना॰ स० क्रि० పట్టుకొనుట; గ్రహించుట; ధరించుట

अवधारित॰ वि० నిశ్చయింపబడిన: బాగుగ తెలియబడినది

अवधार्य॰ वि० నిశ్చయింపదగిన: విచారణీయము

अवधि॰ स्त्री० గడువు: మేర: వ్యవధి: अव्य० వరకు, పర్యంతము

अवधी॰ स्त्री० అవధిభాష: వ్యవధి: గడువు: మేర: वि० అయోధ్యసంబంధమైన

अवधू॰ దిగంబరసన్యాసి: యోగి

अवधूत॰ पुं० దిగంబరసన్యాసి: वि० త్రోసివేయబడిన: కదలింపబడిన; అవమానింపబడిన

अवधूतिन॰ स्त्री० యోగిని: సన్యాసిని

अवधेय, वि० ఆలోచింపదగిన: ఉంచుకొనదగిన: తెలుసుకొనదగిన: पुं० ధ్యానము

अवध्य॰ वि० చంపరానిది

अवन, पुं० ప్రీతి; రక్షణ; సంతోషము; स्त्री० భూమి; దారి

अवनत, वि० వంగి.; పడిపోయిన; తక్కువైన; విధేయుడు

अवनति, स्त्री० అధఃపతనము; వంపు; కొరత; తక్కువ; విధేయత; అధోగతి

अवनाट, } पुं० చప్పటముక్కుగల
अवनासिक, } వాడు; अवटीट

अवनि, स्त्री० భూమి; धरती

अवनिप, पुं० రాజు; राजा

अवनी, स्त्री० భూమి; जमीन

अवनीश्वर, पुं० రాజు; राजा

अवमान, पुं० తిరస్కారము; అవమానము

अवमानना, स० क्रि० అవమానించుట; स्त्री० అవమానము

अवमानित, वि० అవమానింపబడిన; तिरस्कृत

अवयव, पुं० శరీరాంగము; భాగము; అంశము; ఉపకరణము

अवयवी, वि० అవయవములుగలది; पुं० శరీరము

अवयस्क, वि० ఈడురాని; మైనరయిన

अवर, वि० మరియొక; వెనుకది; అధమము; पुं० ఏనుగు వెనుగభాగము, భూతకాలము अव्य० మరియు

अवरुद्ध, वि० ఆవరింపబడినది; ఆగినది; అడ్డగింపబడినది; ప్రచ్ఛన్నము

अवरूढ, वि० పెళ్ళగిలిన; దిగిన; క్రిందపడిన

अवरेब, पुं० వంకరనడత; పేచీ; వంకరకత్తిరింపు (గుడ్డ)

अवरोध, पुं० అడ్డగింత; ముట్టడి; అంతఃపురము

अवरोधक, पुं० అడ్డగింత; ప్రహరీ; वि० అడ్డగించువాడు; బాధించునది; ముట్టడించువాడు

अवरोधना, स० क्रि० అడ్డగించుట; నిషేధించుట

अवरोधित, वि० दे० अवरुद्ध

अवरोधी, वि० दे० अवरोधक

अवरोपण, पुं० పెల్లగించుట

अवरोह, पुं० దిగుట; అధఃపతనము; తీగపై కెగప్రాకుట

अवरोहण, पुं० దిగుట; పతనము

अवरोहना, अ० क्रि० దిగుట; ఎక్కుట; स० क्रि० అడ్డగించుట; చిత్రించుట

अवरोहित वि० పతనమైన; దిగిన; హీనము; లేతఎరుపురంగుగల

अवर्ण, वि० రంగులేని; మంచిరంగుకానిది; వర్ణాశ్రమధర్మములు పాటించని; पुं० అపవాదు

अवर्णनीय, वि० వర్ణింపశక్యముకాని; చెప్పకూడనిది

अवर्ण्य, वि० వర్ణింపశక్యముగాని; पुं० ఉపమానము

अवर्त्त, पुं० పీటినుడి, आवर्त्त

अवर्ष, } पुं० వానలేమి
अवर्षण, }

अवलंब, } पुं० ఆధారము: ఆశ్రయము:
अवलंबन, } శరణు

अवलंबना, स० क्रि० శరణుజొచ్చుట: ఆశ్రయించుట

अवलंबित, वि० శరణుజొచ్చిన: ఆధారపడిన

अवलंबी, पुं० శరణుజొచ్చినవాడు: ఆధారపడినవాడు: ఆశ్రయమిచ్చినవాడు

अवलि, स्त्री० పంక్తి: సమూహము

अवलिप्त, वि० పూయబడినది: సర్వముగల: లీనమైన

अवली, स्त्री० పంక్తి: సమూహము

अवलीक, वि० నిష్కళంకము: శుద్ధము

अवलुंठन, పొరలుట: పొరలిక: దోపిడి

अवलुंठित, वि० పొర్లాడిన: దోయబడిన

अवलेप: पुं० పూత; నలుగు; హింస; అవమానము

अवलेपन, पुं० గర్వము; పూత: నలుగు

अवलोक, } पुं० చూపు; చూచుట; పరిశీలన
अवलोकन, }

अवलोकना, स० क्रि० చూచుట; పరిశీలించుట

अवलोकनीय, वि० చూడదగిన; పరిశీలింపదగిన

अनलोकित, वि० చూడబడిన; పరిశీలింపబడిన

अवश, वि० విధిలేని; నిరంకుశము, ఎవరికిలోబడనివాడు; వశముకాని

अवशिष्ट, वि० మిగిలినది, बाकी

अवशेष, पुं० మిగిలినభాగము; సమాప్తి
वि० మిగత; సమాప్తమైన

अवश्यंभावी, वि० స్థిరమైన; తప్పక జరుగునది

अवश्य, क्रि० वि० తప్పక; నిస్సందేహముగా; वि० లోబడని

किटकिना, पुं० ఉపాయము: తంత్రము; బంగారు పనివాని అచ్చుదిమ్మె: గుత్తదారుడు తనగుత్తను మరియొకనికి మార్చునపుడు వ్రాసియిచ్చిన దస్తావేజు [అచ్చుదిమ్మె

किटकिरा, पुं० బంగారు పనివా ?

किटली, स्त्री० కాగు; గాబు

किट्ट, } पुं० త్రుప్పు; నూనెమడ్డి:
किट्टक, } మలము; మురికి

कित, क्रि० वि० ఎక్కడ; ఎటు: వైపు; वि० ఎంత: ఎన్ని: ఎందరు

कितक, क्रि० वि० ఎంత: ఎక్కడ; ఎంతదూరము

कितना, वि० ఎంత: ఎన్ని; అత్యధికము क्रि० वि० అత్యధికముగా; ఎంతవరకు: ఎక్కడివరకు

कितने, वि० ఎన్ని; ఎంతమంది

क़िता, पुं० భూఖండము: ముక్క: సంఖ్య; పద్ధతి; ఒక ఉర్దూ పద్యము కత్తిరింపు (గుడ్డ)

किताब, स्त्री० పుస్తకము: రిజిష్టరు; జమాఖర్చు లెక్క పుస్తకము

किताबत, स्त्री० వ్రాత; నకలుచేయుట:

किताबफ़रोश, पुं० పుస్తకములమ్ము వాడు

किताबी, वि० పుస్తక సంబంధమైన: పుస్తకాకారముగల

किताबीइल्म• पुं० పుస్తకజ్ఞానము
किताबी कीड़ा• पुं० ఎల్లప్పుడు పుస్తకము చదువువాడు; Book-worm
किताबीचेहरा• पुं० కోల మొగము
किताबुल्लाह• स्त्री० భగవద్గ్రంథము; కురాను
किताब-इलाही• स्त्री० కురాను
कितक• } वि० ఎంత; ఎందరు; ఎన్ని;
कितेक• } అధికము
कितेव• पुं० మతగ్రంథము; పుస్తకము; ఐమూఖర్చుల పుస్తకము
कित्ति, स्त्री० కీర్తి; ప్రసిద్ధి
किधर• क्रि० वि० ఎటు; ఏవైపు
किधौं• अव्य० లేక; ఒక వేళ; లేనిచో; ఏదోయొక
किनका• पुं० సూక; కణము; किसका యొక్క బహువచనము
किनहा• वि० పురుగులు పడిన (పండు)
किनार• पुं० ఒడ్డు; అంచు; కొన; పార్శ్వము
किनारदार• वि० కొన లేక అంచు కలిగిన
किनारा• पुं० తీరము; అంచు; మార్జిను; మూల; ప్రక్క; కొన; హద్దు
किनाराकश• वि० కలుగజేసికొననివాడు; తటస్థుడు
किनाराकशी• स्त्री० జోక్యము కలిగించు కొనకపోవుట; తాటస్థ్యము
किनारी, स्त्री० అంచు; మూల; జరీఅంచు
किनारीबाफ़• पुं० జరీఅంచు తయారు చేయువాడు
किनारे• क्रि० वि० ఓరగా; తొలగి; చాటుగా; గట్టున; ఒడ్డున; దూరముగా
किन्नरी• स्त्री० చిన్న సారంగి లేక పిడేలువంటి వాద్యము; కిన్నరుని భార్య
किन्नरेश, पुं० కుబేరుడు; कुबेर
किफ़ायत• स्त्री० పొదుపు; कमख़र्च
किफ़ायत का• वि० చౌకగానున్న
किफायतशिआर• वि० పొదుపు చేయునట్టి
किफ़ायत शिआरी, स्त्री० పొదుపు చేయుట
किफ़ायती, वि० మితవ్యయమైన; పొదుపుగల; చౌకగానున్న
क़िबला• पुं० తండ్రి; మక్కాపట్టణము; పూజ్యుడు; పెద్దలను సంబోధించునపుడువయోగించు శబ్దము; నమాజుచేయునపుడు ముసల్మానులు ముఖము త్రిప్పుపశ్చిమదిశ
क़िबला आलम• पुं० పెద్దలను; చక్రవర్తులను సంబోధించు శబ్దము
क़िबला-ए-आलम• पुं० చక్రవర్తి; बादशाह
क़िबिलागाह• पुं० తండ్రి; పెద్దలను. తండ్రిని సంబోధించునపుడు ఉపయోగించెడిమాట वि० పూజ్యులైన

क़िबलानुमा॰ पुं० పశ్చిమ దిక్కును సూచించు ఒక యంత్రము, దీనిని అరేబియా నావికులుపయోగించెదరు

किमखाब, पुं० జరీబుటా వస్త్రము; A brocade

किमरिख, स्त्री० సన్ననిమేలిమిగుడ్డ; మడుగు వస్త్రము

क़िमाम, पुं० చిక్కని షర్బత్తు

किमार॰ पुं० జూదము; जुआ

क़िमारखाना, पुं० జూదగృహము

क़िमारबाज, पुं० జూదగాడు; जुआरी

क़िमारबाज़ी, स्त्री० జూదమాడుట

किमि॰ क्रि० वि० ఎట్లు; ఏ విధముగా

किम्मत, स्त्री० చాతుర్యము; పరాక్రమము; యుక్తి; వెల

क़ियारी, स्त्री० వరిమడి; పూలమడి; ఉప్పుమడి

किरका, पुं० తునక; రాతిముక్క; మట్టినలుసు

किरकिटी, स्त्री० కంటినలుసు; అవమానము

किरकिरा, वि० గులకరాళ్లుగల; ఇసుకగానున్న पुं० కమ్మరివానిపనిముట్టు

किरकिराना, अ० क्रि० కంటిలోనలుసు పడి బాధకల్గుట

किरकिराहट, स्त्री० కంటినలుసువలన కలుగునొప్పి; పెళపెళధ్వని; పంటిక్రింద ఏదైనాపడుట

किरकिरी, स्त्री० కంటినలుసు; అవమానము

किरकिल॰ पुं० ఊసరవెల్లి

किरच, स्त्री० మొనగలచిన్న గాజుముక్క; తుపాకిమొనలో అమర్చియుండు బాకు

किरण, स्त्री० సూర్యకిరణము; కాంతికిరణము

किरणमाली, पुं० సూర్యుడు; सूर्य

किरमिच, पुं० ముతకజనపనారపట్టా; కిత్తనారగుడ్డ Canvas

क़िरमिज़, पुं० బూడిదరంగుతోకలసిన ఎరుపురంగు; ఈరంగుగలగుఱ్ఱము

क़िरमिज़ी, वि० బూడిదరంగుతోకలసిన ఎరుపురంగుగల

किरराना, अ० क्रि० కోపముతోపళ్ళుపటపటకొరకుట; కిర్రుకిర్రుమనిశబ్దము వచ్చుట

किरांची, स्त्री० గూడ్సు బండి పెట్టె; బరువుబండి

किरात, पुं० శివుడు; గుఱ్ఱపువాడు; బోయవాడు; ప్రాచీనఅడవిజాతి

किरातिनी, स्त्री० కిరాతస్త్రీ; బోయస్త్రీ

किराती, स्त्री० కిరాతస్త్రీ; కిరాతస్త్రీ వేషములోనున్న పార్వతి; చామరము నువీచుస్త్రీ; తార్పుడుకత్తె; స్వర్గలోకపుగంగ

किराना, पुं० ఉప్పుపప్పు మొ॥ చిల్లరసామాన్లు स० क्रि० చెరుగుట; తూర్పారబోయుట

किरानी, पुं० ఆంగ్లేయులఆఫీసులోపని చేయుగుమాస్తా; యూరపుఖండవాసులకును ఆసియాఖండవాసులకును పుట్టిన ఒకసంకరజాతివాడు

किराया, पुं० బాడుగ; అద్దె, రైలు చార్జి

किरायादारी, स्त्री० అద్దెకు వుండుట; అద్దెకుఏదైనా వస్తువు తెచ్చి వాడుకొనుట

किरायानामा, पुं० అగ్రిమెంటు; ఖరారుపత్రము; అద్దెపత్రము

किरायेदार, पुं० అద్దెకున్నవాడు; బాడుగకుతీసుకొనినవాడు

किरासन, पुं० కిరసనాయిలు

किरिच, स्त्री० दे० किरच

किरिम, पुं० పురుగు कीड़ा

किरिया, स्त्री० శపథము; శ్రాద్ధకర్మ; ఒట్టు; కర్తవ్యము

किरिस्तान, पुं० క్రైస్తవుడు;

किरीट, पुं० కిరీటము; జుట్టు; ముడి; తురాయి; శిఖ

किरीरा, स्त्री० క్రీడ; పరిహాసము

किरोलना, स० क्रि० గోకుట; గీరుట

किर्तनिया, पुं० కీర్తనపాడువాడు

किर्दगार, पुं० భగవంతుడు; परमात्मा

किलक, स्त्री० पुं० హర్షధ్వని; కిలకిలలాడుట; కలములు తయారు చేయు కాకి వెదురు

किलकन, स्त्री० హర్షధ్వని

किलकना, अ० क्रि० పిల్లలు హర్షధ్వని చేయుట

किलकार, स्त्री० హర్షధ్వని; किलकारी

किलकारना, अ० क्रि० బిగ్గరగాఅరచుట; హర్షధ్వనిచేయుట

किलकारी, स्त्री० హర్షధ్వని किलकार

किलकिल, स्त्री० పోట్లాట; पुं० హర్షధ్వని

किलकिला, स्त्री० హర్షధ్వని; पुं० సముద్రఘోష; ఒక సముద్రము; చేపలనుతినుఒకపక్షి

किलकिलाना, अ० क्रि० హర్షధ్వని చేయుట

किलकिलाहट, स्त्री० హర్షధ్వని; किलकारी

किलनी, स्त्री० గోమారి; పిడుజు; కుక్కపేను

किलबिलाना, अ० क्रि० కలవరపడుట; పురుగులు లుకలుకలాడుట; ప్రాకులాడుట

किलवाना, स० क्रि० మేకులుకొట్టించుట; మంత్రాదులద్వారా భూతబాధనిరోధించుట

क़िला, पुं० కోట; दुर्ग

किलाया, किलावा } पुं० ఏనుగుమెడలోనిత్రాడు

किलास, पुं० దేహమునందుకలుగుపొడ (శోఫ)

किलासी, वि० వంటినిండాపొడగల వాడు

क़िलेदार, पुं० దుర్గాధిపతి
क़िलेदारी, स्त्री० దుర్గాధిపతి పదవి లేక పని
क़िलेबंदी, स्त्री० రక్షణకై కట్టుదిట్టము చేయుట; దుర్గనిర్మాణము
किलोमीटर, पुं० సుమారు ఐదుఫర్లాంగుల దూరము
क़िलोल, पुं० ఆనందము; ఆట; పెద్ద యల
किल्बिष, पुं० పాపము; తప్పు; అపరాధము; రోగము
क़िल्लत, स्त्री० ఇబ్బంది; సంకోచము; లోటు; అరుదు
किल्ला, पुं० పెద్దమేకు; గుంజ
किल्ली, स्त्री० తాళపుచెవి; చిన్నచెల; చిన్నమేకు; గడియ; చిన్న గూటము; యంత్రము త్రిప్పెడిపిడి
किवाड़, } पुं० తలుపు; कपाट
किवार, }
किशमिश, स्त्री० ఎండుద్రాక్ష; किसमिस
किशमिशी, वि० ద్రాక్ష వన్నెగల; ద్రాక్షసంబంధమైన;
किशलय, पुं० చిగురుటాకు; कोंपल
किशोर, पुं० కుమారుడు 11—15 సంవత్సరములబాలుడు
किशोरक, पुं० పిల్లవాడు
किशोरी, स्त्री० కన్య; कन्या
किश्त, स्त्री० చదరంగపుఆటలో రాజు ఏదేనిపావుచే చిక్కుట; వాయిదా పైకము
किश्तकार, वि० వ్యవసాయదారుడు कृषक
किश्तकारी, स्त्री० వ్యవసాయము; खेती
किश्ती, स्त्री० పడవ; పెద్దపళ్లెము;
किश्तीनुमा, वि० పడవ ఆకారముగల
किश्तीबान, पुं० పడవ నడుపు వాడు; मल्लाह
किसबत, स्त्री० మంగలిపొది; A barbers wallet
किसमिस, स्त्री० ఎండుద్రాక్ష; किशमिश
किसल, } पुं० చిగురుటాకు; कोंपल
किसलय, }
किसान, पुं० రైతు; खेतिहर
किसान लोग, पुं० రైతాంగము
किसानी, स्त्री० వ్యవసాయము; खेती
क़िस्त, स्त्री० అంశము; పైకముచెల్లించు వాయిదా
क़िस्तख़िलाफ़ी, स्त्री० వాయిదాప్రకారము పైకము చెల్లించక పోవుట
क़िस्तबंदी, स्त्री० వాయిదాలపద్ధతిన పైకము చెల్లించుట
क़िस्त-ब-क़िस्त, क्रि० वि० ఒక్కొక్క వాయిదా చొప్పున
क़िस्तवार, क्रि० वि० వాయిదాల వంతున
क़िस्म, स्त्री० రకము; పద్ధతి; విధము
क़िस्मत, स्त्री० అదృష్టము; ప్రారబ్ధము; కమిషనర్ అధికారమందున్న ప్రాంతము

क़िस्मत आज़माई, स्त्री० అదృష్టపరీక్ష
क़िस्मतवर, वि० అదృష్టవంతుడు; भाग्यवान
क़िस्सा, पुं० కథ; పోట్లాట; వృత్తాంతము
क़िस्सा कहानी, स्त्री० కల్పితవిషయము; అర్థము లేనిమాట
क़िस्सा कोतह, क्रि० वि० క్లుప్తముగా; సారాంశమేమనగా
क़िस्साख़्वाँ, क़िस्सागो, } वि० ఇతరులకు కథలు చెప్పువాడు
क़िस्सा ख़्वानी, क़िस्सागोई, } स्त्री० కథలు చెప్పుట లేక వినుట
किहुनी, स्त्री० మోచెయ్యి; कुहनी
कीक, पुं० గలభా; పిచ్చికేక; పెద్దఅరుపు
कीकना, अ० क्रि० పెద్దగాఅరచుట: పిచ్చికేకవేయుట
कीकर, पुं० తుమ్మచెట్టు बबूल
कीचड़, पुं० జారుడు బురద; మురికి; నాచు; బంకమన్ను; అడుసు; కంటిపుసి
कीट, पुं० పురుగు; कीड़ा
कीड़ा, पुं० క్రిమి; పురుగు; ఎగురులేక ప్రాకెడు జంతువు; పాము
कीड़ी, स्त्री० చిన్నపురుగు; చీమ
कीना, पुं० ద్వేషము; वैर
कीनाकश, कीनापखार, कीनावर, } वि० ద్వేషించువాడు; द्वेषी
कीप, कीफ़, } स्त्री० గెరాటు, A Funnel
क़ीमत, स्त्री० ధర; విలువ; యోగ్యత
क़ीमती, वि० ఎక్కువ వెలగల; విలువగల [సపుముక్కలు
क़ीमा, स्त्री० కైమా; చిన్న చిన్నమాం
कीमिया, स्त्री० రసాయనము; రసవాదము; వెండి బంగారములు చేయు విధము
कीमियागर, पुं० రసవాది; నేర్పరి; ఇతర లోహములను బంగారముగా మార్చెడి వాడు
कीमियागरी, स्त्री० గొప్పనైపుణ్యము; వెండి బంగారములు చేయుట
कीमियादाँ, त्रि० పాదరసముమొ॥ వానితో వెండి బంగారములు చేయుట తెలిసినవాడు
कीमियादानी, स्त्री० పాదరసముమొ॥ వానితోవెండి బంగారము చేయుట
कीमियासाज़, बि० दे० कीमियागर
कीमियासाज़ी, स्त्री० दे० कीमियागरी
कीर, पुं० చిలుక; పిట్టలు కొట్టువాడు; సర్పము; మాంసము; కాశ్మీర్
कीरति, स्त्री० కీర్తి; यश
कीर्ण, वि० వ్యాపించియున్న; చెల్లాచెదరయిన; కప్పబడిలేక మాయబడియున్న
कीर्तन, पुं० పొగడుట; భజన; హరికథ చెప్పుట; చెప్పుట

कीर्तनिया॰ पुं॰ పొగడువాడు; హరికథ చెప్పువాడు; భజనచేయువాడు

कीर्तित॰ वि॰ పొగడబడిన; చెప్పబడిన; ప్రసిద్ధికెక్కిన

कीर्तिस्तंभ॰ पुं॰ కీర్తికిజ్ఞాపక చిహ్నముగా స్థాపించు స్తంభము; చరిత్రాత్మకమైన ఒక హిందీనాటకము

कील॰ स्त्री॰ ముల్లు; సీల; మేకు; గూటము; ముక్కుపుడక; గసిక

कीलक॰ पुं॰ మేకు; యంత్రమధ్య భాగము; గూటము; ఇతరమంత్రముల ప్రభావమును తగ్గించుమంత్రము

कीलन॰ पुं॰ అడ్డగించుట; కట్టివేయుట

कीलना॰ स॰ क्रि॰ ఏదేవిమంత్ర ప్రభావమును పోగొట్టుట; వశపరచుకొనుట; మేకుదిగకొట్టుట; గుంజపాతుట; బంధించుట

कीला॰ पुं॰ పెద్దమేకు; ముల్లు; గూటము

कीलाल॰ पुं॰ అమృతము; నీరు; నెత్తురు; తేనె; పశువు

कीलित॰ वि॰ బంధింపబడిన; దిగగొట్టబడిన; కట్టబడిన; నిరోధింపబడిన; మంత్రములచే వశపరచుకొనబడిన; కూర్పబడిన

कीली॰ स्त्री॰ మేకు; బండియిరుసు; తలుపుగడియ

कीश॰ पुं॰ కోతి; సూర్యుడు; పక్షి

कीस॰ पुं॰ చిన్న సంచి; కోతి

कीसा॰ पुं॰ జేబు; చిన్నసంచి

कुँअर, पुं॰ బాలుడు; రాకుమారుడు

कुँअरि॰ स्त्री॰ బాలిక; రాకుమారి

कुँआ॰ पुं॰ బావి; कूप

कुँआरा, पुं॰ అవివాహితుడు; బ్రహ్మచారి

कुँआरी॰ स्त्री॰ కన్య; పెండ్లికాని పిల్ల
वि॰ स्त्री॰ పెండ్లికానిది

कुँई स्त्री॰ కలువ; తెల్లకలువతీగ

कुंकुम॰ पुं॰ కుంకుమ; సింధూరము; కుంకుమపువ్వు

कुंकुमा, पुं॰ ఎర్రని బుక్కాపొడి నింపు లక్క గొట్టము

कुंचन, पुं॰ ముడుచుకొనుట; వంకరగుట

कुंचिका, स्त्री॰ వెదురురెమ్మ; తాళపుచెవి

कुंचित॰ वि॰ వంకరయిన; ముడుచుకొనిన; ఉంగరములు తిరిగిన (వెంట్రుకలు)

कुंज, पुं॰ ఒడ్డు; మూల; పొదరిల్లు

कुंजकुटी, स्त्री॰ } లతాగృహము
कुंजकुटीर,पुं॰ }

कुंजगली, स्त्री॰ లతలతో కప్పబడిన మార్గము; ఇరుకుసందు [డిజాతి

कुँजड़ा॰ स्त्री॰ కూరగాయలమ్మి జీవించె

कुंजर॰ पुं॰ ఏనుగు; వెంట్రుక; 8 సంఖ్య;
वि॰ శ్రేష్ఠమైన

कुंजरारि॰ पुं॰ సింహము; सिंह

कुँजरी, स्त्री॰ ఆడయేనుగు; हथिनी

कुंजल॰ पुं॰ పులియబెట్టిన కడుగుపిండి; మజ్జిగతేట; ఏనుగు

कुंजा॰ पुं॰ చిన్నమట్టిపిడత; చిన్న గ్రామము

कुंजित. वि॰ పొదరిండ్లతో నిండియున్న; ప్రతిధ్వనించిన

कुंजी॰ स्त्री॰ తాళపుచెవి; టీకాతాత్పర్యము; పుస్తకములగైడు (Guide)

कुंठ॰ वि॰ సోమరియైన; మందబుద్ధియైన; మొక్కపోయిన

कुंठित वि॰ మొక్కపోయినట్టి; మూర్ఖుడైన; పనికిరాని; నెమ్మదియైన

कुंड॰ पुं॰ అగ్నిగుండము; నీటికుండ; నీటితొట్టి; తొట్టి

कुंडरा॰ पुं॰ పెద్దకుండ; నెత్తిగుడ్డచుట్ట

कुंडल॰ पुं॰ చెవిపోగులు; గుండ్రము; ఒకహిందీ ఛందము

कुंडलिनी॰ स्त्री॰ జిలేబీచుట్ట; ఆదిశక్తిరూపవిశేషము

कुंडलिया॰ स्त्री॰ హఠయోగపుశక్తి విశేషము (ఒకమాంసగ్రంధి); ఒక హిందీఛందము

कुंडली॰ स्त्री॰ జన్మపత్రిక; నెత్తిగుడ్డచుట్ట; జిలేబీచుట్ట; మచ్చులజింక; पुं॰ పాము; నెమలి

कुंडा. पुं॰ పెద్దమట్టికుండ; తలుపుగొళ్లెములేక యినుపకొక్కెము

कुंडिका. स्त्री॰ కమండలువు; సన్నని మెడగల చెంబు; మట్టిపాత్ర

कुंडी॰ स्त्री॰ తలుపుగొళ్లెము; శిరస్త్రాణవిశేషము; చిన్నమట్టిపాత్ర; రాచిప్ప

कुंत पुं॰ ఈటె; పేను

कुंतल. पुं॰ వెంట్రుక; చిన్నగిన్నె; నాగలి; యవలు; ప్రాచీన దేశవిశేషము

कुंद॰ पुं॰ తామరపువ్వు; తొమ్మిదిసంఖ్య; గన్నేరుచెట్టు; वि॰ మొక్కపోయిన; స్తబ్ధమైన

कुंदन॰ पुं॰ మేలిమిబంగారము; वि॰ నిర్మలమైన; కాంతిగల; ఆరోగ్యముగానున్న

कुंदरू. पुं॰ దొండపండు; దొండతీగ

कुंदा, पुं॰ పెద్దకొయ్య మొద్దు; పిడి; తుపాకిమడిమ; పక్షిరెక్క; పాలకోవా

कुंदी॰ स्त्री॰ బట్టలుబాగుచేయునపుడు కొయ్యపలకతోకొట్టుట

कुंदीगर. पुं॰ బట్టలుబాగుచేయువాడు

कुंदेरना, स॰ क्रि॰ గీకుట; చీల్చుట; తరిమనపట్టుట

कुंदेरा॰ वि॰ తరిమనపట్టువాడు; గీకులేక చీల్చువాడు

कुंभ॰ కుండ; ఏనుగుకుంభస్థలము; ఒకరాశి; తల; 12 సం॥ల కొకసారివచ్చు పండుగ

कुंभकार॰ पुं॰ కుమ్మరి; కోడిపుంజు; పాము; గుడ్లగూబ

कुंभी, पुं० ఏనుగు; మొసలి; కుంభీపాకనరకము; स्त्री० చిన్నవంటకుండ; నావ

कुंभीपाक, पुं० ఒక నరకము

कुँवर, पुं० బాలుడు; రాకుమారుడు

कुँवरि, कुँवरी, स्त्री० రాకుమారి; అవివాహిత; 10-12 సంవత్సరముల బాలిక

कुँवाँ, पुं० బావి; कुआँ

कुँवारा, पुं० అవివాహితుడు; कुँआरा

कुआर, पुं० ఆశ్వయుజమాసము; आश्विन

कुआरा, वि० ఆశ్వయుజ మాసములో జరుగునట్టి

कुइयाँ, स्त्री० చిన్నబావి;

कुई, स्त्री० చిన్నబావి; తెల్లకలువ

कुकड़ना, अ० क्रि० ముడుచుకొనుట; బిడియపడుట

कुकड़ी, स्त्री० నూలువిచ్చు; లేకకండె; జొన్నకంకి, కోడిపెట్ట

कुकरी, स्त्री० కోడిపెట్ట; मुर्गी

कुकर्म, पुं० చెడుపని; పాపకార్యము

कुकर्मी, वि० చెడుపనులకలవాడు; పాపాత్ముడు

कुकुर, पुं० కుక్క; ఒకపాము

कुकुरखाँसी, स्त्री० కోరింత దగ్గు; పొడి దగ్గు

कुकुरदंत, पुं० గొగ్గిపన్ను

कुकुरदंता, वि० గొగ్గి పన్నుకలవాడు

कुकुरमाछी, स्त्री० గోమారి; कुकुरौंछी

कुकुरमुत्ता, पुं० పుట్ట (కుక్క) గొడుగు; Fungus

कुकुरौंछी, स्त्री० గోమారి; कुकुरमाछी

कुक्कुट, पुं० కోడిపుంజు; అగ్నికణము

कुक्कुभ, पुं० అడవి కోడిపుంజు

कुक्कुर, पुं० కుక్క; మాచిపత్రి

कुक्षि, स्त्री० పొట్ట; బొరియ; గర్భాశయము; పెద్దగుహ;

कुखेत, पुं० చెడు పొలము

कुख्यात, वि० చెడ్డ పేరు గల; बद-नाम

कुख्याति, स्त्री० చెడ్డపేరు; बदनामी

कुगति स्त्री० దుర్గతి; దుర్దశ

कुगहनि, स्त्री० హఠము; వక్రబుద్ధి; మొండిపట్టుదల

कुघात, पुं० మోసము; చెడ్డ చోటు; అనుకూలము కానికాలము

कुचकुचा, वि० దంచబడిన; మర్దించబడిన

कुचकुचाना, स० क्रि० మాటిమాటికినొటుట లేక గ్రుచ్చుట; కొంచెముగాదంచుట లేక త్రొక్కుట

कुचक्र, కుట్ర; षडयन्त्र

कुचक्री, पुं० కుట్రదారుడు; साजिश

कुचना अ० क्रि० ముడుచుకొనుట; सिकुड़ना

कुचर, वि० దేశద్రిమ్మరి; పరుల దోషములనెంచువాడు

कुचलना, स० क्रि० కాలరాయుట; త్రొక్కుట; దంచుట; పొడిచేయుట; నలుచుట;

कुचाल, स्त्री० దుర్మార్గము; చెడ్డనడవడిక; టక్కరితనము

कुचाली, वि० టక్కరి; దుష్టుడు

कुचेल, वि० दे० कुचैल

कुचेष्टा, स्त्री० చెడునడత

कुचैल, वि० మిక్కిలిచినిగిన లేక మురికిగుడ్డలు ధరించిన; पुं० మురికిగుడ్డ

कुचैला, वि० మురికిగానున్న; మురికి గుడ్డలు ధరించిన

कुछ, वि० కొంచెము; ఏదేని; కొన్ని

कुछ एक, वि० కొలది; थोड़ा सा

कुछ ऐसा, वि० అసామాన్యమైన; विलक्षण

कुछ-का-कुछ, वि० ఒకదానికి మరొకటిగా; విపరీతముగా; అసంగతముగా

कुछ कुछ, क्रि० वि० కొద్దికొద్దిగా; కొందరు కొందరుగా

कुछ-न-कुछ, क्रि० वि० ఒకించుక; थोड़ा-बहुत

कुछ हो-अव्य ఏమయిననుసరే

कुछेक, वि० కొన్ని; కొలది

कुज, पुं० చెట్టు; అంగారకుడు; అంగారక గ్రహము; మంగళవారము

कुजन्मा, वि० నీచజాతిలో జన్మించిన

कुजस, पुं० అపకీర్తి; बदनामी

कुट, पुं० చెట్టు; గుడిసె; ఇల్లు; కోట; పర్వతము; నీళ్ళకుండ; దంచబడినది

कुटका, पुं० తునక; విరిగినముక్క

कुटकी, स्त्री० దోమలాంటి చిన్న ఈగ; ఒక మందు దినుసు

कुटनपन, कुटनपना, कुटनपेशा, } पुं० తార్పుడు వృత్తి; పోట్లాట పెట్టుట

कुटनहारी, स्त्री० వడ్లుదంచుస్త్రీ

कुटना, अ० क्रि० దంచబడుట; కొట్టబడుట; पुं० తార్పుడుగాడు; కొండెములు చెప్పువాడు; దంపుడు పనిముట్టు

कुटनाई, स्त्री० दे० कुटनपन

कुटनाना, स० क्रि० స్త్రీలను మోసగించి వ్యభిచారవృత్తియందు ప్రవేశపెట్టుట

कुटनापन, कुटनापा, } पुं० दे० कुटनपन

कुटनी, स्त्री० తార్పుడుగత్తె; పోట్లాట పెట్టు స్త్రీ

कुटर, पुं० కవ్వము; कुठर

कुटवाना, स० क्रि० దంపించుట; త్రొక్కించుట

कुटाई, स्त्री० వడ్లదంపుడు; దంపుడు కూలి

कुटिका, कुटिया, } स्त्री० చిన్నగుడిసె; झोंपड़ी

कुटिल, वि० వంకరగల; మోసముగల; దుష్టమైన पुं० దుష్టుడు

कुटिलता, स्त्री० } దుష్టత; అవినీతి;
कुटिलपन, पु० } వక్రత; నిర్దయత;
कुटिलाई, स्त्री० } వక్రబుద్ధి

कुटी, स्त्री० గుడిసె; కుటీరము; झोंपड़ी

कुटी-उद्योग, पु० కుటీర పరిశ్రమలు

कुटीर, पु० గుడిసె; कुटी

कुट्नी, स्त्री० తార్పుడు గత్తె; कुटनी

कुटुम, पु० కుటుంబము; परिवार

कुटेक, पु० మొండిపట్టు

कुटेव, स्त्री० దురభ్యాసము लत [కూలి

कुटौनी, स्त्री० వడ్లదంపుడు; దంపుడు

कुट्टक, पु० భేదించువాడు; దంచు, నూరు లేక రుబ్బువాడు

कुट्टनी, स्त्री० తార్పుడు గత్తె; పోట్లాట పెట్టుస్త్రీ; కొండెములు చెప్పుస్త్రీ

कुट्टा, पु० రెక్కలువిరిచినపావురము

कुट्टित, वि० నూర బడిన; దంచబడిన; రుబ్బబడిన; భేదింపబడిన

कुट्टिनी, स्त्री० दे० कुट्टनी

कुट्टिम, पु० రాతికట్టడపునేల; తిన్నె; రత్నములగని; గుడిసె; దానిమ్మ

कुट्टी, स्त्री० చొప్ప మొ॥ పశువుల మేతను ముక్కలు ముక్కలుగా కోయుట; ఈ విధముగా కోయబడిన పశువుల మేత; కాగితపు గుజ్జు; పిల్లల మైత్రి భంగము

कुठर, కవ్వము; कुटर

कुठला, पु० వడ్లపాతర; వడ్లగాదె; వడ్లబాన

कुठाँव, स्त्री० దెబ్బచోటు

कुठाट, पु० దురాలోచన; చెడ్డపని

कुठार, पु० గొడ్డలి; గండ్రగొడ్డలి वि० నాశము చేయునట్టి

कुठारक, पु० గొడ్డలి

कुठारघात, } पु० గొడ్డలిదెబ్బ; బల
कुठाराघात, } మైనగాయము

कुठारी, स्त्री० చిన్నగొడ్డలి

कुठाली, स्त्री० కంసాలివానిమూస

कुठिला, पु० दे० कुठला

कुठौर, पु० దెబ్బచోటు; అదనుకానిఅదను

कुड़कुड़ाना, अ० क्रि० గొణుగుట; గుర్రుమనుట; లోలోనకుములుట; स० क्रि० పొలములోని పశువులనులేక పక్షులను పారదోలుట [చుట

कुड़कुड़ी, स्त्री० పొట్టలో పేగులు అరు

कुड़बुड़ाना, अ० क्रि० లోలోనకుములుట; గొణుగుట; సణుగుట

कुड़मा, पु० జాతి; కుటుంబము

कुड़माई, स्त्री० వివాహనిశ్చితార్థము

कुड़री, स्त्री० చుట్టకుదురు; నెత్తిగుడ్డ చుట్ట; నదిమలుపు

कुडौल, वि० కురూపియైన; बेडौल

कुड्य, पु० గోడ; दीवार

कुढंग, पु० చెడుపద్ధతి; చెడునడత

कुढंगा, वि० తీరుతెన్నులేని; మూర్ఖుడు

कुढंगी, वि० చెడునడతగల

कुढ़न, स्त्री० క్రోధము; మనస్తాపము; ద్వేషము

कुढ़ना॰ अ० क्रि० లోలోనవిసుగుబడుట: విసుగుకొనుట ద్వేషించుట: కోపపడుట

कुढब: वि० వికారమైన: కఠినమైన

कुढाना, स० क्रि० కోపముతెప్పించుట; ఏడ్పించుట; విసిగించుట; బాధించుట

कुतक, } पु० బొటనవ్రేలు: గద;
कुतका॰ } బడిత; దుడ్డుకర్ర: అధికారదండము

कुतना, अ० क्रि० ఊహింపబడుట: అంచనావేయబడుట

कुतरन, स्त्री० కొరకబడిన తునియ: తగ్గింపబడినడబ్బు

कुतर्क॰ पु० వితండవాదము; वितंडा

कुतर्की, पु० వదరుబోతు; వితండవాది

कुतल॰ पु० భూమి: ప్రపంచము: ఒకలోకము

कुतवाल॰ पु० పోలీసు ఇనస్పెక్టరు

कुतवाली, स्त्री० పోలీసు ఇనస్పెక్టరు పదవి లేక పని; ప్రధాన పోలీసు స్టేషను

कुताही॰ स्त्री० సంక్షేపము: లోటు; లోపము

कुतिया॰ स्त्री० ఆడకుక్క: कुत्ती

कुतुक, पु० కౌతూహలము; उत्सुकता

कुतुप, पु० తోలుతోకుట్టిన పాత్ర; (సిద్దె)

कुतुब॰ पु० పుస్తకములు; (किताब का बहु०

क़ुतुब॰ पु० ధ్రువనక్షత్రము

कुतुबखाना, पु० గ్రంథాలయము

क़ुतुबनुमा, पु० దిక్సూచి యంత్రము

कुतूहल, पु० ఆశ్చర్యము: సంతోషము; క్రీడ; ప్రబలవాంఛ; ఆసక్తి

कुतूहली, वि० అత్యంతాసక్తిగల, జిజ్ఞాసగల: ఉల్లాసముగల; క్రీడాభిలాషియైన

कुत्ता, पु० కుక్క: నీచుడు

कुत्ती, स्त्री० ఆడకుక్క: कुतिया

क़ुत्बनुमा, पु० దిక్సూచి

कुत्र॰ क्रि० वि० ఎక్కడ कहाँ

कुत्सन, पु० నిందించుట

कुत्सा, स्त्री० నింద निंदा

कुत्सित॰ त्रि० నీచము; నికృష్టము; [నీచుడు

कुथ॰ पु० దర్భ; ఏనుగుమీదపరచెడి ఎర్రకంబళి

कुथना॰ अ० क्रि० చావుదెబ్బలుతినుట

कुदकना, अ० क्रि० దుముకుట; कूदना

कुदक्कड़॰ वि० దుముకునట్టి: पु० దుముకువాడు

कुदक्का॰ पु० కుప్పిగంతులు

क़ुदरत॰ स्त्री० ఈశ్వరశక్తి; ప్రకృతి; అధికారము: పనితనము; సృష్టిరచన; సామర్థ్యము

क़ुदरती॰ वि० దైవికము; ప్రాకృతికము; స్వాభావికము

कुदरा॰ पु० పార कुदाल

कुदलाना, अ० क्रि० గంతులువేయుచూపోవుట

कुदाँव, पुं० దుస్థితి; ఇబ్బంది; విషమస్థితి; చెడ్డచోటు; కుట్ర

कुदाई, वि० మోసగాడు; విశ్వాస ఘాతకుడు

कुदाम पुं० చెల్లనినాణెము; దొంగ నాణెము

कुदाल, कुदाली, स्त्री० గుద్దలి; త్రవ్వుకోల; గడ్డపార; పార

कुदिन, पुं० చెడ్డరోజులు

कुदूरत, स्त्री० మాలిన్యము; ద్వేషము

कुद्दाल, पुं० గుద్దలి; కోవిదారవృక్షము

क़ुद्दूस, वि० అత్యంత పవిత్రమైన: पुं० భగవంతునికిగల పేరు

क़ुद्रतन, क्रि० वि० భగవంతుని పరముగా

क़ुदसी, वि० పవిత్రమైన; पुं० దేవత; సజ్జనుడు

कुनकुना, वि० గోరువెచ్చని (నీరు)

कुनबा, पुं० కుటుంబము; परिवार

कुनबी, पुं० గృహస్థుడు; వ్యవసాయము ప్రధానవృత్తిగాగల యొకజాతి

कुनवा, वि० తరిమెనపట్టువాడు; खरादी

कुनह, पुं० పాతవైరము; शत्रुता

कुनही, वि० పగబూనినవాడు; द्वेषी

कुनाई, स्त्री० రంపపుపొట్టు; తరిమిన పట్టుట లేక అందులకిచ్చుకూలి; బొగ్గునుసి

कुनिया, पुं० తరిమెనపట్టువాడు; అంచనా వేయువాడు

कुनैन, स्त्री० క్వైనామందు; Quinine

कुपंथ, पुं० చెడుమార్గము; చెడ్డనడవడిక

कुपंथी, वि० చెడ్డబుద్ధిగల; చెడుమార్గగామి

कुपथ, पुं० చెడుమార్గము; అపథ్యము

कुपथ्य, पुं० హానికరమైన ఆహారము

कुपना, अ० क्रि० కోపపడుట; कोपना

कुपाठ, చెడ్డసలహా; कुमंत्रणा

कुपात्र, वि० అయోగ్యుడు, దానము పుచ్చుకొనదగని

कुपित, वि० కోపించిన; क्रुद्ध

कुप्पा, पुं० నెయ్యి; నూనె మొ॥ వుంచు తోలుసిద్దె

कुप्पी, स्त्री० చిన్నతోలుసిద్దె

कुप्रबन्ध, पुं० గుడ్డిదర్బారు; అవ్యవస్థ

कुफ़्फ़ार, पुं० "काफ़िर" का बहु० दे० काफ़िर

कुफ़र, कुफ्र, कुफ़्र, पुं० మహమ్మదీయమతమునకు భిన్నమైనమతము; నాస్తికత; కృతఘ్నత; నమ్మకములేమి; విగ్రహారాధన

क़ुफ़ल, पुं० తాళముచెవి; కప్పుతాళము; తాళపుబుర్ర

क़ुफ़ली, स्त्री० మరచీల; ఐస్‌క్రీము; ఐస్‌క్రీము తయారుచేసెడి మూసవంటి గొట్టము

कुब, पुं० గూని; వంపు

कुबजा, स्त्री० గూనిస్త్రీ; కొంకికర్ర

कुबड़ा, पुं० గూనివాడు; वि० వంగిన నడుముగల; వంకరగానున్న

कुबड़ी, स्त्री० గూనిస్త్రీ: కొంకికర్ర

कुबानि, स्त्री० దురభ్యాసము: टेव

कुबानी, पु० చెడ్డవ్యాపారము: అశుభ వాక్కు

कुबुद्धि, स्त्री० మూర్ఖత్వము: దుర్బుద్ధి: वि० మూర్ఖుడు

कुबेला, स्त्री० తగనికాలము; చెడ్డకాలము

कुब्ज, वि० గూనివాడు: पु० గూని: వంకర; ఒకవాతరోగము [గూనిస్త్రీ

कुब्जा, स्त्री० కంసుని గూనిదాసి:

कुब्बा, } पु० గూను; ఉబ్బు: గాజు
कुब्बा, } గోళము

कुमंत्र, पु० } చెడ్డ సలహా: कुपाठ
कुमंत्रणा, स्त्री० }

कुमक, स्त्री० సహాయము: పక్షపాతము; కుమ్మకు; దురభిప్రాయము

कुमकी, वि० కుమ్మకైన: సాయమైన; దురభిప్రాయముగల; పక్షపాతముగల स्त्री० మగఏనుగుల పట్టుటకు సహాయపడు ఆడఏనుగు

कुमकुम, पु० కుంకుమ: లక్కగొట్టము: కుంకుమపువ్వు

कुमकुमा, पु० లక్క కొట్టము: పిచకారు గొట్టము: అలంకారపు మాలలు తయారు చేయుట కుపయోగించు కంచుగొట్టము

कुमाच, पु० పట్టువస్త్ర విశేషము

कुमार, पु० కార్తికేయుడు: బంగారు; రాకుమారుడు; గుఱ్ఱపు పిల్ల: చిలుక; యువరాజు; కొడుకు: ఐదేండ్లలోపు బాలుడు वि० వివాహముకాని

कुमारक, पु० కుమారుడు; కంటిపాప

कुमारतंत्र, पु० బాలచికిత్సాగ్రంథము

कुमारिका, } स्त्री० కుమార్తె: పార్వతి:
कुमारी, } సీత; పెండ్లికాని అమ్మాయి; 10-12 ఏండ్లవయస్సు గలకన్య वि० అవివాహితయైన

कुमार्ग पु० చెడుమార్గము; చెడ్డబుద్ధి: భక్తిహీనత

कुमार्गी, वि० భక్తిలేని; దుర్మార్గమైన;

कुमुद, पु० విష్ణువు; తెల్లకలువ;

कुमुदनाथ, पु० చంద్రుడు

कुमुदनी, स्त्री० दे० कुमुदिनी

कुमुदिक, वि० కుముదములతో నిండియున్న

कुमुदिनी, स्त्री० కుముదముల సమూహము; తెల్లకలువతీగె: కుముదములతో నిండియున్న జలాశయము

कुमुदिनीनाथ, } पु० చంద్రుడు;
कुमुदिनीपति, } चंद्रमा

कुमेरु, पु० దక్షిణధృవము

कुमोद, पु० दे० कुमुदिनी

कुम्मैत, } पु० నలుపు వన్నె కలిసిన
कुम्मैद, } ఎరుపు రంగు: ఈ రంగుగల గుఱ్ఱము: वि० నలుపువన్నె కలిసిన ఎరుపు రంగు గల

कुम्हड़ा, पु० గుమ్మడి కాయ: బూడిద గుమ్మడి

कुम्हड़े की बतिया, स्त्री० అసమర్థుడు; గుమ్మడి పిందె

कुम्हड़ौरी, स्त्री० గుమ్మడి వడియము

कुम्हलाना, अ० क्रि० వాడిపోవుట; సమిలిపోవుట; కాంతిహీనమగుట

कुम्हार, पु० కుమ్మరి; कुंभकार

कुम्हारिन, स्त्री० కుమ్మరిస్త్రీ

कुम्ही, स्त्री० నీటినాచుమొక్కలు

कुयश, पु० అపకీర్తి; बदनामी

कुरंग, पु० జింక; చెడులక్షణము; కత్తి వన్నె కలసిన ఎరుపు రంగు గుఱ్ఱము; वि० చెడ్డరంగుగల

कुरंगक, } पु० జింక; मृग
कुरंगम, }

कुरंगिन, स्त्री० ఆడలేడి; हिरनी

कुरंड, पु० బుడ్డ

कुरकी, स्त्री० జప్తు; సర్కారు వేలము పాట

कुरकुर, पु० పెళపెళమను ధ్వని; కరకరమను ధ్వని

कुरकुरा, वि० కరకరలాడెడు; పెళుసైన

कुरकुराना, अ० क्रि० పెళపెళమనుట; కరకరమనుట

कुरकुराहट, स्त्री० కరకరమనుధ్వని

कुरकुरी, स्त्री० సన్నని మెత్తటి ఎముక; గుఱ్ఱపుజబ్బువిశేషము

कुरता, पु० చొక్కా; బిగువైనతొడుగు

कुरती, स्त्री० వదులురవిక; జాకెట్టు

कुरना, स० क्रि० కుప్పగాపోయుట; ఒక్కసారిగా కాయుట అ० क्रि० కుప్పగాపోయబడుట; ఒక్కసారిగా కార్చబడుట

क़ुरबान, पु० బలి; త్యాగము; वि० బలివ్వబడిన; త్యాగముచేయబడిన

क़ुरबानगाह, स्त्री० బలివ్వబడుస్థానము

क़ुरबानी, स्त्री० పశుబలి; ప్రాణత్యాగము; ఆత్మసమర్పణ

कुरमा, पु० కుటుంబము; परिवार

कुरर, पु० క్రౌంచపక్షి; क्रौंच

कुरलना, अ० क्रि० పక్షులు కిలకిలారవము చేయుట

कुरलाई, स्त्री० పక్షులకలకలారవము

कुरवारना, स० क्रि० త్రవ్వుట; గీరుట

कुरसी, स्त्री० కుర్చీ, తరము, కట్టడము నకు ముందు నిర్మించువీఠము

कुरसीनामा, पु० వంశవృక్షము; వంశావళి [గ్రంథము

क़ुरान, पु० ముసల్మానుల పవిత్రమత

क़ुरानमजीद, } पु० కురాన్ (ఆదర
क़ुरान शरीफ़, } సూచకము)

क़ुरानी, वि० కురాన్‌సంబంధమైన; కురాన్‌ను ఒప్పుకొనునట్టి (ముసల్మాను)

कुराह, स्त्री० చెడుమార్గము; మొరకపల్లములుగల మార్గము

कुराहर, पु० కోలాహలము; గందరగోళము

कुराही. वि० చెడునడతగల

कुरिहार. पुं० కోలాహలము; कोलाहल

कुरी. स्त्री० వంశము; సమూహము; ముక్క; దిబ్బ; రాశి

कुरीति. स्त्री० చెడునడత; చెడ్డ ఆచారము

कुरुख. वि० కోపిష్టియైన; ప్రతికూలమైన

कुरेदना स० क्रि० చెక్కడపు పని చేయుట; త్రవ్వుట; గోకుట; గీరుట;

कुरेदनी. स्त्री० కొలిమిలేక బట్టీలోని నిప్పును ఎగద్రోయుతెడ్డు

कुरेर, पुं० క్రీడ; కేళి; ఉల్లాసము

कुरेलना, स० क्रि० दे० कुरेदना

कुर्क. वि० జప్తుచేయబడిన; जब्ती

कुर्कअमीन, पुं० అమీనా; జప్తుచేయు ప్రభుత్వాధికారి

कुर्कनामा, पुं० జప్తుకు కోర్టువారిచ్చు ఆజ్ఞా పత్రము

कुर्की. स्त्री० సర్కారువేలము పాట; జప్తు

कुर्ता, पुं० చొక్కా; कुरता

क़ुर्बागाह. स्त्री० వధస్థలము

क़ुर्बान, पुं० బలి; త్యాగము

क़ुर्बानी. स्त्री० పశుబలి; ఆత్మసమర్పణ; ప్రాణత్యాగము

कुर्मी. स्त्री० వ్యవసాయము వృత్తిగాగల యొక హిందూజాతి

कुर्र, क़ुर्रम } पुं० తార్పుడు గాడు भड़ुआ

क़ुर्स. पुं० బొట్టు; మందుబిళ్ళ;

कुर्सीनशीं, वि० మంచిపదవి యందున్న; హోదాగల

कुर्सीनामा, पुं० వంశవృక్షము; पुश्तनामा

कुर्सीनुमा. वि० కుర్చీ ఆకారముగల

कुलंग, पुं० కోడిపుంజు; కోకిలజాతి; యొకపక్షి

कुल. पुं० వంశము; సముదాయము; గోత్రము; वि० అందరు; అంతయు; మొత్తము

कुलक. पुं० పట్టు; సమూహము; శిల్పుల నాయకుడు वि० మంచి కులమున పుట్టిన

कुलकना. अ० क्रि० మిక్కిలి యానందించుట

कुलकानि. स्त्री० వంశగౌరవము

कुलकुल, पुं० బుడబుడమనెడి శబ్దము

कुलकुला, पुं० పుక్కిలింత

कुलकुलाना. अ० क्रि० పుక్కిలించుట; బుడబుడశబ్దమగుట

कुलक्षण. वि० చెడులక్షణములుగల; पुं० చెడులక్షణము; చెడ్డనడవడిక

कुलचा. पुं० మూలధనము; దేరానడు మనుండు కొయ్యగిలక; పుల్లనినాను రొట్టె

कुलच्छनी. स्त्री० వికారాకృతిగలస్త్రీ; మాంత్రికురాలు

कुलट, पुं० వ్యభిచారి; దత్తపుత్రుడు

कुलटा॰ स्त्री॰ వ్యభిచారిణి; छिनाल

कुलत्थ॰ पुं॰ }
कुलत्थिका॰ स्त्री॰ } ఉలవలు
कलथ पुं॰ } Horse Gram
कुलथी स्त्री॰ }

कुलधर्म॰ पुं॰ కులాచారము

कुलन॰ स्त्री॰ నొప్పి; टीस

कुलना॰ अ॰ क्रि॰ బాగుగానొప్పిపుట్టుట

कुलपति॰ पुं॰ ఇంటియజమాని; కులపెద్ద; మూలపురుషుడు; విశ్వవిద్యాలయ వైస్‌చాన్సిలర్; పదివేల విద్యార్థులకు భోజనము పెట్టిచదువు నేర్పుబ్రహ్మర్షి

कुलफ़॰ पुं॰ తాళము; ताला

कुलफ़त॰ स्त्री॰ మనోవ్యథ; వ్యాకులత

कुलफ़ा पुं॰ ఒక ఆకుకూర

कुलफ़ी, स्त्री॰ మరచీల; ఐస్‌క్రీం; ఐస్‌క్రీం తయారు చేసెడి మూసవంటి ఒక గొట్టము

कुलबधू, स्त्री॰ కులీనురాలు; మర్యాద గలస్త్రీ

कुलबुल, पुं॰ చిన్న చిన్న ప్రాణులు అటు ఇటు తిరుగట

कुलबुलाना, अ॰ क्रि॰ వ్యాకులతజెందుట; ప్రాకులాడుట; చిన్నచిన్న పురుగులన్నియుకలసి అటుఇటు కదులుట

कुलबुलाहट, स्त्री॰ వ్యాకులత; కదలిక; దిగులు; చాంచల్యము

कुलबोरन, पुं॰ వంశనాశకుడు

कुलवंत, वि॰ కులీనుడు; कुलीन

कुलवंती, स्त्री॰ పతివ్రత; మర్యాద గలస్త్రీ; కులీనురాలు

कुलवधू॰ स्त्री॰ కులీనురాలు

कुलवान, वि॰ కులీనుడు; कुलीन

कुलस्त्री॰ स्त्री॰ కులీనురాలు

कुलह, स्त्री॰ } టోపి; ఇసుపటోపి;
कुलहा॰ पुं॰ } వేటాడు పక్షులకళ్ళగంత

कुलही, स्त्री॰ పిల్లలటోపి

कुलांगार॰ पुं॰ కులనాశకుడు; कुलबोरन

कुलाँच॰ स्त्री॰ దుముకు; గంతు

कुलाँचना॰ अ॰ क्रि॰ గంతులువేయుట; దుముకుట

कुलाचार्य, पुं॰ కులగురువు లేక పురోహితుడు

कुलाबा॰ पुं॰ తలుపు బందు; ఇనుప కొక్కెం; ఇటుకల ఆవము; మురుగు కాలువ; గొళ్ళెము; జలదారి

कुलाय॰ पुं॰ పక్షులగూడు; శరీరము; స్థానము

कुलायिका॰ स्त्री॰ పంజరము; జంతు ప్రదర్శనశాల

कुलाल॰ पुं॰ కుమ్మరి; గుడ్లగూబ; అడవి కోడి

कुलालिका, स्त्री॰ दे॰ कुलायिका

कुलाह, पुं॰ రాజమకుటము; स्त्री॰ అష్టమలతలటోపీ [అల్లరి

कुलाहल, पुं॰ కోలాహలము; కేకలు;

कुलिक॰ पुं॰ మంచిశిల్పి; శిల్పుల నాయకుడు; కులశ్రేష్ఠుడు; కులీనుడు

कुलिश. पुं० వజ్రము; పిడుగు: గొడ్డలి; మెరుపు
क़ुली, पुं० కూలివాడు; నౌకరు; రైల్వే కూలీ
क़ुली. वि० కులీనుడైన; पुं० పర్వతము; स्त्री० భార్యఅక్క (వదిన)
कुलीन, पुं० మంచికులమున జన్మించిన వాడు; మర్యాదగలవాడు; మేలుజాతి గుఱ్ఱము; वि० సజ్జనుడు: శుద్ధమైన; నిర్మలమైన
कुलीश, पुं० दे० कुलिश
कुल्फ. पुं० తాళము: क़ुफ़्ल
कुलेल, स्त्री० క్రీడ: ఉల్లాసము; కేళి
कुलेलना. अ० क्रि० ఆడుట: ఉల్లాసముగ కాలము గడుపుట
कुलफ़त, स्त्री० వ్యాకులత; దుఃఖము; మనోవ్యధ
कुल्फ़ी. स्त्री० दे० कुलफ़ी
कुल्य. पुं० ఎముక; మాంసము; కులీనుడు
कुल्या. स्त्री० చిన్ననది; కులీనురాలు; కాలువ; తిప్పతీగ
कुल्ला. पुं० పుక్కిలింత; జుల్పాలు
कुल्लियात, पुं० గ్రంథకర్త యొక్క సమస్త కృతులసంపుటము
कुल्ली. स्त्री० పుక్కిలింత: జుల్పాలు; గుటక
कुल्हड़, पुं० మట్టిపిడత; పురవా
कुल्हाड़ा. पुं० పెద్దగొడ్డలి
कुल्हाड़ी, स्त्री० చిన్నగొడ్డలి
कुल्हिया, स्त्री० చిన్నమట్టిపిడత

कुवल, पुं० కలువ; ముత్యము: నీరు;
कुवलय. पुं० నల్లకలువ: భూమండలము
कुवाँ. पुं० బావి; कुआँ
कुवाँरा. ०पु अविवाहितुडु
कुवाँरी. स्त्री० అవివాహిత
कुवाट. } पुं० మడతతలుపు; తలుపు
कुवाटक. } రెక్క
कुवार, पुं० ఆశ్వయుజము: कुआर
कुविचार. पुं० దురుద్దేశము
कुविचारी. वि० దురుద్దేశముగల
कुवेल. पुं० కలువ
कुवेला. स्त्री० తగనిసమయము
क़ुव्वत. स्त्री० శక్తి
कुश. पुं० దర్భ: రాముని జ్యేష్ఠపుత్రుడు; బండిపలుపు: కుశద్వీపము: నీరు; నాగటికఱ్ఱు; वि० దుర్మార్గమైన; పిచ్చియైన
कुशल. पुं० శివుడు: स्त्री० క్షేమము; మేలు; నేర్పు: वि० నేర్పరియైన; సమర్థుడైన
कुशलक्षेम, पुं० శ్రేయస్సు: క్షేమము; ఆరోగ్యము
कुशलता, } स्त्री० నేర్పు: సామర్థ్యము;
कुशलाई, } నైపుణ్యము: క్షేమము
कुशलात, }
कुशली. वि० నేర్పుగల: క్షేమముగా నున్న: ఆరోగ్యముగానున్న
कुशा. स्त्री० త్రాడు; కళ్లెము: మూత వేయుచెక్క

कुशाग्र· वि० తీక్ష్ణమైన; చురుకైన
कुशाग्रबुद्धि, वि० సూక్ష్మబుద్ధిగల
कुशादगी, स्त्री० వ్యాప్తి; విస్తీర్ణము; అవకాశము; ఉదారస్వభావము
कुशादा, वि० విశాలమైన; వ్యాప్తిచెందిన; తెరువబడియున్న
कुशासन, पुं० దుర్పాసనము; దుష్పరిపాలన
कुशी· स्त्री० నాగటికఱ్ఱు; पुं० వాల్మీకి
कुश्ता, पुं० ధాతుభస్మము; శవము; वि० చంపబడిన
कुश्ती, स्त्री० మల్లయుద్ధము; मल्लयुद्ध
कुश्तीबाज़, वि० కుస్తీపట్టువాడు; మల్లుడు
कुश्तों के पुश्ते, శవములకుప్పలు
कुश्तोखून· पुं० రక్తపాతము; యుద్ధము; కలహము
कुष्मांड, } पुं० గుమ్మడికాయ; బూడిద
कुष्मांडक, } గుమ్మడి
कुसंग, पुं० } చెడుస్నేహము
कुसंगति, स्त्री० }
कुस, पुं० దర్భ; कुश
कुसगुन पुं० అపశకునము; असगुन
कुसमय, पुं० చెడుకాలము; సంకటము; అపాయస్థితి
कुसलई, स्त्री० నిపుణత; సామర్థ్యము
कुसलाई· स्त्री० సామర్థ్యము; నిపుణత; క్షేమము; శ్రేయస్సు
सलात, स्त्री० క్షేమసమాచారములు

कुसाइत, स्त्री० చెడ్డకాలము; చెడు ముహూర్తము
कुसी·, स्त्री० నాగటికఱ్ఱు; फाल
कुसीद, पुं० వడ్డీవ్యాపారము; వడ్డీవ్యాపారి; వడ్డీకిచ్చినడబ్బు वि० సోమరియైన
कुसीदा· स्त्री० వడ్డీవ్యాపారము చేయుస్త్రీ
कुसीदिक, } पुं० వడ్డీవ్యాపారి; सूदखोर
कुसीदी· }
कुसुंभ, पुं० కుసుమపువ్వు; కుంకుమ; బంగారము; సన్యాసుల జలపాత్ర; కపటప్రేమ
कुसुंभी· वि० ఎఱుపురంగుగల; लाल
कुसुम· पुं० పువ్వు; స్త్రీరజస్సు; ఎఱ్ఱనిరంగు; కంటిజబ్బు
कुसुमांजन, पुं० తుత్తునాగపుభస్మము
कुसुमांजलि, स्त्री० పూలతోనిండినదోసిలి
कुसुमाकर· पुं० తోట; వసంతఋతువు;
कुसुमागम, पुं० వసంతఋతువు; वसंत
कुसुमायुध; पुं० మన్మథుడు; कामदेव
कुसुमावलि, स्त्री० పూలగుత్తి; పూలబంతి; పూలచెండు
कुसुमित· वि० పుష్పించిన; पुष्पित
क़ुसूर· पुं० అపరాధము; పొరపాటు; దోషము; లోపము; లోటు कसूर
क़ुसूरवार· वि० దోషి; అపరాధి
कुस्ता, पुं० పార్సీవారి మతగ్రంధము·
कुस्तुंबरी, स्त्री० } కొత్తిమిరి
कुस्तुंबरु· पुं० }

कुहँचा, पुं० మనికట్టు; కలాఈ
कुहक॰ स्त्री० నెమలి; కోడిలేకకోకిల కూత పుం० మాయ; మోసము; మోసగాడు;
कुहकना॰ अ० क्रि० పక్షులుకూయుట
कुहकनी, कुहाकनी } स्त्री० కోయిల; कोयल
कुहकुह॰ पुं० కుంకుమ; కుంకుమపువ్వు
कुहन, पुं० ఎలుక; పాము; वि० దంభముగలవాడు; ఈర్ష్యగలవాడు
कुहना, स० क्रि० చావమోదుట; अ० क्रि० పాడుట स्त्री० కపటభక్తి; దంభము; वि० పురాతనమైన
कुहनिका॰ स्त्री० మోసము; దంభము; కపటభక్తి
कुहनी॰ स्त्री० మోచెయ్యి; काहनी
कुहर, पुं० గుహ; బెజ్జము; బొరియ; పొగమంచు; గొంతు
कुहरा, पुं० పొగమంచు; कुहासा
कुहराम॰ पुं० ఏడ్పు; హాహాకారము मचाना–హాహాకారముచేయుట
कुहाड़ा॰ पुं० పెద్దగొడ్డలి; कुल्हाड़ा
कुहाना॰ अ० क्रि० అలుగుట; కోపించుట
कुहासा, कुहिरा॰ } पुं० పొగమంచు; कुहरा
कुही स्त्री० చిన్నడేగలాంటిపక్షి; पुं० అశ్వజాతివిశేషము; वि० కోపముగల
कुहूक, पुं० పక్షులకూత; कूजन
कुहूकना॰ अ० क्रि० పక్షులుకూయుట; कूजना
कुहू॰, कुहू, } स्त्री० కాళరాత్రి; అమావాస్య; నెమలిలేక కోయిలకూత
कूख॰ स्त्री० గర్భము; కడుపు; దగ్గు
कूच॰ स्त्री० సాలెవానికుంచె; కాలిపెద్ద నరము
कूचना॰ स० क्रि० కొంగరాయుట; దంచుట; త్రొక్కుట; నలుచుట; పొడిచేయుట
कूचा॰ पुं० చీపురు; झाड़ू
कूची॰ स्त्री० చిన్నకుంచె; చిన్నచీపురు; చిత్రకారునికుంచె
कूंज॰ पुं० క్రౌంచపక్షి; क्रौंच
कूजना, अ० क्रि० పక్షులుకూయుట; कूजना
कूड़ पुं० ఇనుపశిరస్త్రాణము; మోటబాన; నాగటిచాలు
कूड़ा॰ पुं० పెద్దమట్టిబాన; పూలతొట్టి; పెంటతొట్టి; గాజుజాడీ
कूड़ी, स्त्री० చిన్నతొట్టి; రాచ్చిప్ప
कूथना, अ० क्रि० బాధచే మూల్గుట; పావురములకూయుట
कूई॰ स्त्री० తెల్లకలువ; कुई
कूक॰ स्त्री० పక్షులమధురధ్వనిలేక కూత; గడియారమునకు కీయిచ్చుట
कूकना॰ अ० क्रि० అరచుట; నెమలి కూయుట स० क्रि० గడియారమునకు కీయిచ్చుట; వాద్యములనుబిగించుట

कूकर॰ पुं० కుక్క; कुत्ता

कूकरकौर, पुं० కుక్కకుపెట్టిడి ఎంగిలి యన్నము; తుచ్ఛవస్తువు

कूकरमुत्ता॰ पुं० కుక్క (పుట్ట) గొడుగు

कूकस, पुं० చిట్టు; తవుడు; పొట్టు

कूकुरमुत्ता॰ पुं० కుక్క (పుట్ట) గొడుగు

कूच, पुं० ప్రస్థానము; చన్ను; మరణము; సైన్యము కదలిపోవుట

कूचा, पुं० గొంది; సందు; క్రౌంచపక్షి; చీపురు

कूचिका॰ स्त्री० తాళపుచెవి; కుంచెకోల

कूची॰ स्त्री० చిన్నకుంచె; చిన్నచీపురు

कूज॰ स्त्री० ధ్వని; పక్షులకూత; బండి చక్రముల కదలికధ్వని पुं० కూజా

कूजन॰ पुं० పక్షులకూత; బండి చక్రముల కదలికధ్వని

कूजना॰ अ० क्रि० పక్షులుమధురము గాకూయుట

कूजा॰ మల్లెపువ్వు; మట్టి కూజా

कूजित, वि० ప్రతిధ్వనించిన; ధ్వనించిన; पुं० పక్షులకూత; బండిచక్రములధ్వని

कूट, पुं० పర్వత శిఖరము; మోసము; చిక్కుప్రశ్న; ఇల్లు; కొమ్ము; అబద్ధము; వ్యంగ్యము; కుట్ర; కండ स्त्री० కుటీరము; దంపుడు वि० అబద్ధమాడునట్టి; కృత్రిమమైన; శ్రేష్ఠమైన; స్థిరమైన

कूटकर्म, पुं० మోసము; धोखेबाजी

कूटकार, पुं० మోసగాడు; धोखेबाज

कूटता॰ स्त्री० కుత్సితము; మోసము

कूटना॰ स० क्रि० దంచుట; కొట్టుట; కూరుట; నలుపుట

कूटनीति॰ स्त्री० కుట్ర; రాజ్యతంత్రజ్ఞత; సామోపాయము; చాతుర్యము

कूटनीतिक, वि० కుట్రచేయవాడు; దగాచేయువాడు

कूटप्रश्न, पुं० చిక్కుసమస్య;

कूटमुद्रा, स्त्री० దొంగనాణెము;

कूटयोजना॰ स्त्री० కుట్ర; षडयत्र

कूटलेख पुं० పోర్జరీదస్తావేజు

कूटसाक्षी॰ पुं० అబద్ధపుసాక్ష్య మిచ్చువాడు

कूटसाक्ष्य, पुं० అబద్ధపుసాక్ష్యము

कूड़ा॰ पुं० పెంట; చెత్త చెదారము

कूड़ा करकट. पुं० కసవు; చెత్త చెదారము

कूढ़॰ वि० వెర్రిబాగులవాడు; అమాయకుడు; पुं० నాగలిసోగ

कूढ़मगज॰ वि० బుద్ధిహీనుడు मूढ़

कूत॰ स्त्री० ఊహ; అంచనా; अंदाजा

कूतना, स० क्रि० ఊహించుట; అంచనా వేయుట

कूद॰ स्त्री० దుముకు; గంతు

कूदना॰ अ० क्रि० దుముకుట; త్రుళ్లి పడుట; ఎగిరిపడుట; स० क्रि० దాటుట

कूदफांद॰ स्त्री० కుప్పిగంతులు; उछल-कूद

कूप, पुं० బావి; గొయ్యి; డొరువు; తోలు సిద్దె; రంధ్రము; ఓడకంబము

कूपक, ఓడకంబము; చిన్నబావి; చిన్న తోలుసిద్దె; దొరువు
कूपमंडूक, पुं० బావిలోనికప్ప; అల్పపరిజ్ఞానముగలవాడు
कूब, पुं० వంకర; గూని; कूबड़
कू-बकू, क्रि० वि० వీధివీధి; ఇంటింటికి
कूबड़, पुं० గూని; వంకర; कूब
कूबर, पुं० బండినొగ; గూనివాడు; సారథిరథమందుకూర్చొనుచోటు; वि० అందమైన; గూనిగల; వచ్చిన
कूबरी, स्त्री० కంసునిదాసి; కైకెయిదాసి మంథర; గూనిస్త్రీ
कूरा, पुं० ప్రోగు; రాశి; భాగము; వాటా; वि० కుటిలము; చెడ్డ
कूर्चक पुं० కుంచె; పండ్లుతోముకొను బ్రష్
कूल, पुं० ఒడ్డు; పెద్దకాలువ; సామీప్యము; దరి; గుంట; సేన వెనుక భాగము; చెరువు; अ०य० దగ్గర; వద్ద
कूलवती, स्त्री० నది; कूलिनी
कूला, पुं० చిన్నకాలువ; తుంటిఎముక
कूलिका, स्त्री० వీణెఅడుగుభాగము
कूलिनी, स्त्री० నది; कूलवती
कूल्हा, पुं० తుంటెఎముకలు; ప్రక్కటెముక
कूवत, स्त्री० శక్తి; బలము
कूवर, पुं० రథమందుసారథి; కూర్చుండుచోటు; గూనివాడు; బండినొగ; वि० అందమైన; గూనిగల; వచ్చిన
कूष्मांड, पुं० గుమ్మడికాయ; పిశాచ భేదము
कूह, स्त्री० ఏనుగు ఘీంకారము; అరుపు
कूहा, स्त्री० పొగమంచు; कुहरा
कृत, पुं० కృతయుగము; చేష్ట; ఫేలు; కారణము; నాలుగుసంఖ్య; वि० చేయబడిన; రచింపబడిన
कृतक, वि० చేయబడిన; కృత్రిమమైన; అనిత్యము
कृतकर्मा, पुं० పరమేశ్వరుడు; సన్యాసి; वि० నేర్పరి
कृतकाम, वि० ధన్యుడు; కృతార్థుడు
कृतकारज, कृतकार्य, वि० కోరికనెరవేరినవాడు
कृतकृत्य, वि० కృతార్థుడు; कृतार्थ
कृतघ्न, वि० పొందిన మేలుమరచినవాడు
कृतघ्नता, कृतघ्नताई, स्त्री० పొందిన మేలు మరచుట
कृतघ्नी, वि० కృతఘ్నుడు; कृतघ्न
कृतज्ञ, वि० పొందినమేలు మరవనివాడు
कृतज्ञता, स्त्री० పొందిన మేలు మరవకుండుట
कृतदंड, पुं० యముడు; यमराज
कृतवीर्य, वि० పరాక్రమవంతుడు; पुं० సహస్రబాహునితండ్రి
कृतहस्त, वि० నేర్పరి; గురితప్పక బాణమువేయువాడు
कृतांक, वि० గురుతు వేయబడిన चिह्नित

कृतांजलि, पुं० నమస్కరించినవాడు; वि० జోడించినదోసిలి

कृतांत, पुं० యముడు; శని; ప్రారబ్ధ ఫలము; శనివారము; మృత్యువు; పాపము; దేవత

कृतात्मा, पुं० మహాత్ముడు; वि० పవిత్రాత్మగలవాడు

कृतार्थ, वि० ధన్యుడు; తృప్తిచెందిన

कृतास्त्र, वि० ధనుర్విద్యలో ఆరితేరినవాడు

कृति, स्त्री० పని; రచన; చేత; గారడి

कृती, वि० నేర్పరి; ధన్యుడు; పుణ్యాత్ముడు

कृत्य, पुं० పని; కర్తవ్యము; वि० చేయదగినది

कृत्या, स्त्री० దుష్టస్త్రీ; హింసార్థమైన హోమము; అభిచార హోమమున పుట్టిన సంహారక దేవత

कृत्रिम, पुं० ఉప్పుదినుసు; वि० మనుష్యకృతమైన; అస్వాభావికమైన

कृदंत, पुं० క్రియా నామ వాచకము Gerund ఉదా- खा, खाना

कृपण, पुं० పురుగు; పిసినిగొట్టు; वि० లోభి; నీచము; కుత్సితుడు

कृपणता, स्त्री० పిసినారితనము

कृपणी, वि० దుఃఖితుడు; दुःखी

कृपन, वि० पुं० दे० कृपण

कृपनाई, स्त्री० दे० कृपणता

कृपया, क्रि० वि० దయచేసి; कृपा करके

कृपा, स्त्री० దయ; జాలి

कृपाण, पुं० కత్తి; బాకు; చిన్నకటారు

कृपाणक, पुं० కత్తి; तलवार

कृपाणिका, स्त्री० చిన్న కత్తి; చిన్న కటారు;

कृपाणी, स्त्री० చిన్నకత్తి; కత్తెర; బాకు

कृपाल, कृपालु, } वि० దయగల; दयालु

कृमि, पुं० పురుగు; లక్క; చీమ; పెద్ద సాలెపురుగు

कृमिक, पुं० చిన్నపురుగు;

कृमिण, कृमिल, } वि० పురుగులుపడిన; कृमियुक्त

कृश, वि० బక్కచిక్కిన; సన్నపడిన; కొంచెము

कृशता, कृशताई } स्त्री० బలహీనత; సన్నము; పలుచదనము

कृशित, वि० దుర్బలమైన; చిక్కిపోయిన

कृशोदरी, स्त्री० సన్నని నడుముగల స్త్రీ

कृषक, पुं० రైతు; నాగటికఱ్ఱు; ఎద్దు वि० లాగువాడు; లాగునది

कृषि, स्त्री० సేద్యము; దున్నుట

कृषिक, पुं० రైతు; वि० వ్యవసాయ సంబంధమైన

कृष्ण, पुं० శ్రీకృష్ణుడు; కృష్ణపక్షము; నలుపు; మిరియము; కాకి; నీలిరంగు; కోకిల; వేదవ్యాసుడు; కలియుగము; సురమా; నల్లచింత; ఇనుము; वि० నల్లని; నీలవర్ణముగల; దుష్టుడు;

कृष्णद्वैपायन, पुं० వేదవ్యాసుడు

कृष्णाजिन• पुं० నల్లజింకచర్మము

कृष्णाभिसारिका, स्त्री० చీకటిరాత్రియందు ప్రియుని కలుసుకొనుటకు సంకేతస్థలమునకుపోవుస్త్రీ

केंचली, स्त्री० పాముకుబుసము; केंचुल

केंचुआ• पुं० వానపాము: నులిపురుగు

केंचुल• } स्त्री० పాముకుబుసము
केंचुली• } केंचली

केंचुवा• पुं० వానపాము; నులిపురుగు

केंद्र• पुं० ముఖ్యస్థానము; కేంద్రబిందువు; నాభి; వృత్తపు మధ్యస్థానము

केंद्रित• वि० दे० केंद्रीभूत

केंद्रिय, वि० दे० केंद्रीय

केंद्री• वि० ముఖ్యస్థానమందున్న; కేంద్రబిందువునందున్న

केंद्रीकरण• पुं० ప్రోగుచేయుట; ఒక్కచోటికితెచ్చుట

केंद्रीभूत, वि० ముఖ్యస్థానమందున్న: ఒకేస్థానమునకలిసియున్న:

केंद्रीय• वि० ముఖ్యస్థానమునకు సంబంధించిన; ముఖ్యస్థానమందున్న: ముఖ్యమైన

केकड़ा• पुं० ఎండ్రకాయ: A Crab

केकय• पुं० ప్రాచీనదేశము; (కాశ్మీరము:) ఆ దేశపునివాసి

केकर• पुं० మెల్లకన్ను: కడ కన్ను; वि० మెల్లకన్నుగల

केका, स्त्री० నెమలికూత

केकी• पुं० నెమలి: मोर

केड़ा, पुं० చిగురుటాకు; నవయువకుడు

केत, पुं० ఇల్లు: జెండా: కోరిక; బుద్ధి: ధనము: ఆకాశము

केतक• पुं० మొగలిచెట్టు: జెండా: మొగలిపూవు वि० చాలా: ఎన్ని: ఎంత; ఎందరు; మిక్కిలి

केतकी• स्त्री० మొగలిపూవు

केतन, पुं० జెండా; స్థానము: ఇల్లు: గురుతు

केता वि० ఎంత:क्रि० वि० ఎంతయినను

केतिक• वि० ఎన్ని: ఎందరు: ఎంత; क्रि० वि० ఎందరైనను: ఎన్నయినను; ఎంతయినను:

केतु, पुं० జెండా; గురుతు; ఒకగ్రహము; తోకచుక్క: బుద్ధి: శత్రువు: ప్రకాశము; ముఖ్యుడు

केतो• वि० ఎంత: क्रि० वि० ఎంతయినను నరే

केदार• पुं० పాదు; హిమాలయశిఖరము; ఒకరాగము: వరిమడి: శివక్షేత్రము

केयूर, पुं० బాజుబందు: अंगद

केराना, पुं० చిల్లరసామాన్లు: किराना

केरानी, पुं० दे० किरानी

केरि• स्त्री० భూమి; నవ్వులాట; ఆట; మైథునము: प्र० యొక్క: की

केरोसिन• पुं० కిరసనాయిలు

केला• पुं० అరటిచెట్టు: అరటికాయ

केलि, स्त्री० భూమి; నవ్వులాట; ఆట; కామక్రీడ

केलिकला, स्त्री० కామక్రీడ; సరస్వతి వీణ

केलिगृह, पुं० రతిగృహము; ఆటస్థలము; నాటకశాల

केवट, पुं० చేపల పట్టువాడు; పడవ నడుపువాడు

केवटी, स्त्री० రెండు మూడు పప్పుదినుసులు కలిపి వండినపప్పు

केवड़ा, केवरा, } पुं० మొగలిచెట్టు; మొగలి పూవు

केवल, वि० కేవలము; శుద్ధమైన; क्रि० वि० మాత్రమే

केवा, पुं० కమలము; నెపము; సంకోచము; మొగలి

केश, पुं० వెండ్రుక; గుఱ్ఱపు లేక సింహపు జూలు; విష్ణువు, వరుణుడు; సూర్యుడు; కిరణము

केशपाश, पुं० వెండ్రుకలకుచ్చు; జూలు

केशर, पुं० కుంకుమపువ్వు; జూలు; పుష్పపరాగము

केशरी, पुं० సింహము; గుఱ్ఱము; నాగకేసరము

केशव, पुं० విష్ణువు; కృష్ణుడు; ఒకహిందీ కవి మంచివెండ్రుకలు గలవాడు

केशविन्यास, पुं० వెండ్రుకల నలంకరించుట

केशवेश, पुं० వెండ్రుకల కొప్పు

केशी, पुं० గుఱ్ఱము; సింహము; ఒక రాక్షసుడు; वि० ఒత్తైనమంచి వెండ్రుకలుగలవాడు; కిరణములు లేక వెలుతురుగల

केसर, पुं० జూలు; నాగకేసరము; పొన్నచెట్టు; కుంకుమపువ్వు; పుష్పపరాగము

केसरिया, पुं० పసుపువన్నె; కుంకుమపువ్వువన్నె; वि० పసుపువన్నెగల; కుంకుమపువ్వువన్నెగల

केसरियाबाना, पुं० వీరవేషము; కుంకుమపువ్వు వన్నెగల వేషము; రాజపుత్రస్త్రీలు 'జౌహరు'; సల్పునపుడు రాజపుత్రులు దీనిని ధరించి ప్రాణములు తెగించి పోరాడెదరు

केसरी, पुं० సింహము; గుఱ్ఱము; నాగకేసము; హనుమంతునితండ్రి

केसू, पुं० మోదుగుపువ్వు; टेसू

केहरि, पुं० సింహము; గుఱ్ఱము

केहरिनहा, पुं० పులిగోరు; बघनहा

केहरी, पुं० సింహము; గుఱ్ఱము

केहा, पुं० నెమలి; मोर

केहि, वि० ఏ; ఏది; सर्व० ఎవనిని; దేనిని; ఎవనికి

केहुनी, स्त्री० మోచేయి; कुहनी

केहूँ, केहू, } क्रि० वि० ఏదోవిధముగా

कैंकर्य, पुं० సేవ; దాసత్వము

कैंचा, पुं० పెద్దకత్తెర; वि० మెల్లకన్నుగల

कैंची, स्त्री० కత్తెర: कतरनी

कैंडा, पु० పద్ధతి: కొలత; నేర్పు: టక్కు; స్థూలముగా అంచనావేయుట

कै, वि० ఎన్ని; ఎంతమంది: अव्य० లేక; లేనిచో; అట్లుగానిచో; प्र० యొక్క; की

क़ै, स्त्री० వాంతి; దోకు: उलटी

कैट, वि० కీటసంబంధమైన

कैटभ, पु० విష్ణువుచే చంపబడిన యొక రాక్షసుడు

कैटभा, स्त्री० దుర్గ: दुर्गा

कैटभारि, पु० విష్ణువు: विष्णु

कैटभी, स्त्री० దుర్గ; कैटभा

कैतव, पु० మోసము: జూదము: ఉమ్మెత్త

क़ैतून, पु० వస్త్రపు జరీ అంచు లేక లేసు

कैथ, कैथा } पु० వెలగచెట్టు; వెలగపండు

क़ैद, स्त्री० ఖైదు: జైలుశిక్ష; ప్రతిబంధము

क़ैदख़ाना, पु० జైలు; కారాగారము

क़ैदतनहाई, स्त्री० ఇరుకుచీకటిగదిలో నేరస్థుని ఒంటరిగా పడవేయుశిక్ష

क़ैदमहज़, स्त्री० సాధారణజైలు శిక్ష

क़ैदसख़्त, स्त्री० కఠినజైలు శిక్ష

क़ैदी, वि० ఖైదుచేయబడిన; బంధింపబడిన पु० బంధితుడు; నేరస్థుడు

कैफ़, पु० మత్తు; నిషా; ఆనందము;

कैफ़ियत, स्त्री० వివరణము; స్థితి: వర్ణనము: పరిస్థితి; సమాచారము; ఆనందము

कैफ़ी, वि० మత్తెక్కిన: నిషాలోనున్న

कैफ़ीयत, स्त्री० दे० कैफ़ियत

कैबर, स्त्री० బాణపుకొన

कैरव, पु० శత్రువు: మోసగాడు; తెల్ల కలువ

कैरा, वि० బూడిదరంగుగల; పిల్లికళ్లుగలవాడు पु० బూడిదరంగు

कैवर्त, कैवर्तक } पु० పల్లెవాడు; పడవనడుపువాడు

कैवल्य, पु० మోక్షము: నిర్లిప్తత;

कैवा, क्रि० वि० అనేకసార్లు

क़ैस, पु० "లైలా" ను ప్రేమించిన యువకుడు

क़ैसर, पु० చక్రవర్తి; బాదుషా; రష్యా; ఆస్ట్రియా; జర్మనీమొ॥ దేశము చక్రవర్తులకుగల బిరుదు

क़ैसरा, स्त्री० సామ్రాజ్ఞి सम्राज्ञी

कैसा, वि० ఎటువంటి; क्रि० वि० ఎంత; ఎట్లు

कैसे, क्रि० वि० ఏవిధముగా; ఎట్లు

कैसो, वि० వలె: మాదిరి; ఎటువంటి

कोंई, स्त्री० తెల్లకలువ: कुईं

कोंचना, स० क्रि० దూర్చుట: నాటుట; పాతుట: గ్రుచ్చుట

कोंचा, पु० క్రౌంచపక్షి: పక్షులవేటకుపయోగించు జిగురు పూసిన పెద్దవెదురు బద్ద

कोंछ, पुं० చీరచెరగు లేక అంచు

कोंछना, } स० क्रि० చీరకుచ్చెళ్లుపోసి
कोंछियाना, } బొడ్డుక్రిందదూర్చుట

कोंछी, स्त्री० కుచ్చెళ్ళు

कोंढ़ा, पुं० కొక్కెము; ఇనుపనాగ వాసము

कोंढ़ी, स्त्री० కొక్కి; మొగ్గ

कोंप, स्त्री० చిగురుటాకు; कोंपल

कोंपना, अ० क्रि० చిగురువేయుట

कोंपल, చిగురుటాకు; कल्ला

को, प्र० ద్వితీయా విభక్తి ప్రత్యయము; ని, ను, ల, కి, కు; వ్రజభాషయందు ఇది షష్ఠీవిభక్తి ప్రత్యయము; యొక్క सर्व० ఎవరు

कोआ, पुं० కంటికొన, పట్టుపురుగుగూడు లేక కాయ; పనసతొన

कोइरी, पुं० కూరగాయలమ్ముజాతి

कोइला, पुं० బొగ్గు; రాక్షసి బొగ్గు

कोइलिया, स्त्री० కోయిల; कोयल

कोई, सर्व० అజ్ఞాతవ్యక్తి లేక వస్తువు; ఎవరైనా; ఏదైనా; ఎవరో; ఏదో; वि० ఒక్కడు కూడా; ఒకానొక; क्रि० वि० రమారమి; సుమారు

कोई-न-कोई, सर्व० ఎవరో ఒకరు; ఏదోయొకటి

कोउक, सर्व० కొంతమంది; ఎవరో ఒకరు; ఏదో ఒకటి

कोऊ, सर्व० दे० कोई

कोक, पुं० చక్రవాకపక్షి; కోకిల,

कोकई, पुं० గులాబిరంగుకలిసిన పీలవర్ణము; वि० గులాబిరంగు కలిసిన పీలవర్ణముగల

कोकशास्त्र, पुं० రతిశాస్త్రము; कामशास्त्र

कोका, पुं० చక్రవాకపక్షి; ఒకేదాదిలేక తల్లి పాలుత్రాగు పసిపిల్లలు स्त्री० నల్లకలువ

कोकाबेरी, } स्त्री० నల్లకలువ
कोकाबेली, }

कोकिल, स्त्री० కోయిల; కొరవి

कोकी, स्त्री० ఆడ చక్రవాకపక్షి

कोको, स्त्री० కాకి; पुं० కోకో (పానీయము)

कोख, स्त्री० గర్భాశయము; పొట్ట; పొత్తికడుపు

कोखजली, वि० स्त्री० పుట్టిన సంతానము బ్రతుకనట్టిది కడుపుకాలినస్త్రీ

कोच, पुं० సంకోచము; ఒకసంకరజాతి; పరుపువేసియున్న మంచము; కుర్చీలేక బెంచీ; ఒకగుఱ్ఱపుబండి; బగ్గీ

कोचबकस } पुं० గుఱ్ఱపుబండితోలు
कोचबक्स, } వాడు కూర్చొనుచోటు

कोचवान, पुं० గుఱ్ఱపుబండితోలువాడు; బండితోలువాడు

कोजागर, पुं० ఆశ్వయుజపూర్ణిమ

कोट, पुं० కోట; కోటు; ప్రాకారము; సమూహము; కోటిసంఖ్య; కోట బురుజు; वि० కోటి

कोटपाल॰ పుం దుర్గరక్షకుడు

कोटर, పుం చెట్టుతొఱ్ఱ; కోటరక్షణకై నలువైపులపెంచ బడిన అడవి

कोटि, స్త్రీం అంతస్తు; అంచు; వింటి కొప్పు; చివర; శ్రేష్ఠత్వము; విం కోటి

कोटिक, విం కోట్లకొలది; లెక్కలేని; అత్యధికము

कोटिश, క్రిం విం కోటివిధముల; ఎన్నియోవిధముల; అనేకసార్లు; కోటి సార్లు

कोटी॰ స్త్రీం దేం कोटि

क़ोठरी, స్త్రీం చిన్నగది; పెట్టెగది

क़ोठवाली॰ స్త్రీం దేం कोठीवाली

कोठा॰ పుం పెద్దగది; ఇల్లు; సరకులకొట్టు; డాబామీదిగది; పొట్ట

कोठार॰ పుం పాతర; గాదె; ధాన్యపుకొట్టు; సామాన్లకొట్టు

कोठारी, స్త్రీం చిన్న సామాన్లకొట్టు; గిడ్డంగి అధికారి; కోశాధ్యక్షుడు

कोठी॰ స్త్రీం బంగళా; భవంతి; వడ్డీవ్యాపారము; మొ॥ వ్యాపారపు కొట్టు; ధాన్యపుకొట్టు

कोठीवाल, పుం పెద్దవ్యాపారి; వడ్డీవ్యాపారి; టోకువ్యాపారి; వడ్డీవ్యాపారులు లెక్కలు వ్రాసెడిలిపివిశేషము

कोठीवाली. స్త్రీం వడ్డీవ్యాపారము; వడ్డీవ్యాపారులు లెక్కలు వ్రాసెడి లిపివిశేషము

कोड़ना॰ సం క్రిం త్రవ్వుట; పెళ్ళగించుట; మట్టిపెళ్ళగించుట

कोड़ा॰ పుం కొరడా; హెచ్చరిక; మనసు నొప్పించుమాట

कोड़ाई॰ స్త్రీం త్రవ్వుట; త్రవ్వుడు కూలి

कोडी॰ స్త్రీం ఇరువది వస్తువుల సమూహము; విం ఇరువది

कोढ़, పుం కుష్ఠరోగము; Leprosy

कोढ़ी, విం కుష్ఠరోగి

कोण॰ పుం మూల; అంచు; కోణము; దుడ్డుకఱ్ఱ

कोणस्थ, విం మూలనున్న

कोतल, పుం అలంకరించిన ఆటగుఱ్ఱము; రాజుగారి స్వారీగుఱ్ఱము; విం పని పాటలేనివాడు

कोतवाल, పుం పోలీసు ఇనస్పెక్టరు; పండిత సభాపర్యవేక్షకుడు

कोतवाली॰ స్త్రీం పోలీసుస్టేషను; పోలీసు ఇనస్పెక్టరు పదవి

कोतह॰ విం చిన్న; కొంచెము; ఇరుకుగానున్న; కురుచయైన;

कोतह अंदेश, విం అల్పబుద్ధి వాడు; దూరదృష్టిలేనివాడు

कोता, क़ोताह, } విం దేం कोतह

कोताही, స్త్రీం లోటు; సంక్షేపము; పొట్టితనము; దోషము

कोथला, పుం పెద్దసంచి; పొట్ట

कोथली, स्त्री० వడుముకు కట్టుకొనెడి రూపాయలచిన్నసంచి

कोदंड, पु० ధనుస్సు; కనుబొమలు; ధనుర్లగ్నము

कोदों, } पु० కొఱ్ఱలు; అళ్లు
कोदो, }

कोना, पु० మూల; ఏకాంతము

कोनिया, स्त्री० గోడమూలనున్న అటక

कोपना, अ० क्रि० కోపగించుట; स्त्री० కోపిష్ఠిస్త్రీ

कोपल, पु० చిగురుటాకు; మొలక; లత

कोपीन, पु० గోచి, పాపము; తగనిపని

कोफ़्त, स्त्री० కష్టము; దుఃఖము: వ్యాకులత: వెండిలేక బంగారపు తొడుగు

कोफ़्ता, पु० కైమా; వేయించిన మాంసము: वि० కలత జెందిన: దుఃఖము నొందిన

कोबी, स्त्री० క్యాబేజి; కోసుగడ్డ: गोभी

कोमल, वि० అందమైన, మెత్తని: దయార్ద్రము: నాజూకైన: మృదువైన; पु० పీరు; తడిమట్టి

कोमलता, स्त्री० మృదుత్వము; మెత్తదనము: నాజూకు [ఏదో

कोय, सर्व० ఎవరైనా; ఏదైనా, ఎవరో;

कोयर, पु० పశువుల పచ్చిమేత

कोयल, स्त्री० కోయిల: कोकिल

कोयला, पु० బొగ్గు; రాక్షసిబొగ్గు

कोया, पु० కంటికొలికి; పనసతొనః పట్టుపురుగు గూడు

कोर, स्त्री० పంక్తి: అంచు: కత్తి పదును: మూల; దోషము: కొన; ద్వేషము; पु० సైనికదళము; మొగ్గ; వ్రేలికణుపు: वि० గ్రుడ్డియైన: కోటి

कोरक, पु० మొగ్గ; తామరతూడు

कोर कसर, स्त्री० లోటు; లోపము: దోషము

कोरचश्म, वि० గ్రుడ్డివాడు

कोरचश्मी, स्त्री० గ్రుడ్డితనము

कोरना, स० क्रि० త్రవ్వుట; పెకలించుట; బొమ్మలుచెక్కుట

कोरनिश, स्त्री० వంగి నమస్కరించుట

कोरमा, पु० వేయించినమాంసము

कोरा, वि० సరిక్రొత్తయైన: అంచులులేని; మచ్చలులేని; రంగు అద్దని; వ్రాయబడని: చదువురాని: ఉతకబడని; మూర్ఖుడైన: ఉపయోగించని; కేవలము; వంచితుడు; నిష్కళంకము; पु० ఒడి

कोरि, वि० కోటి; करोड़

कोरी, पु० హిందువుడైన సాలెవాడు. वि० दे० कोरा

क़ोल, पु० పంది; ఒడి; ఒకఅడవిజాతి: కౌగిలి: రేగుపండు

कोलना, स० क्रि० బోలుగాచేయుట

कोलाहल, पु० గలభా; కలకలము:

कोलाहली, वि० రౌడీయైన; దొమ్మీయైన; అల్లరితోకూడిన

क़ोलि, स्त्री० గంగరేగు

कोलिया. ఇరుకుసందు: कुलिया

कोली, स्त्री० ఒడి; ఇరుకు గొంది; గంగరేగు; पु० హిందువుడైన సాలెవాడు

कोल्हू, पु० గానుగ

कोविद, वि० విద్వాంసుడు; ప్రవీణుడు

कोश, पु० కత్తియొర. ఖజానా: గ్రుడ్డు; నిఘంటువు; పానపాత్ర; పెట్టె: ధనాగారము: తొన; మొగ్గ: చెంకె; మేఘము: అండకోశము: పట్టు పురుగుగూడు

कोशकार. पु० కత్తియొరచేయువాడు: పట్టుపురుగు: నిఘంటురచయిత

क़ोशागार. पु० ఖజానా: तोशखाना

कोशिश. स्त्री० ప్రయత్నము: కఠినపరిశ్రమ

कोष, पु० दे० क़ोश

कोष्ठ, पु० ఇంటిలోపలిభాగము: సామాన్లకొట్టు: ప్రాకారము; మూత్రాశయము; కుండలీకరణము ( ) గుర్తు; పిత్తాశయము; పొట్ట: గాదె; పెద్దప్రేగు: మలాశయము; లోకడుపు

क़ोष्ठक, पु० గ్రహచక్రము; చుట్టుగోడ: కుండలీకరణము () గుర్తు

क़ोष्ठबद्ध, पु० } మలబద్ధకము;
क़ोष्ठबद्धता. स्त्री० } కబ్జ

क़ोष्ठी. स्त्री० జన్మపత్రిక: जन्मपत्री

कोस. पु० రెండుమైళ్లదూరము: (కోసెడు)

क़ोसना. स० क्रि० తిట్టుట

कोसा- पु० ఒకరకమైనపట్టు: పెద్దమట్టిపాత్ర

कोसाकाटी. स्त्री० శాపము: తిట్టు: తిట్టుట

कोसिया. स्त्री० మట్టిపిడత

कोह, पु० కోపము; పర్వతము

कोहकन. वि० కొండత్రవ్వువాడు; కొండబద్దలుచేయువాడు; पु० శిరీప్రేమికుడు ఫరహాద్‌కుగల ఉపనామము ఇతడు శిరీ ఆదేశమునుసరించి బేసతూన్ పర్వతమును త్రవ్వి కాలువను తయారుచేసెను

कोहकनी, स्त्री० కొండలనుపిండిచేయుట: కఠినకార్యముచేయుట

कोहक़ाफ़. पु० ఆసియా, యరోపాఖండముల మధ్యనున్న కాకేషస్ పర్వతములు

कोहनी, स्त्री० మోచెయ్యి; कुहनी

क़ोहनूर. पु० కోహినూరువజ్రము

कोहबर, पु० వివాహసందర్భమున కులదేవతను స్థాపించుయిల్లు లేక గది

क़ोहरा. पु० పొగమంచు; कुहरा

कोहसार. पु० పర్వతప్రాంతము: పర్వతము

कोहाँर, पु० కుమ్మరి: कुम्हार

कोहान, पु० ఒంటెవీపుమీదిగూను

कोहाना, अ० क्रि० అలుగుట; కోపించుట
कोहिस्तान, पु० పర్వతప్రదేశము; పర్వతపంక్తి
कोहिस्तानी, वि० పర్వత ప్రాంత సంబంధమైన; పర్వతప్రాంత నివాసి
कोही, वि० కోపముగల; పర్వత సంబంధమైన: స్త్రీ० ఆడదేగ
कोहेनूर, पु० కోహినూరు వజ్రము
कौंध, स्त्री० మెరుపు, మెరుపుతీగ
कौंधना, अ० क्रि० (మెరుపు): మెరయుట
कौंधनी, स्त्री० ఒడ్డాణము; మొలనూలు
कौंधा, स्त्री० మెరుపు; మెరుపుతీగ
कौ, प्र० ని; ను; ల; కి; కు; కొరకు ; కై; యొక్క
कौआ, पु० కాకి; కొండనాలుక; పీచుదు; ఒకచేప
कौआना, अ० क्रि० ఉలికిపడుట; కలవరించుట: చకితుడగుట
कौआपरी, स्त्री० కురూపియైనస్త్రీ
कौक्कुटिक, पु० కోళ్ళను పెంచువాడు: ధూర్తుడు
कौटिल्य, पु० వక్రత; మోసము; నమ్మకద్రోహము; అర్థికశాస్త్రకర్త చాణక్యుడు
ौड़ा, पु० పెద్దగవ్వ; చలిమంట
ौड़िया, पु० లకుముకిపిట్ట; वि० గవ్వ రంగువంటి; గవ్వవంటి ఆకారము గల

कौड़ी, स्त्री० గవ్వ: కంటికొలికి; కప్పము, ధనము; కత్తిమొన
कौड़ी का, वि० విలువలేని: తుచ్ఛమైన
कौड़ी भर, वि० గవ్వపాటి: మిక్కిలి స్వల్పము
कौतिक, कौतुक, पु० తమాషా; ఆశ్చర్యము; వివాహకంకణము; ఆనందము: కుతూహలము; వినోదము: పరిహాసము; పండుగ
कौतुकिया, कौतुकी, वि० తమాషా లేక పరిహాసము చేయువాడు ఉల్లాసము గలవాడు; పెండ్లిండ్ల పేరయ్య
कौतूहल, पु० ఉల్లాసము; ఆశ్చర్యము; జిజ్ఞాస; పండుగ
कौन, सर्व० ఎవరు: ప్రశ్నవాచక సర్వనామము वि० ఎటువంటి; ఏది; ఏమి; ఎవరు
कौपीन, पु० గోచి: పాపకార్యము; గుహ్యప్రదేశము
क़ौम, स्त्री० జాతి; మానవసముదాయము: తెగ: దేశము; వంశము
क़ौमपरस्त, वि० జాతీయవాది; राष्ट्र-वादी
कौमार, पु० బాల్యము: పుట్టినదాది ఐదేండ్లు వరకుగల కాలము; ఒక పర్వతము; वि० కోమలమైన: కుమారసంబంధమైన
कौमारक, पु० బాల్యము; ఒకరాగము;

क़ौमियत, स्त्री० జాతీయత; జాతీయాభిమానము Nationality

क़ौमी॰ वि० జాతీయమైన; దేశసంబంధమైన; వంశసంబంధమైన National

क़ौमीनारा, पु० జాతీయగీతము National Anthem

क़ौमीयत॰ स्त्री० బంధువర్గము; జాతీయత; జాతీయాభిమానము

कौमुदी, स्त्री० వెన్నెల; కలువ; కార్తీక లేక ఆశ్వయుజపూర్ణిమ

कौर॰ पु० కబళము; ముద్ద; निवाला

कौरना, स० क्रि० కొంచెముగా వెచ్చ జేయుట; లేక కాల్చుట

कौरा, पु० ఒడి; మెట్టగవ్వ; కుక్కకు పెట్టు ఎంగిలియన్నము; కులీనుడు

कौरी, स्त्री० ఒడి; రొమ్ము

कौल॰ पु० కబళము; ముద్ద; కమలము; కొన; మూల वि० కులీనుడు; వామమార్గి

क़ौल॰ पु० ఒడంబడిక; మాట; ఖరారు; కథనము

क़ौल व क़रार, पु० పరస్పర ఒప్పందము

कौला॰ पु० ఒకరకపు కమలాపండు; తెరచిన వెంటనే అటునిటు తలుపులకు తగులు గోడమూలలు [రణము

कौलाचार॰ पु० వామమార్గము; విరుద్ధాచ

कौलीन, पु० లోకనింద; పశుపక్ష్యాదుల జగడము; కులీనత; వామమార్గి; గుహ్యావయవము; పోరాటము; वि० వంశపారంపర్యముగా వచ్చినది; గొప్పవంశమున జన్మించిన

कौलों, क्रि० वि० ఎంతవరకు; ఎప్పటివరకు

कौवा॰ पु० కాకి; నీచుడు; కొండనాలుక

क़ौवाल॰ पु० గాయకుడు; కవ్వాలీపాడువాడు

क़ौवाली, स्त्री० పీరుల సమాధుల యందును, ముసల్మాను జ్ఞానులసమావేశమునను పాడు గీతము; ఈపాటలు తరచుగా మతమునకు లేక ఆత్మకు సంబంధించియుండును; సంగీత మందలితానం

कौशल॰ पु० నేర్పరితనము; క్షేమము; కోసలదేశవాసి

कौसुंभ, पु० కుంకుమరంగు వస్త్రము; वि० కుంకుమపూవుతో చేయబడిన

कौस्तुभ, पु० విష్ణువక్షస్థలమందలి మణి

क्या, सर्व० ప్రశ్నవాచక సర్వనామము; वि० ఎంత; ఎటువంటి; మిక్కిలిశ్రేష్ఠమైన; क्रि० वि० ఎందువలన; ఏమి

क्यार, पु० చెట్టుపాది; प्र० యొక్క

क्यारी, स्त्री० ఉప్పుమడి; పూలమడి వరిమడి

क्यों, क्रि० वि० ఎందుకు; किसलिए

क्यों कर॰ क्रि० वि० ఎట్లు; कैसे

क्योंकि॰ अव्य० ఎందుకనగా;

क्यों नहीं, अव्य० తప్పక; నిస్సందేహముగా

क्यों न हो, अव्य० ఏమని చెప్పను; శాబాష్

क्रंदन, पुं० ఏడ్పు; యుద్ధ ఘోషము

क्रंदित, वि० విలపించిన; కయ్యమునకు పిలువబడిన

क्रतु, पुं० యజ్ఞము; సంకల్పము; ప్రేరణ; తెలివి; సామర్థ్యము; కోరిక; అశ్వమేధయాగము; అర్హత; విష్ణువు

क्रतुपशु, पुं० యజ్ఞపు గుఱ్ఱము

क्रतुपुरुष, पुं० విష్ణువు; विष्णु

क्रतुफल, पुं० యజ్ఞము యొక్క ఉద్దేశ్యము

क्रम, पुं० వేదము చదువురీతిలో భేదము; క్రమపద్ధతి; వరుస; పద్ధతి

क्रमबद्ध, वि० క్రమపద్ధతిలోనున్న

क्रमत, क्रमश, } क्रि० वि० మెల్లమెల్లగ; క్రమక్రమముగా

क्रमांक, पुं० క్రమసంఖ్య Serial Number

क्रमागत, वि० వంశపారంపర్యమైన; ధారావాహికమైన; క్రమక్రమముగా జరిగిన లేకమార్పు చెందిన

[illegible]मानुसार, क्रि० वि० క్రమక్రమముగా; వరుసగా

[illegible]मिक, वि० క్రమక్రమముగా వచ్చిన; వంశపారంపర్యమైన

[illegible]य, पुं० వెలయిచ్చికొనుట

क्रय-विक्रय, पुं० వ్యాపారము; సరుకులను కొని యమ్ముట

क्रयिक, वि० వెలయిచ్చికొనువాడు; पुं० వ్యాపారి

क्रयी, पुं० కొనుగోలుదారుడు; కొనెడివాడు

क्रांत, वि० ఆక్రమింపబడిన; గడచిన పోయిన; అణచబడిన; మీరిన, దాటబడిన; ఎక్కిన पुं० గుఱ్ఱము; కాలిఅడుగు

क्रांति, स्त्री० విప్లవము; మీరుట; మార్పు; వెళ్ళుట; సూర్యమార్గము

क्रिमि, स्त्री० పురుగు; లక్క; చీమ; పెద్దసాలిపురుగు

क्रियमाण, वि० జరుగుచున్న; సార్థకమైన; క్రియారూపము దాల్చిన

क्रिया, स्त्री० పని; ఆరంభము; ధాత్వర్థము (క్రియ); శ్రాద్ధము; ఉపాయము; అభ్యాసము; ప్రాయశ్చిత్తము; అధ్యయనము; పూజ; చికిత్స

क्रिस्तान, पुं० క్రైస్తవుడు; ईसाई

क्रिस्तानी, वि० క్రైస్తవులయొక్క

क्रीट, पुं० కిరీటము; किरीट

क्रीडा, स्त्री० ఆట; పరిహాసము వినోదము

क्रीड़ायुद्ध, पुं० ఆటలపోటీ; Tournament

क्रीड़ाशील, वि० ఆటలయందభిరుచిగల

क्रीड़ास्थल, पुं० ఆటస్థలము

क्रीत॰ वि० కొనబడిన: పుం తల్లి దండ్రులనుండి దత్తతకై కొన బడినవాడు; దాసుడు

क्रीतक, पुं० తల్లిదండ్రులనుండి దత్తతకై కొనబడినవాడు

क्रुद्ध॰ वि० కోపగించినవాడు; నిర్దయుడు

क्रूर, वि० దయ లేని; దుష్టమైన; భయంకరమైన; హానికరమైన పుం గాయము; వధ; డేగ; పరపీడకుడు; పాపగ్రహము; నిర్దయత

क्रूरा॰ वि० स्त्री० క్రూరస్వభావము గల.స్త్రీ

क्रूस, पुं० క్రైస్తవమత చిహ్నమగు శిలువ

क्रेता॰ पुं० కొనువాడు

क्रोड़॰ पुं० వక్షస్థలము: శనిగ్రహము; పంది; ఒడి; వస్తువు యొక్క లోభాగము

क्रोड़पत्र पुं० అనుబంధము An Appendix

क्रोध॰ पुं० కోపము; రోషము; गुस्सा

क्रोधित, वि० కోపించిన

गोदनशीं, वि० దత్తు తీసుకొనబడిన

गोदनशीनी, स्त्री० దత్తుపోవుట

गोदनहर, गोदनहारी, } स्त्री० పచ్చ బొట్టుపొడు చస్త్రీ

गोदना, स० क्रि० గ్రుచ్చుట; పొడుచుట; పచ్చపొడుచుట; पुं० పచ్చబొట్టు; త్రవ్వుకోల

गोदनी, स्त्री० పచ్చబొట్టుపొడుచుసూది; బొట్టుకడ్డీ

गोदभरी, वि० स्त्री० సంతానవతి

गोदाम, पुं० గిడ్డంగి; Godown ధాన్యము నిలువచేయుకోష్ఠములు

गोदी, स्त्री० ఒడి; गोद

गोधा, पुं० ఉడుము; ఎంటినారిదెబ్బతగులకుండుటకు విలుకాండ్రు చేతికి కట్టుకొనెడిచర్మము

गोधूलि, गोधूली, } स्त्री० సంధ్యా సమయము: పచ్చికబయళ్ళనుండి ఆవులు యిండ్లకు తిరిగివచ్చువేళ

गोन, स्त्री० గోనె; బస్తా; పడవ లాగుత్రాడు

गोनिया, पुं० వడ్లబస్తాలు మోయువాడు: ఎడ్లపై బరువు వేయువాడు; త్రాడు మొలకు కట్టుకొని పడవలాగువాడు; स्त्री० గోడల నిట్టనిలువును పరీక్షించు ఒక సాధనము

गोनी, स्त्री० గోనెసంచి: జనుము

गोप, पुं० గొల్లవాడు; రాజు; గ్రామాధికారి: పాలవాడు; గోవుల కధిపతి; గోశాల కధిపతి; ఒక కంఠాభరణము

गोपन, पुं० దాచుట; కాపాడుట

गोपना, स० क्रि० దాచుట; కాపాడుట; स्त्री० దాపరికము

गोपनीय, वि० రహస్యమైన; దాచదగిన; కాపాడదగిన

ग़ोपित, वि० రక్షింపబడిన; దాచబడిన

ग़ोफा, पुं० మొవ్వాకు; स्त्री० గుహ: భూగర్భగృహము

ग़ोवर, पुं० పేడ: ఆవుపేడ

ग़ोबर-गणेश, वि० మూర్ఖుడు: వికృతాకారము గలవాడు

ग़ोवरपत्थी, स्त्री० పిడకలుకొట్టుస్త్రీ

ग़ोवरहारा, पुं० పేడతప్పతీయువాడు

ग़ोवरी, स्त्री० పిడక: ఆవుపేడతో అలుకుట

ग़ोबरैला, पुं० పేడపురుగు; गुबरैला

ग़ोवा, ग़ोभी, } स्त्री० క్యాబేజి

ग़ोमग़ो, पुं० ఆందోళన: సందేహము; సంకోచము; చిక్కు; చింత

ग़ोमय, पुं० పేడ: ఆవుపేడ

ग़ोमायु पुं० నక్క: ग़ीदड़

ग़ोमुखी, स्त्री० గంగానది పుట్టుకస్థానము: లోపల చేతులుపెట్టి జపము చేసుకొనెడిగోముఖా కృతిగల సంచి

ग़ोयँड़, पुं० గ్రామపొలిమేర

ग़ोयंदा, पुं० గూఢచారి: वि० చెప్పువాడు

ग़ोय, पुं० బంతి; చెండు; ग़ेंद

ग़ोया, क्रि० वि० అనునట్లు मानो

ग़ोर, स्त्री० గోరీ; సమాధి; वि० గౌరవర్ణముగల

ग़ोरकन, पुं० గోరీగుంటలు త్రవ్వుటయే వృత్తిగాకలవాడు

ग़ोरखधंधा, पुं० చిక్కుపని: చిక్కుసమస్య: గోరఖ్‌నాథ్ అనుయాయుల చేతికర్ర

ग़ोरखर, पुं० కంచరగాడిద: వారల గుఱ్ఱము

ग़ोरज, पुं० ఆవుకాలిదుమ్ము

ग़ोरस, पुं० పెరుగు; ఆవుపాలు: మజ్జిగ;

ग़ोरसा, पुं० ఆవుపాలతో పెరిగిన శిశువు

ग़ोरसी, स्त्री० పాలకుంపటి: अँग़ीठी

ग़ोरा, पुं० యురోపియను; वि० మంచి వన్నెగల; తెలుపువన్నెగల

ग़ोराई, स्त्री० సౌందర్యము; గౌరవర్ణము; తెలుపు

ग़ोराचिट्टा, वि० మంచి వన్నెగల

ग़ोरिल्ला, पु० అడవి మనుష్యుడు; The gorilla

ग़ोरी, स्त्री० మంచి వన్నెగల స్త్రీ; సుందరి; वि० గౌరవర్ణముగలది

ग़ोरू, पु० పశువు; चौपाया

ग़ोलंदाज, पु० ఫిరంగి కాల్చువాడు; तोपची

ग़ोलंदाजी, स्त्री० ఫిరంగి కాల్చుట

ग़ोलंवर, पु० గుండ్రని కప్పు, తోటలోని కాలిబాటలేక గుండ్రని తిన్నె

ग़ोल, पु० వృత్తము; గోళము; భూగోళము; ఆకాశమండలము; విధవకు పుట్టినవాడు; वि० గుండ్రని; గోళాకారముననున్న; అస్పష్టము

ग़ोल, पु० సముహము; గుంపు

ग़ोलक, पु० గోలీ; గల్లాపెట్టె; నిధి; భూగోళము; మట్టిబాన; కంటి తెల్లగుడ్డు; బంతి; అత్తరు; విధవకు పుట్టిన వాడు;

ग़ोलग़ोल, वि० అస్పష్టమైన; గుండ్రని

ग़ोलमटोल, वि० అస్పష్టమైన; అర్థములేని

ग़ोलमाल, पु० తారుమారు; గడబిడ

ग़ोलमिर्च, स्त्री० మిరియాలు; काली मिर्च

ग़ोला, पु० గుండ్రనిపదార్థము; చిల్లరదుకాణము; అడవివెదురు; కొయ్యదూలము; ఫిరంగిగుండు; గడ్డమూట అడవిపావురము; स्त्री० గోలీ; సిరా; చెలికత్తె वि० గుండ్రని

ग़ोली, स्त्री० గోలీ; తుపాకిగుండు; మందుమాత్ర; చిన్నపాత్ర; గోలీలాట; చిన్నగోళము; చిన్న ఉండలేక గుళిక; తుపాకిదెబ్బ

ग़ोलोक, पु० వైకుంఠము; వ్రజభూమి

ग़ोश, पु० చెవి; कान

ग़ोशमाल, } स्त्री० చెవిమెలిపెట్టుట
ग़ोशमाली, }

ग़ोशवारा, पु० సూచిక; తలపాగజరీ అంచు; కూడిక; కూర్పు; చెవిపోగు; పెద్దముత్యము; ముక్తసరిలెక్క

ग़ोशा, पु० కోణము; దిశ; ఏకాంతము; వింటికొన; మూల;

ग़ोशानशीं, } वि० ఘోషాలోవుంటున్న; ఏకాంతవాసి; విరాగి
ग़ोशानशीन, }

ग़ोशानशीनी, स्त्री० ఏకాంతవాసము

ग़ोश्त, पु० మాంసము; मांस

ग़ोश्तखोर, वि० మాంసాహారి; ग़ोश्तख्वार

ग़ोश्तख़ोरी, स्त्री० మాంసాహారము; मांसाहर

ग़ोश्तख्वार, वि० మాంసాహారి; ग़ोश्तख़ोर

ग़ोष्ठ, पु० గోశాల; సమూహము; గోష్ఠి

गोष्ठागार, पुं० సభాగృహము

गोष्ठी, स्त्री० సభ; సల్లాపము; సమూహము; ఇష్టా గోష్ఠి

गोसा, पुं० పిడక; उपला

गोसईं, गोसाई, गोसैयाँ, पुं० గోస్వామి; జితేంద్రియుడు; ఈశ్వరుడు; సాధువు; చైతన్యుని శిష్యుడు वि० యజమాని; శ్రేష్ఠమైన

गोस्तन, पुं० నలుబదిపూసల సరము; అవుచన్ను

गोह, स्त्री० ఉడుము;

गोहन, पुं० మూయుట; కప్పిపుచ్చుట; దాచుట; చెలికాడు; స్నేహము

गोहरा, पुं० పిడక; कंडा

गोहराना, स० क्रि० పిలుచుట; కేక వేయుట अ० क्रि० అరచుట

गोहरौर, पुं० పిడకలరాశి

गोहर, गोहार, गोहारी, स्त्री० గలభా; గావుకేక; కేక వినివచ్చిన జనసమూహము

गोही, स्त्री० దాపరికము; గోప్యము; రహస్య విషయము

गौं, स्त्री० అదను; అందుబాటు; నడవడక; అవసరము; ఉద్దేశ్యము; పద్ధతి; అవకాశము

गौ, स्त्री० ఆవు; गाय

गौख, स्त्री० చిన్నకిటికీ; రచ్చచావిడి

गौखा, पुं० కిటికీ; ఆవుతోలు

गौगा, पुं० పుకారు; గలభా

गौगाई, वि० గలభాచేయువాడు

गौचरी, स्त्री० ఆవులమేతపన్ను

गौण, वि० అప్రధానమైన; ద్వితీయ శ్రేణికిచెందిన; గుణములసంబంధమైన

गौणिक, वि० ముఖ్యముకానిది; గుణములుగలది; త్రిగుణముల సంబంధించినది

गौणी, वि० గుణములసంబంధమైన; అప్రధానమైన

गौतमी, स्त्री० అహల్య; గోదావరి

गौद, गौदा, पुं० గుత్తి; గెల

गौद्रुमा वि० ఆవుతోకపాటుగానున్న; ఆవుతోకవలె

गौन, पुं० గమనము; అత్తవారింటికిస్త్రీ కాపురమునకు పోవుట; ससुराल जाना; वि० చంచలమైన

गौनहाई, स्त्री० క్రొత్తగా కాపురమునకు వచ్చిన పెండ్లికూతురు; పెండ్లికూతురు కాపురమునకు వచ్చుట

गौनहार, स्त्री० పెండ్లికూతురుకు తోడుగా అత్తవారింటికి వెళ్ళుస్త్రీ

गौना, पुं० స్త్రీతొలిసారిగా అత్తవారింటికి కాపురమునకు పోవుట पहली बार ससुराल जाना

गौर, पुं० తెలుపు; పసుపుపచ్చ రంగు; ఎరుపు, కుంకుమపువ్వు; చంద్రుడు; బంగారము; वि० ఎర్రని; తెల్లని; స్వచ్ఛమైన

ग़ौर॰ पुं० తదేకధ్యానము; దీర్ఘాలోచన; చింతనము

ग़ौरतलब॰ वि० ఆలోచింపవలసిన; ఆలోచింపదగిన

ग़ौरवान्वित॰ वि० పేరుప్రతిష్ఠలుగల

ग़ौरांग॰ पुं० విష్ణువు; శ్రీకృష్ణుడు; చైతన్యుడు वि० తెలుపు వర్ణముగల; యూరోపియను

ग़ौरा॰ पुं० మగపిచ్చుక; स्त्री० పార్వతి; పసుపు; తెలుపు వన్నెస్త్రీ

गौरैया॰ स्त्री० ఆడపిచ్చుక

ग़ौस॰ पुं० మహమ్మదీయమహాత్ముడు; वि० న్యాయకర్త

गौहर॰ पुं० ముత్యము; రత్నము

ग्यारह॰ वि० పదకొండు; पुं० 11 సంఖ్య

ग्रंथ॰ पुं० పుస్తకము; ధనము; 32 అక్షరములశ్లోకము; రచన; కూర్పు; శిక్కులమతగ్రంథము

ग्रंथ,-चुंबक॰ पुं० అల్పజ్ఞానముగలవాడు; పుస్తకము పూర్తిగా చదువనివాడు

ग्रंथ-चुंबन॰ पुं० పుస్తకమును పైపైన చదువుట

ग्रंथचोर, पुं० ఇతరగ్రంథమందలిలేక ఇతరులు కనిపెట్టినవిషయములతన స్వంత భావములుగావుపయోగించువాడు; A Plagiarist

ग्रंथन, पुं० రచన; కూర్పు; ముడివేసి కట్టుట; జోడించుట; జిగురుతో అతికించుట

ग्रंथना॰ स० क्रि० ग्रथना

ग्रंथसाहब॰ पुं० శిక్కుల మతగ్రంథము

ग्रंथि॰ स्त्री० ముడి; గనుపు; కుటిలత; మాంసగ్రంధి; కణితి; సమస్య

ग्रंथित, वि० రచింపబడిన; చేర్పబడిన; ముడివేయబడిన; కూర్పబడిన

ग्रंथि बंधन, पुं० బ్రహ్మముడి

ग्रंथिल, वि० గనుపులుగల; ముడులుగల

ग्रथन, पुं० కూర్చుట; గ్రుచ్చుట; రచించుట

ग्रंथित वि० కూర్ప బడిన; చేర్పబడిన; రచింపబడిన; ముడివేయబడిన

ग्रसन॰ पुं० మ్రింగుట; పట్టుకొనుట; గ్రహణము; గ్రాసము

ग्रसना, स० क्रि० మ్రింగుట; పట్టుకొనుట; పీడించుట

ग्रसित, } वि० పట్టుకొనబడిన; తినబడిన; పీడింపబడిన గ్రహణము కలిగిన
ग्रस्त॰ }

ग्रह॰ पुं० నవగ్రహములు; తొమ్మిది; గ్రహించుట; పట్టుకొనుట; గ్రహణము; ఇల్లు; దొంగతనము; దోపిడీ సొత్తు; చెప్పుట; మొసలి; పట్టుదల

ग्रहण, पुं० సూర్య గ్రహణము; చంద్రగ్రహణము; పాణి గ్రహణము; గ్రహించుట; ఆదరించుట; పట్టుకొనుట; స్వీకారము

ग्रहणि, } स्त्री० అతిసార రోగము; Dysentery
ग्रहणी॰ }

ग्रहणीय वि० తీసుకొనదగిన; పట్టుకొనదగిన

ग्रहपति• पु० సూర్యుడు; చంద్రుడు; శని గ్రహము

ग्रहीता• वि० తీసుకొనువాడు; ग्राहक

ग्राम, पु० గ్రామము; శివారు;

ग्रामणी, पु० గ్రామపెద్ద; గ్రామాధిపతి; మంగలి; కాముకుడు; स्त्री० వేశ్య

ग्रामिक• पु० గ్రామాధికారి; పల్లెటూరి వాడు; वि० గ్రామ జీవిత సంబంధమైన; గ్రామసంబంధమైన; అసభ్యమైన; మోటైన

ग्रामीण, वि० గ్రామ సంబంధమైన; మోటైన; పల్లెటూరి వాడు

ग्राम्य• पु० ఒక శబ్దదోషము; वि० గ్రామ సంబంధమైన; అసభ్యమైన; పామరము; అశ్లీలమైన (శబ్దము); పెంపుడు (జంతువు)

ग्राम्या, स्त्री० పల్లెటూరి స్త్రీ

ग्रास, पु० కబళము; గడ్డి; ఆహారము; గ్రహణము; మింగుట; సూర్య చంద్రుల గ్రహణము పట్టిన భాగము

ग्रासना• स० क्रि० మింగుట; పట్టుకొనుట; పీడించుట

ग्राह• पु० గ్రహించుట; సొర చేప; మొసలి; పట్టుకొనుట

ग्राहक• पु० కొనువాడు; చందాదారు; ఖాతాదారు; డేగ; वि० గ్రహించువాడు

ग्राही, पु० పట్టుకొనువాడు; గ్రహించువాడు

ग्राह्य, वि० గ్రహింపదగిన; పట్టుకొనదగిన; తెలిసికొనదగిన; గౌరవింపదగిన

ग्रीवा, स्त्री० మెడ; గొంతుక; गला

ग्रीष्म• पु० వేసవి కాలము; వేడిమి

ग्लान, वि० అలసిన; దుఃఖితుడు

ग्लानि, स्त्री० అలసట; పశ్చాత్తాపము; కష్టము; నష్టము; హాని

ग्वाल•
ग्वाला• } पु० గొల్లవాడు; పాలవాడు

ग्वालिन, स्त्री० గొల్లది; గొంగళి పురుగు

ग्वैंड़• स्त्री० హద్దు; అంతు

ग्वैंड़ा• पु० గ్రామపొలిమేర: ग्वेंड़ा

घ

घँघरा• पु० పరికిణీ: పావడా

घँघरी• स्त्री० చిన్న పరికిణీ; घघरी

घँघोरना•
घँघोलना, } स० क्रि० నీటిలో బాగుగ కలుపుట; నీటినిముఱికి చేయుట

घंट• पु० శివుడు; జీవిముంత; గంట

घंटा• पु० గంట; గుడి గంట; ఒక గంట కాలము; రెండున్నర గడియ

घंटाघर, पु० గడియారపు స్తంభము; clock-tower

घंटिका• स्त्री० చిన్నగంట: కాలిచిరుగజ్జె

घंटी• स्त्री० చిన్న గంట; కాలిచిరు గజ్జె; చిన్న గంటధ్వని; కొండ నాలుక; చిన్న చెంబు

घई॰ स्त्री॰ ప్రవాహము: నీటి సుడి గుండము; వి॰ మిక్కిలి లోతైన
घघरा॰ पुं॰ పరికిణీ घँघरा
घघरी॰ स्त्री॰ చిన్న పరికిణీ; घँघरी
घट, पुं॰ కుండ; ఏనుగు కుంభస్థలము; దేహము; కుంభ రాశి; హృదయము; ఒడ్డు; స్త్రీ॰ లోటు; లోపము; వి॰ సంభవించిన; తక్కువ; తగ్గిన
घटक॰ पुं॰ మధ్య వర్తి; దలారి; పెండ్లిండ్ల పేరయ్య; వంశ వృక్షమును వివరించి చెప్పువాడు; కుండ
घटकना॰ స॰ క్రి॰ త్రాగి వేయుట; पीना
घटका, पुं॰ కఫము అడ్డుపడినందున శ్వాస మందిగించుట
घटती॰ स्त्री॰ పరువుతక్కువ; కొరత; లోటు; హీనత; తక్కువ; అవమానము; बढती
घटना, स्त्री॰ సంగతి; సందర్భము; సంఘటన; అ॰ క్రి॰ తగ్గుట; అగుట; ఋజువగుట; కొరత పడుట
घटनाचक्र, पुं॰ సంఘటనల పరంపర
घटनास्थल॰ पुं॰ సంఘటనజరిగిన చోటు
घटबढ़, स्त्री॰ హెచ్చు తగ్గులు; అస్థిరత
घटवाई, पुं॰ రేవుకాపరి; రేవుసుంకము; క్షీణదశ; తగ్గుదల వి॰ అడ్డగించువాడు
घटवार॰ पुं॰ రేవు గుత్తదారుడు; రేవువద్ద పడవనడుపు వాడు; రేవువద్ద దక్షిణ పుచ్చుకొను బ్రాహ్మణుడు
घटवाह॰ पुं॰ రేవు గుత్తదారుడు; రేవుసుంకము వసూలుచేయువాడు
घटहा॰ पुं॰ రేవు గుత్తదారుడు; నది దాటించెడి పడవ
घटा, स्त्री॰ సమూహము; గోష్ఠి; నల్లని మేఘ పంక్తి; సంఘటన
घटाई, स्त्री॰ మానహాని; అప్రతిష్ఠ
घटाटोप, पुं॰ మేఘ సమూహము; పల్లకీ మొ॥ వాని తెర; ఆడంబరము
घटाना, తగ్గించుట; తీసివేయుట; అగౌరవ పరచుట
घटाव॰ पुं॰ తగ్గింపు; తీసివేత; తక్కువ తగ్గుదల
घटिका, स्त्री॰ గడియ కాలము; చిన్న కుండ; మోకాలు
घटित॰ वि॰ జరిగిన; కూర్పు బడిన; చేయబడిన
घटिया, वि॰ చౌకగానున్న; తుచ్ఛమైన; నాణ్యము కాని
घटिहा, वि॰ మోసగాడు; నీచుడు; విశ్వాసఘాతకుడు
घटी॰ स्त्री॰ నష్టము; గడియకాలము; చిన్నజాడి; లోటు
घटीयंत्र॰ पुं॰ బావి గిలక; रहँट
घट्टा, पुं॰ నష్టము; మేఘపంక్తి; పగులు; రాపిడివలన గుర్తు; లోటు
घट्टित, वि॰ రాపిడి కలిగిన; అణచబడిన; నిర్మింపబడిన; కదలింపబడిన; पुं॰ ఒక నృత్య విశేషము

घट्ठा, पुं० రాపిడివలన శరీరముపైకలుగు కాయ

घड़घड़, पुं० మేఘ గర్జన ధ్వని; బండి కదలిక ధ్వని

घड़घड़ाना· अ० क्रि० గర్జన లేక కదలిక ధ్వని కలుగుట [ధ్వని

घड़घड़ाहट, स्त्री० గర్జన లేక కదలిక

घड़त, स्त्री० నిర్మాణము; రచన

घड़नई, घड़नैल, स्त्री० సంగడి; తెప్ప

घड़ा· पुं० కుండ; ఘట

घड़ाई, स्त्री० నిర్మించుట; తయారు చేయుట; కంసాలికిచ్చు కూలి

घड़ाना· स० क्रि० నిర్మింపజేయుట; తయారు చేయించుట

घड़िया, स्त्री० మూస; చిన్న మట్టి పాత్ర; తేనెతుట్టె; గర్భాశయము

घड़ियाल, पुं० మొసలి; సమయమును సూచించు పెద్ద గంట; పూజచేయునపుడు మ్రోగించెడి గంట

घड़ियाली· पुं० గంట వాయించువాడు; स्त्री० పూజాసమయమున మ్రోగించు గంట

घड़ी, स्त्री० గడియారము; గడియ కాలము; అదను; సమయము

घड़ीघड़ी, क्रि० वि० మాటి మాటికి; बार बार

घड़ीभर· क्रि० वि० క్షణ కాలము; क्षणभर

घड़ीसाज़, पुं० గడియారములు బాగు చేయువాడు

घड़ीसाज़ी, स्त्री० గడియారములు బాగు చేయు పని లేక వృత్తి

घड़ौंची· स्त्री० నీటి పాత్ర నుంచు కాలిపీట లేక ఎత్తైన చోటు

घतिया, మోసగాడు; హంతకుడు

घतियाना· स० क्रि० దాచుట; మోసగించుట; దొంగిలించుట; పొంచి యుండుట; దారి కాచుట

घन· पुं० మేఘము; కమ్మరి వానిపెద్ద సమ్మెట; ఘనపరిమాణము; సమూహము; పెద్ద కంచు వాద్యము; वि० దట్టమైన; అభేద్యమైన; గాఢమైన; దృఢమైన; గంభీరమైన

घनक· स्त्री० గర్జన; దెబ్బ

घनकना· अ० क्रि० గర్జించుట; गरजना

घनकारा· वि० గర్జించునట్టి

घनघटा, स्त्री० దట్టమైన కారు మేఘముల సమూహము

घनघनाना· अ० क्रि० గణగణ మ్రోగుట

घनघनाहट· स्त्री० గణగణమనెడి మ్రోత

घनघोर, पुं० భయంకర ధ్వని; वि० మిక్కిలి దట్టమైన; భయంకరమైన

घनघोरघटा, स्त्री० భయంకర మేఘముల సమూహము

घनचक्कर, पुं० పొద్దు తిరుగుడు పువ్వు; ఒక బాణసంచా; वि० మూర్ఖుడు; చపలుడు; దేశద్రిమ్మరి

घननाद. पुं० మేఘ గర్జన; मेघनाद
घनफल, पुं० ఘన పరిమాణము; ఘన రూపము
घनरव. पुं० మేఘ గర్జన; मेघगर्जन
घनश्याम. वि० నీల మేఘ వర్ణముగల; पुं० కారు మేఘము; రాముడు; కృష్ణుడు
घनसार. पुं० నీరు, కర్పూరము
घना, स्त्री० ఒక వాద్య విశేషము; पुं० అడవి; वि० దట్టమైన; అత్యధికమైన; చిక్కనైన; దృఢమైన; ఒత్తుగానున్న
घनाघन, पुं० ఇంద్రుడు; వర్షించుమేఘములు; మదపుటేనుగు
घनात्मक, वि० ఘనరూపముగల; पुं० ఘనపరిమాణము; ఘనరూపము
घनिष्ठ. वि० దట్టమైన; అన్యోన్యమైన; సన్నిహితమైన; ఆంతరంగికమైన
घनिष्ठता, स्त्री० సన్నిహితసంబంధము; గాఢమైత్రి; దట్టము; గాఢము
घनीभूत. वि० గడ్డకట్టినది; గాఢమైనది
घनेरा. वि० అత్యధికము; దట్టమైన; ఒత్తుగానున్న; దృఢమైన; చిక్కనైన
घनोपल, पुं० వడగల్లు; ओला
घन्नई, स्त्री० సంగడి; घड़नई
घपचियाना. अ० क्रि० భయపడుట; తొట్రుపాటుపడుట
घपची, स्त्री० గట్టిచేతిపట్టు; నొక్కిపట్టుకొనుట
घपला, पुं० గడబిడ; అల్లరి

घपुआ, } वि० పరమమూర్ఖుడు
घप्पू, }

घबड़ाना. } अ० क्रि० కలతజెందుట;
घबराना. } విసుగెత్తుట; తత్తరపడుట; మనస్సుచలించుట स० क्रि० అధైర్యపరచుట; విసిగించుట; తొందరపెట్టుట

घबड़ाहट. } स्त्री० అధైర్యము; వ్యాకులత; తత్తరపాటు
घबराहट. }

घमका. पुं० గుద్దు; मुक्का
घमंड, पुं० గర్వము; అహంకారము
घमंडी. वि० గర్విష్ఠి; అహంకారి
घमकना, स० क्रि० గుద్దుట; अ० क्रि० గర్జించుట
घमका, पुं० గుద్దు; ఉక్క; గుద్దుంధ్వని
घमखोर, वि० ఎండవేడిమిసహింపగలవాడు
घमघमाना, स० क्रि० ఎడతెరిపిలేకుండా గుద్దుట; अ० क्रि० ఏదైనాక్రింద పడినపుడు ధమ్మని చప్పుడగుట
घमर, पुं० నగారామ్రోత; గంభీరధ్వని
घमरौल, स्त्री० గడబిడ; అల్లరి; ఉక్క

घमस. स्त्री० } ఉక్క; మిక్కిలి
घमसा. पुं० } వేడిమి

घमसान, वि० భయంకరమైన (యుద్ధము లేక కొట్లాట;) पुं० దొమ్మి; భయంకర యుద్ధము

घमाका, पुं० గ్రుద్దుల మ్రోత; ధమ్మని శబ్దమగుట

घमाघम, पुं० గ్రుద్దుల మ్రోత; గలాటా; గడిబిడి; ఆడంబరము क्रि० वि० ధమ్మని మ్రోతతో; సందడిగా; గలభాగా

घमाना, अ० क्रि० ఎండకాచుకొనుట; ఎండకుమగ్గుట

घमायल, वि० ఎండదెబ్బ తగిలిన; ఎండకుమగ్గిన

घमासान, पुं० దొమ్మి; భయంకర యుద్ధము; ఘోరమైన वि० భయంకరమైన (యుద్ధము లేక కొట్లాట)

घमीला, वि० ఎండదెబ్బతినిన; ఎండకువాడిన

घमोरी, स्त्री० చెమటకాయలు; अम्हौरी

घर, पुं० ఇల్లు; కుటుంబము; జన్మస్థానము

घरगयी, वि० स्त्री० దిక్కుమాలినది

घर गिरस्ती, } स्त्री० ఇంటిపనులు
घर ग़ृहस्थी, }

घरघर, क्रि० वि० ప్రతియింట; అందరివద్ద

घरघराना, पुं० కుటుంబమంతయు; अ० क्रि० గురగురమని బొంగురు శబ్దిమగుట

घरघराहट, स्त्री० గరగర లేక గురగురమనెడిధ్వని; బొంగురుధ్వని

घरघाल } वि० వంశమర్యాదమంట
घरघालन, } గలుపువాడు

घरघुसड़ा, } वि० ఎప్పుడూ ఆడవారి
घरघुसना, } కెదురుగా యింట్లోకూర్చొనిముచ్చట్లు చెప్పువాడు; అడింగిలప్పన్న

घरजँवाई, पुं० ఇల్లరికపుటల్లుడు

घर जाया, पुं० ఇంటిలోపుట్టినబానిస

घरझँकनी, स्त्री० ఎల్లప్పుడూపొరుగిండ్ల వెంటతిరుగుస్త్రీ

घर द्वार, पुं० ఇల్లువాకిలి; ఇంటిసామాను; గార్హస్థ్యము

घरनाल, स्त्री० ఒక ప్రాచీనఫిరంగి విశేషము

घरनी, स्त्री० భార్య; గృహిణి

घरफोड़नी, } वि० स्त्री० గృహకల
घरफोरी, } హము లేవదీయునది

घरबसा, पुं० రంకుమగడు; ప్రియుడు: वि० ఆడంగురేకుల అప్పన్న

घरबार, पुं० ఇల్లువాకిలి; గార్హస్థ్యము; కుటుంబము; ఇంటిసామాన్లు; పిల్లజెల్లలు

घरबारी, } पुं० గృహస్థుడు; పిల్లలు
घरबारू, } గలవాడు

घररना, अ० क्रि० రాపిడికలుగుట: అరిగిపోవుట

घरवाला, पुं० పతి; ఇంటి యజమాని

घरवाली, स्त्री० భార్య; ఇంటియజమానురాలు

घरसा, पुं० రాపిడి; ఒరపిడి; త్రోపు

घराऊ, वि० గృహసంబంధమైన; घरेलू

घराती, पुं० పెండ్లికుమార్తె పక్షమువారు

घराना, पुं० కులము; వంశము; పేరు గాంచినవంశము

घरिआ, पुं० మొసలి; జేగంట

घरिया, स्त्री० మూస; చిన్నమట్టిపాత్ర

घरियार, पुं० మొసలి; జేగంట

घरी, स्त्री० మడత; మూస; చిన్నకుండ; గడియకాలము

घरू, वि० ఇంటియొక్క; గృహసంబంధమైన; సంసారపక్షమైన

घरेलू, वि० పెంపుడు; ఇంటిసంబంధమైన

घरौंदा, घरौंधा, पुं० బొమ్మరిల్లు

घर्घरित, पुं० పందికూత

घर्म, पुं० ఉక్క; ఎండ; చెమట; గ్రీష్మ ఋతువు

घर्रा, पुं० ఒకవిధమైన కాటుక; గొంతులోగురగురమనుట

घर्राटा, पुं० గురక; खर्राटा

घर्ष, पुं० ఒరయిక; రాపిడి; నూరుట

घर्षक, वि० మెరుగుపెట్టువాడు; అరగదీయులేక నూరువాడు

घर्षण, पुं० ఒరిపిడి: రుద్దుట: రాపిడి; నూరుట

घर्षित, वि० రుద్దబడిన; మెరుగుపెట్టబడిన; నూరబడిన

घलना, अ० क्रि० కొట్లాట జరుగుట; బాణము మొ॥ నవి విసరబడుట

घलाघल, घलाघली, स्त्री० గట్టిగా బాదుట; కొట్లాట

घलुआ, पुं० కొసరు: घाल

घसकना, अ० क्रि० తొలగుట; జారుట

घसखुदा, पुं० గడ్డిదోకువాడు; మూర్ఖుడు

घसना, अ० क्रि० అరుగుట; स० क्रि० అరగదీయుట; రుద్దుట

घसियारा, पुं० గడ్డిదోకులేక అమ్మువాడు; తుచ్ఛుడు

घसियारिन, घसियारी, स्त्री० గడ్డిదోకులేక అమ్ముస్త్రీ

घसीट, स्त्री० గొలుసుకట్టు వ్రాత; ఈడ్చుట

घसीटना, स० क्रि० ఈడ్చుట; గొలుసు కట్టువ్రాతవ్రాయుట

घहनाना, घहरना, घहराना, अ० क्रि० గణగణమ్రోగుట; గర్జించుట; ఉరుముట

घहरानि, स्त्री० గంభీరధ్వని; గర్జన; గణగణ: రణగొణధ్వని; ఘంటానాదము

घहरारा, पुं० గర్జన; గంభీరధ్వని; वि० గర్జించునట్టి; గంభీరధ్వని చేయునట్టి

घाँघरा, पुं० घाँघरी, स्त्री० పరికిణీ; పావడ

घांटिक, पुं० వేకువను రాజులనిద్రమేల్కొలుపువాడు; గంటవాయించువాడు; ఉమ్మెత్త

घाँटी, स्त्री० కొండనాలుక; कौआ

घाँटो, पुं० చైత్రమాసమునందు పాడు ఒక పాట

घाइल, वि० గాయపడిన; దెబ్బతినిన

घाई, स्त्री० వైపు; దిశ; సంధి; సుడి గుండము

घाई, स्त्री० గాయము; మోసము; దెబ్బ; (వేళ్ళ) సందు

घाउ, पु० గాయము; దెబ్బ; घाव

घाऊघप, वि० పరులసొత్తు గుట్టుగ కాజేయువాడు

घाग, } पु० ఒక కవి; అనుభవశాలి;
घाघ } ధూర్తుడు; ఐంద్రజాలికుడు; జిత్తులమారి

घाघरा पु० పరికిణీ; పావడ; स्त्री० సరయూనది

घाघी स्त्री० పెద్ద చేపలవల

घाट पु० రేవు: కుండ; కొండకనుమ; కత్తిఅంచు; स्त्री० కపటము; చెడుపని; మోసము; वि० తక్కువ; కొంచెము; తరుగయిన

घाटकप्तान, पु० ఓడల రేవునందలి పెద్ద ఆఫీసరు

घाटवाल पु० తీర్థపురోహితుడు; घाटिया

घाटा पु० నష్టము; स्त्री० గొంతు; కుండ; పడవ లేక ఓడ రేవు

घाटारोह, पु० రేవు మూత [वाल

घाटिया, पु० తీర్థ పురోహితుడు; घाट-

घाटी, स्त्री० కొండ చరియ; లోయ; కొండకనుమ; కొండ సానువు

घात पु० దెబ్బ హత్య; కీడు; గణిత మందలి లబ్ధము; स्त्री० అదను; విశ్వాస ఘాతము; పొంచియుండు స్థానము; కపటోపాయము

घातक पु० నాశకుడు; హంతకుడు; वि० హానికరమైన; హత్య చేయునట్టి

घातकी, वि० హంతకుడు; నాశకుడు

घातन पु० చంపుట; वि० చంపునట్టి

घातनी स्त्री० హత్య చేయునది

घातिया } वि० విశ్వాస ఘాతకుడు;
घाती, } అదనుకై వేచియుండువాడు మోసగాడు

घातुक, वि० క్రూరమైన: హానికరమైన

घात्य वि० వధింపదగిన; वध्य

घान पु० దెబ్బ; వాయి

घाना पु० యుద్ధము: దెబ్బ; स० क्रि० నష్టపరచుట: చంపుట; పట్టుకొనుట; ఒడిసెతోబాదుట

घानी, स्त्री० వాయి; రాశి

घाम पु० ఎండ; धूप

घामड़ वि० మూర్ఖుడు; సోమరి; ఎండ దెబ్బతగిలిన

घाय, पु० దెబ్బ; గాయము; घाव

घायक, वि० హంతకుడు; నాశకుడు

घायल वि० గాయపడిన; దెబ్బతినిన; wounded

घाल पु० కొసరు; घलुआ

घालक, पु० చంపువాడు; నాశకుడు

घालना, स० क्रि० చంపుట; నాశము చేయుట; చెడగొట్టుట; విసరివేయుట; మిశ్రము చేయుట; చేయుట

घालमेल॰ वि॰ గజి బిజిగానున్న; కల గలుపుగానున్న
घाला॰ पु॰ కొనరు; घाला
घाव, पु॰ గాయము; దెబ్బ
घावरिया॰ पु॰ శస్త్ర చికిత్సచేయువాడు; గాయములకు మందువేయువాడు
घास॰ स्त्री॰ లేత పచ్చిక; మేత; గడ్డి
घासकुंद, पु॰ పచ్చిక బీడు; चारागाह
घासपात, घाँसफूस॰ } पु॰ చెత్త చెదారము; కలుపు మొక్కలు; ఆకు అలము
घासलेटी, वि॰ నికృష్టము; నీచము; మురికిగానున్న
घाह, पु॰ మోసము; గాయము; దెబ్బ; వ్రేళ్ళ సందు
घिअ, पु॰ నెయ్యి; घी
घिआँड़ा, पु॰ నేతి పిడత
घिआ, पु॰ సొరకాయ; घिया
घिउ, पु॰ నెయ్యి; घी
घिग्घी, स्त्री॰ ఎక్కిళ్లు हिचकी
घिग्घी बंधना, अ॰ क्रि॰ భయమువలన నోటమాట రాకుండుట; ఎక్కిళ్లు వచ్చుట [తడబడుట
घिघियाना, अ॰ क्रि॰ ప్రాధేయపడుట;
घिचपिच, स्त्री॰ క్రిక్కిరిసి యుండుట; గొలుసుకట్టువ్రాత; ఇరుకు; वि॰ ఇరుకుగానున్న; అస్పష్టముగానున్న; క్రిక్కిరిసియున్న
घिचपिचाना, अ॰ क्रि॰ దిక్కు తోచకపోవుట

घिन, स्त्री॰ ఏవగింపు; नफरत
घिनाना, अ॰ क्रि॰ ఏవగించుకొనుట
घिनावना, घिनौना॰ } वि अసహ్యకరముగానున్న; రోతగానున్న
घिन्नी॰ स्त्री॰ నవరసు (Guinea); గిలక రాట్నము; బావి గిలక; దారము లేక త్రాడుచుట్టెడి చక్రము
घिय, पु॰ నెయ్యి; घी
घियाँड़ा, पु॰ నేతిపాత్ర; घिआँड़ा
घिया॰ पु॰ సొరకాయ; लौकी
घियाकश, पु॰ సొరకాయ తురుము సాధనము
घियातरोई, घियातुरई॰ घियातोरई॰ घियातोरी॰ } स्त्री॰ నేతి బీరకాయ; నేన్తువా
घिरना, अ॰ क्रि॰ చుట్టబడుట; వ్యాపించుట;
घिरनी, स्त्री॰ బావి గిలక; త్రాడు లేక దారము చుట్టుచక్రము; पु॰ ఒక పావురము; ఒక నీటిపక్షి
घिरवाना॰ स॰ क्रि॰ ముట్టడింపజేయుట
घिराई॰ स्त्री॰ చుట్టుముట్టుట; పశువుల మేపుట; పశువుల మేపుడు కూలి
घिराव पु॰ చుట్టు ముట్టుట; చుట్టు కొలత; పరివేష్టనము
घिरौरा, पु॰ పందికొక్కు కన్నము
घिसकना॰ अ॰ क्रि॰ జారిపోవుట; తొలగుట; చల్లగజారుకొనుట

घिसघिस, स्त्री० పాలుమాలిక; పని మందగించుట; అనవసర జాప్యము; పడలుట; అనిశ్చయము

घिसना, स० क्रि० రుద్దుట; అరగదీయుట; अ० क्रि० అరుగుట

घिसपिस, स्त्री० సన్నిహిత సంబంధము; కలుపుగోలుతనము; అనవసర జాప్యము; అనిశ్చయము

घिसाई, स्त्री० ఒరిపిడి పట్టుట; ఒరిపిడి కూలి; అరిగిపోయిన భాగము; కఠిన పరిశ్రమ

घिसाव, पु०
घिसावट, स्त्री० } రాపిడి; ఒరిపిడి రుద్దుట

घिसिआना, स० क्रि० గొలుసుకట్టు వ్రాత వ్రాయుట; ఈడ్చుట

घिसर पिसर, स्त्री० दे० घिसपिस,

घिस्सम घिस्सा, पु० త్రోపుడు; ఒకపిల్లలఆట

घिस्सा, पु० త్రోపుడు; ఒరపిడి

घी, पु० నెయ్యి; घित

घीया, पु० సొరకాయ; लौकी

घीसा, पु० రాపిడి; रगड़

घुंइयाँ, स्त्री० చామదుంప

घुंघची, स्त्री० గురిగింజ; గురిగింజతీగ

घुंघनी, स्त्री० గుగ్గిళ్లు; घुघरी

घुंघरारा,
घुंघराला, } वि० ఉంగరములు తిరిగిన (వెండ్రుకలు): వంకరైన

घुंघरू, पु० చిరుగజ్జె; అందియ

घुंघवारा, वि० दे० घुंघराला

घुंडी, स्त्री० గుడ్డగుండీ; గుండ్రనిముడి

घुग्घी, स्त्री० తలపైవేసుకొనుగూడ; పావురము

घुग्घू, पु० గుడ్లగూబ; उल्लू

घुघरी, स्त्री० గుగ్గిళ్లు; घुंघनी

घुघुआ, पु० గుడ్లగూబ; घुग्घू

घुघुरी, स्त्री० గుగిళ్లు; घुघरी

घुटकना, स० क्रि० గుటగుట త్రాగుట; మ్రింగుట

घुटकी, स्त्री० ఆహార నాళము

घुटना, अ० क्रि० ఊపిరాడకపోవుట; రాపిడిచే నునుపెక్కుట; నూరబడుట; మైత్రి కలుగుట पु० మోకాలు

घुटन्ना, पु० నిక్కరు; షరాయి; Trousers

घुटवाना, स० क्रि० ఒరపిడి పట్టించుట; క్షౌరము చేయించుట; నూరించుట

घुटाई, स्त्री० గొంతు పిసుకుట; మెరుగు పెట్టుట లేక అందులకిచ్చు కూలి; ద్రోహము

घुटी, स्त्री० ఉగ్గు; గుటక

घुट्टी, स्त्री० ఉగ్గు;

घुड़कना, स० क्रि० దబాయించుట; గద్దించుట; హెచ్చరికచేయుట; చీవాట్లు పెట్టుట

घुड़की, स्त्री० హెచ్చరిక; మందలింపు; చీవాట్లు; బెదిరింపు

घुड़चढ़ा, वि० రౌతు; గుఱ్ఱమెక్కినవాడు స్వారి చేయువాడు

घुड़चढ़ी, स्त्री० ఒక ఫిరంగి; గుఱ్ఱము నెక్కి వరుడు వధువు యింటికివచ్చు వివాహపద్ధతి

घुड़दौड़, स्त्री० గుఱ్ఱపు పరుగు; గుఱ్ఱపు పందెములచోటు; ఒక రకపు పడవ; గుఱ్ఱపు పందెము; क्रि० वि० మిక్కిలి వేగముగా

घुड़नाल, स्त्री० గుఱ్ఱముపై మోపెడి ఒక ఫిరంగి

घुड़बहल, पु० } గుఱ్ఱపు రథము
घुड़बहली, स्त्री० }

घुड़मुँहा, पु० కిన్నెర జాతి; वि० కోల ముఖముగల

घुड़ला, पु० చిన్న గుఱ్ఱము; గుఱ్ఱపు ఆట బొమ్మ

घुड़सवार, पु० గుఱ్ఱముపై నెక్కినవాడు

घुड़सार, } स्त्री० గుఱ్ఱపు శాల; अस्तबल
घुड़साल, }

घुड़कना, स० क्रि० దబాయించుట; చీవాట్లు పెట్టుట

घुण, पु० కొయ్యలను తొలచునిపురుగు; చీడ పురుగు

घुणाक्षरन्याय, पु० తలవనితలంపుగా జరుగుట

घुन, पु० కొయ్యలను తొలచు నుసిపురుగు; చీడ పురుగు

घुनघुना, पु० దమదమాల బండి; దబదబ లేక గలగల ధ్వనిచేయు పిల్లల ఆట బొమ్మ

घुनना, अ० क्रि० పురుగు తొలిచినందున బోలు అగుట

घुन्ना, पु० మితభాషి

घुप, वि० గాఢాంధ కారముగానున్న

घुमक्कड़, वि० తిరుగుబోతు; దేశ ద్రిమ్మరి

घुमटा, पु० తల తిరుగుట

घुमड़ना, } अ० क्रि० మేఘములు క్రమ్ముట
घुमड़ाना, }

घुमड़ी, स्त्री० తల త్రిప్పుడు; వికారము; పైత్యము; పరిక్రమణము; చుట్టు

घुमरना, } अ० क्रि० కారు మేఘములన లు వైపులా వ్యాపించుట; గణగణ మ్రోగుట
घुमराना, }

घुमरी, स्त्री० పీటీసుడి; తలతిరుగుట; పశువుల జబ్బు

घुमाना, स० क्रि० నలువైపుల త్రిప్పుట; విహారార్థము త్రిప్పి చూపుట; మెలిపెట్టుట; గుండ్రముగా చుట్టుట

घुमाव, पु० మెలుపు; తిరుగుడు; చుట్టు; వంపు; మెలితిరుగుట

घुमावदार, वि० చుట్టు తిరిగెడు; చుట్టయిన; చిక్కుగల డొంక; తిరుగుడుగల [మాట

घुमावफिराव, पु० డొంక తిరుగుడు

घुरघुराना, अ० क्रि० గొంతులో గురగురమనుట

घुरघुराहट, स्त्री० గురగుర ధ్వని; గురగురమనుట

घुरना॰ अ० क्रि० మ్రోగుట; కరగుట
घुरबिनिया॰ स्त्री० పరిగేరుట; పెంట కుప్పలమీది వస్తువుల నేరుట
घुराना॰ अ० क्रि० నిండుట; వ్యాపించుట
घुरिका, स्त्री० గురక; खर्राटा
घुरी, स्त्री० పంది ముట్టె
घुलना॰ अ० क्रि० కరగుట; గడచుట; పండి మెత్త బడుట; ద్రవ పదార్థములో కలిసిపోవుట
घुलाना॰ स० क्रि० కరగించుట; మెత్తబరచుట; గడపుట
घुसना॰ अ० क्रि० దూరుట; జొరబడుట; ప్రవేశించుట; చొచ్చుట; జోక్యము కలుగజేసుకొనుట; లగ్నమగుట
घुसपैठ॰ स्त्री० అందుబాటు; చొరవ; ప్రవేశము
घुसाना, स० क्रि० గ్రుచ్చుట; దూర్చుట; చొప్పించుట
घुसेड़ना, स० क्रि० దొంగదారిన ప్రవేశ పెట్టుట, దూర్చుట; గ్రుచ్చుట చొప్పించుట; కూరుట
घूंघट, पु० ముసుగు; अवगुंठन
घूंघर॰ पु० ఉంగరముల వెండ్రుకలు
घूंचा॰ पु० గ్రుద్దు; घूंसा
घूंट॰ पु० గుటక
घूंटना, स० क्रि० గ్రుక్క వేయుట; త్రాగుట
घूंटी, स्त्री० ఉగ్గు; घुट्टी
घूंस, स्त्री० లంచము; रिश्वत
घूंसा, पु० గ్రుద్దు; मुक्का
घूंसेबाजी, स्त्री० గ్రుద్దులాట; ముష్టి యుద్ధము
घूआ॰ पु० రెల్లు మొ॥ వాని పువ్వు; కుమ్మరి పురుగు
घूघ॰ पु० ఇనుపటోపీ; ముసుగు; తలజీరా
घूघू, पु० గుడ్లగూబ; घुग्घू
घूटना, स० क्रि० త్రాగుట; గ్రుక్క వేయుట
घूड़ा, पु० పెంట పోగు; घूर
घूम, स्त्री० మలుపు; తిరుగుడు; చుట్టు
घूमघुमारा, वि० వర్తులాకారముగల; మత్తెక్కిన; కునికిపాటు పడుచున్న
घूमघुमाव, वि० చుట్టు తిరుగుడుగల; చిక్కుగల
घूमना, अ० क्रि० తిరుగుట; పిచ్చెక్కుట; చుట్టుతిరుగుట; తిరిగివచ్చుట; పచారు చేయుట
घूमनि॰ स्त्री० చుట్టుకొలత; ప్రహరీ; చదరము; ఆవరణము
घूर, पु० పెంటపోగు; చెత్త చెదారము పోయుచోటు
घूरना, अ० क्रि० ఉరిమిచూచుట; కోపముగా చూచుట
घूरा, पु० పెంటపోగు; घूड़ा
घूराघारी, स्त्री० గ్రుడ్లురిమి చూచుట
घूर्ण॰ पु० తిరుగుట; కదలుట; वि० కదలుచున్న; తిరుగుచున్న; భ్రాంతి చెందిన

घूस, पुं० పందికొక్కు; स्त्री० లంచము
घूसखोर॰ वि० లంచగొండి
घृणा, स्त्री० ఏవగింపు; రోత; అసహ్యము
घृणास्पद॰ वि० రోతాగానున్న; అసహ్య కరమైన
घृणि॰ स्त्री० కిరణము; వెలుగు; నీరు; తరంగము, కోపము; సూర్యుడు; वि० కాంతిగల; అప్రియమైన
घृणित॰ वि० అసహ్యింపదగిన; ఏవగింపుకొనదగిన
घृणी वि० ఏవగించుకొనువాడు; ప్రకాశించుచున్న
घृत॰ पुं० నెయ్యి; నీరు; वि० వెలిగిన; తడుపబడిన
घेंटा॰ पुं० పందిపిల్ల
घेघा॰ पुं० ఆహారనాళము; గండమాల వ్యాధి
घेर॰ पुं० వలయము; చుట్టుకొలత; పరిధి
घेरघार॰ पुं० ప్రతిమాలుట; నలువైపుల ముట్టడించుట లేక వ్యాపించుట; వ్యాప్తి
घेरदार. वि० వెడల్పుగానున్న; విశాలమైన
घेरना, स० क्रि० చుట్టుకొనుట: చుట్టుముట్టడించుట; పశువుల మేపుట; ఆక్రమించుట; దిగ్బంధముచేయుట; చుట్టుట
घेरा॰ पुं० చదరము; వ్యాప్తి; ఆవరణము; విస్తారము; ప్రహరీ; చుట్టుకొలత
घैला॰ पुं० కుండ; కలశము

घोंघा, पुं० నత్తగుల్ల; శంఖము; కప్పచిప్ప; గోధుమపొట్టు; वि० మూర్ఖుడైన; నిస్సారమైన
घोंघाबसंत, वि० పరమ మూర్ఖుడు; महामर्ख
घोंचवा, पुं० బోడియెద్దు
घोंचा, पुं० గుత్తి; గెల; బోడియెద్దు
घोंची॰ स्त्री० బోడియావు
घोंचुआ, पुं० పక్షిలగూడు; घोंसला
घोंटना, स० क्रि० గొంతుపిసుకుట; రసమువిండుట; మ్రింగుట; నూరుట; రుబ్బుట; వల్లెవేయుట; జీర్ణించుకొనుట
घोंसला॰ घोंसुआ॰ } पुं० పక్షిలగూడు; नीड़
घोखना, स० क्रि० వల్లెవేయుట
घोघी॰ स्त्री० నెత్తిపైవేసుకొనుగూడ
घोटना, स० क्रि० రుబ్బుట; నూరుట; మెరుగుపెట్టుట; అభ్యసించుట; పరిష్కరించుట: తరిమెనపట్టుట; గొంతునులుముట; క్షౌరము చేయుంచుట; పొడిచేయుట पुं० పచ్చడిబండ; రోకలి
घोटनी, स्त्री० పాత్రము
घोटा, पुं० పశువులమందుగొట్టము; క్షౌరము; రుబ్బులేకమెరుగుపెట్టెడి సాధనము; మన్ననివస్త్రము
घोटाई, स्त्री० మెరుగు పెట్టుట; రుబ్బుట; క్షౌరము చేయించుకొనుట: పైవాటికిచ్చుడబ్బు

घोटाला॰ पुं० గడబిడ; అల్లరి; గోల

घोड़दौड़, स्त्री० గుఱ్ఱపుపందెము: घुड़दौड़॰

घोड़ा, पुं० గుఱ్ఱము; చదరంగిపుబంటు; తుపాకిలోగుండునుపేల్చుటకు నొక్కుడిగుఱ్ఱము; Trigger; గోడవాంకె

घोड़ागाड़ी॰ గుఱ్ఱపుబండి

घोड़ानस॰ स्त्री० చీలమండయందలి పెద్దనరము [లేకవాంకె

घोड़िया॰ स्त्री० ఆడగుఱ్ఱము; గోడమేకు

घोड़ी॰ स्त्री० ఆడగుఱ్ఱము; ఒకపెండ్లి పాట; ఒకవివాహపద్ధతి, కొయ్యపలక లేకబల్ల; చాకలిగుడ్డలుఆరవేయుత్రాడు

घोर, पुं० శివుడు; విషము; ఆటంకము; स्त्री० ధ్వని; బొబ్బరింత; గర్జన; वि० భయంకరమైన; దట్టమైన; కఠోరమైన; చెడ్డయైన

घोरना, स० क्रि० ఏదైనావస్తువునుద్రవ పదార్థములోబాగుగా కరుగు నట్లుకలుపుట; अ० क्रि० గర్జించుట

घोरिला॰ पुं० పిల్లలాడుకొనుకొయ్య గుఱ్ఱము; గుఱ్ఱపుముఖాకృతిగల గూటములేక గుంజ

घोल॰ पुं० నీళ్ళుకలియనిమజ్జిగ

घोलना॰ स० क्रि० ద్రవపదార్థములో దేనినైనాకరుగునట్లు కలుపుట

घोला॰ पुं० పంటకాలువ; చక్కగామెదుపుటలేక కలుపుటచేతయారైన వస్తువు

घोष॰ पुं० ధ్వని; వదంతి; మేఘగర్జన; గొల్ల పల్లె; గోశాల; శివుడు; చాటించుట; గొల్లవాడు

घोषक, पुं० చాటించువాడు; ప్రకటించువాడు

घोषण॰ पुं०, घोषणा; स्त्री० } ధ్వని; చాటింపు; ప్రకటన

घोषित॰ वि० ప్రకటింపబడిన; చాటింపబడిన

घोसना॰ स्त्री० చాటింపు; ప్రకటనధ్వని स० क्रि० చాటించుట; ఉచ్చరించుట

घौंर, घौंरा॰ घौद, घौर॰ घौरा॰ } पुं० పండ్లగుత్తి; పండ్లగెల; అరటిగెల

घ्राण, स्त्री० ముక్కు: సువాసన; వాసన; వాసనచూచుట; వాసనచూచుశక్తి

घ्राणेंद्रिय॰ स्त्री० ముక్కు; नाक

घ्रात, वि० వాసనచూడబడినది

घ्रातव्य॰ वि० వాసన చూడదగినది; सूंघने लायक

घ्राता, वि० వాసనచూచువాడు; सूंघनेवाला

च

चंक॰ वि० అంతయు; పూర్తిగా

चंग वि० ఆరోగ్యముగానున్న: అందమైన; నేర్పరి स्त्री० గాలి పటము; पुं० పిడికిలి; డప్పువంటి వాద్యము

चंगा, वि० నిర్మలమైన; ఆరోగ్యము గానున్న; स्वस्थ

चंगु, चंगुल, पुं० పంజా; పట్టు; వశము; మృగము లేక పక్షివాడి గోరు

चँगेर, स्त्री०, **चँगेरा**, पुं०, **चँगेरी**, स्त्री०, **चँगेली**, स्त्री० పూల బుట్ట; నీళ్లు మోయు తోలుసంచి; వెదురు బద్దలతో తయారుచేసిన పసిపిల్లల ఉయ్యాల

चंच, पुं० బుట్ట; स्त्री० పక్షుల ముక్కు

चंचरी, स्त्री० ఆడు తుమ్మెద; ఒక ఛందస్సు; पुं० తుమ్మెద

चंचल, वि० అస్థిరమైన; చలించునది; पुं० గాలి; ప్రేమికుడు; కాముకుడు; చపలచిత్తుడు

चंचलता, चंचलताई, स्त्री० చపలత్వము; అస్థిరత్వము

चंचला, स्त्री० లక్ష్మి; మెరపు

चंचलाई, चंचलाहट, स्त्री० చపలత్వము; అస్థిరత్వము

चंचु, पुं० ఆముదపు చెట్టు; లేడి; स्त्री० పక్షిముక్కు; वि० నేర్పరియైన ప్రసిద్ధమైన चोंच

चंचुका, स्त्री० పక్షి ముక్కు; चोंच

चंचू, स्त्री० चंचु

चंचोरना, स० क्रि० పళ్లతో నొక్కిపట్టి పీల్చుట

चंट, वि० నేర్పరి; ధూర్తుడు; జిత్తులమారి

चंड, पुं० వేడిమి, కోపము; తీవ్రత; శివుడు; वि० తీక్ష్ణమైన; కోపముగల; తీవ్రమైన; హానికరమైన; కఠోరమైన

चंडता, स्त्री० తీక్ష్ణత; ఉగ్రత

चंडाल, पुं० మాలవాడు; वि० క్రూరకార్యములు చేయువాడు

चंडालिनी, स्त्री० మాలది; దుర్మార్గురాలు

चंडावल, पुं० వీరసైనికుడు; సేనవెనుక భాగము; పహరావాడు

चंडू, पुं० నల్లమందు నుండి తయారు చేసిన ఒక మత్తు పదార్థము

चंडूख़ाना, पुं० 'చండు' అను మత్తు పదార్థముచే సేవించెడి చోటు

चंडूबाज़, पुं० త్రాగుబోతు

चंडूल, पुं० ఒకవిధమైన భరతపక్షి

चंद, पुं० చంద్రుడు; చందబరదాయియను కవి; वि० కొంత; కొన్ని; కొందరు

चंदन, पुं० గంధము; గంధపుచెట్టు; గంధపుచెక్క

चंदना, पुं० చంద్రుడు; चंद्रमा

चँदराना, स० क्रि० మోసగించుట; మాయపుచ్చుట

चंदरोज़ा, वि० అస్థిరమైన; నిలకడలేని; నశించునది

चंदला, वि० బట్టతలగల; गंजा

चंदवा, पुं० మేలుకట్టు; వితానము; నెమలి పురికన్ను

चंदा, पुं० చంద్రుడు; చందా
चंदिया, स्त्री० చిన్నరొట్టె; నడినెత్తి; పుర్రె [మేలుకట్టు
चँदोवा, पुं० చాందిని; చిన్న వితానము;
चंद्र, पुं० చంద్రుడు; బంగారము; నెమలిపురి కన్ను; वि० మనోహరమైన; శ్రేష్ఠమైన
चंद्रक, पुं० చంద్రుడు; వెన్నెల; నెమలి పురికన్ను; గోరు
चंद्रकांत, पुं० చందనము; చలువరాయి; చంద్రకాంత మణి
चंद्रकांता, स्त्री० రాత్రి; వెన్నెల
चंद्रजोत, स्त्री० మతాబు (బాణసంచా) వెన్నెల
चंद्रबिंदु, पुं० అర్థానుస్వారము
चंद्रभास, पुं० ఖడ్గము; तलवार
चंद्रहास, पुं० ఖడ్గము; రావణుని కత్తి
चंद्रा, स्त्री० వితానము; ఆరుబయట
चंद्रातप, पुं० వెన్నెల; వితానము; ఆరు బయట
चंद्रिका, स्त्री० వెన్నెల; ప్రకాశము; చంద్రభాగానది; మల్లె పూవు; నెమలి పురికన్ను
चंपई, पुं० ముదురు పసుపు రంగు; वि० సంపెంగ వన్నెగల
चंपक, पुं० సంపెంగ; चपा
चंपत, वि० మాయమైన; गायब
चंपना, अ० क्रि० బరువు; సిగ్గు; కృతజ్ఞత మొ॥ వాటి వలన క్రుంగిపోవుట
चंपा, पुं० సంపెంగ; चंपक
चंपू, पुं० గద్యపద్య మిశ్రిత కావ్యము
चंबल, पुं० వెల్లువ; భిక్షపాత్ర; కాలువ నీరు పైకివెల్ల వేసెడి సాధనము; स्त्री० ఒక నది
चँबेली, स्त्री० మల్లె; चमेली
चँवर, पुं० వింజామరము
चंवरढार पुं० వింజామరము వీచువాడు
चक, पुं० చక్రవాకము; చక్రము; చక్రాయుధము; చిన్న గ్రామము; ఆధిక్యము; పెద్ద భూఖండము; ఒక ఆభూషణము; అధికారము; वि० గాభరాపడిన; నిండిన
चकई, स्त्री० చక్రవాకి; ఒక గుండ్రని ఆట బొమ్మ वि० గుండ్రని
चकचकाना, अ० क्रि० మెల్లగ కారుట; చెమ్మగిల్లుట; తడియుట
चकचाल, स्त्री० గిరగిర తిరుగుట
चकचाव, पुं० కన్నులు మిరుమిట్లు గొల్పుట
चकचून, } वि० పొడి చేయబడిన;
चकचूर, } మిక్కిలి అలసిన
चकचूरना, स० क्रि० పొడిచేయుట
चकचौंध, स्त्री० కన్నులు మిరుమిట్లు గొల్పుట; ఆశ్చర్యపడుట चकाचौंध
चकचौंधना, अ० क्रि० కన్నులు మిరుమిట్లు గొల్పుట; स० क्रि० కన్నులు మిరుమిట్లు గొల్పించుట

चकचौंधी, } स्त्री० కన్నులు మిరుమిట్లు
चकचौंह, } గొల్పుట; ఆశ్చర్యపడుట

चकता, पु० మచ్చ; మరక; మానిక; అతుకు

चकताई, स्त्री० మంగోల్ వంశము

चकती, स्त्री० అతుకు; మానిక; డోలు; పేలిక

चकत्ता, पु० దద్దురు; గుండ్రని మచ్చ; మంగోల్ వంశము; దెబ్బ లేక కొరికిన గుర్తు; वि० మంగోల్ వంశమునకు చెందిన [పడుట

चकना, अ० क्रि० చకితుడగుట; ఉలికి

चकनाचूर, त्रि० బాగుగాపొడిపొడియైన; బాగుగాఅలసిన

चकपल, वि० తికమకపడిన; మిక్కిలి చకితుడైన

चकपकाना, अ० क्रि० దిగ్భ్రమచెందుట; ఉలికిపడుట చకితుడగుట

चकफेरी, स्त्री० ప్రదక్షిణము; परिक्रमा

चकबंदी, स्त्री० భూమినిముక్కలుగా విడగొట్టి ఎల్లలు నిర్ణయించుట

चकबस्त, पु० కాశ్మీరీబ్రాహ్మణజాతి; वि० అనేక ముక్కలుగావిడగొట్టబడిన (భూమి)

चक़मक़, पु० చెకుముకిరాయి; Flint

चकमा, पु० టక్కు; హాని; మోసము

चकर, पु० చక్రవాకపక్షి; పరిక్రమణము; చుట్టు

चकरबा, पु० జగడము; సంకటము; సందిగ్ధావస్థ; [గానున్న

चकरा, पु० సుడిగండము; वि० వెడల్పు

चकराना, अ० क्रि० తలతిరుగుట; దిగ్భ్రమచెందుట; చకితుడగుట

चकरानी, स्त्री० పనికత్తె; चाकरानी

चकरी, स्त्री० తిరుగలి; ఆటబొమ్మ విశేషము; वि० स्त्री० వెడల్పుగానున్న चक्की

चकलई, स्त्री० వెడల్పు; चौड़ाई

चकला, पु० వేశ్యలుండుచోటు; తిరుగలి; సాన; జిల్లా; రొట్టెలు ఒత్తురాయి वि० వెడల్పుగానున్న

चकलाना, स० क्रि० (వేరొకచోటపాతుటకై) అడుగుమట్టితోపాటుగా మొక్కను పెళ్ళగించుట; వెడల్పుచేయుట

चकली, स्त्री० గంధపుసాన; గిలక

चकलेदार, पु० జిల్లాఅధికారి; రెవిన్యూ అధికారి

चकवा, पु० చక్రవాకము; चक्रवाक

चकवाना अ० क्रि० ఆశ్చర్యపడుట

चकहा, पु० చక్రము; पहिया

चका, पु० చక్రవాకము; చక్రము; वि० ఆశ్చర్యపడిన

चकाचक, क्रि० वि० తృప్తిచెందువరకు; నిండుగా; स्त्री० కత్తివ్రేటుశబ్దము वि० బాగుగాతడిసిన; మునిగిన

चकाचौंध, } स्त्री० కన్నులుమిరుమిట్లు
चकाचौंधी, } గొల్పుట; ఆశ్చర్యపడుట

चकाना॰ अ॰ क्रि॰ ఆశ్చర్యపడుట; తికమకపడుట

चकाबू } पुं॰ చక్రవ్యూహము;
चकाव्यूह, } పద్మవ్యూహము

चकित, वि॰ భయపడిన; ఉలికిపడిన; ఆశ్చర్యపడిన

चकिताई, स्त्री॰ ఆశ్చర్యము; अचंभा

चकुला॰ पुं॰ పక్షిపిల్ల

चक्रत, वि॰ ఉలికిపడిన; జంకిన; కలత జెందిన; భయపడిన; ఆశ్చర్యపడిన

चकेठ, पुं॰ కుమ్మరిసారెత్రిప్పుకర్ర

चकैया॰ स्त्री॰ చక్రవాకి; चकई

चकोटना, स॰ क्रि॰ గిల్లుట; గీరుట

चकोतरा, पुं॰ దబ్బకాయ; గజనిమ్మ

चकोह, पुं॰ పీటిసుడి; भँवर

चक्क, पुं॰ బాధ; కుమ్మరిసారె; చక్రవాకపక్షి

चक्कर, पुं॰ కుమ్మరిసారె; చక్రము; తల తిరుగుట; వలయము; పరిక్రమణము; చిక్కు, చుట్టు; నీటిసుడి

चक्करदार॰ वि॰ చక్రాకారమైన; చిక్కులోకూడిన; చుట్టుతిరిగెడు; డొంక తిరుగుడు

चक्का॰ पुं॰ చక్రము; ఇటుకలరాశి; ఇటుకముక్క

चक्की॰ स्त्री॰ తిరుగలి; మోకాటి చిప్ప

चक्कू॰ पुं॰ చాకు; चाकू

चक्र॰ पुं॰ చక్రము; నీటిసుడి; చక్రవాకము; తిరుగలి; సైన్యము; కుమ్మరిసారె; గుంపు; మూనెగాసుగ; అస్త్ర విశేషము; సుడిగాలి; వృత్తము

चक्रवात॰ पुं॰ సుడిగాలి; बवंडर

चक्रवृद्धि, स्त्री॰ చక్రవడ్డీ; వడ్డీకి వడ్డీ

चकला, पुं॰ వేశ్యలబజారు; వేశ్యలుండు చోటు

चक्षु॰ पुं॰ కన్ను; దృష్టి; आँख

चख, पुं॰ కన్ను

चख़॰ स्त्री॰ పోట్లాట; గోల; విభేదము; వివాదము

चखना॰ स॰ क्रि॰ రుచిచూచుట

चखाचख॰ स्त्री॰ కత్తుల మ్రోత

चख़ाचख़ी, स्त्री॰ విరోధము; భేదాభిప్రాయము; పోట్లాట

चख़िया॰ वि॰ పోట్లాడు స్వభావముగల

चखोड़ा॰ पुं॰ పిల్లల దిష్టి బొట్టు; दिठौना

चगड़॰ वि॰ జిత్తులమారి; నేర్పరి

चग़ताई, } पुं॰ మంగోల్ వంశము
चग़त्ता, }

चचा, पुं॰ తండ్రి సోదరుడు

चचाज़ाद, वि॰ అన్నదమ్ముల (పిల్లలు)

चचींड़ा, पुं॰ పొట్లకాయ; चिचिंडा

चची॰ स्त्री॰ తండ్రి తమ్ముని భార్య; పిన్నమ్మ

चचेरा॰ वि॰ అన్నదమ్ముల (పిల్లలు)

चचोड़ना॰ स॰ क्रि॰ పళ్ళతో అదిమిపట్టి రసముపీల్చుట

चट, पुं॰ మచ్చ; కళంకము; स्त्री॰ ఏదైనా విరిగిన ధ్వని; వేళ్లు విరిచిన

శబ్దము; నాకుట; क्रि० वि० తక్షణమే; తొందరగా; वि० శుభ్రముగా నాకితినిన

चटक, पु० పిచ్చుక; स्त्री० మొగ్గలు విచ్చిన చప్పుడు; తళుకు బెళుకు; దెబ్బ: क्रि० वि० తక్షణమే; वि० తళుకు బెళుకుగల; చురుకైన; రుచిగల

चडकदार, वि० కాంతిగల; తళుకు బెళుకుగల

चटकन, पु० చెంప దెబ్బ; तमाचा

चटकना, पु० చెంప దెబ్బ; अ० क्रि० "చట్" మని పగులుట; చిట్లుట; కాలుట; మొగ్గలు వికసించుట

चटकनी, स्त्री० తలుపుగడియ; టక్కు-టక్కుమను శబ్దము

चटकमटक, स्त्री० తళుకు బెళుకు; ఒయ్యారము

चटका, पु० తొందర: మచ్చ; स्त्री० ఆడపిచ్చుక

चटकाना, स० क्रि० మెటికలు విరుచుట; త్రుంచుట; విరుచుట; రెచ్చ గొట్టుట

चटकारा, पु० లొట్ట వేయుధ్వని; वि० కాంతి వంతమైన; రుచికల; చపల చిత్తుడు

चटकारी, स्त्री० చిటిక; चुटकी

चटकाहट, स्त्री० "చట్" మనిపగులు ధ్వని; మొగ్గలు వికసించెడి ధ్వని; చిట్లెడి ధ్వని

चटकीला, वि० ప్రకాశవంతమైన; ...గల: చపలుడు

चटखनी, स्त्री० తలుపు గడియ; सिटकनी

चटन, पु० పగులుట; చిట్లుట చీలుట

चटनी, स्त्री० పచ్చడి; నంజుడు

चटपट, क्रि० वि० తక్షణమే; झट

चटपटा, पु० రుచిగల పదార్థము; वि० రుచిగల; తీక్ష్ణమైన; మధురమైన

चटपटाना, अ० क्रि० హడావిడి చేయుట: విలవిల తన్నుకొనుట

चटपटी, स्त्री० వ్యాకులత; భయము: తొందర; హడావిడి; वि० स्त्री० రుచిగల; తీక్ష్ణమైన; మధురమైన

चटवाना, स० क्रि० నాకించుట; పదును పెట్టించుట; లంచమిచ్చుట

चटशाला, चटसार, चटसाल, } स्त्री० చిన్న పిల్లల బడి

चटसे, क्रि० वि० తక్షణమే; तुरंत

चटाई, स्त्री० చాప; నాకుట

चटान, स्त्री० పెద్ద రాతి బండ; चट्टान

चटाना, स० क्रि० दे० चटवाना

चटापटी, स्त्री० హడావిడి; వ్యాకులత; భయము; తొందర; అంటువ్యాధిసోకి కుప్పలుకుప్పలుగా ప్రజలు మరణించుట

चटावन, पु० అన్న ప్రాశనము

चटियल, वि० చెట్లు చేమలు లేని (ప్రదేశము)

चट्टू, पु० ముఖస్తుతి; चापलूसी

चटुकार॰ वि॰ ముఖస్తుతి చేయువాడు; खुशामदी
चटुल॰ वि॰ అందమైన; అస్థిరమైన; చంచలమైన
चटुला, स्त्री॰ మెరుపు; वि॰ स्त्री॰ దే॰ चटुल
चटुलालस॰ वि॰ ముఖస్తుతి మెచ్చుకొను వాడు
चटोर } चटोरा } वि॰ లోభి; తిండిబోతు; రుచుల యందాసక్తిగల; पु॰ తిని త్రాగుటలో మునిగి తేలువాడు; అన్నపాన పరాయణుడు
चट्टा॰ पु॰ వెదురు చాప; శిష్యుడు; మైదానము; మచ్చ; రాళ్ల గుట్ట
चट्टान॰ स्त्री॰ చట్టుబండ; రాతిబండ
चट्टा-बट्टा पु॰ కొయ్య ఆటబొమ్మల సమూహము; గారడివాని సంచినుండి వెలువడు గుళ్లు లేక గోళీలు
चट्टी, स्त्री॰ నష్టము; లోటు; పాదుకలు; చెప్పులు; మజిలీ
चट्टू॰ वि॰ తిండిబోతు; లోభి; రుచుల యందాసక్తి కల
चड़चड़, पु॰ పెళపెళమనుట
चड़बड़, स्त्री॰ వదరుట; बकबक
चड़ी॰ स्त्री॰ ఎగిరి తన్నుట
चड्डा॰ पु॰ హాస్యకాడు
 ड्ढी, स्त्री॰ ఒకరు మరియొకరి వీపుమీద ఎక్కి ఆడెడి పిల్లల యాట
चढ़त॰ स्त्री॰ దేవునికిచ్చు కానుక; ముడుపు
चढ़ता॰ वि॰ వృద్ధిపొందుచున్న; పొంగు చున్న
चढ़ती, स्त्री॰ వృద్ధి; లాభము; పొంగు
चढ़न, स्त्री॰ ఎక్కుట; (ధరల) పెరుగు గల
चढ़ना॰ अ॰ क्रि॰ ఎక్కుట; పెరుగుట; (నీరు) పొంగుట
चढ़ाई, स्त्री॰ దాడి; ఎక్కుట; ఎగుడు; కానుక
चढ़ा-उतरी, स्त्री॰ మాటిమాటికి ఎక్కుట దిగుట
चढ़ा-उपरी, } चढ़ा-चढ़ी, } स्त्री॰ శత్రుత్వము; పోటీ
चढ़ाना॰ स॰ क्रि॰ ఎక్కించుట; ..ంచుట; ఎక్కపెట్టుట; పూయుట; ప్రవేశపెట్టుట
चढ़ाव, पु॰ పెంపొందుట; దాడి; ఎక్కుట; ఎగుడు; పెండ్లికుమారుని తరఫున పెండ్లికుమార్తెకు ఆభూషణము లర్పించుట
चढ़ावा॰ पु॰ కానుక; పూజాసామగ్రి; వివాహకాలమున వధువుకు ఆభూషములర్పించుట
चढ़ैत, पु॰ ఎక్కువాడు
चढ़ौवाँ, पु॰ ఎత్తుమడిమల పాదరక్షలు
चतुरंग, पु॰ చదరంగము; రథగజాశ్వ పదాతుల సైన్యము

चतुरंगिणी, स्त्री० రథగజాశ్వపదాతుల సైన్యము

चतुर॰ वि० జిత్తులమారి; నేర్పరి; సూక్ష్మ బుద్ధిగల; తెలివిగల; సుందరమైన; पु० గజశాల; నేర్పు

चतुरता॰ } स्त्री० నేర్పు; తెలివి; సూక్ష్మ
चतुराई॰ } బుద్ధి; జిత్తులమారితనము

चतुर्थ, वि० నాల్గవ; चौथा

चतुर्थांश॰ पु० నాల్గవభాగము

चतुर्वेद॰ पु० ఋగ్వేద, యజుర్వేద సామ వేద, అధర్వణవేదములు

चतुर्वेदी, वि० నాల్గువేదములు తెలిసినవాడు; ఉత్తరభారతమునందు కొందరి ఇంటిపేరు

चतुष्टय॰ पु० నాల్గువస్తువుల సమూహము

चतुष्पथ, पु० నాల్గుబజారుల కూడలి; బ్రాహ్మణుడు; చౌకు

चतुष्पद, पु० నాల్గుకాళ్ల జంతువు

चद्दर॰ स्त्री० దుప్పటి: ఒకఫిరంగి

चनकट, स्त्री० చెంపదెబ్బ; तमाचा

चनक॰ पु० శనగలు; चना

चनकना, अ० क्रि० కోపపడుట

चनखना॰ अ० क्रि० చిటచిటలాడుట; కోపపడుట

चनचना॰ पु० పుగాకుపైరుకుపట్టు చీడ పురుగు

चना॰ पु० శనగలు, चनक

चनार॰ पु० కొండలపై ఎత్తుగాపెరిగెడి అందమైన ఒకవృక్షము

चपकन, स्त्री० అంగరఖా: अँगरखा

चपकना, अ० क्रि० అంటుకొనుట

चपक़लश॰ } स्त्री० ఇబ్బంది; గుంపు;
चपकुलिश॰ } ఇరుకు; కొట్లాట; కత్తి
चपक्कलिस, } యుద్ధము

चपटी॰ स्त्री० చిటిక; ఒకపురుగు; वि० स्त्री० చప్పిడి (ముక్కు)

चपड़-चपड़॰ स्त्री० తినునపుడు లేక త్రాగునపుడు కుక్కల నోటినుండి వెలువడుధ్వని; తినునపుడు నోట నుండి వెలువడుధ్వని

चपड़ा, पु० ఒకపురుగు; ఒకవిధమైన వార్నీసు

चपत॰ स्त्री० చెంపదెబ్బ; త్రోపు; నష్టము

चपना॰ अ० क्रि० అణగుట; నలిగిపోవుట; సిగ్గుపడుట; ఒత్తిడికి లోనగుట

चपनी, स्त्री० మూకుడు; మోకాటిచిప్ప; గిన్నె; కొబ్బరిటెంకతోచేసిన కమండలము

चपरगट्टू॰ वि० దౌర్భాగ్యుడు; अभागा

चपरा॰ पु० ఒకవిధమైన వార్నీసు; ఒక పురుగు [(దవాలీ)

चपरास॰ स्त्री० బంట్రోతుధరించు బిళ్ల

चपरासी॰ पु० నౌకరు; బిళ్ళబంట్రోతు

चपल, पु० పాదరసము; చేప; చలువ రాయి; కోతి; త్వరితము; గోలి; वि० క్షణికమైన; నిలకడలేని; తొందర గల

चपलता, स्त्री० తబ్బిబ్బు: తొందర; అస్థిరత్వము; చాంచల్యము; నిలకడ లేమి

चपला॰ स्त्री० మెరుపు: లక్ష్మి; వేశ్య: वि० నిలకడలేని; వడిగల

चपलाई॰ स्त्री० दे० चपलता

चपलाना, स० क्रि० కదిలించుట; अ० क्रि० కదలుట; ఊగుట

चप व रास्त॰ क्रि० वि० కుడిఎడమ వైపుల: वि० కుడిఎడమ వైపులనున్న

चपाक॰ क्रि० वि० తక్షణమే: అకస్మాత్తుగా

चपात, स्त्री० చెంపదెబ్బ; थप्पड़

चपाना, स० क्रि० నిగ్గుపరచుట: అణచుట; పేనుట

चपेट॰ पु० చెంపదెబ్బ; स्त्री० త్రోపుడు; ఒత్తిడి: రాపిడి; ఊపు

चपेटना॰ स० क्रि० పారద్రోలుట: అణచివేయుట; బెదరించుట

चपेटा, स्त्री० చెంపదెబ్బ: पु० త్రోపుడు: ఒత్తిడి; రాపిడి; ఊపు

चप्पन, पु० లోతుతక్కువ గిన్నె

चप्पल॰ पु० स्त्री० చెప్పులు

चप्पा॰ पु० నాల్గవభాగము: జేన; క్షేత్ర; కొద్దిచోటు

चप्पू॰ पु० పడవ తెడ్డు

चनक॰ स्त्री० నొప్పి: బాధ: वि० పిరికివాడు

चबकना, अ० क्रि० నొప్పిపుట్టుట

चबाई॰ पु० చాడీలుచెప్పువాడు: నమలుట

चबाना॰ स० क्रि० నమలుట

चबाव, पु० చాడీలుచెప్పుట: పుకారు

चबूतरा॰ पु० తిన్నె: అరుగు; వేదిక

चबेना, चबैना, पु० శనగగుగ్గిళ్లు

चबेती॰ चबैनी, स्त्री० మధ్యాహ్నపు ఫలహారము

चभाना॰ स० क्रि० తినిపించుట; అన్నము పెట్టుట

चभोरना, स० क्रि० ముంచుట; తడుపుట; ముంచితేల్చుట

चमक॰ स्त्री० కాంతి: తళతళ: వెలుతురు

चमक-दमक स्त्री० తళుకుబెళుకు; కాంతి

चमकदार, वि० కాంతిగల: తళుకుబెళుకుగల

चमकना॰ अ० क्रि० మెరయుట; ప్రకాశించుట; ప్రసిద్ధిచెందుట; వృద్ధిపొందుట

चमकीला॰ वि० కాంతిగల: తళుకుబెళుకుగల

चमगादड़, चमगीदड़, पु० గబ్బిలము

चमचम, पु० ఒకబెంగాలీమిఠాయి; क्रि० वि० మిక్కిలికాంతితో: वि० మిక్కిలి కాంతిగల

चमचमाना, स० क्रि० కాంతివంతము చేయుట अ० क्रि० కాంతివంతమగుట

चमचा, पु० గరిటె: చంచా

चमची, स्त्री० చిన్నగరిటె; చంచా
चमड़ा, पुं० చర్మము; తోలు; తొక్క
चमत्कार, पुं० వింత; వేడుక; అద్భుత విషయము; తమాషా
चमत्कारी, वि० వింతయైన; మిక్కిలి అద్భుతమైన
चमत्कृत, वि० ఆశ్చర్యపడిన; विस्मित
चमत्कृति, स्त्री० दे० चमत्कार
चमन, पुं० ఉద్యానవనము; పూదోట; పూలమడి; పచ్చని ప్రదేశము
चमनआरा, वि० తోటమాలి; उद्यान-पाल
चमनआराई, स्त्री० తోటపని
चमनिस्ताँ, पुं० చిన్నపూదోట
चमनिस्तान, पुं० పూదోట, चमन
चमर, पुं० వింజామరము; चँवर
चमरख, स्त्री० రాట్నపుతోలుచెవులు; वि० स्त्री० మిక్కిలిబక్కచిక్కిన
चमरस, पुं० చెప్పురాపిడిపుండు
चमरी, स्त्री० కామధేనువు; వింజామరము; చిగురుకొమ్మ
चमरौधा, पुं० చౌకబారుచెప్పులు
चमाचम, क्रि० वि० ధగధగమెరయుచూ
चमार, पुं० మాదిగవాడు
चमारिन, स्त्री० మాదిగస్త్రీ
चमारी, स्त्री० మాదిగస్త్రీ; మాదిగవృత్తి
चमू, स्त्री० సైన్యము; सेना
चमूचर, पुं० సైనికుడు; सिपाही
चमेलिया, वि० మల్లెవంటి
चमेली, स्त्री० మల్లె
चमोटा, पुं० పదును పెట్టెడు తోలు పట్టా
चमोटी, स्त्री० కొరడా; బెత్తము పదును పెట్టెడు తోలుపట్టా
चमौआ, चमौवा, पुं० చౌకబారు చెప్పులు
चम्मच, पुं० గరిటె; చంచా
चय, पुं० సమూహము; ప్రోగు; కోట సింహద్వారము; దుర్గప్రాచీరము
चयन, पुं० పుష్పాదులప్రోగు చేయుట; కుప్పగా పెట్టుట; ఒక క్రతువుచేసి నిరతాగ్నినుంచుకొనుట
चर, पुं० గూఢచారి; దూత; ఒక జూదము; वि० కదలునట్టి; తిరుగునట్టి; సజీవమైన; అస్థిరమైన
चरई, स्त्री० పశువుల నీటి తొట్టి; మేతతొట్టి
चरक, पुं० దూత; గూఢచారి; బాటసారి; భిక్షగాడు; ఒక ఆయుర్వేద గ్రంథము లేక దానిరచయిత
चरकटा, पुं० పీచుడు; మేతకోసి తెచ్చువాడు
चरकना, अ० क्रि० విరుగుట; పగులుట; చిట్లుట
चरका, पुं० మోసము; నష్టము; గాయము; వాత
चरख, पुं० కుమ్మరి సారె; బావిగిలక; రాట్నము; ఫిరంగిమోయుబండి; ఒక వేటాడు పక్షి

चकाना, अ० क्रि० ఆశ్చర్యపడుట; తికమకపడుట

चकाबू } पुं० చక్రవ్యూహము;
चकाव्यूह, } పద్మవ్యూహము

चकित, वि० భయపడిన; ఉలికిపడిన; ఆశ్చర్యపడిన

चकिताई, स्त्री० ఆశ్చర్యము; अचंभा

चकुला, पुं० పక్షిపిల్ల

चकृत, वि० ఉలికిపడిన; జంకిన; కలత జెందిన; భయపడిన; ఆశ్చర్యపడిన

चकेठ, पुं० కుమ్మరిసారెత్రిప్పుకర్ర

चकैया, स्त्री० చక్రవాకి; चकई

चकोटना, स० क्रि० గిల్లుట; గీరుట

चकोतरा, पुं० దబ్బకాయ; గజనిమ్మ

चकोह, पुं० నీటిసుడి; भँवर

चक्क, पुं० బాధ; కుమ్మరిసారె; చక్రవాకపక్షి

चक्कर, पुं० కుమ్మరిసారె; చక్రము; తల తిరుగుట; వలయము; పరిక్రమణము; చిక్కు, చుట్టు; నీటిసుడి

चक्करदार, वि० చక్రాకారమైన; చిక్కుతోకూడిన; చుట్టుతిరిగెడు; డొంక తిరుగుడు

चक्का, पुं० చక్రము; ఇటుకలతాళి; ఇటుకముక్క

चक्की, स्त्री० తిరుగలి; మోకాటి చిప్ప

चक्कू, पुं० చాకు; चाकू

चक्र, पुं० చక్రము; నీటిసుడి; చక్రవాకము; తిరుగలి; సైన్యము; కుమ్మరిసారె; గుంపు; నూనెగానుగ; అస్త్రవిశేషము; సుడిగాలి; వృత్తము

चक्रवात, पुं० సుడిగాలి; बवंडर

चक्रवृद्धि, स्त्री० చక్రవడ్డీ; వడ్డీకి వడ్డీ

चक्ला, पुं० వేశ్యలబజారు; వేశ్యలుండు చోటు

चक्षु, पुं० కన్ను; దృష్టి; आँख

चख, पुं० కన్ను

चख, स्त्री० పోట్లాట; గోల; విభేదము; వివాదము

चखना, स० क्रि० రుచిచూచుట

चखाचख, स्त्री० కత్తుల మ్రోత

चखाचखी, स्त्री० విరోధము; భేదాభిప్రాయము; పోట్లాట

चखिया, वि० పోట్లాడు స్వభావముగల

चखोड़ा, पुं० పిల్లల దిష్టి బొట్టు; डिठौना

चगड़, वि० జిత్తులమారి; నేర్పరి

चग़ताई, } पुं० మంగోల్ వంశము
चग़त्ता, }

चचा, पुं० తండ్రి సోదరుడు

चचाज़ाद, वि० అన్నదమ్ముల (పిల్లలు)

चचींड़ा, पुं० పొట్లకాయ; चिचिंडा

चची, स्त्री० తండ్రి తమ్ముని భార్య; పిన్నమ్మ

चचेरा, वि० అన్నదమ్ముల (పిల్లలు)

चचोड़ना, स० क्रि० పళ్ళతో అదిమిపట్టి రసముపీల్చుట

चट, पुं० మచ్చ; కళంకము; स्त्री० ఏదైనా విరిగిన ధ్వని; వేళ్లు విరిచిన

चराग़ान॰ पुं० దీపోత్సవము; దీపావళి
चरागाह॰ स्त्री० పశువుల మేతబీడు
चराचर, पुं० జగత్తు; ఆకాశము; वि० జడ చేతనములు
चराना, स० क्रि० మేపుట; మోసగించుట
चराव॰ पुं० दे० चरनी
चरिंद॰ पुं० మేతమేయు పశువు
चरिंद व परिंद, पुं० పశుపక్ష్యాదులు
चरिंदा॰ पुं० మేతమేయు పశువు
चरित॰ पुं० నడవడి; స్వభావము; పని; జీవిత చరిత్ర; वि० పొందబడిన; తెలియబడిన; సంచరించినది
चरितव्य, वि० ఆచరింపదగిన; పోదగిన
चरितार्थ, वि० కృతార్థుడైన; తృప్తి జెందిన; సిద్ధించిన
चरित्तर॰ पुं० వగలాడితనము; నెపము; కపటోపాయము; నడవడి
चरित्र॰ पुं० నడవడి; స్వభావము; సదాచారము
चरित्रवान्॰ वि० మంచి స్వభావముగలవాడు
चरी, स्त्री० పశువులమేతబీడు; మేత
चरु, पुं० యజ్ఞాన్నము; యజ్ఞము; పచ్చికబీడు; యజ్ఞాన్నము వండు పాత్ర
चरेरा॰ वि० గరుకుగానున్న; కర్కశమైన; కఠినమైన
चरैया॰ वि० మేయునట్టి; మేపువాడు
चर्ख़, पुं० కుమ్మరిసారె; తరిమనపట్టు యంత్రము; బావిగిలక; ధనుస్సు; చక్రము; ఆకాశము; చౌక్కామెడ;
चर्ख़अंदाज़॰ वि० మంచివిలుకాడు; धनुर्धर
चर्ख़ा, पुं० రాట్నము; चरखा
चर्ख़ी॰ स्त्री० ప్రత్తిరాట్నము; గాలిపటపుదారము చుట్టు యంత్రము; ఒక బాణసంచా
चर्चन, पुं० చందనాదులపూయుట; చర్చ; వల్లెవేయుట
चर्चा॰ स्त्री० వాదవివాదము; లేపనము; సంభాషణ; పుకారు
चर्चित, वि० చర్చింపబడిన; పూయబడిన; पुं० లేపనము
चर्पट, पुं० చెంపదెబ్బ; చాచినవ్రేళ్లుగల అరచేయి
चर्पटी॰ स्त्री० ఒబ్బట్లు; పోళీలు
चर्ब, वि० నున్నని; నేతిలోవేయించిన
चर्बज़बाँ, } वि० ముఖస్తుతిచేయువాడు
चर्बज़बान॰ } चापलूस
चर्बज़बानी॰ स्त्री० ముఖస్తుతి; चापलूसी
चर्बदस्त, वि० శిల్పి; నేర్పరి
चर्बदस्ती, स्त्री० పనితనము; నేర్పు
चर्म, पुं० తోలు; చర్మము; డాలు
चर्मकार, पुं० మాదిగవాడు; चमार
चर्राना॰ अ० क्रि० కొద్దిగానొప్పిపుట్టుట; పరదాపడుట
चर्वण, पुं० నమలుట; శనగగుగ్గిళ్లు

चर्वित॰ वि० నమల బడినది

चर्वितचर्वण, पु० చేసినదానినిమరలంచే యుట; నమలిన దానినితిరిగినమలుట; చెప్పినదానిని తిరిగి చెప్పుట

चल॰ पु० పాదరసము; వణకు; వాయువు; वि० అస్థిరమైన; కదలునది; వణకునది

चलकना, अ० क्रि० మెరయుట; ప్రకాశించుట, ప్రసిద్ధికెందుట; వృద్ధిపొందుట

चलचलाव॰ पु० మరణము; ప్రయాణపు హడావిడి; బయలుదేరుట

चलचित्त॰ वि० చంచలమైనమనస్సుగల వాడు

चलचित्र, पु० సినిమా; सिनेमा॰

चलचूक, स्त्री० మోసము; छल-कपट

चलता, वि० వాడుకలోనున్న; నడచుచున్న; తెలివిగల; నేర్పుగల

चलती॰ स्त्री० మర్యాద; పలుకుబడి; గౌరవము

चलतू॰ वि० వాడుకలోనున్న; అమలులోనున్న

चलन, पु० కదలిక; పోకడ; రివాజు; వ్యవహారము; తిరుగుట

चलनसार, वि० వాడుకలోనున్న; మన్నికగల

चलना, अ० क्रि० పోవుట; సాగుట; జరుగుట; వృద్ధిపొందుట

चलनि, स्त्री० दे० चलन

चलनी, स्त्री० పిండి జల్లెడ; छलनी

चलविचल, स्त्री० క్రమముగా లేక పోవుట; वि० చాపమారుగాసున్న; అవ్యవస్థితమైన

चला॰ स्त्री० మెరుపుతీగ; భూమి; లక్ష్మి

चलाऊ, वि० మన్నికగల; टिकाऊ

चलाक॰ वि० జిత్తులమారి; నేర్పుగల

चलाका, स्त्री० మెరుపుతీగ; बिजली

चलाचल॰ स्त्री० నడవడి; ప్రయాణపు హడావిడి पु० కాకి; वि० కదలునది; క్షణభంగురమైన

चलाचली॰ स्त्री० ప్రయాణపుహడావిడి, కలసికట్టుగాప్రయాణమగుట वि० ప్రయాణసన్నద్ధమైన

चलान॰ पु० दे० चालान

चलाना, स० क्रि० నడిపించుట; నిర్వహించుట; తోలుట; వాడుకలోపెట్టుట; (బాణము) విసరుట; (తుపాకి) కాల్చుట; ప్రారంభించుట

चलायमान॰ वि० చంచలమైన; నడచునట్టి

चलाव॰ पु० యాత్ర; రివాజు; ప్రయాణము

चलावा॰ पु० రివాజు; రెండవపెండ్లి; పరిపాటి

चलित॰ पु० కదలిక; గమనము; वि० కంపించుచున్న; గతించిన; అస్థిరమైన; పొందబడిన;

चवना, स० क्रि० కాచ్చుట; अ० क्रि० కారుట

चवन्नी, स्त्री० పావలానాణెము
चवाई, पु० చాడీలుచెప్పువాడు; అబద్ధాలాడువాడు
चवालीस, वि० నలుబదినాలుగు; पु० 44 [సంఖ్య
चवाव, पु० పుకారు; నింద; చాడీలు చెప్పుట
चशम, स्त्री० కన్ను; आँख
चशमा, पु० నీటిబుగ్గ; కళ్ళజోడు; సూది బెజ్జము
चश्म, पु० నేత్రము; आँख
चश्मक, स्त्री० చిన్న నేత్రము; కంటి సైగ; వైమనస్యము
चश्मदीद, वि० ప్రత్యక్షముగాచూచిన
चश्मदीदगवाह, पु० ప్రత్యక్షసాక్షి
चश्मनुमाई, स्त्री० కంటిబెదరింపు
चश्म व चराग़, पु० మిక్కిలి ప్రియమైనవాడు; నేత్రజ్యోతులు; కుమారుడు
चश्मा, पु० కళ్ళజోడు; నీటిబుగ్గ; సూది బెజ్జము
चष, पु० నేత్రము चक्षु
चषक, पु० తేనె; పానపాత్ర
चसक, स्त्री० తేలికనొప్పి; टीस
चसकना, अ० क्रि० తేలికగానొప్పిపుట్టుట; వ్యసనముకల్గుట
चसका, पु० వ్యసనము; ఆసక్తి
चसना, अ० क्रि० అంటుకొనుట; మరణించుట
चस्पाँ, चस्पा, वि० అంటించబడియున్న; కలిపికుట్టబడిన

चस्पीदगी, स्त्री० అతికించుట
चस्पीदा, वि० అంటించబడిన
चह, स्त्री० గొయ్యి; पु० తాత్కాలికముగా కొయ్యపలకలతో కట్టిన నదిపైని వంతెన; సముద్రపుకరకట్టలేక వారధి
चहक, स्त्री० పక్షులకలకలారవము
चहकना, अ० क्रि० పక్షులుకూయుట
चहका, पु० బురద; రాళ్ళుపరచిననేల
चहचहा, पु० పక్షులకూత; వేళాకోళము; నవ్వులాట
चहचहाना, अ० क्रि० పక్షులుకూయుట
चहना, स० क्रि० కోరుట; చూచుట
चहनि, स्त्री० కోర్కె; चाह
चहबच्चा, पु० మురికినీటిగుంట; భూగర్భధనాగారము
चहर, स्त्री० వేడుక; ఆనందము; హర్షము; కోలాహలము; वि० శ్రేష్ఠమైన; సొగసైన; మంచి; అందమైన
चहरना, अ० क्रि० ఆనందపడుట
चहल, पु० బురద; ఊబి; ఆనందోత్సవము; అడుసు
चहल क़दमी, स्त्री० మెల్లమెల్లగపచారు చేయుట
चहलपहल, स्त्री० వేడుక; హర్షము; కోలాహలము; ఆనందము
चहला, पु० బురద; ఊబి
चहली, स्त्री० బావిగిలక; गराड़ी
चहार, पु० 4 సంఖ్య; वि० నాల్గు

चहारदांग, स्त्री० నలుదిశలు; ప్రపంచమంతయు

चहारदीवारी, स्त्री० ప్రహరీగోడ; परकोटा

चहारशंबा, पु० బుధవారము बुध

चहारुम, वि० నాల్గవ; पु० నాల్గవభాగము

चहुँ, चहूँ } वि० నాలుగు; चार

चहेटना, स० क्रि० పిండుట; నొక్కుట; పారముతీయుట

चहोड़ना, चहोरना, } स० क्रि० నాటుట; నిర్వహింపచుట; నమ్మి ఒప్పగించుట

चाँइयाँ, वि० మోసగాడు; ठग

चाँई, पु० మోసగాడు; स्त्री० చుండు వ్యాధి; वि० బట్టతలగల; జిత్తులమారి; ధూర్తుడు

चाँकना, स० क्रि० ఎల్లగుర్తుపెట్టుట; వడ్లరాశిపైగీతలతో గుర్తుపెట్టుట

चाँगला, वि० బలశాలి; జిత్తులమారి; ధూర్తుడు

चाँचु, स्त्री० పక్షిముక్కు; चोंच

चाँटा, पु० చీమ; చెంపదెబ్బ

चाँड़, स्त्री० ప్రబలమైనకోరిక; పోటీ గుంజ; ఆధిక్యము; అత్యవసరము; वि० శ్రేష్ఠమైన; ప్రచండమైన; పెడసరమైన; తృప్తిచెందిన; ప్రబలమైన

चाँडाल, पु० మాలవాడు; క్రూరుడు

चाँडाली, स्त्री० మాలది

चाँद पु० చంద్రుడు; चंद्रमा

चाँदना, पु० వెలుతురు; వెన్నెల

चाँदनी, स्त्री० వెన్నెల; తెల్లదుప్పటి; మేలుకట్టు; కలువ

चाँदमारी, स्त्री० తుపాకితో గురిచూచి కొట్టుట నేర్చుకొనుట

चाँदी, स्त्री० వెండి; ఆర్థికలాభము

चाँद्र, पु० అల్లము; చంద్రకాంతమణి; శుక్లపక్షము; చాంద్రాయణవ్రతము; वि० చంద్రుని సంబంధమైన

चाँप, स्त्री० ఒత్తిడి; త్రోపు; తుపాకిచెవి; సంపెంగ; అణచుట; ధనుస్సు

चाँपना, स० क्रि० అణచుట; అదుముట; త్రొక్కుట

चाँपेय, पु० బంగారము; సంపెంగ; [ఉమ్మెత్త

चाँयँ-चाँयँ, चाँवँ-चाँवँ, } स्त्री० వ్యర్థప్రలాపము; बकबक

चाँवर, पु० బియ్యము; అన్నము; అటుకులు

चाउ, पु० అభిరుచి; అనురాగము; తీవ్రాభిలాష

चाउर, पु० బియ్యము; అటుకులు

चाक, पु० చక్రము; కుమ్మరిసారె; చాకు చెయ్యి; తిరుగలి; చీలిక; పగులు; సీమసున్నము; బావిగిలక; वि० తెగిన; పగిలిన;

चाक़, वि० బలముగల; ఆరోగ్యముగల

चाकना, स० क्रि० గీతలు గీచిగుర్తులు లేకహద్దులేర్పరచుట

चाकर, पुं० నౌకరు; సేవకుడు

चाकरी, स्त्री० పరిచర్య; సేవ

चाकी, स्त्री० వజ్రము; తిరుగలి

चाकू, पुं० చాకు; కత్తి

चाखना, स० क्रि० రుచి చూచుట; चखना

चाचा, पुं० తండ్రి సోదరుడు

चाची, स्त्री० తండ్రి సోదరుని భార్య

चाट, स्त्री० కోరిక; వ్యసనము; రుచి మరుగుట; पुं० నమ్మించి మోసగించుట

चाटना, स० क्रि० నాకుట; రుచిచూచుట

चाटु, पुं० ముఖస్తుతి; తీపిమాట

चाटुक, पुं० తీపిమాట

चाटुकार, वि० ముఖస్తుతిచేయువాడు

चाटुकारी, चाटूक्ति, स्त्री० ముఖస్తుతి; चापलूसी

चातक, पुं० వానకోయిల; చాతక పక్షి

चातुर, पुं० నాలుగు చక్రములబండి; वि० నేర్పుగల; నాలుగు

चातुरिक, पुं० సారథి; బండి తోలువాడు

चातुरी, स्त्री० నేర్పు; चतुराई

चातुर्मास्य, पुं० ఆషాఢ శుద్ధ పక్షము మొదలు కార్తిక శుద్ధ పక్షమువరకు చేసెడి యజ్ఞము

चातुर्य, पुं० నేర్పు; चातुरी

चादर, स्त्री० దుప్పటి; ఉత్తరీయము

चादरबदोश, वि० ఉత్తరీయము కప్పుకొనినవాడు

चादरा, पुं० స్త్రీల ఉత్తరీయము

चादरेमहताब, स्त्री० పిండారబోసినట్లున్న వెన్నెల; పండు వెన్నెల

चासक, क्रि० वि० అకస్మాత్తుగా; अचानक

चानस, ०पुं० పేకాట;

चाप, पुं० ధనుస్సు; ఇంద్ర ధనుస్సు; వృత్తపుచాపము स्त्री० కాలిచప్పుడు; ఒత్తిడి; త్రోపు

चापट, स्त्री० తవుడు; वि० చదరమైన

चापड़, स्त्री० తవుడు; పొట్టు; చిట్టు; ఊక; वि० చదరమైన; నష్టమైన; అణగిన

चापना, स० क्रि० అణచివేయుట; ఒత్తుట; అదుముట

चापल, पुं० చపలత్వము; అస్థిరత్వము; वि० చంచలమైన

चापलूस, वि० ముఖస్తుతి చేయువాడు; खुशामदी

चापलूसी, स्त्री० ముఖస్తుతి; खुशामद

चापल्य, पुं० చాంచల్యము; चापल

चाबना, स० क्रि० బాగుగానమిలితినుట

चाबी, स्त्री० తాళపుచెవి; कुंजी

चाबुक, पुं० కొరడా; బెత్తము

चाबुकदस्त, वि० నేర్పరి; दक्ष

चाबुकदस्ती, स्त्री० నేర్పు; दक्षता

चाभना, स० क्रि० తినుట; खाना

चाभी, स्त्री० తాళపుచెవి; चाबी

चाम, पुं० చర్మము; తోలు

चामचोर॰ वि० పరస్త్రీతో అక్రమ సంబంధముగలవాడు

चामचोरी॰ स्त्री० పరస్త్రీతో అక్రమ సంబంధము కలిగియుండుట

चामर, पुं० వింజామరము; चंवर

चामरिक, पुं० వింజామరము వీచువాడు

चाय॰ स्त्री० తేయాకు; తేనీరు (Tea); पुं० ప్రగాఢవాంఛ; అభిరుచి; అనురాగము

चायदान॰ पुं० } టీ పాత్ర
चायदानी, स्त्री० }

चायपानी॰ पुं० అల్పాహారము; जलपान

चार॰ वि० నాలుగు; पुं० నాలుగు సంఖ్య

चारक, पुं० పశువుల మేపువాడు; బంధనము; గూఢచారి; చేతిబేడీలు; గుఱ్ఱమునెక్కిన సైనికుడు

चारखाना, पुं० రంగురంగుగీతల చదరపుగళ్ళ గుడ్డ

चारजामा॰ पुं० గుఱ్ఱపు గుడ్డజీను

चारण, पुं० వందిమాగధులు; భట్రాజు

चारदीवारी, स्त्री० ప్రహరీ గోడ; ఆవరణము

चारनाचार, क्रि० वि० విధిలేక; గత్యంతరము లేక

चारपाई, स्त्री० మంచము; खाट

चारपाया॰ पुं० పశువు; जानवर

चारबाग, पुं० చదరముగానున్న తోట; అందమైన పెద్దతోట; నాలుగుచదరపు గళ్లగల శాలువ లేక రుమాలు

चारबालिश॰ पुं० గుండ్రని దిండు

चारयारी, स्त्री० నలుగురుమిత్రుల గోష్ఠి; వెండి నాణెము; సున్నీ మహమ్మదీయుల సముదాయము

चारा॰ पुं० పశువుల మేత; ఉపాయము

चाराजोई॰ स्त्री० దావా; వ్యాజ్యము; ఫిర్యాదు

चारित्र, } पुं० నడవడి; సదాచారము; స్వభావము; పవిత్ర జీవనము
चारित्र्य, }

चारी, वि० పోవువాడు; ఆచరించువాడు, स्त्री० ఉచ్చు; వల; అపరాధ పరిశోధన; చాడీలు; पुं० పదాతి దళ సైనికుడు

चारु॰ पुं० బృహస్పతి; वि० అందమైన

बनाव, पु० నిర్మాణము; సింగారము; ఉపాయము

बनावट॰ स्त्री० నిర్మాణము: రూపము ఆడంబరము

बनावटी॰ वि० కృత్రిమమైన; అస్వాభావికమైన

बनावसिंगार, पु० అలంకరణము; అలంకరించుకొనుట

बनिक, पु० వ్యాపారి: व्यापारी

बनिज, पु० వ్యాపారము; వృత్తి: వర్తకపు సరుకు

बनिजना, स० क्रि० వ్యాపారముచేయుట: కొనుట

बनिजारा, पु० दे० बनजारा

बनिया॰ पु० కోమటి; వ్యాపారి

बनियाइन, स्त्री० కోమటిభార్య; బనియను

बनियान, स्त्री० బనియను

बनिस्बत॰ अव्य० సంబంధించి: గురించి: కంటె (వానికంటె)

बनी॰ स्त्री० తోట: అడవి భాగము: నాయిక: వధువు: पु० వ్యాపారి; కోమటి

बनेठी॰ स्त्री० ఇరువైపులరెండు గుబ్బలు గల కర్ర

बनैला, वि० అడవి సంబంధమైన

बनौटी॰ वि० ప్రత్తి పూవువన్నెగల

बपतिस्मा पु० క్రైస్తవమతదీక్ష సమయమున చేయబడు ఒక సంస్కారము: Baptism: శుద్ధి లేక జ్ఞానస్నానము

बपमार, पु० పితృహంతకుడు; మోసగాడు

बपु॰, बपुख, } पु० శరీరము: అవతారము; రూపము

बपुरा, वि० దీనుడగు; పాపమనదగిన

बपौती, स्त्री० పిత్రార్జితము

बफारा॰ पु० ఆవిరి; ఆవిరిపట్టుట

बबर॰ पु० పెద్ద ఆఫ్రికా సింహము

बबुआ॰ पु० గొప్ప జమీందారు; పుత్రుడు; అల్లుడు మొ॥ వారిని ముద్దుగ పిలుచు పదము

बबूल॰ पु० తుమ్మచెట్టు: कीकर

बबूला, पु० సుడిగాలి: నీటి బుడగ

बम॰ पुं० బాంబు; శివసంబోధనా విశేషము;

बमना॰ सं० क्रि० వాంతిచేసుకొనుట

बमूजिब॰ अव्य० అనుసరించి; కారణమున

बयर, पुं० విరోధము; वैर

बया, पुं० దర్జీపిట్ట

बयान॰ पुं० కథనము; వర్ణన; వివరణ; సంభాషణ; చర్చ; ఉపన్యాసము; సూచన; పరిచ్ఛేదము

बयाना, पुं० బయానా; అడ్వాన్సు; अ० क्रि० వాగుట; पेशगी

बयाबान॰ पुं० అడవి; బీడుభూమి

बयार, } स्त्री० గాలి; శీతలమంద
बयारि, } పవనము

बयालिस, } वि० నలుబది రెండు; पुं०
बयालीस, } 42 సంఖ్య

बयासी॰ वि० ఎనుబది రెండు; पुं० 82 సంఖ్య

बर॰ पुं० పెండ్లికుమారుడు; ఆశీర్వాదము; చంక; బలము; ఫలము; మర్రిచెట్టు; శరీరము: वि० శ్రేష్ఠమైన: పరిపూర్ణమైన; బరువుమోయునట్టి; अव्य० అయినప్పటికి; కాని; అంతేకాక; మీద; బయట

बरई॰ पुं० తమలపాకు లమ్మువాడు

बरक़दाज़, पुं० లాఠీ లేక తుపాకిచేతబట్టి పహరా యిచ్చువాడు; కాపలావాడు

बरकत, स्त्री० ఆధిక్యము; ఒకటి; వృద్ధి పెంపు; సౌభాగ్యము; లాభము

बरकाज, पुं० వివాహము; ब्याह

बरकाना॰ स० क्रि० మిగుల్చుట; నివారించుట

बरख॰ पुं० సంవత్సరము; वर्ष

बरखना, अ० क्रि० వానకురియుట

बरखा, स्त्री० వాన; వానాకాలము

बरखास॰ } वि० రద్దుచేయబడిన; బర్త
बरखास्त, } రఫుచేయబడిన: ముగింపబడిన

बरखास्तगी, स्त्री० ముగింపు; రద్దు; బర్తరఫు

बरखिलाफ॰ वि० విరుద్ధమైన

बरखुरदार, वि० సిరిసంపదలుగల; సఫలీకృతుడు; पुं० పుత్రుడు

बरख्वास्त, वि० दे० बरख्वास्त

बरख्वास्तगी, स्त्री० బర్తరఫు; ముగింపు

बरगद॰ पुं० మర్రిచెట్టు; वट

बरछा॰ पुं० బల్లెము; भाला

बरछी, स्त्री० చిన్నబల్లెము

बरछैत, पुं० బల్లెము పట్టినవాడు

बरजना, स० क्रि० ఆపుట; వద్దని చెప్పుట

बरजनि, स्त्री० నిషేధము: అడ్డంకు

बरज़बाँ, } वि० కంఠస్తమైన: వల్లె
बरज़बान॰ } వేసిన

बरजस्ता॰ वि० సరియైన; తగిన; क्रि० वि० వెంటనే: ఆశువుగా

बरजोर, वि० దౌర్జన్యము చేయువాడు

बरजोरि, वि० బలముగల; पु० క్రూరుడు; क्रि० वि० దౌర్జన్యముగా

बरजोरी, स्त्री० దౌర్జన్యము; क्रि० वि० దౌర్జన్యముగా

बरत, पु० వ్రతము; स्त्री० త్రాడు

बरतन, पु० పాత్ర; నడవడి

बरतना, स० क्रि० ఉపయోగించుట; వ్యవహరించుట

बरतनी, स्त्री० శబ్దముల వర్ణక్రమము

बरतर, वि० గొప్ప; శ్రేష్ఠము

बरतरफ, वि० వేరైన; పదవినుండి తొలగింపబడిన; क्रि० वि० ఒకవైపున; వేరుగా; దూరముగా

बरतरफी, स्त्री० పదవినుండి తొలగింపు; Dismissal

बरतरी, स्त्री० శ్రేష్ఠత్వము; श्रेष्टता

बरताना, स० क्रि० పంచిపెట్టుట; बाँटना

बरताव, पु० నడవడి; व्यवहार

बरती, वि० ఉపవాసముండినవాడు; स्त्री० వత్తి

बरदा, पु० ఎద్దు; బానిస; యుద్ధఖైదీ

बरदाफ़रोश, पु० బానిసవ్యాపారి

बरदाफ़रोशी, स्त्री० బానిస వ్యాపారము

बरदार, वि० బరువులేపు లేక మోయువాడు; సంరక్షించువాడు

बरदारी, स्त्री० బరువు లేపుట లేక మోయుట; సంరక్షణ

बरदाश्त, } बरदास्त, } वि० ఓర్పు; సహనము; Endurance

बरन, पु० రంగు; అక్షరము; अव्य० కాని; అయినప్పటికి;

बरनन, पु० వర్ణన; वर्णन

बरनना, स० क्रि० వర్ణించుట

बरना, स० क्रि० వరించుట; వారించుట; వివాహమాడుట; నియమించుట; ఆహ్వానించుట; अ० क्रि० మండుట; కాలుట

बरफ़, स्त्री० మంచు; बर्फ़

बरफानी, वि० మంచుయొక్క; మంచువలె చల్లనైన; మంచుతో కప్పబడిన

बरफी, स्त्री० ఒక తినుబండారము; బర్ఫీ

बरफीला, वि० మంచుతో కప్పబడిన; మంచుమయమైన

बरबर, स्त्री० వాగుడు; पु० అనాగరికుడు; ఒక ఆఫ్రికా ప్రాంతము; वि० అనాగరికమైన

बरबस, क्रि० वि० బలవంతముగా; అకారణముగా

बरबाद, वि० నాశమైన; వ్యర్థముగఖర్చు చేయబడిన

बरबादी, स्त्री० నాశము; ధ్వంసము

बरम, पु० కవచము; वर्म

बरमला, क्रि० वि० బహిరంగముగా; [ఎదుటనే

बरमहल, क्रि० वि० సరియైన సమయమున; वि० ఉపయుక్తమైన

बरमा, पु० కొయ్యలకు రంధ్రమువేయు సాధనము; బరమా

बरषा, स्त्री० వాన; వర్షా

बरस, पु० సంవత్సరము; వర్ష

बरसगाँठ. पु० జన్మదినోత్సవము; జన్మ దినము

बरसना. अ० क्रि० వానకురియుట

बरसात, स्त्री० వానాకాలము; వాన

बरसाती. वि० వర్షాకాలపు; తడిగానున్న; पु० వానకోటు; మైనపుగుడ్డ

बरसी, स्त्री० సాంవత్సరిక శ్రాద్ధము; आब्दिक

बहरतगी. स्त्री० నగ్నము

बरहना. वि० దిసమొలగల; नंगा

बरहनापा वि० పాదరక్షలులేని (కాళ్ళు) नंगापैर

बरहम, वि० కోపగించిన; దిగులుగల; కలతజెందిన

बरहा, पु० మోకు; పంటకాల్వ; నెమలి

बरही. स्त्री० లావుత్రాడు; బాలింతకు పంద్రెండవరోజు చేయించు స్నానము లేక ఆనాడు జరుపువండుగ; पु० నెమలి; అగ్ని; కోడిపుంజు

बराट, पु० గవ్వ; कौड़ी

बरात. स्त्री० పెండ్లికొడుకు పక్షము వారు గుంపుగ వెడలు జన సమూహము

बराती. वि० पु० పెండ్లికొడుకు పక్షము వారు

बरादर. पु० సోదరుడు; भाई

बराना, स० क्रि० తప్పించుట; రక్షించుట; ఏరుట; కాల్చుట; अ० क्रि० మండుట

बराबर, वि० సమానమైన; సమతలమైన; अव्य० నిరంతరము; ఎల్లప్పుడూ

बराबरका. वि० అన్నివిధముల సాటియైన; ఎదుటి

बराबरी. स्त्री० ఎదురుపోటీ; సాటి; పోలిక

बरामद. स्त्री० ఆదాయము; पु० బహిర్గతమగుట; ఎగుమతి సరుకు; దొంగసొత్తు; वि० బయటికి వచ్చిన; పట్టుబడిన; ఎగుమతి అగునట్టి

बरामदगी. स्त्री० సరకుల ఎగుమతి; పోయినవస్తువులు బయటపడుట; బయటికి వచ్చుట

बरामदा, बराम्दा, } पु० వసారా

बराय,अव्य० కొరకు; కై: के लिए-नाम పేరుకుమాత్రము; Nominal

बरायन पु० వివాహసమయమున వరుని వ్రేలికి తగిలించెడ ఇనుపబొటిమ

बरायनाम, अव्य० పేరుకు మాత్రము

बराव, पु० రక్షణ; నిగ్రహము

बरिआई. स्त्री० బలవంతము;अव्य० బలవంతముగా

बरिआत. स्त्री० दे० बरात

बरिआर, वि० బలవంతుడు; बलवान

बरिच्छा, स्त्री० వివాహనిశ్చితార్థము; నిశ్చితార్థమున వరున కిచ్చు ధనము
बरिबंड, वि० బలముగల; ప్రచండమైన
बरी, वि० బలముగల; వదలబడిన; स्त्री० వడియము
बरु, पुं० వరుడు; अव्य० అట్లేయగుగాక; ఆయినను; కాని
बरुआ, पुं० ఉపనయనము, ఉపనయనము జరుగు బ్రాహ్మణ కుమారుడు
बरुनी, स्त्री० కనురెప్ప వెంట్రుకలు
बरुवा, पुं० दे० बरुआ
बरूथ, पुं० సమూహము; वरूथ
बरोठा,) पुं० పంచపాళి; నడవ; ముందు
बरौठा, } గది
बरोह, पुं० మర్రియూడలు
बरौनी, स्त्री० కనురెప్ప వెంట్రుకలు
बर्क़, स्त्री० మెరుపు; విద్యుత్తు; वि० చమత్కారముగల; నేర్పుగల
बर्क़ज़दा, वि० పిడుగుపడి చనిపోయిన
बर्कत, स्त्री० ఆధిక్యము; వృద్ధి; ఒకటి; లాభము; సౌభాగ్యము; పెంపు
बर्क़ताब, वि० మెరుపువంటి కాంతిగల
बर्क़दम, वि० వేగముగ పోవునట్టి; పదునుగల; తీక్ష్ణమైన
बर्ग, पुं० ఆకు; యుద్ధపు కత్తి
बर्छा, पुं० బల్లెము; बरछा
बर्तना,) स० क्रि० వ్యవహరించుట;
बर्त्तना, } ఉపయోగించుట
बर्ताव, पुं० నడవడి; बरताव

बर्फ़, स्त्री० మంచుగడ్డ; वि० మంచువలె చల్లని లేక తెల్లని
बर्फ़पोश, वि० మంచుచే కప్పబడిన
बर्फ़फ़रोश, वि० మంచుగడ్డ అమ్మువాడు
बर्फ़बारी, स्त्री० మంచుకురియుట
बर्फ़ानी, वि० మంచుయొక్క; మంచుతో కప్పబడిన
बर्फ़िस्तान, पुं० మంచు ప్రదేశము
बर्फ़ी, स्त्री० ఒక తినుబండారము; బర్ఫీ
बर्फ़ीला, वि० మంచుతో కప్పబడిన
बर्बर, वि० అసభ్యమైన; ఉంగరపు వెంట్రుకలుగల (వాడు); మోటువాడు; ఆడవిజాలికి సం; पुं० ఉంగరపు వెంట్రుకలు; అనాగరికుడు; ఆడవి జాతి
बर्बरीयत, स्त्री० అనాగరికత; పశుత్వము
बर्राक, वि० కాంతిగల; వడిగల; నేర్పరి
बर्राना, अ० क्रि० కలవరించుట; లొడలొడవాగుట
बर्रे, पुं० కందిరీగ; ततैया
बर्ह, पुं० నెమలి యీక; ఆకు
बर्ही, पुं० నెమలి; దర్భ
बलंद, वि० ఎత్తైన; గొప్పయైన; బిగ్గరయైన
बलंदी, स्त्री० ఔన్నత్యము; బిగ్గర; ఉత్కర్షము
बल, पुं० శక్తి; సైన్యము; ఆధారము; మెలిక; ముడుత; బలరాముడు; దార్ఢ్యము

बलकना, } अ० क्रि० ఆవేశపడుట;
बलगना, } నీరు మసలుట

बलग़म, पुं० గళ్ల: కఫము

बलदर्प पुं० బలగర్వము

बलदाऊ, पुं० బలరాముడు

बलदेव, पुं० బలరాముడు; వాయువు

बलना, अ० क्रि० నిప్పుభగభగమండుట

बलबलाना, अ० क्रि० పులియుట; ఒంటె యరచుట; వాగుట; ఆవేశపడుట

बलबलाहट, स्त्री० అహంకారము; ఒంటె యరపు; వాగుడు

बलबीर, पुं० శ్రీకృష్ణుడు

बलभद्र, पुं० బలవంతుడు; బలరాముడు

बलम, पुं० ప్రియుడు; భర్త

बलय, पुं० వలయము; वलय

बलवा, पुं० ఉపద్రవము; విప్లవము; అరాచకము

बलवाई, वि० पुं० తిరుగుబాటుదారుడు

बलवान, वि० శక్తిశాలి

बलवीर, पुं० శ్రీకృష్ణుడు

बला, स्त्री० భూమి; ఆపద: ప్రేతబాధ; వ్యాధి

बलाइ, } स्त्री० ఆపద: ప్రేతబాధ;
बलाई, } వ్యాధి

बलाक, पुं० పెద్దకొంగ; ఒకరాజు

बलाका, स्त्री० ప్రియురాలు; కొంగల పంక్తి; కాముకి

बलाज़दा, वि० ఇబ్బందులలోనున్న

बलात्, अव्य० బలవంతముగా

बलात्कार, पुं० బలవంతము: అత్యాచారము; దౌర్జన్యము

बलाय. स्त्री० ప్రేతబాధ; వ్యాధి; ఆపద

बलाहक, पुं० మేఘము; ఒకపర్వతము ఒకసర్పము

बलि, पुं० బలిచక్రవర్తి; स्त्री० నైవేద్యము; పూజ; చెలికత్తె, కప్పము; బలిపశువు; భూతయజ్ఞము; బలి

बलित, वि० బలియివ్వబడిన; చంపబడిన

बलिदान, पुं० ఆహుతియిచ్చుట; బలియిచ్చుట

बलिवैश्वदेव, पुं० భూతయజ్ఞము

बलिहारना, स० क्रि० అర్పించుట; త్యాగముచేయుట

बलिहारी, स्त्री० త్యాగము; అర్పణము

बली, वि० బలముగలవాడు; पुं० ఆంబోతు; ఒంటె; బలరాముడు; సైనికుడు

बलुआ वि० ఎక్కువగా యిసుక కలిపియున్న; पुं० ఇసుక భూమి

बलैया. स्त्री० వ్యాధి; ఆపద; ప్రేతబాధ;-लेना-లాలించుట; మేలుకోరుచూముద్దాడుట, ఇతరుల రోగబాధల భారమును తనపై పెట్టుకొనుట

बल्कि. अव्य० మీదుమిక్కిలి; కాని; ఇందుకు భిన్నముగా; ఒకవేళ

बल्गम. पुं० గళ్ల: కఫము: कफ

बल्ग़मी; वि० శ్లేష్మసంబంధమైన

बल्लम, पुं० బల్లెము; లాఠీ

बल्लरी, स्त्री० తీగ: लता, बेल

बल्ला॰ पु० దుడ్డుకర్ర; పడవ తెడ్డు; బంతి కర్ర: Bat

बल्ली, स्त्री० తీగ: పడవనడుపు చిన్న తెడ్డు

बवंडर, बवंडा॰ } पु० సుడిగాలి: తుఫాను

बवना, स० क्रि० చెల్లాచెదరు చేయుట: విత్తులు చల్లుట: अ० क्रि० చెల్లాచెదరగుట; वि० पु० పొట్టివాడు

बवासिर, स्त्री० మూలవ్యాధి: Piles

बशर्ते, क्रि० अव्य० ఒకవేళ: అట్లైనచో; ఈషరతుపై

बसंत, पु० వసంత ఋతువు: ఒక మొక్క

बसंती, पु० లేత పసుపురంగు: పసుపు రంగు గుడ్డ; वि० లేతపసుపురంగు గల; వసంత ఋతువుకు సం॥

बस, पु० ఇష్టము: శక్తి: स्त्री० బస్సు अव्य० చాలి నంతగా; ఎక్కువగా; ఇంతయే; చాలును; वि० చాలినంత

बसन॰ पु० వస్త్రము: నివాసము

बसना॰ अ० क्रि० నివసించుట; స్థిరముగ నుండుట; ఆగుట: కూర్చొనుట: पु० సంచి; మూటకట్టు గుడ్డ

बसर, स्त्री० నిర్వాహము: కాలక్షేపము; బ్రతుకు తెరువు

बसवार, पु० తాలింపు: वि० సువాసన గల

बसवास॰ पु० నివాసము: నివసించుచోటు లేక పద్ధతి

बसह, पु० ఎద్దు: बैल

बसात, पु० చదరంగపు బల్ల; बिसात

बसाना॰ स० क्रि० పునరావాసము కల్పించుట: ఉంచుట: కూర్చుండబెట్టుట; సువాసనకలుగజేయుట: अ० क्रि० చేతనగుట: నివసించుట; వాసన కొట్టుట

बसीकत, स्त्री० నివాసము: జనసంఖ్య

बसीकरन, पु० వశీకరణము

बसीठ॰ पु० దూత; రాయబారి

बसीठी, स्त्री० దౌత్యము दौत्य

बसीत्यो, पु० నివాసస్థానము; बस्ती

बसीना॰ पु० నివాసము: निवास

बसीर, वि० చూచువాడు; దివ్యదృష్టిగల వాడు; पु० ఈశ్వరుడు

बसु, पु० రత్నము; బంగారము: అగ్ని: జలము: కిరణము

बसुधा, स्त्री० భూమి: ప్రపంచము

बसूला॰ पु० బాడిస An adze

बसूली, स्त्री० చిన్నబాడిస: రాళ్లు చెక్కెడి సాధనము

बसेरा॰ पु० పక్షులగూడు; నివాసస్థలము; రాత్రిమకాము

बसेरी, पु० మకాముచేయువాడు: నివసించువాడు

बसैया, पु० నివసించువాడు

बसोबास॰ पु० నివాసస్థానము

बसौंधी, स्त्री० బాసంది యను తినుబండారము

बस्ता, वि० కట్టబడిన; మడత పెట్టబడిన; पुं० దస్త్రము

बस्ती, स्त्री० జనసంఖ్య: నివాసస్థానము; చిన్న నగరము

बहँगा, पुं० పెద్దకావడి

बहँगी, स्त्री० కావడి काँवर

बहक, स्त्री० వాగుడు: తప్పుదారిపట్టుట

बहकना, अ० क्रि० తప్పుదారి పట్టుట మోసపోవుట: పొరబడుట; ఎగిరి పడుట

बहकाना, स० क्रि० పెడదారి పట్టించుట; ఆశచూపుట; భ్రమపెట్టుట: పిల్లలను బుజ్జగించుట

बहकाव, पुं० మోసము; బుజ్జగింపు; టక్కరితనము: బుకాయింపు

बहकावट, स्त्री० పెడదారిపట్టించుట; భ్రమపెట్టుట; బుజ్జగింపు

बहकावा, पुं० టక్కరి తనము; మోసము [సంఖ్య

बहत्तर, वि० డెబ్బదిరెండు: पुं० 72

बहन, स्त्री० సోదరి: पुं० గాలియూపు

बहना, अ० क्रि० ప్రవహించుట; గాలి వీచుట: చవుకగా అమ్మబడుట; తొలగుట; నష్టపడుట; మునుగుట; నీటిలో కొట్టుకుపోవుట; తేలుట स० क्रि० మోయుట: నిర్వహించుట; తేల్చుట

बहनापा, पुं० సోదరీ భావము

बहनी स्त्री० अग्नि: జీర్ణశక్తి

बहन्, पुं० వాహనము: सवारी

बहनेली, स्त्री० సోదరిగా భావింపబడినది

बहनोइ, } पुं० సోదరి భర్త: బావ
बहनोई, }

बहनौता पुं० మేనల్లుడు: भांजा

बहनौरा, पुं० సోదరి అత్తవారిల్లు

बहर, अव्य० బయట: बाहर

बहरा, वि० చెవిటి: లక్ష్యపెట్టని

बहराना स० क्रि० బయటికి పిలుచు: దుఃఖాదుల మరపించుట; సంతోషపెట్టుట: अ० क्रि० బయటికి వచ్చుట: నీటిలో కొట్టుకుపోవుట: ఎగిరి పోవుట

बहरियाना, स० क्रि० బయటికిపంపుట: వేరుచేయుట: अ० क्रि० బయటికి వెళ్లుట; వేరగుట

बहरी, स्त्री० డేగలాంటి యొక పక్షి

बहल, स्त्री० ఎద్దులసవారిబండి: वि० దృఢమైన: విస్తృతమైన: లోతైన, దట్టమైన; చిక్కనైన: కర్కశము; అధికము पुं० చెరకు

बहलना, अ० क्रि० మనోరంజనము కలుగుట: హాయిగానుండుట

बहलाना, स० क्रि० సంతోషపెట్టుట: మరపించుట

बहलाव, पुं० మనోరంజనము: సంతోషము

बहली, स्त्री० ఎద్దుల సవారిబండి

बहल्ला, पुं० ఆనందము: आनंद

बहस, स्त्री० చర్చ; వాదవివాదము; పోటీ తర్కము

बहादर, } वि० నిర్భయుడు;
बहादुर, } వీరుడు

बहादुराना, क्रि० वि० సాహసోపేతముగా; वि० వీరోచితమైన

बहादुरी, स्त्री० పరాక్రమము; పౌరుషము

बहाना, स० क्रि० ప్రవహింపజేయుట; చవుకగ అమ్ముట; వ్యర్థముగ ఖర్చు పెట్టుట; पु० నెపము; సాకు

बहाने, क्रि० वि० నెపముతో; సాకుతో

बहार, स्त्री० వసంతఋతువు; నవయౌవనము; శోభ; ఆనందము; పరిహాసము

बहाल, क्रि० वि० పూర్వమువలెనే; वि० ఉన్నది; ఉన్నట్లుగ; సంతోషించిన; ఆరోగ్యముగ; స్థిరమైన

बहाली, स्त्री० నెపము; పునఃప్రతిష్ఠ; యథాపూర్వస్థితి యందుంచుట

बहाव, पु० ప్రవాహము; धारा

बहिन, स्त्री० సోదరి; बहन

बहियाँ, स्त्री० చేయి; बाँह

बहिया, स्त्री० నీటివెల్లువ; बाढ़

बहिरंग, वि० బయటపడినది; బయటి; पु० బయటి భాగము; వెలుపలి అవయవము

बहिर, वि० చెవిటియైన; बहरा

बहिरत, वि० బయటి; बाहर

बहिरा, वि० చెవిటియైన; बहिर

बहिराना, स० क्रि० బయటికి తీయుట; अ० क्रि० బయటికివచ్చుట; బయటపడుట

बहिर्गत, वि० బయటికి వచ్చిన; ముందుకు పొడుచుకువచ్చిన; బయటనున్న

बहिर्द्वार, पु० తలవాకిలి

बहिर्भूत, वि० బయటికి వచ్చిన; వేరయిన

बहिर्मुख, वि० విరుద్ధమైన; బాహ్యవిషయాసక్తుడైన; విముఖుడు; पु० దేవత

बहिर्मुखी, वि० బాహ్యదృష్టిగల

बहिश्त, पु० స్వర్గము; स्वर्ग

बहिष्करण, पु० వెలివేయుట; బహిష్కరించుట

बहिष्कार, पु० వెలి; బహిష్కారము

बहिष्कृत, वि० వెలివేయబడినవాడు; బహిష్కరింపబడిన

बही, स्त्री० జమాఖర్చు లేక పుస్తకము

बहीखाता, पु० ఖాతా పుస్తకము; జమాఖర్చు లెక్కపుస్తకము

बहीर, स्त्री० గుంపు; సైనికసామగ్రి; సైన్యపు సేవక సముదాయము; अव्य० బయట

बहु, वि० అనేకము; అధికము

बहुज्ञ, वि० అనేక విషయములనెరిగినవాడు

बहुत, वि० ఎక్కువ; చాల; అనేకము; చాలినంతగా; మిక్కిలి ఎక్కువగా

बहुतक• वि० అనేకము· చాల

बहुम करके• क्रि० वि० ధారాళముగా: సమృద్ధిగా; తరచుగా; మీదు మిక్కిలి; చాలవరకు

बहुत कुछ, क्रि० वि० చాలినంతగా; ఎక్కువగా

बहुताइत, बहुतात• बहुतायत• } स्त्री० ఆధిక్యము; अधिकता

बहुतेरा, वि० చాల; ఎక్కువ; अव्य० అనేకవిధముల

बहुतेरे, वि० అనేకము; చాల మంది

बहुधा• अव्य० అనేకవిధముల; తరచుగా

बहुमत, पुं० భిన్నాభిప్రాయములు; అత్యధికులయభిప్రాయము; మెజారిటీ; वि० భిన్నాభిప్రాయములుగల

बहुमूत्र• पुं० అతిమూత్రవ్యాధి; నీరువ్యాధి

बहुमूल्य, वि० మిక్కిలి వెలగల; Costly

बहुर• क्रि० वि० మరలా: फिर

बहुरना, अ० क्रि० తిరిగివచ్చుట: लौटना

बहुरि, क्रि० वि० మరలా; మరొకసారి

बहुरिया, स्त्री० క్రొత్తకోడలు

बहुरूपिया, वि० पुं० అనేకరూపములు దాల్చునట్టి

बहुरौ• अव्य० మరలా: మరొకసారి

बहुल, वि० అనేకము; ఎక్కువ; వల్లని; पुं० అగ్ని; ఆకాశము; కృష్ణపక్షము

बहुलता, स्त्री० ఆధిక్యము; బాహుళ్యము

बहुश्रुत, वि० అనేకశాస్త్రములు నేర్చినవాడు; విద్వాంసుడు

बहू, स्त्री० కోడలు; భార్య; పెండ్లికూతురు

बहेड़ा, पुं० తాండ్రచెట్టు; विभीतक

बहेतू• त्रि० తిరుగుబోతు; आवारा

बहेरी• स्त्री० నెపము; సాకు

बहेलिया, पुं० బోయవాడు; పిట్టలపట్టువాడు

बहोर, पुं० తిరిగివచ్చుట; తిరిగియిచ్చుట; क्रि० वि० మరొకసారి; మరలా

बहोरना, स० क्रि० తిరిగి యిచ్చివేయుట

बहोरि, क्रि० वि० మరలా; మరొకసారి

बह्र, स्त्री० ఛందస్సు; पुं० సముద్రము; ఉదారవ్యక్తి; వడిగలగుఱ్ఱము; ఓడల సమూహము

बाँ• पुं० ఎద్దులరంకె; ఆవుఅరపు; పర్యాయము

बाँक, पुं० వంకర; ఒక వంకరకత్తి; ఆభూషణ విశేషము; నది వంపు; ధనుస్సు; वि० వంకరయైన

बाँकना, स० क्रि० వంచుట; अ० क्रि० వంగుట

बाँकपन• बाँकपना, } पुं० వంకర; సౌందర్యము; ఆడంబరము; వక్రబుద్ధి

बाँका, वि० వక్రమైన; విలాసియైన; సాహసి; గుండా; షోకిల్లా; पुं० వెదురు బద్దలు చీల్చుకత్తి

बाँकी, स्त्री० వెదురుబద్దలు చీల్చు చిన్న కత్తి; పన్ను

बाँकुरा, वि० వంకరయైన; నేర్పుగల; సాహసి; పదనుగల

बाँग, स्त्री० కేక; కోడికూత; నమాజు వక్తై వేయుకేక

बाँगुर, पु० పక్షులపట్టువల

बाँगे अजाँ, स्त्री० నమాజుక్తై వేయుకేక

बाँचना, स० क्रि० ఏరుట; చదువుట, రక్షించుట अ० क्रि० మిగులుట; రక్షణపొందుట

बाँछा, स्त्री० కోరిక; वांछा

बाँझ, वि० సంతానము లేని; బంజరు యైన; కాయలుకాయని; स्त्री० గొడ్రాలు

बाँझपन, बाँझपना, } पु० గొడ్రాలితనము

बाँटना, स० क्रि० పంచుట; నూరుట; భాగించుట

बाँड़, पु० రెండు నదులమధ్య భూమి; वि० తోకతెగిన

बाँड़ा, वि० తోకతెగిన (పశువు); అనాథుడైన

बाँड़ी स्त्री० తోకలేనిపశువు (ఆడ)

बाँद, पु० సేవకుడు; బంధనము

बाँदर, पु० కోతి बंदर

बाँदी, स्त्री० దాసి; लौंडी

बाँध, पु० ఆనకట్ట; A dam

बाँधना, स० क्रि० కట్టుట; ముడివేయుట; చుట్టుట; ఖైదుచేయుట; నిర్ణయించుట

बाँबी, स्त्री० పుట్ట; పాముకన్నము

बाँभन, पु० బ్రాహ్మణుడు; ब्राह्मण

बाँया वि० ఎదమవైపు; ప్రతికూలమైన; అశుభమైన

बाँस, पु० వెదురు ఒకకొలత

बाँसा, पु० ముక్కుఎముక; వెన్నెముక; జడ్డిగము

बाँसुरी, स्त्री० ఎల్లనగ్రోవి; वंशी

बाँह, स्त्री० ముంజేయి; బలము; నమ్మకము; చొక్కాచేయి; శరణు

बा, पु० నీరు; పర్యాయము; स्त्री० తల్లి; अव्य० శబ్దారంభమునవచ్చి వెంట, వద్ద, తో, కలిగిన నిండిన మొ॥ అర్థముల నిచ్చును

बाअदब, वि० వినయముగల; क्रि० वि० వినయముగా

बाअसर, वि० ప్రభావశాలియైన

बाआबरू, वि० కీర్తిగల; గౌరవముగల; क्रि० वि० మర్యాదగా; గౌరవముగా

बाइस, वि० ఇరువదిరెండు; पु० 22 సంఖ్య; కారణము

बाई, स्त्री० వేశ్య; వేశ్యలబిరుదు; మర్యాదగలస్త్రీ; వాతరోగము; వాయువు

बाईजी, स्त्री० నాయిక; వేశ్య

बाईस, वि० ఇరువదిరెండు; पु० 22 [సంఖ్య

बाईसी, स्त्री० ఇరువదిరెండువస్తువుల లేక పద్యముల సమూహము

बाउ, पुं० వాయువు; అపానవాయువు

बाउर- वि० మూఢుడు; పిచ్చివాడు; మూగవాడు: చెడ్డ

बाएँ, क्रि० वि० ఎడమవైపున

बाकचार॰ वि० వదరుబోతు; అధిక ప్రసంగి

बाका, स्त्री० వాణి; వాక్శక్తి

बाक़ाइदा, } क्रि० वि० క్రమముగా;
बाकायदा, } నియమానుసారముగా

बाक़ियात॰ स्त्री० 'बाक़ी' का बहु०

बाक़ी, वि० మిగతయున్న; स्त्री० బాకీ; తీసివేత; శేషము

बाक़ीदार, वि० బాకీదారుడు

बाग, स्त्री० కళ్లెము; लगाम

बाग़, पुं० తోట; చెట్లసమూహము

बागडोर॰ स्त्री० కళ్లెము; కళ్లెపుత్రాడు

बागना॰ अ० क्रि० మాట్లాడుట; అటునిటు తిరుగుట

बाग़पैरा, पुं० తోటమాలి; बाग़बान

बाग़बाग़, वि० మిక్కిలిసంతోషించినవాడు

बागबान, पुं० తోటమాలి; बाग़पैरा

बाग़बानी॰ स्त्री० తోటపని; తోటకాపలా

बागर, पुं० ఎత్తైన నదిగట్టు; త్రాడు; ఉచ్చు; వల; ఎడారి

बाग़ी, वि० విప్లవకారుడు; తిరుగుబాటుదారు

बाग़ीचा, पुं० చిన్నతోట

बाघंबर, पुं० పులిచర్మము; బొచ్చుకంబళి

बाघ, पुं० పెద్దపులి; సింహము

बाघिन॰ स्त्री० ఆడుపులి

बाघी, स्त्री० గజ్జలలోలేచు బిళ్ల: ఒడిసె గడ్డలు

बाचा॰ स्त्री० వాక్యము; వాక్శక్తి; వాగ్దానము; మాట; సంభాషణ

बाछा॰ पुं० బిడ్డ; అవుదూడ

बाछी॰ स्त्री० ఆవుపెయ్య; बछिया

बाज, पुं० గుఱ్ఱము: వాద్యము: अव्य० కాకుండా; తప్ప

बाज, पुं० డేగ: वि० కొన్ని: కొందరు; వివిధములైన; వంచితుడైన; విశిష్టమైన; अव्य० మరొకసారి

बाजन॰ पुं० వాద్యము; बाजा

बाजना, अ० क्रि० పోట్లాడుట; (దెబ్బ) తగులుట; చేరుట: మ్రోగుట; ప్రసిద్ధి గాంచుట; పిలువబడుట

बाजरा॰ पुं० సజ్జలు: Millets

बाजा॰ पुं० వాద్యము; बाजन

बाजा-गाजा॰ पुं० మేళతాళములు

बाज़ाबिता॰ } वि० న్యాయశాస్త్రసమ్మత
बाज़ाब्ता, } మైన; సాంప్రదాయానుకూలమైన; क्रि० वि० నియమానుసారముగా; న్యాయశాస్త్ర విహితముగా

बाज़ार, पुं० సంత; మార్కెట్; బజారు

बाज़ारी॰ वि० సాధారణమైన; మార్కెట్ సంబంధమైన; మర్యాద తెలియని

बाज़ारी औरत, स्त्री० వేశ్య: वेश्या

बाज़ारीगप, स्त्री० నమ్మదగినమాట

बाज़ारू, वि॰ दे॰ बाज़ारी

बाजि, पुं॰ గుఱ్ఱము: పక్షి; బాణము; వి॰ పోవునది

बाजी॰ स्त्री॰ అక్క. पुं॰ గుఱ్ఱము; మేకగాడు

बाज़ी स्त्री॰ పందెము: ఆట; షరతు; తమాషా; మోసము

बाजीगर॰ पुं॰ గారడీవాడు; ఇంద్రజాలికుడు

बाजीगरनी, स्त्री॰ గారడివానిభార్య; మంత్రకత్తె

बाज़ीगरी. स्त्री॰ గారడి; టక్కరితనము

बाजु॰ अव्य॰ కాకుండా; లేకుండా; తప్ప

बाज़ू. पुं॰ బాహుంతు: బాజుబందు; పక్షి రెక్క

बाज़ूबंद, बाज़ूबन्द, पुं॰ సందికడియము: కేయూరము

बाझ, अव्य॰ కాకుండా: కాక; లేకుండా

बाझन, पुं॰ తంట; చిక్కు; పోట్లాట

बाझना, अ॰ क्रि॰ చిక్కుకొనుట: కలహించుట; బంధింపబడుట

बाट॰ पुं॰ తూనికరాయి; स्त्री॰ మెలి; మార్గము

बाटना, स॰ क्रि॰ మారుట; పేనుట; మెలివేయుట

बाटिका. स्त्री॰ పూదోట; वाटिका

बाटी॰ स्त्री॰ పూదోట; గిన్నె; రొట్టె; మాత్ర

बाड़, स्त्री॰ ముళ్లకంచె: झाड़बंदी

बाडव॰ पुं॰ బడబానలము: బ్రహ్మణుడు: वि॰ బడబానల సంబంధమైన

बाड़ा, पुं॰ ఆవరణము: పశుశాల

बाड़ी॰ स्त्री॰ పండ్లతోట; పూదోట

बाड़ौ॰ पुं॰ బడబానలము बाडव

बाढ़, स्त्री॰ వరద; ఆధిక్యము; వృద్ధి; లాభము

बाढ़ना, अ॰ क्रि॰ दे॰ बढ़ना

बाढ़ि॰ स्त्री॰ వృద్ధి: వెల్లువ

बाण, पुं॰ బాణము; అవుపొదుగు

बाणिज्य, पुं॰ వృత్తి: వ్యాపారము

बात, स्त्री॰ మాట; సంభాషణ;విషయము; చర్చ: సందర్భము, ప్రతిజ్ఞ: రహస్యము; గూఢార్థము; ఉద్దేశ్యము

बातचीत॰ स्त्री॰ సంభాషణ: वार्तालाप

बातिन, पुं॰ అంతఃకరణము: లోపలి భాగము

बातिनी॰ वि॰ ఆంతరంగికమైన: లోపలి

बातिल॰ वि॰ మిథ్యయైన. రద్దయిన: నిరుపయోగమైన

बाती॰ स्त्री॰ వత్తి; बत्ती

बातुल, वि॰ పిచ్చిపట్టిన; वातुल

बातूनी॰ वि॰ వాగెడువాడు; बकबकी

बाद॰ अव्य॰ తరువాత; నిరర్థకముగా; वि॰ తగ్గించబడిన; వదలబడిన; पुं॰ గుఱ్ఱము; తర్కము; షరతు; రీతి; గాలి; చర్చ

बादकश, पुं॰ కాలిమితిత్తి; (ఇంటి కప్పుకు) వ్రేలాడగట్టిన పంకా

बादख़ोर, पुं० బట్టతలయగుట

बादना॰ अ० क्रि० వాదించుట; బెదరించుట; పోట్లాడుట

बादफ़रोश॰ वि० ముఖస్తుతిచేయువాడు; కోతల రాయుడు

बादफ़रोशी॰ स्त्री० బడాయి; గప్పాలు; ముఖస్తుతి

बादबान॰ पुं० తెరచాప; पाल

बादबानी, वि० తెరచాప సహాయముతో కదలు నావ

बादर, पुं० మేఘము; నీరు; నూలు

बादल॰ पुं० మేఘము; ఒక పాలరాయి

बादला॰ पुं० జలతారు; जरबफ्त

बादशाह, पुं० చక్రవర్తి; చదరంగపురాజు పావు

बादशाहज़ादा॰ पुं० రాకుమారుడు

बादशाहज़ादी॰ स्त्री० రాకుమారి

बादशाहत, स्त्री० రాజపదవి; సామ్రాజ్యము; ప్రభుత్వము

बादशाही, वि० రాజార్హమైన; చక్రవర్తి యొక్క; स्त्री० రాజ్యము; ఇచ్ఛ వచ్చిన నడుత; [ఖర్చు

बादशाही ख़र्च॰ पुं० మిక్కిలి దుబారా

बादशाही फ़रमान, } पुं० రాజాజ్ఞ;
बादशाही, हुक्म॰ } राजाज्ञा

बादशाहेवक्त॰ पुं० నేటిరాజు; నేటిచక్రవర్తి

बादहवाई क्रि० वि० అనవసరముగా; వ్యర్థముగా; स्त्री० వదరుట; వాగుడు

बादाम॰ पुं० బాదాము కాయ లేక చెట్టు

बादामी, वि० బాదమురంగు లేక ఆకారముగల; पुं० బాదమురంగు; ఒక చిన్నపక్షి; स्त्री० చిన్నబరిణె; ఒక మిఠాయి

बादि, अव्य० వ్యర్థముగా; बेकार

बादित, वि० ప్రయోగింపబడిన

बादीगर, पुं० గారడివాడు; बाजीगर

बादुर॰ वि० గబ్బిలము; चमगादड़

बाध॰ पुं० అడ్డంకి; బాధ; కష్టము

बाधक, वि० బాధించునట్టి; అడ్డుపెట్టునట్టి; पुं० స్త్రీలరోగవిశేషము

बाधना, स्त्री० కష్టము; అశాంతి; బాధ; स० क्रि० అడ్డుపెట్టుట; ఆటంకపరచుట

बाधा, स्त्री० విఘ్నము; కష్టము; భయము

बाधित॰ त्रि० విసుగుచెందిన; బాధింపబడిన; ఆటంకముగల

बाध्य, वि० పీడింపబడిన; నిర్బంధింపబడిన; జవాబుదారిగల

बान, पुं० బాణము; పెద్దఅల; కాంతి; स्त्री० అలంకరణము; అలవాటు

बानइत॰ पुं० విలుకాడు; యోధుడు

बानक, स्त्री० వేషము; ఒక విధమైన పట్టు (బట్ట)

बानगी॰ स्त्री० మాదిరి; నమూనా

बानबे, वि० తొంబదిరెండు; पुं० 92 సంఖ్య

बानर॰ पुं० వానరుడు; కోతి

बाना, पुं० నేత; పేకనూలు; దుస్తులు గుర్తు; రీతి; స० క్రి० (నోరు) తెరచుట; (రంధ్రము) వెడల్పుచేయుట

बानि, स्त्री० అలవాటు; వాణి. కాంతి; అలంకరణము

बानिक, स्त्री० వేషము; దుస్తులు; అలంకారము; ఆడంబరము

बानी, स्त्री० వాణి; వర్ణము; కాంతి; వాణిజ్యము; पुं० వైశ్యుడు; ప్రారంభకుడు; ప్రేరకము; కారణరూపము

बानीमबानी, पुं० మూలకారణము

बानूनो, स्त्री० మర్యాదగలస్త్రీ; కల్లుపాత్ర

बानैत, पुं० విలుకాడు; యోధుడు

बाप, पुं० తండ్రి; पिता

बाप-दादा, पुं० పూర్వీకులు; पुरखे

बापुरा, वि० దీనమైన; గతిలేని; పాపమనదగిన; దిక్కులేని; నీచమైన

बापू, पुं० తండ్రి; గాంధీమహాత్ముడు

बाफ, स्त्री० ఆవిరి; भाप

बाफ़ता, बाफता, } वि० నేయబడిన; पुं० ఒకరకమైన పట్టుబట్ట

बाब. पुं० ద్వారము; దర్బారు; అధ్యాయము; విషయము

बाबत, स्त्री० విషయము; సంబంధము

बाबरची, पुं० వంటవాడు; रसोइया

बाबा, पुं० తండ్రి; తాత; వృద్ధుడు; పిల్లలముద్దుపేరు; సాధువుల సంబోధన

बाबुल, पुं० బాబిలోన్ నగరము; తండ్రి

बाबू, पुं० పెద్దమనుష్యుడు; గుమాస్తా గౌరవవాచక శబ్దము

बाम्हन, पुं० బ్రాహ్మణుడు; ब्राह्मण

बाम, पुं० మిద్దె; అటక; स्त्री० ఆభూషణ విశేషము; స్త్రీ; वि० ఎడమవైపు విరుద్ధమైన

बाय, स्त्री० గాలి; పిచ్చిది; నీటిచెరువు

बायक, पुं० దూత; విద్యార్థి; చదువరి

बायन, पुं० కానుక; వాయనము; బయానా

बायस, पुं० కాకి; कौआ

बायाँ, वि० ఎడమ; ప్రతికూలమైన पुं० ఎడమచేతితో వాయించు తబలా

बायें, अव्य० ఎడమవైపుగా; ప్రతికూలముగా

बारंबार, क्रि० वि० మాటిమాటికి; అనేకసార్లు

बार, पुं० ద్వారము; ఆశ్రయస్థానము; బరువు; వెంట్రుక; బాలుడు; దర్బారు; स्त्री० పర్యాయము; ఆలస్యము; సమయము

बारकश, वि० బరువుమోసెడు

बारगह, बारगाह, } स्त्री० పెద్దదేరా; రాజసభ

बारगीर, वि० బరువుమోసెడు; पुं० గడ్డిదోకువాడు

बारजा, पुं० మిద్దెమీదివసారా; వరండా

बारदान, बारदाना, } पुं० అమ్మకపు సామగ్రి; ఆహారసామగ్రి; విరిగినవస్తువులు

बारबरदार, वि॰ బరువుమోయునట్టి; पु॰ కూలివాడు

बारबरदारी॰ स्त्री॰ మోతపని; మోత కూలి

बारबार॰ क्रि॰ वि॰ మాటిమాటికి; అనేకసార్లు

बारना, स॰ क्रि॰ ఆటంకపరచుట; నివారించుట; కాల్చుట; వెలిగించుట;

बारह, वि॰ పండ్రెండు; पु॰ 12 సంఖ్య

बारहखड़ी, स्त्री॰ గుణింతము

बारहदरी, स्त्री॰ అనేకవాకిళ్లుగల వేసవి గృహము; పండ్రెండు లేక అనేక ద్వారములుగల మంచి గాలి వచ్చు ముంగిలి

बारहमासा, पु॰ పండ్రెండు మాసము లలోని ప్రకృతి విశేషముల వర్ణనగల పద్య లేక గీత విశేషము; అన్నిఋతు వులలోను పాడదగుపాట విశేషము

बारहमासी, वि॰ సంవత్సరమంతయు పుష్పించి వసంత ఋతువువలె వుండు నట్టి

बारहसिंगा॰ / बारहसिघा, पु॰ కొమ్ముల దుప్పి: A stag

बारहा, क्रि॰ वि॰ అనేకసార్లు: మాటి మాటికి

बारा॰ पु॰ కుమారుడు: బాలుడు; वि॰ చిన్నవయస్సుగల

बारात, स्त्री॰ పెండ్లికుమారుని పక్షపు వారి సమూహము

बाराती॰ वि॰ వర్షా ఋతువుకు సంబం ధించిన; पु॰ పెండ్లికొడుకు పక్షపు పెండ్లి పెద్దలు

बारि, पु॰ నీరు: पानी

बारिगर॰ पु॰ కత్తులకుసాన బెట్టువాడు

बारिगह॰ स्त्री॰ పెద్దడేరా: రాజసభ

बारिद॰ / बारिघर, पु॰ మేఘము; बादल

बारिधि॰ पु॰ సముద్రము: सागर

बारिवाह॰ पु॰ మేఘము: बादल

बारिश॰ स्त्री॰ వానాకాలము: వాన

बारी, स्त्री॰ వంతు: Turn నవయువతి; బాలిక; ఒడ్డు; అంచు; ఇల్లు; కిటికీ; కూతురు: पु॰ విస్తరాకులమ్ము ఒక హిందూ జాతి

बारीक॰ वि॰ క్లిష్టమైన: సున్నితమైన: సన్నని; సూక్ష్మమైన

बारीकबीन, वि॰ సూక్ష్మదర్శి: మెరుగైన బుద్ధిగల

बारीकबीनी॰ स्त्री॰ సూక్ష్మదృష్టి

बारीकी॰ स्त्री॰ పలుచదనము; కఠినము: సున్నితము: సూక్ష్మత: సన్నని

बारीबारी से॰ क्रि॰ वि॰ వంతువారీగా

बारू॰ स्त्री॰ पु॰ ఇసుక: रेत, बालू

बारूत, / बारूद. स्त्री॰ తుపాకి మందు; Gun Powder

बारूदी॰ वि॰ తుపాకిమందునకు సంబంధించిన; తుపాకిమందు కూర్చబడిన

बारे, अव्य॰ చిట్టచివరకు: आखिरकार

बारे में॰ अव्य० గురించి

बाल॰ पुं० వెంట్రుక; బాలుడు; ఏనుగు గున్న; పాలు; అర్థపుపగులు; स्त्री० కంకి; యువతి; वि० చిన్నవయస్సు గల; మూర్ఖుడగు

बालक॰ पुं० పిల్లవాడు; बच्चा

बालकता॰ स्त्री० బాల్యము; పసితనము

बालकताई॰ स्त्री० బాల్యము; అమాయకత్వము

बालकपन, पुं० బాల్యము; పసితనము; అమాయకత్వము

बालकी॰ स्त्री० బాలిక; लड़की

बालकीय॰ वि० బాలక సం॥; బాలకుల యొక్క

बालगोपाल॰ पुं० పిల్లజల్ల; బాలకృష్ణుడు

बालचंद्र॰ पुं० విదియనాటి చంద్రుడు

बालचर॰ पुं० బాలభటుడు; Boy Scout

बालटी, स्त्री० బొక్కెన; A bucket

बालना॰ स० क्रि० కాల్చుట; వెలిగించుట

बालपन॰ पुं० బాల్యము; बचपन

बालबच्चे॰ पुं० సంతానము; పిల్లజెల్ల

बालम॰ पुं० భర్త; ప్రియుడు

बाला॰ पुं० బులాకి॰ ఒక పంటపురుగు; పరిమాణము; वि० పైననున్న; ఎత్తైన అమాయకమైన; చిన్నతనపు; स्त्री० బాలిక; కుమార్తె; భార్య; యువతి

बालाई॰ स्त्री० మీగడ; वि० పైనున్న; మిగిలియున్న; అదనము

बालाई आमदनी, स्त्री० (జీతము కాక) అదనపు రాబడి

बालाख़ाना॰ पुं० మేడపైనిగది; బాల్కనీ

बालाजी, पुं० తిరుపతి వెంకటేశ్వర స్వామి

बालातप॰ पुं० ఉదయపుఎండ

बालादस्त, वि० గొప్పపదవి యందున్న

बालापन, पुं० బాల్యము; बचपन

बालाबाला, अव्य० పైపైన; బయట బయటనే

बालाभोला, वि० నిష్కపటమైన

बालार्क॰ पुं० బాలసూర్యుడు

बालि, स्त्री० మంజరి; पुं० వాలి

बालिग़, पुं० యుక్తవయస్కుడు

बालिग़ा, स्त्री० యుక్తవయస్కురాలు

बालिश॰ पुं० శిశువు; మూర్ఖుడు; దిండు; వృద్ధి; वि० బాలోచితమైన; తెలివి మాలిన; వివేకములేని

बालिश्त॰ पुं० జాన; बित्ता

बालिश्तिया॰ पुं० పొట్టివాడు; बौना

बाली, स्त्री० తలగడ; దిండు

बाली॰ स्त्री० చెవిలోలకు; కంకి; पुं० వాలి

बालीदगी, स्त्री० వృద్ధి; పెంపు

बालुका॰ स्त्री० ఇసుక; దోసకాయ

बालू, स्त्री० पुं० ఇసుక; रेत

बालेंदु॰ पुं० విదియనాటి చంద్రుడు

बालेय, पुं० గాడిద; బలిచక్రవర్తి కుమారుడు; वि० బలియివ్వదగిన; మెత్తని; బాలురకు హితమైనది

बाव, पुं० వాయువు; అపాన వాయువు; వాతదోషము

बावजूद, क्रिं० वि० అటువిమ్మట కూడ; అయినప్పటికీ

बावड़ी, स्त्री० దిగుడుబావి

बावन, वि० ఏబదిరెండు; पुं० 52 సంఖ్య

बावर, वि० పిచ్చెక్కిన; पुं० నమ్మకము; విశ్వాసము

बावरची, पुं० వంటవాడు; रसोइया

बावरचीखाना, पुं० వంటయిల్లు रसोई

बावरचीगरी, स्त्री० వంటపని

बावरा, वि० పిచ్చివాడు; पागल

बावरि, बावरी } स्त्री० दे० बावली

बावला, वि० పిచ్చివాడు; पागल

बावलापन, पुं० పిచ్చి; पागलपन

बावली स्त्री० పిచ్చిది; దిగుడుబావి

बाशिंदा, पुं० నివాసి; निवासी

बाष्प, पुं० కన్నీరు; ఆవిరి; లోహము; -वायु-పోలీసులు గుంపును చెదర గొట్టు గ్యాసు; Tear Gas

बास, पुं० నివాసము; నివాసస్థానము; వస్త్రము; పగలు स्त्री० అగ్ని

बासठ, वि० అరువదిరెండు; पुं० 62 సంఖ్య

बासन, पुं० పాత్ర; వస్త్రము

बासना, स० क्रिं० సువాసనకలుగ జేయుట; स्त्री० సువాసన; కోరిక

बासर, पुं० ప్రాతఃకాలము; దినము

बासा, पुं० భోజనాలయము; నివాస స్థానము; నివాసము

बासित, वि० సువాసనగల; గుడ్డతో కప్పబడిన

बासी, वि० నివాసి; చద్దియైన; ఎండిన; వాడిన; పాసిన

बासीईद, स्त्री० ఈద్ పండుగ మరుసటి రోజు

बासुकी, स्त्री० సుగంధిత పుష్పమాల; पुं० వాసుకియను సర్పము

बाहक, पुं० వాహనము; మోయువాడు

बाहक़ी, स्त्री० -ల్లికి లేక మీనా మోయు నది

बाहना, स० क्रिं० మోయుట; తోలుట; విసరివేయుట; ఊదుట; కొట్టుట; దున్నుట; अ० क्रिं० ప్రవహించుట

बाहनी स्त्री० సేన; నది

बाहर, अव्य० బయటి; దూరమున; పరదేశమున; వెలుపల पुं० బాహ్యరూపము; పరదేశము

बाहरजामी, पुं० ఈశ్వరుని సగుణ రూపము

बाहर बाहर, अव्य० పైపైన; దూర దూరమున

बाहरवाला, पुं० పాకీవాడు; वि० బయటి

बाहरवाली, स्त्री० పాకీస్త్రీ; भंगिन

बाहरी, वि० బయటి; పరాయియైన; విదేశ సం॥

बाहिज, अव्य० బయటనుండి; పైనుండి
बाहिनी, स्त्री० సేన; నది
बाहिय॰ अव्य० दे० बाहर
बाहु॰ स्त्री० చేయి; భుజము
बाहुमूल, पु० చంక
बाहुल्य॰ पु० ఆధిక్యము; విస్తారము; సమృద్ధి
बाहेर, अव्य० दे० बाहर
बाह्य॰ पु० వాహనము; त्रि० బయటి; బహిష్కరింపబడిన [ధ్యము
बिंद, पु० నీటిచుక్క; బొట్టు; భ్రూమ
बिंदा, पु० పెద్దబొట్టు; [బొట్టు
बिंदी॰ स्त्री० బిందువు; సున్న; గుండ్రని
बिंदु, पु० నీటిబొట్టు; సున్న; భ్రూమధ్యము; శూన్యము; అనుస్వారపు గురు; నుదుటి బొట్టు
बिंधना॰ अ० क्रि० గ్రుచ్చుకొనుట; బెజ్జమువడుట; చిక్కుకొనుట; स० क्रि० బెజ్జము పొడుచుట
बिंधिया, पु० ముత్యములకు రంధ్రములు పొడుచు లేక అమ్మువాడు
बिंब, पु० ప్రతిబింబము; చంద్రమండలము; ప్రతిమ; దొండపండు; పుట్ట
बिंबफल॰ पु० దొండపండు; कुंदरू
बिंबा॰, बिंबी॰ } स्त्री० దొండతీగ
बिंबाधरोष्ठी, त्रि० स्त्री० దొండపండు వంటి ఎర్రని పెదవులుగలది
बिंबित॰ वि० ప్రతిబింబించిన
बि, बिअ, } त्रि० రెండు; द्वो
बिआना, स० क्रि० ప్రసవించుట; अ० क्रि० పశువుయీనుట
बिकना, अ० क्रि० అమ్మబడుట; ముగ్ధ డగుట
बिकरार, वि० వ్యాకులతగల; భయంకరమైన
बिकराल॰ वि० భయంకరమైన
बिकल, वि० కలతజెందిన; గాబరాపడిన
बिकलई॰, बिकलाई, } स्त्री० వ్యాకులత; बेचैनी
बिकलाना॰ स० क्रि० విసిగించుట; अ० क्रि० కలతజెందుట
बिकसना, अ० क्रि० వికసించుట; సంతోషించుట; పగులుట; చిట్లుట
बिकसाना, स० क्रि० వికసింపజేయుట; సంతోషపెట్టుట; अ० क्रि० వికసించుట; సంతోషించుట
बिकाऊ, वि० అమ్మబడెడిది; అమ్మదగినది
बिकाना॰ अ० क्रि० వశమగుట; అమ్మబడుట
बिक्ख, पु० విషము; विष
बिक्री॰ स्त्री० అమ్మకము; అమ్మకపు రాబడి
बिख, पु० విషము; विष
बिखरना॰ अ० क्रि० చెల్లాచెదరుచేయుట; వ్యాపించుట

बिखराना, स० क्रि० చెల్లాచెదరుచేయుట; వెదజల్లుట
बिखीला, वि० విషముగల; विषैला
बिखेरना। स० क्रि० చెల్లాచెదరుచేయుట: వెదజల్లుట
बिगड़ना, अ० क्रि० చెడుట: నీతి భ్రష్టుడగుట; వ్యర్థముగా ఖర్చుగుట; కోపించుట; బెదరించుట; తిరుగుబాటు చేయుట
बिगड़ेदिल, वि० కోపిష్ఠియైన; జగడాలమారి, చెడ్డ స్వభావముగల
बिगड़ेरईस, वि० అపవ్యయమువలన దివాలా తీసిన ధనవంతుడు
बिगड़ैल, वि० కోపిష్ఠి; మొండిపట్టుదలగల; చెడునడవడిగల
बिगरना, अ० क्रि० दे० बिगड़ना
बिगाड़, पु० హాని; పోట్లాట; వైమనస్యము
बिगाड़ना, स० क्रि० చెడగొట్టుట; పాడుచేయుట
बिगार, पु० दे० बिगाड़
बिगुन, वि० గుణరహితుడు
बिगुर, वि० గురుదీక్ష పొందనివాడు
बिगुल, पु० ఊల; A bugle
बिगूचन, स्त्री० చిక్కు; ఇబ్బంది
बिगोना, स० क्रि० మోసగించుట; పాడుచేయుట; విసిగించుట; దాచుట;
बिघटना, स० क्रि० పాడుచేయుట; విరచుట; త్రుంచుట
बिघन, पु० ఆటంకము; విఘ్నము; పెద్ద సమ్మెట; అభ్యసించుట
बिघार, पु० పెద్దపులి; बाघ
बिच, अव्य० మధ్యన; बीच
बिचकना, अ० क्रि० త్రుళ్లిపడుట; బెదరుట: वि० త్రుళ్లిపడునట్టి
बिचकाना, स० क्रि० మూతిముడుచుట; బెదరగొట్టుట [పచారుచేయుట
बिचरना, अ० क्रि० విహరించుట;
बिचला, वि० మధ్యనున్న; मध्यम
बिचलाना, स० क्रि० చలింపజేయుట; చెల్లాచెదరుచేయుట
बिचवई, पु० మధ్యవర్తి; स्त्री० మధ్యవర్తిత్వము
बिचवान, बिचवानी, पु० మధ్యవర్తి; मध्यस्थ
बिचारना, स० क्रि० ఆలోచించుట; కోరుట
बिचारा, वि० दे० बेचारा
बिचेत, वि० స్పృహలేని; बेहोश
बिचौहाँ, वि० మధ్యనున్న; बीचका
बिच्छू, पु० తేలు; वृश्चिक
बिछना, अ० क्रि० పరచబడుట
बिछलन, स्त्री० జారుట; फिसलन
बिछलना, बिछलाना, अ० क्रि० జారుట; తొట్రుపాటుపడుట
बिछाना, स० क्रि० (పరుపు మొ॥); పరుచుట; చెల్లాచెదరుచేయుట; కొట్టి క్రిందిపడవేయుట

बिछायत, स्त्री० } పడక: పక్క
बिछावन, पु० }

बिछिया, स्त्री० కాలిమెట్టె

बिछुआ पु० కాలిమెట్టి: వంకరకత్తి:

बिछुड़न, स्त्री० ఎడబాటు; जुदाई

बिछुड़ना, } अ० क्रि० ఎడబాయుట;
बिछुरना, } వేరగుట

बिछुरनि, स्त्री० ఎడబాటు: वियोग

बिछुवा, पु० दे० बिछुआ

बिछोय, } पु० వియోగము: वियोग
बिछोह, }

बिछोही, वि० ఎడబాటుగల్గిన: वियुक्त

बिछौना, पु० పక్క: పరుపు: పడక

बिजन, पु० విసనకఱ్ఱ: ఏకాంతమైన: ఒంటరియైన

बिजना, पु० పంకా: पंखा

बिजली, स्त्री० విద్యుత్తు: పిడుగు: మెఱుపు; ఆభూషణ విశేషము वि० వేగముగా పోవునది

बिजलीबचाव, पु० పెద్దపెద్ద భవనముల పై పిడుగు నాపుటకు పెట్టియుంచు మొనగలలోహ పదార్థము

बिजाती, वि० భిన్న జాతి సం: వెలివేయబడిన

बिजायठ, पु० బాజుబందు

बिजोना, स० क्रि० బాగుగ చూచుట: సంరక్షించుట

बिज्जु, स्त्री० दे० बिजली

बिज्जुपात, पु० పిడుగుపాటు: वज्रपात

बिझकना, } अ० क्रि० భయపడుట:
बिझुकना, } ఉలికిపడుట: బిగుసుకపోవుట [పజేయుట

बिझुकाना स० क्रि० భయపెట్టుట; చలిం

बिट, पु० విదూషకుడు: విటుడు: వైశ్యుడు स्त्री० పక్షుల రెట్ట

बिटप, } पु० చెట్టు: पेड़
बिटपी, }

बिटिया, स्त्री० కుమార్తె; बेटी

बिटौरा, पु० పిడకలరాశి

बिठलाना, } स० क्रि० కూర్చుండబెట్టుట
बिठाना, }

बिडंब, पु० ఆడంబరము: आडंबर

बिडंबना, स्त्री० పరిహాసము: పీలాపనింద

बिड़ई, स्त्री० నెత్తికుదురు; గుడ్డచుట్ట

बिडरना, अ० क्रि० పారిపోవుట; చెల్లాచెదరగుట: పశువులు భయపడుట

बिड़ा, पु० చెట్టు: वृक्ष

बिडारना, स० क्रि० నాశముచేయుట, శత్రువుల పారద్రోలుట; చెల్లాచెదరు చేయుట

बिडाल, पु० పిల్లి: కనుగ్రుడ్డు

बित, पु० ధనము: అధికారము; శక్తి

बितना, पु० జాన: अ० क्रि० గడచుట

बितरना, स० क्रि० పంచిపెట్టుట: बाँटना

बितवना, स० क्रि० గడపుట: बिताना

बिताना, स० क्रि० గడపుట: अ० क्रि० గడచుట

बितावना, स० क्रि० గడపుట; बिताना

बितीतना, स० क्रि० గడపుట అ० क्रि० గడచుట

बित्त, पु० ఆస్తిపాస్తులు; హోదా; అధికారము; సామర్థ్యము

बित्ता, पु० జాన, बालिश्त

बिथकना, अ० क्रि० అలసిపోవుట; ముగ్ధుడగుట; చకితుడగుట

बिथरना, अ० क्रि० వికసించుట; చెల్లాచెదరగుట

बिथा, स्त्री० బాధ; కష్టము; దుఃఖము

बिथारना, स० क्रि० వెదజల్లుట; बिखेरना

बिथित, वि० వ్యధచెందిన; व्यथित

बिथुरना, अ० क्रि० చెల్లాచెదరగుట; వికసించుట

बिथुरित, वि० చెల్లాచెదరైన

बिदकना, अ० क्रि० ఉలికిపడుట; పగులుట; చిట్లుట; గాయపడుట

बिदकाना, स० क्रि० చీల్చుట; గాయపరచుట

बिदा, स्त्री० రెండవవివాహము; బయలుదేరుట; వీడ్కోలు పుచ్చుకొనుట (గుడ్ బై)

बिदाई, स्त्री० వీడ్కోలు; వీడ్కోలు సమయమున యిచ్చు ధనము మొ॥ బయలుదేరుట

बिदारना, स० क्रि० చీల్చుట; నాశము చేయుట

बिदुराना, अ० क्रि० ముసిముసి నవ్వులు [నవ్వుట

बिदुरानि, स्त्री० చిరునవ్వు, मुस्कराहट

बिद्दत, स्त्री० చెడుగు; లోపము; ఆపద; అత్యాచారము; పోట్లాట

बिद्ध, वि० బెజ్జముచేయబడిన

बिध, स्त्री० పద్ధతి; ప్రకారము; पु० బ్రహ్మ; ఏనుగు యాహారము

बिधना, पु० బ్రహ్మ; अ० क्रि० గుచ్చబడుట; स० क्रि० ఇరికించుట; చిక్కించుట

बिधिना, पु० బ్రహ్మ: ब्रह्मा

बिधुर, वि० ఎడబాటు నొందిన; దుఃఖపడెడు; కలతచెందిన

बिन, अव्य० కాకుండా; లేకుండా; తప్ప

बिनठना, अ० क्रि० నాశమగుట; చెడుట

बिनति, बिनती, स्त्री० ప్రార్థన; వేడుట

बिनन, स्त्री० ఏరుట; అల్లిక; నేత చెత్త

बिनना, स० क्रि० ఏరుట; నేయుట; అల్లుట

बिनशाना, बिनसना, अ० क्रि० నాశమగుట; स० क्रि० నాశముచేయుట

बिना, अव्य० కాకుండా; లేకుండా; తప్ప; स्त्री० కారణము; మూలము; పునాది

बिनाई, स्त्री० నేత: ఏరుట; అల్లిక; పీటి కిచ్చుకూలి

बिनाना, स० क्रि० నేయించుట; बनवाना

बिनि, बिनु, अव्य० కాకుండా; లేకుండా; తప్ప

बिनै, स्त्री० వినమ్రత; మనవి; ప్రార్థన

बिनौला, पुं० ప్రత్తిగింజ

बिपच्छ, पुं० శత్రువు; శత్రుపక్షము वि० ప్రతికూలమైన

बिपच्छी, वि० శత్రువు; शत्रु

बिपत, बिपता, बिपति, स्त्री० ఆపద; కష్టము; मुसीबत

बिवरन, पुं० వివరణము; वि० రంగు మారిన; అందవికారమైన

बिबस, वि० నిర్బంధింపబడిన; పరతంత్రుడైన; గత్యంతరములేని; अव्य० చేయునది లేక; గత్యంతరము లేక

बिबाई, स्त्री० చలికికాళ్ళు పగులుట

बिबाक, वि० బాకీలేని; ఋణ ముక్తుడైన

बिबि, वि० రెండు; दो

बिभौना, अ० क्रि० శోభించుట

बिभौ, पुं० ఐశ్వర్యము; విస్తారము; వైభవము

बिमन, वि० దిగులుగల; अव्य० దిగులుగా

बिमोचना, स० क्रि० కాప్పుట; వదలుట

बिमोहना, अ० क्रि० ముగ్ధుడగుట; स० क्रि० రంజింపజేయుట

बिय, वि० రెండు; రెండవ; पुं० విత్తనము

बियत, पुं० ఆకాశము; ఏకాంతస్థానము

बिया, वि० రెండవ; पुं० విత్తనము

बियाना, स० क्रि० ఈనుట; अ० क्रि० ప్రసవించుట

बियाबान, पुं० అడవి; ఎడారి

बियारी, बियारू, स्त्री० రాత్రి భోజనము; ब्यालू

बियाल, पुं० సింహము; పాము

बियालू, पुं० రాత్రి భోజనము; ब्यालू

बिरंग, वि० రంగులేని; అనేక రంగులు గల

बिरंचि, पुं० బ్రహ్మ; ब्रह्मा

बिरई, स्त्री० చిన్నమొక్క

बिरकत, वि० విరక్తిచెందిన; विरक्त

बिरचना, स० क्रि० రచించుట; నిర్మించుట; అలంకరించుట; సృష్టించుట; अ० क्रि० వేరగుట; నిద్రాభంగము కలుగుట; మనస్సు లగ్నము కాక పోవుట; విడిపోవుట; విరక్తుడగుట

बिरझना, अ० क्रि० కోపపడుట; చిక్కుకొనుట

बिरझाना, अ० क्रि० కోపపడుట

बिरता, पुं० శక్తి; సామర్థ్యము

बिरताना, स० क्रि० పంచిపెట్టుట; बाँटना

बिरति, स्त्री० విరక్తి

बिरथा, वि० వ్యర్థమైన; अव्य० నిష్ప్రయోజనముగా; అకారణముగా

बिरदंग, पुं० మృదంగము; मृदंग

बिरद, पुं० కీర్తి; గొప్పతనము; పేరు

बिरधाई, स्त्री० ముసలితనము; बुढ़ापा

बिरमना, अ० क्रि० ఆగుట; ఆలస్యము చేయుట; ప్రేమలోచిక్కుకొనుట

बिरला, वि० అసాధారణమైన; అపదైన
बिरले, वि० కొందరు; కొద్దిమంది
बिरवा, पु० వృక్షము; మొక్క
बिरवाई, बिरवाही, स्त्री० చిన్న మొక్కల గుబురు; తుప్పలు
बिरहा, पु० విరహము; తందానపాట; పల్లెపదము
बिरही, वि० విరహముగలవాడు
बिरागना, अ० क्रि० విరక్తి చెందుట
बिराजना, अ० क्रि० శోభిల్లుట; కూర్చొనుట
बिरादर, पु० సోదరుడు; బంధువర్గము
बिरादरज़ादा, पु० సోదరుని కుమారుడు
बिरादरज़ादी, स्त्री० సోదరుని కుమార్తె
बिरादराना, वि० సోదరునివలె
बिरादरी, स्त्री० బంధువర్గము; సోదరభావము
बिरान, वि० పరాయియైన; అన్యమైన
बिराना, वि० పరాయియైన; स० क्रि० వెక్కిరించుట
बिरिख, पु० వృక్షము; ఎద్దు
बिरिछ, पु० వృక్షము; చెట్టు
बिरियाँ, स्त्री० పర్యాయము; సమయము
बिरिया, स्त्री० చెవితమ్మ
बिरी, स्त्री० తమలపాకుల బీడా; మూట
बिरुद, पु० పేరు; కీర్తి; గొప్పతనము
बिरुधाई, स्त्री० ముసలితనము; बुढ़ापा
बिल, पु० రంధ్రము; కన్నము; బిల్లు
बिलकुल, क्रि० वि० పూర్తిగా; పూర్తిగా, అంతయు
बिलखना, अ० क्रि० విలపించుట; దుఃఖించుట; తెలుసుకొనుట
बिलग, वि० వేరయిన; पु० వేరుపాటు దుఃఖము; వెడుగు
बिलगाना, अ० क्रि० వేరగుట; स० क्रि० వేరుచేయుట
बिलगाव, पु० వేరుపాటు; ఎడబాటు
बिलटी, स्त्री० రైల్వే రసీదు
बिलपना, अ० क्रि० విలపించుట
बिलफ़ेल, क्रि० वि० తత్‌క్షణమే
बिलबिलाना, अ० क्रि० దుఃఖపడుట; బాధపడుట; లుకలుకలాడుట
बिलमना, अ० क्रि० ఆగుట; ప్రేమలో చిక్కుకొనుట; ఆలస్యము చేయుట
बिललाना, अ० क्रि० విలపించుట; కలత చెందుట
बिलसना, अ० क्रि० శోభిల్లుట; स० क्रि० అనుభవించుట; సుఖపడుట
बिलस्त, पु० జాన; बित्ता
बिलहरा, पु०, बिलहरी, स्त्री० తమలపాకులు; వక్కలు వుంచుకొను చిన్న బుట్ట
बिला, अव्य० లేకుండా; కాకుండా; తప్ప
बिलाई, स्त्री० పిల్లి; తలుపుగడి; బావిలోని వస్తువులపైకి తీసెడి యినుప కొక్కెముల గాలము

बिलाना, अ० क्रि० నశించుట; అదృశ్య మగుట; ఛిన్నాభిన్నమగుట
बिलार, पु० గండుపిల్లి; बिलाव
बिलारी, स्त्री० ఆడుపిల్లి; बिल्ली
बिलाल, पु० పిల్లి; बिल्ली
बिलाव, पु० గండుపిల్లి; बिलार
बिलावल, पु० ఒకరాగవిశేషము; स्त्री० భార్య; ప్రియురాలు
बिलासना, स० क्रि० అనుభవించుట; సుఖపడుట
बिलासिनी, स्त्री० వేశ్య; वेश्या
बिलैया, स्त्री० పిల్లి; తలుపుగొళ్లెము
बिलोकना, स० क्रि० చూచుట; పరిశీలించుట
बिलोकनि, स्त्री० చూపు; దృష్టి
बिलोचन, पु० కన్ను; नेत्र
बिलोड़ना, स० क्रि० చిలుకుట; గిలకొట్టుట
बिलोन, वि० ఉప్పులేని; కురూపియైన
बिलोना, स० क्रि० (కన్నీరు) కార్చుట; చిలుకుట; वि० ఉప్పులేని; కురూపియైన
बिलोल, वि० చంచలమైన; అందమైన
बिलोलना, अ० क्रि० ఊగులాడుట; కదలుట
बिल्ला, पु० మగపిల్లి; ఒకపదవికిగాని సభ్యత్వమునకుగాని గుర్తుగా ధరించు ఒకవస్తువు; बाड्ज
बिल्ली, स्त्री० పిల్లి; తలుపుగొళ్లెము
बिल्लौर, पु० పటికపురాయి; स्फटिक
बिल्लौरी, वि० పటికవన్నెగల; పటికతో తయారైన
बिवरान, स० क्रि० పరిష్కరించుట; अ० क्रि० పరిష్కారమగుట
बिवरना, स० क्रि० వెంట్రుకల చిక్కుదీయుట
बिवाई, स्त्री० చలికి కాళ్ళుపగులుట
बिषान, पु० కొమ్ము; सींग
बिषारा, वि० విషముకలిసిన; विषाक्त
बिस, पु० విషము; తామరతూడు
बिसन, पु० పతనము; వ్యసనము; దురదృష్టము; దోషము
बिसमिल, वि० చంపబడిన; గాయపడిన
बिसमिलगाह, स्त्री० వధించుచోటు
बिसमिल्ला, पु० ప్రారంభము; విద్యారంభము
बिसरना, अ० क्रि० మరచిపోవుట
बिसरात, पु० కంచరగాడిద खच्चर
बिसराम, पु० విశ్రాంతి; శాంతి
बिसरामी, वि० హాయిగొలుపునట్టి
बिसमना, स० क्रि० నమ్ముట; వధించుట; చీల్చుట
बिसहर, पु० పాము; सर्प
बिसात, स्त्री० చదరంగపుబల్ల; మూలధనము; వ్యాప్తి; శక్తి; సామర్థ్యము
बिसाती, पु० వీధులవెంట తిరిగి చిల్లర వస్తువులమ్మువాడు

बिसारना, स० क्रि० మరచిపోవుట; भूलना

बिसारा, वि० విషము కలిసిన; विषेला

बिसास, पु० విశ్వాసము; నమ్మకము

बिसासिन, } वि० स्त्री० నమ్మక ద్రోహియైన స్త్రీ
बिसासिनि, }

बिसासी, वि० నమ్మక ద్రోహి

बिसाहा, पु० వర్తకవుసరకు सौदा

बिसियर, वि० విషము కలిసిన; पु० పాము

बिसुनना, अ० क्रि० కొలమూరుట

बिसुरना, अ० क्रि० దిగులుజెందుట; లోలోన ఏడ్చుట

बिसूरना, अ० क्रि० చింతించుట; स्त्री० దిగులు; చింత

बिसेखना, स० क्रि० వివరముగచెప్పుట; अ० क्रि० మిక్కిలి బాగుగా తెలియుట

बिस्तर, पु० పడక; పక్క; बिछौना

बिस्तरना, स० क्रि० విస్తృత పరచుట; విశదముగ చెప్పుట; अ० क्रि० విస్తృతమగుట

बिस्तरा, पु० పడక; పక్క; बिस्तर

बिस्तारना, स० क्रि० విస్తరింపజేయుట

बिस्मिल्ला, } स्त्री० ప్రారంభము; విద్యారంభము
बिस्मिल्लाह, }

बिहँग, पु० పక్షి; बिहग

बिहँसना, अ० क्रि० చిరునవ్వు నవ్వుట

बिहँसाना, स० क्रि० నవ్వించుట; अ० क्रि० వికసించుట; చిరునవ్వు నవ్వుట

बिहँसौहा, वि० నవ్వుచున్న; నవ్వుమొ

बिहग, पु० పక్షి; बिहँग, चिड़िया

बिहद, } वि० అంతులేని; హద్దులేని; అమితమైన
बिहद्द, }

बिहरना, अ० क्रि० విహరించుట; పగులుట; చినుగుట; स० क्रि० విరుగగొట్టుట; పగులగొట్టుట

बिहराना, अ० क्रि० పగులుట; చినుగుట

बिहान, पु० ప్రాతఃకాలము; అంతము अव्य० రేపు

बिहाना, स० क्रि० వదలిపెట్టుట; अ० क्रि० గడచుట

बिहारना, अ० क्रि० విహరించుట

बिहाल, वि० విశ్రాంతిలేని; కలతజెందిన

बिहि, पु० బ్రహ్మ; ब्रह्मा

बिहिश्त, पु० స్వర్గము; जन्नत

बिहिश्ती, पु० తోలుతిత్తితో నీరుమోయువాడు; वि० స్వర్గనివాసి; స్వర్గసంబంధమైన

बिही, पु० జామిపండు; జామిచెట్టు; स्त्री० మేలు; మంచితనము

बिहीख्वाह, पु० శ్రేయోభిలాషి; हितैषी

बिहीन, } वि० లేని; विहीन
बिहून, }

बिहोरना, अ० क्रि० వేరగుట; ఎడబాయుట

बींदना, स० क्रि० ఎరుట; నేయుట; ఊహించుట

बींधना, स० क्रि० రంధ్రముచేయుట: अ० क्रि० బెజ్జముపడుట; చిక్కుకొనుట

बी, स्त्री० భార్య; కులీనురాలు

बीख॰ पु० కాలిఅడుగు; అంగ; విషము

बीघा, पु० ఎకరములో $\frac{5}{8}$వ వంతు

बीच, पु० మధ్యభాగము; భేదము; తీరిక నడుమ: क्रि० वि० మధ్యలో; మధ్య కాలములో; వ్యవధిలో

बीचाबचाव॰ पु० మధ్యవర్తిత్వము; मध्यस्थता

बीचोंबीच, क्रि० वि० నట్టనడుమ

बीछना, स० क्रि० ఏరుట: ఎన్నుకొనుట

बीछी, स्त्री० } तेలు; बिच्छू
बीछू, पु० }

बीज, पु० విత్తనము, వీర్యము; మూల కారణము; బీజగణితము; కథా మూలము; మూలగ; బీజాక్షరము; स्त्री० విద్యుత్తు; మెరుపు; పిడుగు

बीजक॰ पु० సరకులపట్టీ (Invoice); విత్తనము; కబీరుదాసు పదాల సంగ్రహము

बीजन, } पु० విసనకర్ర; पंखा
बीजना, }

बीजल॰ स्त्री० కత్తి: वि० విత్తనములు [గల

बीजा॰ पु० విత్తనము; वि० రెండవ; మరొక

बीजाक्षर॰ पु० మంత్రములోని మొదటి యక్షరము

बीजित, वि० విత్తులు చల్లబడిన

बीजी॰ स्त्री० టెంకె: वि० విత్తనములు గల: पु० తండ్రి; సూర్యుడు

बीजु॰ स्त्री० మెరుపుతీగ; పిడుగు

बीजुपात॰ पु० పిడుగుపాటు; वज्रपात

बीजुरी, स्त्री० మెరుపుతీగ; పిడుగు; విద్యుత్తు

बीजू, पु० అడవిపిల్లి; वि० విత్తులు లేక అంటునుండి పుట్టిన; అంటుత్రొక్కనిది

बीझ, } वि० జనశూన్యమైన: ఏకాంతమైన
बीझा, }

बीझना, अ० क्रि० చిక్కుకొనుట; చిక్కుతోకూడియుండుట

बीट, स्त्री० పక్షుల రెట్ట

बीड़ा॰ पु० తమలపాకు బీడా॰ కత్తిపిడి

बीतना॰ अ० क्रि० గడచుట; దూరమగుట; సంభవించుట

बीता॰ पु० జాన; बित्ता

बीती. स्त्री० జరిగిన సంగతి; వృత్తాంతము

बीथित॰ वि० వ్యథజెందిన: व्यथित

बीधना, स० क्रि० రంధ్రముచేయుట; బెజ్జము పొడుచుట; अ० क्रि० గుచ్చుకొనుట: చిక్కుకొనుట: బెజ్జముపడుట

बीन, स्त्री० వీణ; वीणा

बीनना, स० क्रि० ఏరుట: నేయుట

बीना, स्त्री० వీణ: बीन

बीनाई॰ स्त्री० కంటిచూపు; దృష్టి

बीफै. पुं० గురువారము
बीबी. स्त्री० కులీనురాలు: భార్య
बीभत्स, पुं० బీభత్సరసము; वि० అసహ్యకరమైన; క్రూరుడు
बीमा, पुं० ఇన్స్యూరెన్సు; కాంట్రాక్టు; హామీ
बीमार वि० రోగి; रोगी
बीमारदारी, स्त्री० రోగికిచేయు సేవ
बीमारी. स्त्री० రోగము; జంజాటము; దురభ్యాసము; వ్యాధి
बीय, } वि० మరియొక; రెండవ: पुं०
बीया, } విత్తనము
बीर, पुं० వీరుడు; సోదరుడు; स्त्री० చెలికత్తె: పశువులమేత బీడు; మేతపన్ను; ఒక ఆభూషణము; वि० ధైర్యముగ
बीरबहूटी. स्त्री० ఒకానొక ఎర్రని పురుగు; ఆరుద్ర పురుగు
बीरा, पुं० తమలపాకులబీడ; ప్రసాదముగా యివ్వబడిన ఫలపుష్పాదులు
बीरी, स्त्री० తమలపాకుల బీడ; బీడీ; కర్ణాభరణము
बील, पुं० పల్లపునేల; మంత్రము; కన్నము; తీగ; वि० బోలుగానున్న
बीस. वि० ఇరువది; శ్రేష్ఠమైన पुं० 20 సంఖ్య; విషము
बीसबिस्वे. क्रि० वि० నిశ్చయముగా; తప్పకుండా
बीसरना. अ० क्रि० स० क्रि० మరచిపోవుట; भूलना
बीसी, स्त्री० ఇరువది వస్తువుల సమూహము: A score
बीहृ, वि० ఇరువది: बीस
बीहड़. वि० మెరకపల్లములుగల; దుర్గమమైన; వేరగు
बुंद, स्त्री० पुं० నీటిబొట్టు; వీర్యము
बुंदकी. स्त्री० గుండ్రని చిన్నబొట్టు: చిన్నమచ్చ
बुंदा, पुं० బొట్టు; మచ్చ: కర్ణాభరణ విశేషము: బిందువు
बुंदाबुंदी, स्त्री० వానతుంపర
बुंदिया. स्त्री० తీపిబూంది
बुआ, स्त्री० మేనత్త; बूआ
बुक, स्त्री० సన్నని బిరుసు వస్త్రము: पुं० హాస్యము
बुकचा, पुं० గుడ్డలమూట; बुग़चा
बुक़ची, स्त्री० చిన్నమూట; సూది, దారము మొ॥ వుంచుకొను దర్జీవాని గుడ్డసంచి
बुकनी, स्त्री० చూర్ణము; పొడి
बुकवा. पुं० నలుగుపిండి; उबटन
बुक्का, पुं० అభ్రకపుపొడి: स्त्री० రక్తము
बुख़ार, पुं० జ్వరము; ज्वर
बुगचा. पुं० గుడ్డలమూట; बुक़चा
बुग़ची. स्त्री० చిన్నగుడ్డలమూట
बुज़दिल, वि० పిరికివాడు; डरपोक
बुज़दिली, स्त्री० పిరికితనము; कायरपन
बुज़ुर्ग, वि० వృద్ధుడైన; పూజ్యుడైన; पुं० మహాత్ముడు; పూర్వీకులు

बुजुर्गजादा, वि० కులీనుడు; कुलीन
बुजुर्गवार, वि० పూజ్యుడు; पूज्य
बुजुर्गी, स्त्री० గొప్పతనము; ప్రతిష్ఠ; గౌరవము
बुझना, अ० क्रि० ఆరిపోవుట; దప్పిక తీరుట; ఉపశమించుట
बुझाई, स्त्री० మంటనార్పుట; ఆకలిదప్పిక తీర్చుట
बुझाना, स० क्रि० ఆర్పుట; శాంత పరచుట; తెలియజెప్పుట; చల్లార్చుట; अ० क्रि० శాంతించుట
बुटना, अ० क्रि० పారిపోవుట; भागना
बुड़की, स्त्री० మునక; डुबकी
बुड़ना, अ० क्रि० మునుగుట; डूबना
बुड़बुड़ाना, अ० क्रि० గొణుగుట
बुड्ढा, वि० ముసలివాడు; बूढ़ा
बुड्ढी, वि० स्त्री० వృద్ధురాలు; बूढ़ी
बुढ़भस, स्त्री० వృద్ధాప్యంలో నవయౌవనోత్సాహము
बुढ़ाई, स्त्री० ముసలితనము; बुढ़ापा
बुढ़ाना, अ० क्रि० ముదుసలియగుట
बुढ़ापा, पु० ముసలితనము बुढ़ाई
बुढ़िया, स्त्री० ముసలిది; बूढ़ी
बुढ़ियापुराण, पु० పనికిమాలినమాట; పుక్కిటి పురాణము
बुढ़ौती, स्त्री० ముసలితనము; बढ़ापा
बुत, पु० ప్రతిమ; ప్రియుడు; దేవతా విగ్రహము वि० విగ్రహమువలె కదలని మెదలని
बुततराश, पु० విగ్రహములు చేయువాడు
बुतना, अ० क्रि० ఆరిపోవుట; ఉపశమించుట; శాంతించుట
बुतपरस्त, पु० విగ్రహారాధకుడు
बुतपरस्ती, स्त्री० విగ్రహారాధన
बुतशिकन, पु० దేవతావిగ్రహముల పగుల గొట్టువాడు; విగ్రహారాధన తిరస్కరించువాడు
बुताना, स० क्रि० ఆర్పుట; శాంతింప జేయుట; अ० क्रि० ఉపశమించుట; ఆరిపోవుట
बुताम, पु० గుండీ; बटन Button
बुत्ता, पु० మోసము; నెపము; దగా
बुद्बुद, बुदबुदा, पु० నీటిబుడగ; बुलबुला
बुद्ध, पु० గౌతమబుద్ధుడు; वि० జ్ఞాని; పండితుడు; వికసించిన
बुद्धि, स्त्री० మతి, తెలివి
बुद्धिमत्ता, स्त्री० తెలివి; బుద్ధిమంతుని తనము
बुद्धिमान, वि० బుద్ధిమంతుడు; తెలివి గలవాడు
बुद्धिमानी, स्त्री० दे० बुद्धिमत्ता
बुध, पु० విద్వాంసుడు; బుధగ్రహము; దేవత; वि० తెలివిగల; బుద్ధిమంతుడైన
बुधवान, वि० బుద్ధిమంతుడు; बुद्धिमान
बुधित, वि० తెలిసిన; తెలియబడిన
बुनकर, पु० గుడ్డలునేయువాడు

बुनना, स० क्रि० నేయుట
बुनाई, स्त्री० నేత; నేతకూలి; నేయుట
बुनावट, स्त्री० నేతతీరు; నేత
बुनियाद, स्त्री० పునాది; ఆరంభము
बुभुक्षा, स्त्री० తీవ్రవాంఛ; ఆకలి
बुभुक्षित, } वि० ఆకలిగొన్న;
बुभुक्षु, } అపేక్షగల భూఖా
बुरका, पु० ముసుగు; బురఖా
बुरक़ापोश, वि० బురఖా వేసుకున్న
बुरा, वि० చెడు; హానికరమైన
बुराई, स्त्री० చెడుగు; దోషము; అపకారము; నింద; శత్రుత్వము
बुरादा, पु० రంపపుపొట్టు; బొగ్గునుసి
बुराभला पु० చీవాట్లు; లాభనష్టములు; वि० మంచిచెడూ
बुरीख़बर, स्त्री० చావువార్త
बुरुज, पु० दे० बुर्ज
बुरुड, पु० మేదరవాడు
बुरुश, } पु० కుంచె; Brush
बुरुस, }
बुर्ज, पु० రాశి; బురుజు; గోపుర శిఖరము
बुर्जी, स्त्री० చిన్న గోపురము
बुर्द, स्त्री० అదనపురాబడి; లాభము; పందెము
बुर्दबार, वि० ఓర్పుగల; सहनशील
बुलंद, वि० ఎత్తైన; బిగ్గరగ; ఉన్నతమైన
बुलंदी, स्त्री० ఎత్తు; బిగ్గర; ఔన్నత్యము
बुलबुल, स्त्री० పికిలి పిట్ట; A Nightingale
बुलबुला, पु० నీటిబుడగ; క్షణభంగురమైనది
बुलाक़, पु० బులాకి; ముక్కు ఎముక
बुलाकी, पु० అశ్వజాతి విశేషము
बुलाना, स० क्रि० పిలుచుట; ఆహ్వానించుట; మాటాడించుట
बुलावा, } पु० పిలుపు; ఆహ్వానము
बुलौवा, }
बुल्ला, पु० నీటిబుడగ
बुहारना, स० क्रि० కసవుపూడ్చుట
बुहारा, पु० పొలికట్టు
बुहारी, स्त्री० చీపురుకట్ట; झाड़ू
बूँद, स्त्री० నీటిబొట్టు; వీర్యము
बूँदा, पुं० పెద్దబొట్టు; పెద్దబిందువు
बूँदाबाँदी, स्त्री० వానతుంపర; వానజల్లు
बूँदी, स्त्री० తీపిబూంది; వానతుంపర
बू, स्त्री० వాసన; సువాసన; దుర్వాసన; పద్ధతి; విధము
बूआ, स्त्री० మేనత్త; बुआ
बूकना, स० क्रि० పొడిచేయుట; నూరుట; అనర్గళముగా మాట్లాడుట
बूचड़, पु० కసాయివాడు; कसाई
बूचड़ख़ाना पु० కసాయి దుకాణము
बूचा, वि० తోకతెగిన; కొనలుకత్తిరించిన చెవులుగల
बूजना, स० क्रि० మోసగించుట [బుద్ధి
बूझ, स्त्री० తెలివి; అర్థముచేసుకొనుట;
बूझना, स० क्रि० అర్థము చేసుకొనుట; తెలుసుకొనుట; అడుగుట

बूट, पुं० శనగమొక్క; చెట్టు; పచ్చి శనగగింజ; బూటు

बूटना, अ० क्रि० పారిపోవుట: भागना

बूटनि, स्त्री० ఆరుద్రపురుగు; ఒక ఎర్రని పురుగు

बूटा, पुं० చిన్నమొక్క: పూలమొక్క: పొద; పుష్పలతాదులయల్లిక

बूटी, स्त्री० మూలిక; అల్లిన పుష్పలతాదులు; పేకముక్క మీద చుక్క: భంగుఅనెడి మత్తుపదార్థము

बूड़ना, अ० क्रि० మునుగుట; లీనమగుట

बूड़ा, पुं० పెద్దనీటి వెల్లువ; నీటిగండమున చచ్చినవాడు

बूढ़ा, वि० ముసలివాడు; स्त्री० ముసలిది

बढ़ी; वि० स्त्री० ముసలిది; बुड्ढी

बूढ़ीईद, स्त्री० రంజాన్ పిమ్మట సరిగ 30 దినముల తరువాతవచ్చు 'ఈద్' పండుగ

बूढ़ी ढड्ढो, स्त्री० అతి వృద్ధురాలు

बूता, पुं० శక్తి: సామర్ధ్యము; బలము

बूम, स्त्री० నేల; భూమి [చూర్ణము

बूरा, पुं० పంచదార: బూరా చక్కెర:

बृंद, पुं० సమూహము; గుంపు

बृक, पुं० తోడేలు; भेड़िया

बृच्छ, पुं० వృక్షము; वृक्ष

बृष, } पुं० ఎద్దు बैल
बृषभ,

बृहत्, पुं० విష్ణువు; वि० గొప్ప: విశాలమైన: బలశాలియైన: దట్టమైన

बेंग, पुं० కప్ప: मेढक

बेंट, } स्त्री० కత్తిపిడి दस्त
बेंठ,

बेंड़ा, वि० కఠినమైన; వంకరయైన; पुं० తలుపుగడియ

बेंड़ी, स्त्री० నీళ్లువేయుగూడ: बीड़ी

बेंत, पुं० పేము బెత్తము; పేము

बेंदा, पुं० నుదుటిబొట్టు; పెద్దబొట్టు ఒక ఆభూషణము

बे, अव्य० లేకుండ; కాకుండ; అరే తప్పు; లేక; రహితమైన

बेअंत, वि० అంతులేని: अथाह

बेअक़ल, } वि० బుద్ధిలేని; మూఢడగు
बेअकल,

बेअक्ली, स्त्री० తెలివితక్కువ; మూర్ఖత్వము

बेअदब, वि० అసభ్యమైన; మర్యాద తెలియని

बेअदबी, स्त्री० అవినయము; అసభ్యత: మోటుతనము

बेआब, वि० కాంతి లేని: విలువలేని

बेआबरू, वि० గౌరవములేని: అవమానింపబడిన

बेआबरूई, स्त्री० అవమానము: बेइज्जती

बेइंतिहा, वि० అపారము; అంతులేని

बेइंसाफ, वि० అన్యాయమైన; దౌర్జన్యమైన

बेइंसाफी, स्त्री० అన్యాయము: దౌర్జన్యము

बेइज्ज़त. वि० అవమానింపబడిన: అగౌరవమైన

बेइज्ज़ती. स्त्री० అవమానము: అగౌరవము

बेइल्म, वि० నిరక్షరాస్యుడు जाहिल

बेइल्मी. स्त्री० నిరక్షరాస్యత: जहालत

बेईमान. वि० నమ్మకద్రోహి; నమ్మదగని

बेईमानी. स्त्री० నమ్మక ద్రోహము

बेउज्र, वि० ఎలాంటి ఆక్షేపణలేని; क्रि० वि० నిరాటంకముగా

बेक़दर. } वि० అవమానింపబడిన:
बेक़द्र. } గౌరవములేని

बेक़दरी } स्त्री० అవమానము;
बेक़द्री } అప్రతిష్ఠ

बेकराँ. वि० అపారమైన: अपार

बेक़रार, वि० వ్యాకులతగల; దుఃఖితుడగు

बेक़रारी. स्त्री० వ్యాకులత; దుఃఖము;

बेकल. वि० మనశ్శాంతి కోల్పోయిన: వ్యాకులతగల

बेकली. स्त्री० వ్యాకులత: విసుగు

बेकस. वि० దీనుడగు;నిస్సహాయుడగు: దిక్కులేని

बेकसी, स्त्री० దిక్కులేమి; దీనత్వము: నిరాధారము; దుఃఖము

बेकसूर, वि० నిరపరాధియైన

बेक़ाइदगी, स्त्री० చట్టవిరుద్ధము: అక్రమము

बेक़ाइदा. वि० అక్రమమైన; చట్టవిరుద్ధమైన

बेक़ाबू. वि० వశముకాని: నిరంకుశమైన

बेकाम. वि० పనిపాటలేని: వ్యర్థము

बेक़ायदगी. स्त्री० చట్టవిరుద్ధము: అక్రమము

बेक़ायदा. वि० అక్రమమైన: చట్టవిరుద్ధ[మైన

बेकार. वि० పనికిరాని; పనిపాటలేని

बेकुसूर, वि० నిరపరాధియైన: निर्दोषी

बेखटक, } क्रि० वि० నిస్సంకోచముగా:
बेखटके. } నిర్భయముగా

बेख़तर. वि० భయములేని: क्रि० वि० నిర్భయముగా

बेखता. वि० నిరపరాధియైన: గురితప్పని: అమోఘమైన

बेख़बर, वि० స్పృహలేని: తెలియని: నిర్లక్ష్యముగల

बेख़बरी. स्त्री० స్పృహలేమి: తెలియమి; మూర్ఛ: నిర్లక్ష్యము

बे[illegible]ौफ़. वि० జంకు గొంకులేని;क्रि० वि० నిర్భయముగా

बग, पु० నాయకుడు; వేగము; ధనవంతుడు: సంచి

बेगम. वि० నిశ్చింతగానున్న: स्त्री० రాణి: భార్య: గొప్పవాని భార్య

बेगमात, स्त्री० మహిళలు: గొప్పవారి భార్యలు: రాణులు

बेग़मी, स्त्री० నిశ్చింత; वि० రాణులకు సంబంధించిన

बेगर· वि० భిన్నమైన; क्रि० वि० లేకుండా; కాకుండా

बेग़रज़· वि० నిస్వార్థమైన; నిర్లక్ష్యము గల

बेग़रज़ी, स्त्री० నిస్వార్థము; నిర్లక్ష్యము

बेगानगी, स्त्री० పరాయి; పరిచయము లేమి

बेगाना· वि० పరాయివాడు; అపరిచితుడు

बेगार· स्त्री० వెట్టిచాకిరి; నిర్బంధచాకిరి

बेगारी, स्त्री० వెట్టిచాకరి; वि० ఇష్టము లేకుండు పని చేయువాడు

बेगि· क्रि० वि० వేగముగా; వెంటనే

बेगुनाह, वि० నిర్దోషి; क्रि० वि० అకారణముగా

बेगुनाही· स्त्री० నిర్దోషిత్వము; నిష్కాపట్యము

बेगुमान· क्रि० वि० నిస్సందేహముగా

बेचक· पु० వ్యాపారి; అమ్మువాడు

बेचना, स० क्रि० అమ్మట

रसिका, स्त्री० చెరకు రసము; నాలుక; మొలనూలు; वि० स्त्री० రసికురాలు

रसित, वि० రసముగల; మ్రోగుచున్న; మొలాము చేయబడిన; కారుచున్న; पु० ధ్వని; సారాయి

रसिया, पु० రసికుడు; रसिक

रसीद, स्त्री० ప్రాప్తి; రసీదు

रसीला, वि० రసవంతమైన; రుచిగల; మోహముగల

रसूम, पु० కానుక; శిస్తు; ఫీజు; ఆచారములు; కట్టడి; (रस्मका बहु०)

रसूमअदालत, पु० కోర్టుఫీజు

रसूल, पु० దేవదూత; पैगंबर

रसूली, वि० దేవదూత సంబంధమైన

रसोइया, पु० వంటవాడు; सूपकार

रसोइँ, रसोई } स्त्री० వంట; వంటయిల్లు

रसोईखाना, रसोईघर, } पु० వంటయిల్లు; चौका

रसोईदार, पु० వంటవాడు; रसोइया

रसोईदारी, स्त्री० వంటపని

रस्म, स्त्री० ఆచారము; రీతి; వాడుక; రివాజు; रस्मो-रिवाज, ఆచార వ్యవహారములు

रस्सा, पु० పెద్దమోకు

रस्सी, स्त्री० త్రాడు

रस्सीबाट, पु० త్రాడుపేనువాడు

रहँट, पु० బావిగిలక

रहँटा, पु० వడకురాట్నము; चरखा

रहँटी, स्त्री० ప్రత్తిరాట్నము

रहजन, पु० దోపిడీ దొంగ; डाकू

रहजनी, स्त्री० దోపిడీ; डकैती

रहन, पु० తాకట్టు; स्त्री० ఉండుట; జీవనరీతి; ఆచారము

रहन-सहन, स्त्री० पु० నడవడిక; జీవనపద్ధతి; రివాజు; రీతి

रहना, अ० क्रि० నివసించుట; ఆగుట; ఉండుట; జీవించియుండుట

रहनुमा, पु० మార్గదర్శకుడు; रहबर

रहनुमाई, स्त्री० మార్గము చూపుట

रहबर, पु० మార్గదర్శకుడు; रहनुमा

रहबरी, स्त्री० మార్గముచూపుట

रहम, पु० దయ; జాలి

रहमत, स्त्री० దయ; दया

रहमदिल, वि० జాలిగలవాడు; दयालु

रहमान, पु० పరమాత్మ; वि० మిక్కిలి దయగల

रह-रहकर, क्रि० वि० ఉండిఉండి [illegible] [ఆగి

रहस, पु० రహస్యము; ఆనంద[illegible] సముద్రము; స్వర్గము

रहसना, अ० क्रि० ఆనందించుట

रहस, स्त्री० ఏకాంత స్థానము

रहस्य· पु० గుట్టు; రహస్యము; वि० రహస్యమైన

रहाई· स्त्री० ఉండుట; సుఖము

रहित, वि० శూన్యమైన; విడువబడిన; లేకుండు: లేని

रहीम· वि० దయగల; पु० పరమాత్మ

रांक, वि० పేదవాడు; లోభి

रांगा·· पु० తగరము; बंग

रांच, वि० కొంచెము: స్వల్పము; क्रि० वि० కొంచెముకూడా

रांचना, स० क्रि० రంగులేక అద్దకము వేయుట; अ० क्रि० అనురక్తుడగుట

रांड़, स्त्री० వేశ్య; విధవ; రండ

रांध, अव्य० దగ్గర; पास

रांधना· स० क्रि० వండుట: पकाना

रांधपड़ोस, अव्य० ఇరుగు పొరుగున: చుట్టుప్రక్కల

रांभना, अ० क्रि० ఎద్దురంకె వేయుట: ఆవు మొ॥నవి అరచుట

राई, स्त्री० ఆవాలు; రాచరికము: స్వల్ప పరిమాణము; पु० రాజు; वि० మిక్కిలి గొప్పయైన

राईभर· अव्य० మిక్కిలి స్వల్పముగా

राउ, पु० రాజు; राजा

राउर, पु० అంతఃపురము: सर्व० తమ యొక్క [పమరాపిసది

राका· स्त्री० పౌర్ణమి; పున్నమరేయి;

राकापति·, राकेश, पु० చంద్రుడు; चंद्रमा

राख, स्त्री० బూడిద; भस्म

राखदानी, स्त्री० సిగరెట్ మొ॥వాటి నుసిపాత్ర

राखी, स्त्री० బూడిద; శ్రావణ పౌర్ణమి; ఆత్మీయులచేతికి కట్టుదారము

राग, पु० అనురాగము; సంతోషము; అసూయ; ఎరుపు; అంగరాగము; రజో గుణము; రాగము; రంగు; ద్వేషము

रागना· स० क्रि० రాగమాలాపించుట; अ० क्रि० నిమగ్నమగుట; అనురక్తుడగుట: రంగువేయబడుట

रागी, पु० ప్రేమించువాడు; రావిచెట్టు; स्त्री० రాణి; वि० ఎర్రని; రంగు వేయువాడు; అనురాగముగల: ఎర్రరంగువేయబడిన

राज, पु० రాజు; రాజ్యము; అధికార కాలము: శాసనము; తాపీ పనివాడు

राज· पु० రహస్యము; भेद

राजकर, पु० కప్పము; राजस्व

राजगीर, पु० తాపీ పనివాడు; थवई

राजगीरी, स्त्री० తాపీపని

राजत पु० వెండి; वि० వెండియొక్క: వెండిసం॥

राजना, अ० क्रि० విరాజిల్లుట; ఉండుట; శోభించుట

राजन्य· पु० క్షత్రియుడు; రాజు

राजपाल॰ पुं० గవర్నరు; రాజు
राजयक्ष्मा, पुं० క్షయరోగము; क्षयरोग
राजस॰ पुं० క్రోధము; గర్వము; वि० రజోగుణము వలనకలిగినది
राजसिक, वि० రజో గుణమువలన కలిగినది
राजसी, वि० రాజులవలె; రాజులకు తగిన; वि० स्त्री० రజోగుణము గలది
राजस्व, पुं० కప్పము; పన్ను
राजि॰ स्त्री० ఆవాలు; పంక్తి; గీత; వరుస
राजिका, स्त्री० వరిమడి: వరుస; నల్లావాలు
राजित, वि० శోభించుచున్న: ఉన్న
राजिव, पुं० కమలము: कमल
राजी॰ स्त्री० పంక్తి; వరుస; నల్లావాలు; ఆవాలు
राजी॰ वि० సమ్మతించిన: అనుకూలమైన: ఆరోగ్యముగల; సంతోషముగల. సుఖముగానున్న
राजीनामा, पुं० సంధిపత్రము
राजीव, पुं० కమలము; నీల కమలము; మృగ విశేషము; वि० రాజును అనుసరించిజీవించునట్టి
राज्ञी, स्त्री० రాణి: సూర్యుని భార్య
राज्य पुं० ప్రభుత్వము; ప్రాంతము: రాజ్యము
राज्यतंत्र, पुं० పరిపాలనా పద్ధతి
राज्यलक्ष्मी, स्त्री० రాజ్య వైభవము; విజయగౌరవము
राज्यव्यवस्था, स्त्री० రాజ్యమునకు సం॥ కట్టుబాటు
राठ, पुं० రాజు: రాజ్యము
राड़, वि० పిరికి: నీచుడు; నీచము
राढ़॰ वि० నీచుడు: పిరికి; నీచము; स्त्री० పోట్లాట
रात॰ स्त्री० రాత్రి: रजनी
रातदिन, क्रि० वि० ఎల్లప్పుడు; రేయింబవళ్ళు
रातना॰ अ० क्रि० అనురక్తుడగుట; ఎర్రబడుట: రంగువేయబడుట; ఎర్ర రంగుఅద్దబడుట
राता, वि० ఎర్రని: అద్దకము వేయబడిన; పనిలో నిమగ్నమైన; ప్రేమానురక్తుడైన
राति, स्त्री० రాత్రి; रात
रातिब, पुं० మేత; దాణా
रात्रि॰ स्त्री० పసుపు; రాత్రి
राधन॰ पुं० సాధించుట; సంతోషము; ప్రాప్తి
राधना, स० क्रि० ఆరాధించుట; నెరవేర్చుట; సాధించుట
रान, स्त्री० తొడ; जाँघ
राना॰ वि० అందమైన; अ० क्रि० ప్రేమించుట; पुं० రాణా
राब, स्त्री० బెల్లపు పాకము
राबड़ी॰ स्त्री० బాసంది; बसौंधी

राबिता, पुं० సంబంధము; కలయిక

रामणीयक, पुं० అందము; वि० మనోహరమైన

रामतरोई, स्त्री० బెండకాయ; भिंडी

रामधुन, स्त्री० రామభజన; రామనామ జపము

रामरस, पुं० ఉప్పు; नमक

रामराम, पुं० నమస్కారము; प्रणाम

राय, पुं० నాయకుడు; రాజు; భట్రాజు; स्त्री० అభిప్రాయము; ఓటు; సలహా

रायज, वि० అమలులోనున్న; చలామణిలోయున్న

रायता, पुं० మజ్జిగ పులుసు; పెరుగు పచ్చడి; కూటు

रार, स्त्री० పోట్లాట; तकरार

राल, स्त्री० చొంగ; ధూపము; पुं० తారు

राव, पुं० ధ్వని; రాజు; ఒకబిరుదు; ధనవంతుడు; వందిమాగధులు

रावटी, स्त्री० చిన్నఇల్లు; డేరా; గుడిసె

रावत, पुं० నాయకుడు; చిన్న రాజు; వీరుడు; యోధుడు; సేనాపతి

रावल, पुं० అంతఃపురము; నాయకుడు రాజు; రాజుల బిరుదు

राशि, स्त्री० మేషాదిరాసులు; సమూహము; రాశి

राशी, वि० లంచగొండి; घूसखोर

राष्ट्र, पुं० జాతి; దేశము; రాజ్యము

राष्ट्रतंत्र, पुं० పరిపాలనా పద్ధతి

राष्ट्रपति, पुं० ప్రజాస్వామ్య దేశమున కధ్యక్షుడు

राष्ट्रिय, राष्ट्रीय, वि० దేశీయమైన; జాతీయమైన

रास, पुं० ధ్వని; కీలకము; దత్తు; లాస్య నృత్యము; క్రీడా విశేషము; स्त्री० కళ్లెము; కలయిక; వడ్డీ; వడ్లరాశి; మేషాదిరాసులు; పశుసమూహము; वि० తగిన; సరియైన

रासभ, पुं० గాడిద; गधा

रासभी, स्त्री० ఆడుగాడిద; गधी

रासायन, वि० రసాయన సం॥

रासायनिक, पुं० రసాయనశాస్త్రవేత్త

रासि, स्त्री० సమూహము; మేషాది రాసులు; కుప్ప

रासु, वि० సరియైన; తగిన; నిష్కపటమైన

रासो, पुं० డింగల్ భాషలో రచించిన కావ్యము

रास्त, वि० తగిన; అనుకూలమైన; న్యాయమైన; సరియైన; నిష్కపటమైన; మంచి

रास्ता, पुं० మార్గము; ఆచారము; ఉపాయము

रास्ती, स्त्री० నిజాయితీ; నిజము

राह, पुं० రాహువు; स्त्री० మార్గము; రివాజు

राहख़र्च, पुं० దారిబత్తెము; मार्गव्यय

राहगीर, पुं० బాటసారి, ప్రయాణీకుడు

राहचलता, पुं० బాటసారి; పరాయిమనిషి

राहज़न, पुं० దోపిడీ దొంగ; डाकू

राहज़नी, स्त्री० దోపిడీ; लूट

राहत, स्त्री० విశ్రాంతి; సుఖము

राहदानी, स्त्री० పాస్‌పోర్ట్; पारपत्र
राहदारी, स्त्री० తలపన్ను; అక్ట్రాయ్ పన్ను
राहर, पु० కందులు; अरहर
राहित्य, पु० రహితభావము; లేమి
राहिम, वि० జాలిగలవాడు
राही, स्त्री० రాధ; पु० యాత్రికుడు; బాటసారి
राहु, पु० రాహువు; ఒక పెద్దచేప
रिआयत, स्त्री० ముజరా; జాలి; రక్షణ; దయ; రాయితీ; మినహాయింపు; Concession
रिआयती, वि० రాయితీ యివ్వబడిన; पु० ఆశ్రితుడు
रिआयती-रुखसत, स्त्री० పదకొండు మాసములు పనిచేసిన పిమ్మట జీతము పైయిచ్చెడి ఒక నెల సెలవు
रिआया, स्त्री० ప్రజానీకము
रिकाब, स्त्री० దే० रकाब
रिकाबी, स्त्री० చిన్నపళ్లెరము; रकाबी
रिक्त, पु० అడవి; वि० ఖాళీ; శూన్యమైన; దరిద్రుడు
रिक्तता, स्त्री० శూన్యము; వట్టిది
रिच्छ, पु० ఎలుగుబంటు; भालू
रिज़्क़, पु० జీవనాధారము; వృత్తి; ఆహారము
रिझाना, स० क्रि० సంతోషపరచుట; మోహితుని చేయుట
रिझायल, वि० పరితోషించినవాడు
रिझाव, पु० సంతోషించుట
रिप, पु० శత్రువు; భూమి; హింస
रिपु, पु० శత్రువు; వైరి
रिपुता, स्त्री० శత్రుత్వము; वैर
रिमझिम, स्त्री० తుంపర తుంపరగావాన కురియుట
रिया, स्त्री० మోసము; డాబుసరి
रियाई, रियाकर, } वि० మోసగాడు मक्कार
रियासत, स्त्री० రాజ్యము; సంస్థానము; సంపద
रिवाज, पु० రివాజు; వాడుక; ఆచారము
रिश्ता, पु० సంబంధము; చుట్టరికము
रिश्तेदार, पु० చుట్టము; संबंधी
रिश्तदारी, स्त्री० చుట్టరికము; संबंध
रिश्वत, स्त्री० లంచము; घूस
रिश्वतखोर, वि० पु० లంచగొండి
रिश्वतखोरी, स्त्री० లంచగొండితనము
रिस, स्त्री० కోపము; क्रोध
रिसना, अ० क्रि० కారుట; रसना
रिसहा, वि० చీటికిమాటికి చిరచిరలాడువాడు
रिसाना, स० क्रि० ఇతరులకు కోపము తెప్పించుట. अ० क्रि० కోపపడుట
रिसानी, स्त्री० కోపము; रिस
रिसालदार, पु० అశ్వికదళాధికారి
रिसाला, पु० అశ్వికదళము; మాస లేక పక్ష పత్రిక; చిన్న పుస్తకము
रिसि, स्त्री० కోపము; गुस्सा

रिसौंहा, } वि० కొంచెము కోపము
रिसौंहाँ, } వచ్చిన

रिहल, स्त्री० వ్యాస పీఠము; रेहल

रिहा, वि० విడుదలైన; ముక్తుడైన

रिहाई, स्त्री० విడుదల ముక్తి

रीछ, पु० ఎలుగుబంటు; भालू

रीझ, स्त्री० సంతోషము

रीझना, अ० क्रि० సంతోషించుట; ముగ్ధుడగుట

रीठ, स्त्री० యుద్ధము; కత్తి; वि० అశుభమైన; చెడు

रीठा, पु० } కుంకుడుకాయ
रीठी स्त्री० }

रीढ़, पु० } వెన్నెముక; मेरुदंड
रीढक, स्त्री० }

रीढा, स्त्री० తిరస్కారము; అమర్యాద

रीतना, अ० क्रि० ఖాళీయగుట

रीता, वि० ఖాళీయైన; శూన్యమైన

रीति, स्त्री० పద్ధతి; పరిపాటి; నడవడి

रीस, स्त्री० కోపము; పోటీ; ఈర్ష్య

रीसना, अ० क्रि० కోపించుట

रुंड, पु० తలలేని మొండెము

रुँधना, अ० क्रि० ఆగుట; పనిలో లీనమగుట; చిక్కుకొనుట; కంచె వేయబడుట

रुआना, स० क्रि० ఏడ్పించుట; रुलाना

रुआली, स्त्री० ఏకు; पूनी

रुई, स्त्री० ప్రత్తి; దూది; वि० దూది వలె మెత్తని

रुकना, अ० क्रि० ఆగుట; పనిసాగక పోవుట

रुकाव, पु० } విఘ్నము; అడ్డంకి
रुकावट, स्त्री० }

रुक्का, पु० చీటీ; చేవ్రతము; హుండీ; చెక్కు, ఆహ్వాన పత్రము

रुक्ख, पु० చెట్టు; पेड़

रुक्म, पु० బంగారు; లోహము; ఉమ్మెత్త; वि० కాంతిగల

रुक्ष, पु० చెట్టు; वि० గరుకైన; నీరసమైన; ఎండిన; కఠోరమైన;

रुक्षता, स्त्री० గరుకుదనము; కాఠిన్యము; నీరసము

रुख, पु० చెంప; ముఖము; వైఖరి; ప్రవృత్తి; ఆకృతి; కృపాదృష్టి; क्रि० वि० వైపు; ఎదుట

रुख़सत, स्त्री० బయలుదేరుట; ఆజ్ఞ; అనుమతి; సెలవు

रुखसताना, पु० వీడ్కోలు సమయము నయిచ్చెడిడబ్బు

रुखसती, स्त्री० వీడ్కోలు; ఈసందర్భమున యివ్వబడిన డబ్బు

रुखसार, पु० చెంప; బుగ్గ

रुखाई, स्त्री० కాఠిన్యము; నిర్లక్ష్యము; కరకుదనము; శుష్కత [ఎండుట

रुखाना, अ० क्रि० చప్పగానుండుట;

रुखानी, स्त्री० ఉలి; टाँकी

रुग्ण, वि० జబ్బుగానున్న; వంగిన; వంకరైన; విరిగిన

रुचना, अ० क्रि० రుచించుట: నచ్చుట

रुचा, स्त्री० దీప్తి: అందము: కోరిక: పక్షికూత

रुचि, स्त्री० కోరిక: సౌందర్యము: అనురాగము: కిరణము: కాంతి: రుచి

रुचिकर, वि० రుచిగల: మనోహరమైన: నచ్చిన

रुचित, वि० కోరిన: నచ్చిన: पु० కోరిక: తియ్యని వస్తువు

रुचिर, वि० మనోహరమైన: తియని: కాంతిగల: ఆకలిపుట్టించునది(మందు)

रुचिराई, स्त्री० సౌందర్యము: सुंदरता

रुच्य, वि० రుచిగల: అందమైన: నచ్చిన: पु० వర

रुज, पु० రోగము: కష్టము: గాయము: రంగు

रुजग्रस्त, वि० రోగి रोगी

रुजा, स्त्री० ఆలసట, బాధ: రోగము बीमारी

रुजी, वि० జబ్బుగానున్న: बीमार

रुत, पु० పక్షుల పలకలారవము: రొద: ధ్వని स्त्री० ఋతువు

रुतबा, पु० పదవి: మర్యాద: గౌరవము: హోదా

रुदंती, स्त्री० ఒక ఓషధి: वि० स्त्री० ఏడ్చునది

रुदन, पु० ఏడ్పు: ఏడ్చుట

रुदित, पु० ఏడ్పు. वि० ఏడ్చిన ఏడ్చుచున్న

रुद्ध, वि० అడ్డగింపబడిన: మూయబడిన

रुद्र, पु० శివుడు: రౌద్రరసము: वि० భయంకరమైన

रुद्रजटा, स्त्री० రుద్రజడ మొక్క

रुधिर, पु० నెత్తురు: ఎరుపు: అంగారకుడు: वि० ఎఱ్ఱని

रुनझुन, स्त्री० గజ్జలధ్వని

रुनाई, स्त्री० ఎరుపు: लालिमा

रुनित, वि० మ్రోగుచున్న: ఝంకారముచేయుచున్న

रुनुक-झुनुक, स्त्री० గజ్జలధ్వని

रुपया, पु० రూపాయ: ధనము

रुपहला, वि० వెండివన్నెగల: వెండివలె

रुबाई, स्त्री० ఉర్దూపారసీ భాషలయందలి నాల్గుచరణముల కవిత

रुराई, स्त्री० శోభ: సౌందర్యము

रुलाई, स्त्री० ఏడుపు: ఏడ్చుట

रुलाना, स० क्रि० ఏడ్పించుట: నాశము చేయుట: అటునిటు త్రిప్పుట

रुवाई, स्त्री० ఏడ్పు रोना

रुष, पु० }
रुषा, स्त्री० } కోపము: गुस्सा

रुष्ट, वि० కోపించిన: क्रुद्ध

रुष्टि, स्त्री० కోపము: रोष

रुसना, अ० क्रि० అలుగుట: रूसना

रुसवा, वि० సిగ్గుచేటైన: అవమానింపబడిన: అపకీర్తిగల: నిందింపబడిన

रुसवाई, स्त्री० అవమానము: నింద

रुषित, वि० కోపించిన: रुष्ट

रूँधना, स० क्रि० కంచెవేయుట: దారి మూసివేయుట

रू, पु० పోకు; ఆకారము; ముఖము; ఎదుటి భాగము: కారణము: పైభాగము; ధ్యానము

रूई, स्त्री० ప్రత్తి; దూది

रूख, पु० చెట్టు; वि० రుచిలేని; గరుకుగానున్న; ఎండిన

रूखना, अ० क्रि० అలుగుట; रूठना

रूखा, वि० ఎండిన; రుచిలేని; రసములేని; గరుకైన

रूखापन, पु० కరుకుదనము; కాఠిన్యము; రసహీనత; ఉదాసీనత

रूखासूखा, वि० రుచిపచిలేని

रूठ, रूठन, } स्त्री० అలక; కోపము:

रूठना, अ० क्रि० అలుగుట; కోపపడుట

रूठनि, स्त्री० అలక; కోపము

रूढ़, वि० ఎక్కిన; పుట్టిన; మొలకెత్తిన; ప్రసిద్ధమైన; మోటైన

रूढ़ि, स्त्री० పుట్టుక; ప్రసిద్ధి; ఎక్కుట; వాడుక; ఆచారము; మొలకెత్తుట

रूप, पु० స్వరూపము; లక్షణము; ఆకారము; సౌందర్యము;

रूपक, पु० ఒక అర్థాలంకారము; రూపాయి; నాటకము; వెండి; తాళభేదము; విగ్రహము

रूपजीविनी, स्त्री० వేశ్య; वेश्या

रूपता, स्त्री० అందము; రూపు

रूपया, पु० రూపాయి; ధనము

रूपरेखा, स्त्री० ముఖకవళిక; ఆకారము; గురుతు

रूपसी, स्त्री० సౌందర్యవతి

रूपांतर, पु० రూప పరిణామము; మారు రూపము; మార్పు

रूपांतरण, पु० రూపపు మార్పు

रूपांतरित, वि० రూపముమారిన

रूपा, पु० తెల్లగుఱ్ఱము; వెండి

रूपाजीवा, स्त्री० వేశ్య; वेश्या

रूपोश, वि० రహస్యమైన; దాగియున్న

रूप्य, पु० రూపాయి; వెండి; బంగారు; वि० అందమైన

रू-बरू, क्रि० वि० సమక్షమున; ఎదుట

रूमाल, पु० చిన్నతువాలు; చేతిగుడ్డ; రుమాలు

रूस, पु० రష్యా

रूसना, अ० क्रि० కోపపడుట; అలుగుట

रूसी, स्त्री० తలమీదిచుండు; రష్యాభాష; पु० రష్యానివాసి; वि० రష్యాలో పుట్టిన; రష్యాయొక్క

रूह, स्त्री० ఆత్మ; సారము; మనోరథము; మనస్సు

रूहना, अ० क्रि० చుట్టుముట్టుట; ఆవరించుట; अ० क्रि० పొంగుట; ఎక్కుట

रूहानी, वि० ఆధ్యాత్మికమైన

रेंकना, अ० क्रि० గాడిద ఓండ్రపెట్టుట; అసహ్యముగా పాడుట

रेंगटा, पुं० గాడిదపిల్ల

रेंगना, अ० क्रि० ప్రాకు-లాడుట; దోగాడుట (పిల్లలు)

रेंड़, पुं० ఆముదపుచెట్టు: एरंड

रेंड़ी, स्त्री० ఆముదపు గింజ

रेंड़ी का तेल, पुं० ఆముదము [గీర

रेख, स्त्री० గురుతు; లెక్కింపు; గీత;

रेखता, पुं० ఉర్దూకుగల తొలిపేరు. అరబ్బీ, పారసీ మిశ్రితమైన హిందీ పాట; ఢిల్లీ ప్రాంతపు ఉరుదు

रेखना, स० क्रि० గీరుట: గీతగీయుట: గుర్తుపెట్టుట

रेखांकित, वि० నాగలి చాలువేయబడిన; విరిగిన; పగిలిన: చిరిగిన: గాడిపడిన

रेखा, स्त्री० గీత: హస్తరేఖ: ఆకారము; లెక్కింపు

रेखागणित, पुं० క్షేత్రగణితము; Geometry

रेखाचित्र, पुं० చిత్తుచిత్రము: నమూనా (Sketch): సంక్షిప్తవర్ణన [బడిన

रेखित, वि० గీయబడిన: చిరిగిన; వ్రాయ

रेग, स्त्री० ఇసుక; बालू

रेगिस्तान, पुं० ఎడారి; मरुस्थल

रेचक, पुं० ఊపిరివిడిచెడి ఒకప్రాణాయామ క్రియ; పిచకారి: భేదిమందు; वि० విరేచనకారియైన

रेचन, पुं० విరేచనము; భేదిమందు

रेणु, स्त्री० వలుసు; దుమ్ము: ఇసుక

रेणुका, स्त्री० దుమ్ము: ఇసుక: భూమి

रेत, स्त्री० ఇసుక; बालू

रेतना, स० क्रि० ఆకురాతితో రాచుట

रेता, पुं० ఇసుక; ఇసుకభూమి; దుమ్ము

रेतिया, पुं० ఆకురాతితో రాచువాడు

रेती, स्त्री० ఆకురాయి; ఇసుక ప్రదేశము; నదీ ద్వీపము లేక దిబ్బ

रेतीला, वि० ఇసుక మయమైన; बलुआ

रेफ, पुं० "ర" వర్ణము; "ర" కారము

रेल, स्त्री० ప్రవాహము; ఆధిక్యము; రైలుబండి; గుంపు

रेलठेल, स्त्री० నెట్టుడు; త్రోపుడు; క్రిక్కిరిసినగుంపు ఆధిక్యము

रेलना, स० क्रि० పడద్రోయుట; నెట్టుట; మితిమీరితినుట; अ० क्रि० పూర్తిగానిండియుండుట

रेलपेल, स्त्री० दे० रेलठेल

रेला, पुं० దాడి; ఆధిక్యము; క్రిక్కిరిసిన గుంపు: సమూహము; పంక్తి: నీటి ఉరవడి

रेवड़, पुं० గొర్రెలమంద

रेवड़ा, पुं० జీడీలు

रेवड़ी, स्त्री० చిన్న జీడీలు

रेशम, पुं० పట్టుదారము: పట్టువస్త్రము; పట్టు

रेशमी, वि० పట్టుతో తయారైన; పట్టువలెనున్న

रेशा, पुं० నార; పీచు; సన్నదారము

रेहड़, स्त्री० చవిటి నేల

रेहन, पुं० కుదువ; తాకట్టు; गिरवी

रेहनदार, पुं० కుదువ పెట్టుకొన్నవాడు

रेहननामा, पुं० తాకట్టు పత్రము

रेहल, स्त्री० వ్యాసపీఠము; रिहल

रैअति, स्त्री० ప్రజలు; రైతు

रैन, रैनि, स्त्री० రాత్రి; రేయి

रैयत, स्त्री० రైతు; ప్రజలు

रैल, स्त्री० గుంపు; సమూహము

रोंग, रोंगटा, पुं० వెండ్రుక; रोयाँ

रोंगटी, स्त्री० (ఆటలో) మోసము

रोक, पुं० నగదు డబ్బు; రొక్కపుసమ్మకము; स्त्री० అడ్డంకి; నిషేధము

रोकझोंक, रोकटोक, स्त्री० అడ్డంకి; నిషేధము

रोकड़, स्त्री० రొక్కము; మూలధనము

रोकड़ बही, स्त्री० నగదు చిట్టా

रोकड़ बिक्री, स्त्री० రొక్కపుసమ్మకము

रोकड़िया, पुं० కోశాధికారి; खजांची

रोकना, स० क्रि० ఆపుట; అడ్డగించుట; నిషేధించుట

रोग, వ్యాధి; తెవులు

रोगन, पुं० నూనెపదార్థము; వార్నిష్; పాలిష్; మెరుగు

रोगनदार, वि० వార్నిష్ లేక పాలిష్ చేయబడిన; కాంతిగల

रोग़नी, वि० నున్నని; మెరుగుపెట్టబడిన

रोगिणी, वि० स्त्री० రోగముగల స్త్రీ

रोगित, वि० రోగముగల रोगी

रोगिया, पुं० రోగి; बीमार

रोचक, वि० రుచించునట్టి; ఇంపైన; ఆకలి పుట్టించునట్టి

रोचन, గోరోజనము; वि० శోభించునట్టి; ఇంపైన; కాంతిగల; కుంకుమ; ఉల్లిపాయ

रोज़, రోజు; पुं० దినము; क्रि० वि० ప్రతిరోజు

रोज़गार, पुं० వృత్తి; వ్యాపారము; జీవనాధారము

रोज़गारी, पुं० వ్యాపారి; व्यापारी

रोज़नामचा, पुं० డైరీ; దినసరి కార్య వివరిణి

रोज़नामा, पुं० పంచాంగము; దినపత్రిక

रोज़-ब-रोज़ क्रि० वि० ప్రతి దినము; ఎడతెరిపిలేకుండా; క్రమముగా

रोज़मर्रा, पुं० వాడుక భాష; क्रि० वि० ప్రతిరోజు

रोज़-ब शब, क्रि० वि० రేయింబవళ్లు; ఎల్లప్పుడు

रोजा, पुं० ఉపవాసము; రమజాన్ నమాది

रोज़ाना, क्रि० वि० ప్రతిరోజు; नित्य

रोजी, स्त्री० ఆహారము; జీవనాధారము

रोज़ीना पुं० రోజుకూలి; ఆహారము; పింఛను; क्रि० वि० ప్రతిదినము

रोटी, स्त्री० ఆహారము; రొట్టె

रोड़ा, पुं० విఘ్నము; కంకర
रोदन, पुं० ఏడ్పు रोना
रोदा॰ पुं० వింటినారి प्रत्यंचा
रोना॰ अ० क्रि० దుఃఖించుట; ఏడ్చుట; पुं० ఏడ్పు; దుఃఖము
रोप, पुं० బాణము; నాటుట; అడ్డంకి
रोपक॰ वि० నాటువాడు; స్థాపకుడు
रोपण॰ पुं० నాటుట; లేవనెత్తుట; లేపము పూయుట; ఆరోపము
रोपना॰ स० क्रि० నాటుట; విత్తులు చల్లుట; స్థాపించుట; ఆపుట
रोपनी॰, रोपाई॰ } स्त्री० నాటుపని; పైరువేయుట
रोपित, वि० నాటబడిన; స్థాపింపబడిన
रोब॰ पुं० పలుకుబడి; ప్రభావము; ప్రతాపము; అత్యంతభయము
रोबदाब, पुं० అంత్యతభయము; ప్రతాపము
रोबदार॰ वि० పలుకుబడిగల; గంభీరమైన; తేజస్వి
रोम, पुं० వెంట్రుక; ఉన్ని; బెజ్జము
रोमपाट॰ पुं० ఉన్నివస్త్రము
रोमांच॰ पुं० గగుర్పాటు; पुलक
रोमाँचित॰ वि० గగుర్పాటు చెందిన; पुलकित
रोयाँ॰ पुं० వెంట్రుక; रोम
रोर, स्त्री० గోల; సందడి; దారిద్ర్యము; కోలాహలము; ఉపద్రవము; वि० ప్రచండమైన; దుష్టమైన

रोला॰ पुं० అల్లరి; ఘోర యుద్ధము; అంట్లుతోమినవంట యిల్లు అలుకుట
रोली, स्त्री० కుంకుమ;
रोवाँ, पुं० వెంట్రుక; रोयाँ
रोशन॰ वि० బహిరంగమైన; ప్రసిద్ధి చెందిన, ప్రకాశించెడు; మండుచున్న
रोशनचौकी॰ स्त्री० సన్నాయి; शहनाई
रोशनदान, पुं० కిటికీ; झरोखा
रोशनदिमाग़, वि० బుద్ధిమంతుడు; अक्लमद
रोशनाई॰ स्त्री० సిరా; వెలుగు
रोशनी, स्त्री० ప్రకాశము; దీపము; జ్ఞానజ్యోతి; కంటిచూపు; దీపోత్సవము
रोष॰ पुं० విరోధము. కోపము; ఆవేశము; చిరాకు
रोषी॰ वि० కోపగించిన; क्रोधी
रोह॰ पुं० మొలక; ఎక్కుట; మొగ్గ
रोहक, पुं० ఎక్కికూర్చొనినవాడు
रोहण, पुं० ఎక్కుట; మొలకెత్తుట
रोहना॰ अ० क्रि० ఎక్కుట; పొంగుట; स० क्रि० ఎక్కించుట; పైకెత్తుట
रोहित, पुं० ఎరుపురంగు; రక్తము; కుంకుమ; वि० ఎర్రని
रोही, पुं० మర్రిచెట్టు; రావిచెట్టు; ఒక అస్త్రము; वि० ఎక్కునట్టి
रौंद, स्त्री० కాలరాచుట; గస్తీతిరుగుట
रौंदन॰ स्त्री० మర్దనము; मर्दन

रौंदना, स० क्रि० కాలరాచుట; హతమార్చుట: చితుకగొట్టుట: మర్దించుట
रौ. स्त्री० నడక; వేగము; నీటిఊరవడి; పద్ధతి; पु० ధ్వని.
रौगन. पु० పగులు; బెజ్జము; కిటికి
रौजा. पु० తోట: సమాధి
रौद्र. पु० రౌద్రరసము: ఎండ: वि० భయంకరమైన కోపము
रौनक़. स्त्री० ఆనందము: కాంతి; శోభ: సొగసు; ఉల్లాసము
रौनकदार. वि० కాంతిగల; ఉల్లాసముగల: అలంకృతమైన
रौप्य, पु० వెండి: वि० వెండివలెనున్న; వెండితోచేసిన
रौरव. पु० రౌరవనరకము; वि० భయంకరమైన: ధూర్తుడు
रौरि. स्त्री० కోలాహలము: అల్లరి
रौला, पु० గోల: కల్లోలము: అల్లరి
रौशन, वि० दे० रोशन
रौशनी, स्त्री० दे० रोशनी कांति: उजियाली

ल

लंक. स्त्री० సింహళద్వీపము: నడుము
लँग. स्त्री० గోచి: पु० ఠంకుమగడు, కుంటితనము: वि० కుంటివాడు
लंगड़. वि० కుంటివాడు: पु० లంగరు
लँगड़ा, वि० వికలాంగమైన; కుంటి
लँगड़ाना, अ० क्रि० కుంటుట
लँगड़ी, वि० स्त्री० కుంటిది
लंगर, पु० లంగరు; గుదికొయ్య: కళ్లెపుత్రాడు; అన్నసత్రము: పెద్ద గొలుసు: లంగోటి. భిక్షాన్నము: వ్రేలాడగట్టినబరువు (పెండ్యులము): वि० బరువుగల: తుంటరియైన
लँगराई, } स्त्री० తుంటరితనము; लँगरी } शरारत
लंगूर, पु० కొండముచ్చు: కోతితోక: గండుకోతి
लंगूल, पु० తోక: दुम
लँगोट, } पु० పహల్వానులు ధరించు लँगोटा, } లంగోటి: గోచిపాత
लँगोटिया यार, पु० బాల్యమిత్రుడు
लँगोटी. स्त्री० గోచి: कौपीन
लंघक. वि० నియమములనుల్లంఘించువాడు: దాటువాడు
लंघन, पु० లంకణము; దాటుట; గుటకపు దూకుడు: ఉపవాసము
लंघना, स० क्रि० దూకుట: దాటుట; वि० లంకణముచేసిన
लंघनीय. वि० దాటదగిన: ఉల్లంఘింపదగిన
लँघित, वि० ఉపేక్షింపబడిన, దాటబడిన
लंघ्य, वि० దాటదగిన: అతిక్రమింపదగిన
लंठ, वि० మూర్ఖుడు: మొరటువాడు
लंतरानी. स्त्री० బడాయి: डींग

लंपट, वि० కాముకుడు: पुं० వ్యభిచారి

लंपटता॰ स्त्री० వ్యభిచారము; కాముకత

लंब॰ पुं० లంబము: లంచము; स्त्री० ఆలస్యము: वि० పొడవైన

लंबर, पुं० అంకె; సంఖ్య: स्त्री० నక్ర

लंबा॰ वि० పొడవైన; ఎత్తైన; పెద్దదైన

लंबाई॰ स्त्री० పొడవు: ఎత్తు

लंबा-चौड़ा, वि० విశాలమైన: विस्तृत

लंबान, स्त्री० పొడవు: ఎత్తు

लंबासफर॰ पुं० మరణము: దూరపు యాత్ర

लंबित, వ్రేలాడెడి; ఆశ్రితుడు

लकड़दादा॰ पुं० పెదముత్తాత

लकड़ फोड़वा॰ पुं० చెట్టుగొట్టు పిట్ట: A wood Pecker [గొండి

लकड़ बग्घा, पुं० నివంగి; దుమ్ముల

लकड़ हरना, पुं० లొట్టిపిట్ట; జిరాఫీ

लकड़ हारा, पुं० కట్టెలు కొట్టు లేక అమ్మువాడు: కలప వ్యాపారి

लकड़ा, पुं० కొయ్యమొద్దు: लक्कड़

लकड़ी. स्त्री० కొయ్య: కట్టె: లాఠీ; వంటచెరకు

लक़ब॰ पुं० బిరుదు: మారుపేరు

लक़वा॰ पुं० పక్షవాతము; पक्षाघात

लकीर, स्त्री० గీత: పంక్తి; క్రమము

लकुट, पुं० లాఠీ: బెత్తము: కర్ర

लकुटिया, लकुटी॰ } स्त्री० కర్ర; బెత్తము

लक्कड़॰ पुं० కొయ్యమొద్దు; लकड़ा

लक्त, वि० ఎర్రని; लाल

लक्तक॰ पुं० పారాణి; చింపిగుడ్డ

लक्ष॰ वि० లక్ష: पुं० గురి: నెపము; లక్ష్యము

लक्षक, पुं० లక్ష్యార్థమును తెలిపెడి శబ్దము: లక్ష

लक्षण, पुं० నిర్వచనము: ఉద్దేశ్యము: గురుతు: లక్షణము; పేరు; వడవడిక; స్వభావము

लक्षणक॰ पुं० గురి; निशान

लक्षणा, स्त्री० లక్ష్యము: గురు: సాధారణ అర్థముగాక భిన్నార్థమును తెలుపు శబ్ద శక్తి

लक्षित॰ वि० చూడబడిన; నిర్దేశింపబడిన; గురుగల; ఊహింపబడిన; తెలుసుకొనబడిన

लक्ष्म, पुं० గురు: మచ్చ

लक्ष्य, पुं० ఉద్దేశ్యము; గురి: కోరబడిన వస్తువు; లక్షణచే తెలియదగిన యర్థము

लखन॰ पुं० లక్ష్మణుడు: स्त्री० చూచుట

लखना, स० क्रि० చూచుట; తెలిసికొనుట: గ్రహించుట

लखपती॰ पुं० లక్షాధికారి

लखाई, स्त्री० గుర్తింపు: గుర్తు

लखाना, स० क्रि० చూపుట: अ० क्रि० అగపడుట

लखाव, पुं० గుర్తు; లక్షణము: చిహ్నము

लखेदना, स० क्रि० పారదోలుట; తరుముట

लखरा, पुं० లక్క గాజులు చేయువాడు
लखौट, स्त्री० లక్కగాజులు
लखौटा, पुं० సిందూరపుడబ్బి: లక్క గాజు: అంగరాగము
लखत॰ पुं० ముక్క; टुकडा
लग, स्त्री० తత్పరత; ప్రేమ; अव्य० వరకు; దగ్గర; కొరకు; వెంట; సమానముగా
लगड॰ वि० అందమైన: सुंदर
लगढग, अव्य० రమారమి; సుమారు
लगन॰ स्त्री० ప్రేమ: తత్పరత; ప్రవృత్తి: पुं० లగ్నము; ఒక మృగము
लगना, अ० क्रि० అతుకుకొనుట; ప్రారంభమగుట; రాచుకొనుట: గుచ్చుకొనుట; అంటుకొనుట; ప్రేమ కలుగుట; చేరుట అగుట; ఖర్చగుట; లగ్నమగుట; తెలియుట
लगभग, अव्य० సుమారు; రమారమి
लगलग, वि० బలహీనమైన; బక్క చిక్కిన
लगाई॰ स्त्री० ఆరోపము; సంబంధము
लगातार, अव्य० ఎడతెరిపి లేకుండ: నిరంతరము
लगान, पुं० భూమి పన్ను; కప్పము
लगाना, स० क्रि० కలుపుట: నాటుట: పూయుట; తాకించుట; ప్రారంభించుట; ఖర్చు పెట్టుట; దెబ్బకొట్టుట; చేర్చుట; గుర్తు పెట్టుట: ఏర్పాటుచేయుట; అతి కించుట; వరుసగా పెట్టుట; పదును పెట్టుట: పాతుట
लगाम॰ स्त्री० కళ్లెము, बाग
लगायत॰ अव्य० చివరివరకు; పర్యంతము; लगायतु
लगार, स्त्री० ప్రేమ: సన్నిహిత సంబంధము; వరుస; पुं० చుట్టము;
लगालगी॰ स्त्री० సంబంధము: ప్రేమ
लगाव, पुं० సంబంధము: ताल्लुक
लगावट, स्त्री० సంబంధము; ప్రేమ;
लगावन, स्त्री० సంబంధము; పులుసుకూర
लगी, स्त्री० ప్రేమ: ఆకలి; కోరిక: పక్షపాతము; చిన్నకొక్కెపు కర్ర
लग्गा, पुं० బొంగు: కార్యారంభము; పెద్దకొక్కెపుకర్ర: పడవతెడ్డు;
लग्गी, स्त्री० చిన్న కొక్కెపుకర్ర: గాలము
लग्न॰ पुं० పెండ్లి;వివాహముహూర్తము: वि० తగులుకొనియున్నది: మత్తెక్కిన (ఏనుగు):
लघु, पुं० లఘ్వక్షరము; वि० చిన్న; బలములేని: చులకనైన; వడిగల;
लघुता, स्त्री० పిచత్వము: అనామధేయత: అవమానము:
लघुमति॰ वि० మూర్ఖుడు: मूर्ख
लघुशंका॰ स्त्री० మూత్రవిసర్జనము: అల్పాచమానము
लच॰ स्त्री० వంగెడు స్వభావము: స్థితిస్థాపకత్వము

लचक, } स्त्री० స్థితి స్థాపకత్వము
लचकन। } వంగుట

लचकना, अ० क्रि० వంగుట

लचकनि, स्त्री० दे० लचक

लचकाना, स० क्रि० వంచుట; झुकाना

लचकीला। वि० వంగెడు స్వభావము గల; వంపుగల

लचकौहाँ, वि० వంగెడు స్వభావము గల; వంగిన

लचीला, वि० వంగెడు; మెత్తని; కోమలమైన

लचीलापन, पु० మెత్తదనము; సులభముగా వంగుట

लच्छ, पु० గురి; నెపము; లక్ష; स्त्री० లక్ష్మి

लच्छण } पु० లక్ష్మణుడు; లక్షణము;
लच्छन } చిహ్నము

लच्छा, पु० చిలప; నూలువిచ్చు

लच्छि। स्त्री० లక్ష్మి; पु० లక్ష

लच्छी, पु० ఒక అశ్వజాతి; स्त्री० చిన్న నూలుకండె; లక్ష్మి

लच्छेदार, మంచిరుచిగల; కర్ణమధురమైన

लजना, अ० क्रि० సిగ్గుపడుట

लजवंती। वि० स्त्री० సిగ్గుపడునది; स्त्री० సిగ్గరిమొక్క

लजाना। स० क्रि० సిగ్గుపడునట్లుచేయుట; अ० क्रि० సిగ్గుపడుట

लजालू, पु० సిగ్గరిమొక్క

लजीज़, वि० ప్రియమైన; రుచిగల

लजीला। }
लजोर, } वि० సిగ్గుగల; शर्मीला
लजोहा, }

लज्ज़त। स्त्री० సుఖము; రుచి

लज्ज़तदार, वि० రుచిగల

लज्जा। स्त्री० సిగ్గు; ప్రతిష్ఠ; సిగ్గరి మొక్క

लज्जायित। वि० సిగ్గుపడిన; लज्जित

लज्जालु। पु० సిగ్గరిమొక్క; वि० సిగ్గుగల

लज्जावान, वि० సిగ్గుగల; शर्मीला

लज्जित, वि० సిగ్గుపడిన; शर्मिंदा

लट, पु० తప్పిదము; మూర్ఖుడు; దొంగ; स्त्री० వెంట్రుకల కుచ్చు; అగ్నిజ్వాల

लटक, स्त्री० వ్రేలాడుట; వంగుట; ఒయ్యారము; కులుకు; पु० మోసకాడు; దుర్మార్గుడు

लटकन, पु० బులాకి; వ్రేలాడుట; ఒయ్యారము

लटकना। अ० क्रि० వ్రేలాడుట; ఊగుట; ఆలస్యమగుట

लटका, पु० మందుచీటి; పోకరు; పద్ధతి

लटकाना, स० क्रि० వ్రేలాడవేయుట; ఆలస్యముచేయుట

लटकीला, वि० వంగెడు; ఊగెడు

लटकौआ (वा), वि० వ్రేలాడెడు; ఊగెడు

लटजीरा, पुं० ఉత్తరేణి; चिचड़ा

लटना, अ० क्रि० బలహీనమగుట; అలసిపడిపోవుట; అనురక్తుడగుట; వాడుట; ఆశకలుగుట

लटपट, लटपटा, वि० అస్పష్టమైన (మాట) అర్థములేని; అలసిన; తొట్రుపాటుపడుచున్న; శక్తిలేని

लटपटान, स्त्री० కులుకు; ఒయ్యారము; తొట్రుపాటు

लटपटाना, अ० क्रि० తడబడుట; చలించుట; అనురక్తుడగుట

लटा, वि० బలహీనమైన; లంపటుడు; నీచమైన; ధూర్తుడు

लटापटी, स्त्री० కలబడుట; కొట్లాట; తొట్రుపాటు

लटापोट, वि० పరమానందభరితుడైన; ముగ్ధుడైన

लटुआ, पुं० బొంగరము; लट्टू

लटुरी, स्त्री० జుల్పాలు; लटूरी

लटू, पुं० బొంగరము; लट्टू

लटूरी, स्त्री० ముంగురులు; జుల్పాలు

लट्ठ, पुं० మోసగాడు; దుర్మార్గుడు

लट्टू, पुं० బొంగరము బల్లు; वि० ముగ్ధుడైన

लट्ठ, पुं० లాఠీ

लट्ठबाज़, वि० కర్రసాము చేయువాడు

लट्ठबाज़ी, स्त्री० కర్రసాము

लठ्ठमार, वि० లాఠీతో కొట్టువాడు; కర్కశతోరమైన (మాట)

लट्ठा, पुं० కొలతబద్ద; వాసము; దూలము; స్తంభము

लठ, पुं० లాఠీ; लट्ठ

लठैत, वि० కర్రసాము చేయువాడు

लड़ंत, स्त्री० కలియబడుట; పోట్లాట

लड़, स्त्री० వరుస; హారము; పంక్తి; పేట

लड़कई, स्त्री० బాల్యము; అమాయకత్వము; చిలిపితనము

लड़कपन, पुं० బాల్యము; పిల్లతనము

लड़का, पुं० కుమారుడు; బాలుడు

लड़का बाला, पुं० కుటుంబము; సంతానము

लड़की, स्त्री० బాలిక; కుమార్తె

लड़कौरी, वि० स्त्री० చంటిబిడ్డ తల్లి

लड़खड़ाना, अ० क्रि० తొట్రుపడుట; చలించుట

लड़खड़ाहट, लड़खड़ी, स्त्री० తొట్రుపాటు; डगमगाहट

लड़ना, अ० क्रि० కలియబడుట; వాదించుట; పోట్లాడుట

लड़ाई, स्त्री० యుద్ధము; విరోధము; వాదవివాదము; కుస్తీ; పోట్లాట

लड़ाका, वि० యోధుడు; పోట్లాడువాడు

लड़ाना, स० क्रि० పోట్లాటపెట్టుట; మురిపెముచేయుట; చిక్కులోపెట్టుట

लड़ायता, वि० दे० लड़ैता

लड़ी, स्त्री० హారము; పేట; పంక్తి

लड़ीला, वि० ప్రియమైన; ముద్దయిన

लड़ैता॰ वि० ప్రియమైన; పోట్లాడెడు

लढ़ा॰ पु० ఎడ్లబండి; बैलगाड़ी

लढ़िया, स्त्री० చిన్నఎడ్లబండి

लत॰ स्त्री० దుర్వ్యసనము; टेव

लतखोर, लतखोरा॰ } वि० పిచుడు; ఎప్పుడూ తన్నులు తినువాడు: पु० సేవకుడు; కాళ్లతుడుచు పట్టా

लतहा॰ वि० తన్నెడి పశువు

लता, स्त्री० తీగ; ముత్యాలహారపు పేట

लताकुंज, लतागृह, } पु० పొదరిల్లు; लताभवन

लताड़, स्त्री० చీవాట్లు; పరాజయము; పడలాగుట

लताड़ना, स० क्रि० కాలరాచుట; తన్నుట; చీవాట్లుపెట్టుట

लताफ़त, स्त्री० సౌకుమార్యము; అందము; శోభ

लताभवन, लतामंडप, } पु० పొదరిల్లు; लताकुंज

लतिका॰ स्त्री० చిన్నతీగ; ముత్యాల హారము

लतियर, लतियल, } वि० పిచుడు; ఎప్పుడూ తన్నులు తినువాడు

लतियाना, स० क्रि० కాలరాచుట; బాగుగా తన్నుట

लतीफ़॰ वि० శ్రేష్ఠమైన; రుచిగల; ఇంపైన

लतीफ़मिज़ाज, वि० రసికుడు; रसिक

लतीफ़ा॰ पु० నవ్వించుమాట; హాస్య రసపూర్ణమైన చిన్నకథ;

लतीफ़ाबाज़॰ वि० నవ్వించునట్లు మాట్లాడువాడు

लत्ता, पु० చింపిగుడ్డ; గుడ్డముక్క

लत्ती, स्त्री० గుడ్డపేలిక; పశువులతన్ను; తన్నుట; బొంగరపుత్రాడు;

लथपथ, वि० తడిసిన; నిమగ్నమైన; మెదిపికలిపిన

लथाड़॰ स्त्री० చీవాట్లు; పడలాగుట; పరాజయము; హాని

लथाड़ना॰ स० क्रि० బురదచేయుట; చీవాట్లుపెట్టుట; ఓడించుట; కాలరాచుట; ఇబ్బందిపెట్టుట

लथेड़ना, स० क्रि० బురదచేయుట; పడలాగుట; ఓడించుట; ముప్పు తిప్పలుపెట్టుట; చీవాట్లుపెట్టుట

लदना, अ० क्रि० బరువుగానుండుట; బరువువేయబడుట; చనిపోవుట; ఖైదులోపడుట

लदवाना, स० क्रि० బరువువేయించుట

लदाउ, लदाऊ, } पु० బరువు; భారము

लदाव, पु० బరువు; భారము; బరువు వేయుట

लदुआ, लदुवा, लद्दू॰ } वि० బరువుమోసెడి;[పశువు]

लद्धड़॰ वि० సోమరి; सुस्त

लद्धड़पन॰ पु० సోమరితనము. सुस्ती

लपक॰ स्त्री० కాంతి; చురుకుదనము; అగ్నిజ్వాల; వేగము

लपकना, अ० क्रि० విరగుకు (పై) పడుట; వేగముగముందుకు సాగి పోవుట [వేడిగాలి

लपट, स्त्री० అగ్నిజ్వాల; వేడిమి;

लपटना, अ० क्रि० అంటుకొనుట; పూయబడుట; చుట్టబడుట; కౌగలించుకొనుట

लपलपाना, अ० क्रि० నిగనిగలాడుట; కదలుట; మెత్తనివస్తువులువంగుట; स० क्रि० కత్తి ఝళిపించుట; కదలించుట

लपलपाहट॰ स्त्री० కత్తిఝళిపింపు; కాంతి; వంగుట

लपसी, स्त्री० జిగటపదార్థము; గంజి; పాయసము

लपाना॰ स० क्रि० మెత్తనివస్తువు వంచుట

लपित, वि० చెప్పబడినది; पु० కథనము; మాట

लपेट, स्त्री० చుట్టుట; బిగింపు; చిక్కు; మెలి; పట్టు;

लपेटन, स्त्री० చిక్కు; చుట్టు; మెలి; पु० చిక్కుకొనులేక చుట్టెడివస్తువు

लपेटना॰ स० क्रि० చిక్కులో పడ చేయుట; నలువైపులా చుట్టుట; మడతపెట్టుట; ద్రవపదార్థము పూయుట

लपेटवाँ॰ वि० చుట్టబడిన; గూఢార్థము గల; మెలివేయబడిన; తిరుగుడుగల

लपेटा॰ पु० दे० लपेट లపేటా; వడికిన దారమును చుట్టుటకు ఉపయోగించు ఒక పని ముట్టు;

लफलफानि, स्त्री० కత్తిఝళిపింపు; కాంతి, వంగుట

लफंगा, वि० దేశద్రిమ్మరి; దుర్మార్గుడు;

लफ्ज़, पु० మాట; శబ్దము; -ब-लफ्ज़- क्रि० वि० ఒక్కొక్క మాట; -अलफाज-लफज का (बहु)

लफ्ज़ी॰ శబ్దసం॥ शाब्दिक

लफ्ज़ीमानी॰ पु० శబ్దార్థము; शब्दार्थ

लफ्फाज़॰ वि० కోతలరాయుడు. बातूनी

लफ्फाज़ी, स्त्री० వదరుబోతుతనము

लब॰ पु० పెదవి; అంచు

लबड़धोंधों॰ स्त्री० గడబిడ; అల్లరి; అన్యాయము; అవ్యవస్థ

लबनी, स्त्री० చెట్టుకు కట్టెడి కల్లుముంత

लबरा, वि० వదరుబోతు; అబద్ధాలాడు వాడు; ఎడమ

लबादा॰ पु० దూదినింపిన అంగీ

लबाब, वि० పరిశుద్ధమైన; पु० సారాంశము; సారము

लबार, वि० అబద్ధలాడెదు; వదరుబోతు

लबारी, स्त्री० అబద్ధమాడుట; वि० చాడీలు చెప్పువాడు; అబద్ధాలాడువాడు

लबालब, क्रि० वि० అంచులవరకు; (నిండిన); క్రిక్కిరిసి (యున్న)

लबेद, पुं० లోకాచారము: రీతి

लबेदा, पुं० లావైనదుడ్డుకఱ్ఱ

लब्ध, वि० లభించిన; ఆర్జింపబడిన

लब्धक, वि० పొందబడిన; प्राप्त

लब्धप्रतिष्ठ, वि० పేరు ప్రతిష్ఠలుగల

लब्धव्य, वि० పొందదగిన

लब्धि, स्त्री० ప్రాప్తి; లాభము

लभ्य, वि० న్యాయమైన; పొందదగినది

लमजक, } पुं० పీటివట్టివేరు: लामज
लमज्जुक, }

लमहा, पुं० క్షణకాలము; पल

लय, स्त्री० స్వరము; తాళముయొక్క కాలము; సమము; पुं० నాశము; కలసిపోవుట; విశ్రాంతిస్థానము; ప్రళయము; ఆలింగనము; సంగీతములోని లయ; లీనమగుట

लरिकई, स्त्री० బాల్యము; పసితనము

लरिका, पुं० బాలుడు; కుమారుడు

लरिकाई, स्त्री० బాల్యము; పసితనము

लरी, स्त्री० दे० लड़ी

ललक, स्त्री० ఆత్రము; తీవ్రమైనకోరిక

ललकना, अ० क्रि० ఆత్రపడుట; కుతూహలపడుట

ललकार, स्त्री० సవాలు; కయ్యమునకు పిలుపు

ललकारना, स० क्रि० సవాలువేయుట; పోట్లాటకు ప్రోత్సహించుట

ललचना, अ० क्रि० పేరాశపడుట; మోహితుడగుట

ललचाना, स० क्रि० ఆశపెట్టుట; अ० क्रि० పేరాశపడుట; మోహితుడగుట

ललचौहाँ, वि० పేరాశగల; ఆశ పుట్టించునట్టి

ललना, स्त्री० నాలుక; స్త్రీ

ललरी, स्त्री० చెవిలోలాకు

लला, पुं० ప్రియుడు; ముద్దుబిడ్డ

ललाई, स्त्री० ఎఱ్ఱదనము; लाली

ललाट, पुं० నొసలు; అదృష్టము

ललाम, पुं० ఆభూషణము; రత్నము; నుదుటిబొట్టు; ప్రభావము; గుర్తు; పశువుల నొసటిచుక్క; ప్రాధాన్యము; తోక; కొమ్ము; वि० అందమైన; ఎఱ్ఱని; శ్రేష్ఠమైన; గుర్తుగల

ललामक, पुं० బాసికము

ललामी, स्त्री० ఎఱ్ఱదనము; సౌందర్యము

ललित, वि० ప్రియమైన; మనోహరమైన; స్త్రీల శృంగార చేష్టావిశేషము

ललिताई, स्त्री० సౌందర్యము; सुंदरता

ललौहाँ, वि० ఎఱ్ఱగానున్న; आताम्र

लल्ला, पुं० ముద్దుబిడ్డ; పిల్లలకు మురిపపుపేరు

लल्लो, स्त्री० నాలుక; जीभ

लल्लोचप्पो, } स्त्री० ముఖస్తుతి;
लल्लोत्तो, } चाटुकारिता

लवंग, पुं० లవంగము; लौंग

लव, स्त्री० అగ్నిజ్వాల; కోరిక; ఆశ; దీపపు వెలుగు; పుం లవుడు; కోయుట; వినాశము; స్వల్పాంశము

लवण, पुं० ఉప్పు; వి० ఉప్పని; అందమైన

लवणित, वि० ఉప్పుకలిపిన

लवणिमा, स्त्री० సౌందర్యము; ఉప్పదనము

लवन, पुं० (పంట) కోత; కోతకూలి; ఉప్పు; కొడవలి

लवलीन, वि० తన్మయత్వముపొందిన; మగ్నమైన

लवर, स्त्री० అగ్నిజ్వాల; लपट

लवलेश, पुं० బహుస్వల్పము; కొద్ది సంబంధము

लवा, పేలాలు; ఒకపక్షి

लवाजिमा, అత్యవసర సామగ్రి; యాత్రా సామగ్రి

लवारा, पुं० ఆవుదూడ; बछड़ा

लवासी, वि० వదరుబోతు; లంపటుడు

लशकर, पुं० సైనిక శిబిరము; గుంపు; సైన్యము

लशकरकशी, स्त्री० దాడి, चढाई

लश्करी, पुं० ఓడలోపనిచేయువాడు; स्त्री० ఓడపనివారి భాష; वि० సేనాసం॥ నౌకా సం॥

लस, पुं० జిగురు; బంక; ఆకర్షణ

लसदार, वि० బంకగానున్న; జిగురుగల; అందమైన

लसना, अ० क्रि० అగుపడుట; తళతళలాడుట; स० क्रि० అంటించుట; అతికించుట

लसलसा, वि० జిగురుగల; चिपचिपा

लसलसाना, अ० क्रि० అంటుకొనుట; బంకగా నుండుట

लसलसाहट, स्त्री० జిగురుగానుండుట; బంకగా వుండి అంటుకొనుట

लसित, वि० శోభించుచున్న; తేటతెల్లమైన

लसी, स्त्री० లోభము; ఆకర్షణ; సంబంధము; మజ్జిగ చక్కెర కలిపిచేసిన ఒక పానీయము

लसीला, वि० బంకగానున్న, జిగురుగల; అందమైన

लस्टमपस्टम, क्रि० वि० ఏదోవిధముగా; మెల్ల మెల్లగా

लस्त, वि० అలసిన; బలహీనమైన; నేర్పుగల; శోభాయుక్తమైన

लस्सी, स्त्री० బంక; జిగురు; చక్కెర కలిపిన మజ్జిగ; మజ్జిగ

लहँगा, पुं० పావడ; పరికిణి; లంగా

लहक, स्त्री० కాంతి; శోభ; అగ్నిజ్వాల

लहकना, अ० क्रि० ఆత్రపడుట; గాలి వీచుట; గాలికిఊగుట; అగ్నిజ్వాలలు కాచుట

लहद, स्त्री० గోరీ; कब्र

लहन, पुं० పొందుట; లాభించుట

लहनदार, पुं० అప్పిచ్చువాడు; महाजन

लहना, स० क्रि० కోత కోయుట; పొందుట; కోయుట

लहनी, स्त्री० ప్రాప్తి; లబ్ధి

लहबर, पु० జండా; వదులైన దుస్తులు; ఒక చిలుక

लहम, पु० మాంసము; मांस

लहमा, पु० క్షణకాలము; क्षण

लहर, स्त्री० అల; ఆనందాతిరేకము; ఉల్లాసపుపొంగు, గాలివూపు

लहरा, पु० అల; ఆనందము

लहराना, अ० क्रि० అలలుగాలేచుట; కంపించుట; ఉల్లాసముగానుండుట
स० क्रि० కదలించుట

लहरि, स्त्री० అల; तरंग

लहरी, स्त्री० అల; वि० సుఖభోగి; చంచలచిత్తుడైన

लहरीला, वि० అలలుగల

लहलह, वि० పచ్చపచ్చగానున్న; क्रि० वि० అలలతోకూడి

लहलहा, वि० పైరుపచ్చతోనిండిన; బలిసిన; అమితానందముగల

लहलहाना, अ० क्रि० పైరుపచ్చతో నిండియుండుట; అమితానందాభరితుడగుట; వికసించుట; బలియుట

लहसुन, पु० వెల్లుల్లిపాయ

लहालह, वि० ఉత్సాహముగల; పచ్చని

लहालोट, वि० కడుపుబ్బునట్లు నవ్వేడు; ఉల్లాసముగల; ముగ్ధుడైన [మోకు

लहासी, स्त्री० త్రాడు; వడవకట్టెడి

लहि, अव्य० వరకు; పర్యంతము

लहु, वि० చిన్న; अव्य० వరకు; పర్యంతము

लहू, पु० నెత్తురు; खून

लहूलुहान, वि० రక్తసిక్తమైన

लाँक, स्त्री० పరిమాణము; నడుము

लांग, स्त्री० (ధోవతి) గోచి; काछ

लाँगूल, पु० తోక; दुम

लाँगूली, पु० కోతి; बंदर

लाँघना, स० क्रि० దాటుట; नाँघना

लांछन, पु० గురుతు; మచ్చ; పేరు; కళంకము; చంద్రునిమచ్చ

लांछना, स्त्री० కళంకము; నింద

लांछित, वि० కళంకితమైన; అలంకృతమైన

ला-उप० "లేకుండా", "లేదు" అని అర్థమునిచ్చు ఉపసర్గ

ला-इलाज, वि० అసాధ్యమైన; చికిత్స చేయ వీలులేని

ला-इल्म, वि० విద్యనేర్వని; తెలివిలేని

लाई, स्त्री० పేలాలు; కొండెము; నింద

लाक्षा, स्त्री० లక్క; लाह

लाख, पु० లక్ష సంఖ్య; स्त्री० లక్క; वि० లక్ష; అత్యధికము; अव्य० అత్యధికముగా

लाखना, स० क्रि० తెలిసికొనుట; లక్కతో పాత్రలకు అతుకువేయుట

लाखपति, पु० లక్షాధికారి; लखपति

लाखराज, लाखिराज, } वि० శిస్తులేనిభూమి

लाग, स्त्री० శత్రుత్వము; ప్రేమ; సంబంధము; గారడి; పోటి; ఉపాయము; భూమిపన్ను; अव्य వరకు; పర్యంతము

लागडाँट, स्त्री० శత్రుత్వము; పోటీ

लागत, स्त्री० పెట్టుబడి మొత్తము; Investment

लागि, अव्य వరకు; పర్యంతము; ద్వారా; కారణమున; కొరకు

लाग्, वि० అన్వయించెడు; సమంజసమగు

लागे, अव्य० కొరకు; కై; लिए

लाघव, पु० హస్తలాఘవము; లఘుత్వము; అవివేకము; చురుకుదనము; क्रि० वि० త్వరగా; సులభముగా

लाचार, वि० గతిలేని; గత్యంతరములేని; क्रि० वि० గత్యంతరములేక

लाचारी, स्त्री० గత్యంతరములేమి; నిస్పృహాయత

लाज, स्त्री० సిగ్గు; మానమర్యాద; पु० పేలాలు; వట్టివేరు; నానబెట్టిన బియ్యము

लाजक, पु० పేలాలు; लायक

लाजना, अ० क्रि० సిగ్గుపడుట; अ० क्रि० సిగ్గుపరచుట

लाज-हया, स्त्री० సిగ్గు; మానాభిమానములు

लाजवंत, वि० సిగ్గుగల; ह्यादार

लाजवंती, लाजवती, } स्त्री० సిగ్గరి మొక్క; लजालू

लाजवर्दी, वि० లేతపిలిరంగుల; पु० లేతపిలిరంగు;

लाजवाब, वि० సాటిలేని; జవాబులేని

लाज़िम, वि० తప్పని సరియైన; చేసి తీరవలసిన

लाज़िमा, पु० అత్యవసర సామగ్రి; సంబంధించినవస్తువు

लाज़िमी, वि० दे० लाज़िम

लाट, पु० గవర్నరు; स्त्री० ఎత్తుగానున్న లావుపాటి స్తంభము; वि० చినిగిన; పిల్లలవలె

लाटी, स्त्री० పెదవులు నోరు ఎండిపోవు జబ్బు

लाठ, पु० स्त्री० दे० लाट

लाठालाठी, स्त्री० కర్రలతో కొట్టుకొనుట

लाठी, स्त्री० దుడ్డుకర్ర; डंडा

लाड़, पु० ప్రేమ; మురిపము

लाड़चाव, पु० మురిపము; दुलार

लाड़लड़ैता, वि० మురిపెపు (బిడ్డ)

लाड़ला, वि० ప్రియమైన; प्यारा

लात, स्त्री० తన్ను; కాలు

लातीनी, स्त्री० లాటిన్ భాష

लाद, स्त्री० బరువు; బరువువేయుట; ప్రేగు; పొట్ట

लादना, स० क्रि० బరువులువేయుట; బాధ్యత అప్పగించుట

लादिया, पुं० బరువులు తీసుకుపోవువాడు

लादी, स्त्री० చాకలిబట్టలమూట: పశువుపై వేయుబరువు

लानत, } स्त्री० చీవాట్లు; తిరస్కారము
लानतमलामत, }

लानती, वि० చీవాట్లుతినిన; తిరస్కరింపదగిన

लाना, स० क्रि० పంపించుట: తెచ్చుట: ఎదుటనుంచుట

लाने, अव्य० కొరకు: కై: वास्ते

ला-पता, वि० జాడతెలియని

लापरवा, } वि० నిశ్చింతగల: నిర్లక్ష్యముగల
लापरवाह, }

लापरवाई, } स्त्री० నిర్లక్ష్యము बेपरवाई
लापरवाही }

लाफ़, स्त्री० బడాయి: ఆత్మ ప్రశంస

लाफ़ज़न, वि० బడాయికోరు

लाफ़ज़नी, स्त्री० బడాయికొట్టుట

लाबत, स्त्री० అగ్ని పర్వతము నుండి వెలువడుద్రవము: लावा

लाभ, पुं० మేలు; లాభము; ప్రాప్తి

लाम, पुं० సైనిక పటాలము; గుంపు: अव्य० దూరముగా

लामकाफ़, पुं० బూతులు; నింద

लामा, టిబెట్, మంగోలియాల బౌద్ధ మత గురువు

ला-मिसाल, वि० సాటిలేని: बेजोड़

लायक, पुं० పేలాలు: लाजक

लायक़, वि० యోగ్యమైన: తగిన; సమర్థతగల

लायक़ी, स्त्री० యోగ్యత: योग्यता

लार, स्त्री० చొంగ; వరుస: अव्य० వెంట; తో, కూడ

लाल, पुं० కుమారుడు: ప్రియవ్యక్తి; ముద్దుబిడ్డ: ప్రియుడు: లాలన: బుజ్జగింపు: మాణిక్యము: ఒక పక్షి स्त्री० ఉమ్మి: కోరిక: वि० ఎర్రని: మిక్కిలి కోపించిన

लालकोठी, स्त्री० వ్యభిచార గృహము

लालच, पुं० పేరాశ; లోభము

लालचहाँ, } वि० పేరాశగల: లోభియైన
लालची }

लालटेन, स्त्री० లాంతరు

लालन, पुं० లాలింపు: బుజ్జగింపు

लालन-पालन, పోషణ: పెంపకము

लालना, स० क्रि० కోరుట; ప్రేమించుట

लालबुझक्कड़, पुं० ఎక్కువ తెలిసినవానివలె నటించు వ్యక్తి: మూఢుడు

लालमिर्च, स्त्री० మిరపకాయ; मिर्च

लालसा, स्त्री० తీవ్రవాంఛ; ఔత్సుక్యము; వేడుకొనుట

लालसी, वि० కుతూహలముగల: కోరువాడు

लाला, पुं० మహాశయుడు; గౌరవసూచక సంబోధనము; ఆపద; కోరిక: स्त्री० ఉమ్మి: वि० ఎర్రని

लालायित, वि० ఉవ్విళ్లూరుచున్న: చొంగకార్చుచున్న: ప్రియమైన: మురిపెముగల

लालित, वि० బుజ్జగింపబడిన; లాలింప బడిన: पु० ప్రేమ; ఆనందము

लालित्य, पु० సౌందర్యము; లలితభావము

लालिमा स्त्री० ఎరుపు: लाली

लाली, स्त्री० ఎరుపు: గౌరవము; ముద్దు కూతురు: पु० స్త్రీలను లాలించువాడు: वि० లాలించునట్టి

लाले, पु० అభిలాష:-पड़ना-ఆశపడుట మోజుపడు..: ఉవ్విళ్లూరుట

लालो, पु० ఇబ్బంది; అభిలాష

लाव, पु० తుంచుట; కోయుట; ఒకపక్షి నాశము చేయుట, ముక్కముక్కలు చేయుట; स्त्री० అగ్ని; త్రాడు

लावणिक, वि० అందమైన; ఉప్పని

लावण्य, पु० ఉప్పదనము; అందము

लावनि, स्त्री० సౌందర్యము; लावण्य

लाव-लश्कर, पु० సైన్యము; సైనిక సామగ్రి

लावल्द, वि० సంతానములేని

लावा, पु० పేలాలు; ఒకపక్షి; అగ్ని పర్వతమునుండి వెలుపడు ద్రవము

ला-वारिस, वि० వారసులులేని

लाश, स्त्री० శవము; शव

लाष, स्त्री० లక్క; लाह

लास, पु० ఆట; చొంగ; నృత్యము

लासा, पु० జిగురు; బంక

ला-सानी, वि० సాటిలేని; बेजोड़

लासि, } पु० నృత్యము; నటుడు;
लास्य, } నృత్త గీతవాద్యములు

लाह, स्त्री० కాంతి; లక్క; లాభము

लाहल, } पु० ఏవగింపుచూపుట కుప
लाहौल, } యోగించెడి అరబ్బీవాక్య భాగము; -पढ़ना - తిరస్కరించుట; చీవాట్లు పెట్టుట; పిశాచముల పారదో లుటకు; 'लाहौलवलाकूवत'-మంత్ర మును జపించుట

लाहौलवलाकूवत, पु० ఈశ్వర శక్తికి మించిన శక్తిలేదు; (ఏవగింపు చూపు వపుడు, భగవంతుని స్మరించుటకు; పిశాచముల పారదోలుటకు దీనిని ప్రయోగింతురు)

लिंग, पु० చిహ్నము; శివలింగము; జన నేంద్రియము; వ్యాకరణమందలి స్త్రీ లింగ పులింగములు [మతస్థుడు

लिंगायत, पु० శైవ సంప్రదాయము: శైవ

लिए, अ०य० కొరకు; కై

लिखन, पु० చిత్రకళ; దస్తావేజు; విధి వ్రాత; వ్రాయుట

लिखना, स०क्रि० వ్రాయుట; చిత్రించుట

लिखाई, स्त्री० దస్తూరి; లిపి: पु० వ్రాత కూలి; వ్రాత

लिखाना, स० क्रि० చిత్రింపించుట; వ్రాయించుట

लिखापढ़ी, स्त्री० ఉత్తర ప్రత్యుత్తర ములు; వ్రాతకోతలు

लिखावट, स्त्री० దస్తూరి; వ్రాత

लिखित, वि० వ్రాయబడిన; पु० వ్రాత: పుస్తకము: దస్తావేజు

लिखितव्य, वि० వ్రాయ లేక చిత్రింప దగిన
लिखिता, पु० చిత్రకారుడు; चित्रकार
लिखेरा, पु० రచయిత; लेखक
लिटाना, स० क्रि० పరుండబెట్టుట
लिट्टी, स्त्री० నిప్పు మీద కాల్చిన లావు రొట్టె
लिथाड़ना, स० क्रि० బురదలోయీడ్చి మురికిచేయుట
लिपटना, अ० क्रि० పనిలో నిమగ్న మగుట; అంటుకొనుట; కౌగిలించుకొనుట
लिपना, अ० क्रि० అలుకబడుట; పూయబడుట (రంగు మొ॥)
लिपाई, स्त्री० అలుకుట; అలుకుకూలి
लिपाना, स० क्रि० అలికించుట
लिपापुता, वि० స్వచ్ఛమైన; साफ
लिपि; దస్తూరి; లిపి; వ్రాత
लिपिबद्ध, वि० వ్రాయబడిన
लिप्त, वि० లీనుడైన; అనురక్తుడైన; పూయబడిన; అలుకబడిన
लिप्ति, स्त्री० పూయుమందు; లేపము
लिप्सा, स्त्री० పేరాశ; కోరిక
लिप्सित, वि० కోరబడిన
लिप्सितव्य, वि० కోరదగిన
लिप्सु, वि० కోరువాడు
लिफ़ाफ़ा, पु० పోస్టుకవరు; ఆడంబరము
लिफ़ाफ़िया, वि० డాంబికమైన; दिखाऊ
लिबास, पु० దుస్తులు; వేషము; బురఖా
लियाक़त, स्त्री० సామర్థ్యము; గుణము; యోగ్యత; శీలము
लिलाट, } पु० నుదురు; ललाट
लिलार, }
लिलोही[l] वि० లోభి; लालची
लिल्लाह, क्रि० वि० భగవంతుని పేర; భగవంతుని కొరకు
लिवाना, स० क्रि० తెప్పించుట; వెంట తెచ్చుట
लिवालाना, स० क्रि० కూడ తెచ్చుట
लिहाज़, पु० మర్యాద; దయ; సంకోచము; ధ్యానము; పక్షపాతము
लिहाज़ा, अव्य० చేపరకు; కొరకు
लिहाड़ा, वि० నీచమైన; పనికిమాలిన
लिहाफ, पु० కప్పుకొనుట కుపయోగించు పరుపు
लीक, स्त्री० గీత; లోకాచారము; బండి చాలు; పేను గ్రుడ్డు; కాలిబాట; హద్దు
लीख, स्त्री० పేనుగ్రుడ్డు; చీరపోతు
लीचड़, } वि० అంటుకొనెడు; సోమరి; बाकीतीర్పనివాడు; పిసినిగొట్టు
लीचर, }
लीची, स्त्री० ఒకతీయని పండ్లవృక్షము;
लीद, स्त्री० లద్ది; గుఱ్ఱము మొ; వాని మలము
लीन, वि० తన్మయమైన; దాగిన; కరగిన; లోపించిన; ధ్యానమగ్నుడైన తత్పరుడైన
लीपना, स० क्रि० అలుకుట; పూయుట

लीबर, पुं० బురద: वि० మురికి లేక బురదగానున్న; మురికి

लील, पुं० నీలవర్ణము: वि० నీలిరంగు గల

लीलना, स० क्रि० మ్రింగుట: निगलना

लीलहिँ, क्रि० वि० సునాయాసముగా

लीला, पुं० పచ్చబొట్టు: నల్లగుర్రము: स्त्री० క్రీడ; శృంగారచేష్ట: సౌందర్యము, వినోదము: అద్భుతకార్యము: वि० నీలవర్ణపు

लुंज, वि० వికలాంగమైన: కుంటి: ఆకులులేని (చెట్టు)

लुंठन, पुं० } దోపిడీ: దొరలుట
लुंठा, स्त्री० }

लुंड, पुं० తలలేని మొండెము; रुंड

लुंडमुंड, वि० మొండెముగల; వికలాంగమైన: ఆకులు కొమ్మలులేని (బోదె)

लुंडा, वि० రెక్కలు తోకలేని; వెంట్రుకలులేని తోకగల पुं० నూలువుండ

लुआठ, } पुं० కొరవి; लुकेठा
लुआठा, }

लुआर, स्त्री० వడగాలి: लू

लुक, पुं० అగ్నిజ్వాల;నిప్పురవ్వ; కొరవి దయ్యము: వార్నీషు

लुकना, अ० क्रि० దాగుట; छिपना

लुक़मा, पुं० నోటిముద్ద: कौर

लुका-छिपी, स्त्री० దాగుడుమూతలాట

लुकाना, स० क्रि० దాచుట: अ० क्रि० దాగుట

लुकेठा, पुं० మండుచున్నకట్టె: కొరవి:

लुग़त, स्त्री० నిఘంటువు; శబ్దము: భాష

लुगरी, स्त्री० చింపిగుడ్డలు; చాడీలు

लुगाई, स्त्री० భార్య; స్త్రీ

लुग्गा, पुं० వస్త్రము: कपड़ा

लुच्चा, वि० దుర్మార్గుడు; ధూర్తుడు

लुटना, अ० क्रि० దోచుకొనబడుట: నాశమగుట

लुटाना, स० क्रि० దోపిడిచేయించుట: నాశముచేయుట; దుబారా ఖర్చుపెట్టించుట

लुटिया, स्त्री० చిన్నచెంబు

लुटेरा, पुं० దోపిడిదొంగ; डाकू

लुड़कना, } अ० क्रि० దొర్లుట: रपटना
लुढ़कना, }

लुढ़ना, अ० क्रि० పడుట: దొరలుట: (పుష్పాదులు): విరబడుట

लुत्थ, स्त्री० శవము: लाश

लुत्फ़, पुं० ఆనందము: సరసత; సొగసు; శ్రేష్ఠత: సౌజన్యము: స్వారస్యము: అనుగ్రహము

लुनना, स० क्रि० పైరుకోయుట: తొలగించుట; నాశముచేయుట

लुनाई, स्त्री० సౌందర్యము: పైరుకోయుట; కోతకూలి

लुनेरा, पुं० పైరుకోయువాడు

लुपना, अ० क्रि० దాగుట; छिपना

लुप्त, वि० లోపించిన; దాగిన; భగ్నమైన

लुब्ध, वि० మోహితుడగు: పేరాశగల

लुभाना, स० क्रि० ఆశ పెట్టుట: మోహముకలిగించుట अ० क्रि० ఆశ పడుట: మోహితుడగుట
लुभित, वि० ముగ్ధుడైన; मुग्ध
लुरकी, स्त्री० చెవిలోలాకు
लुवार, स्त्री० వడగాలి; लू
लुहार, पु० కమ్మరి: लोहार
लुहरिन, स्त्री० కమ్మరి స్త్రీ
लुहारी॰ स्त्री० కమ్మరిపని; కమ్మరి భార్య
लू, स्त्री० వడగాలి; लुआर
लूक॰ पु० తోకచుక్క: కొరవి; వడగాలి
लूकना, स० क्रि० కాల్చుట; अ० क्रि० దాగుట
लूका, पु० కొరవి: అగ్నిజ్వాల
लूट॰ स्त्री० దోపిడీ; దోపిడీ సొత్తు;
लूटखसोट, स्त्री० కొల్లగొట్టుట: దోచుకొనుట
लूटना, स० क्रि० కొల్లగొట్టుట; మోసముచేయుట
लूटमार, स्त्री० కొల్లగొట్టుట; దోచుకొనుట: దోపిడీసొత్తు
लूला, वि० వికలాంగమైన; పనికిరాని; అసహాయుడు
लेंड़ी, स्त्री० మేక మొ॥ వాని పెంటిక
लेंहड़ा, पु० గుంపు: మంద [మంద
लेंहड़ी॰ स्त्री० గొర్రెల లేక మేకల
लेई, स्त्री० జిగరుకైవండిన పిండి: (మైదామొ); గార; లేహ్యము
लेकिन, अव्य కాని; అయితే
लेख, पु० వ్యాసము: జాబు; దస్తూరి; ఆజ్ఞా పత్రిక
लेखक, पु० రచయిత; చిత్రకారుడు; గుమాస్తా
लेखन, पु० వ్రాత; వాంతి: చిత్రలేఖనము
लेखनहार॰ वि० వ్రాయువాడు; लेखक
लेखनी, स्त्री० కలము; कलम
लेखनीय॰ वि० వ్రాయదగిన
लेखा, स्त्री० అంచు; లిపి; రేఖ; చిహ్నము; అంచనా; జమా ఖర్చు లెక్క
लेखावही, स्त्री० నగదు చిట్టా रोकड़-बही
लेखिका॰ स्त्री० రచయిత్రి; ఆడుగుమాస్తా
लेखिनी, स्त्री० వ్రానెడుకలము
लेख्य, पु० దస్తావేజు; రచింపబడినది: చిత్రము; పత్రము; वि० వ్రాయదగిన
लेटना, अ० क्रि० చనిపోవుట; పరుండుట
लेन॰ पु० తీసుకొనుట; రావలసిన రొఖ్ఖ
लेनदार॰ पु० వడ్డీ వ్యాపారి: महाजन
लेनदेन॰ पु० వడ్డీ వ్యాపారము; ఇచ్చిపుచ్చుకొనుట
लेना, स० क्रि०తీసుకొనుట
लेप॰ पु० లేపనము, మలాము, పండు పైపూత; మరక; పాపము
लेपक॰ वि० సున్నము మొ॥ నవి పూయువాడు

लेपन॰ पुं० అంగరాగము; అలుకుట; పూయుట

लेपना॰ स० क्रि० పూయుట: అలుకుట

लेपनीय, वि० పూయదగిన: అలుకదగిన

लेव, पुं० పుండుకు వేయు మందు

लेवा॰ वि० తీసుకొనువాడు; पुं० లేపము

लेवादेई॰ स्त्री० दे० लेनदेन

लेवाल, पुं० తీసుకొను లేక కొనువాడు

लेश, पुं० స్వల్పము; అణువు: वि० కొంచెము

लेह्य॰ पुं० లేహ్యము: భోజనము

लेहन॰ पुं० నాకుట

लेहाजा॰ अव्य० కాబట్టి: చివరకు; కనుక

लै, अव्य० వరకు; పర్యంతము

लैल॰ स्त्री० రాత్రి; रात

लैस, वि० సంసిద్ధమైన; నిమగ్నమైన; पुं० ఒక బాణము: లేసు

लों, अव्य० వరకు; సమానముగా

लोंदा॰ पुं० తడిపదార్థపుముద్ద

लोइ, पुं० ప్రజలు: स्त्री० కాంతి: అగ్ని జ్వాల

लोइन॰ पुं० ఉప్పదనము; కన్ను; సౌందర్యము

लोई, स्त्री० పిండిముద్ద: ఉన్నికంబళా; पुं० ప్రజలు

लोक॰ पुं० సమూహము; ప్రజలు; స్వర్గాది లోకములు: ప్రపంచము

लोकतंत्र, पुं० ప్రజాప్రభుత్వము: స్వామ్యము

लोकतंत्रिक, वि० ప్రజాప్రభుత్వ సంబంధమైన

लोकतंत्री, पुं० ప్రజాస్వామ్యవాది

लोकन॰ पुं० చూచుట:

लोकना, स० क्रि० చటుక్కునలాగుకొనిపోవుట: ఏదైనా వస్తువును పైనుండి క్రిందికి పడకముందే పట్టుకొనుట: మాటల మధ్యలో జోక్యము కలుగ జేసుకొనుట

लोकबंधु, } पुं० సూర్యుడు; శివుడు
लोकबांधव॰

लोकरव, } पुं० వదంతి अफवाह
लोकवाद,

लोकसंग्रह, पुं० విశ్వకల్యాణము; సమస్త ప్రజానీకము: ప్రజాక్షేమము కోరుట

लोकांतर, पुं० పరలోకము: परलोक

लोकांतरित॰ वि० చనిపోయిన: मृत

लोकातिशय॰ } वि० అసాధారణమైన
लोकाधिक॰ } असाधारण

लोकानुग्रह, पुं० లోకకల్యాణము

लोकापवाद, पुं० లోకనింద: అపకీర్తి

लोकित, वि० చూచిన

लोकोक्ति॰ स्त्री० సామెత, कहावत

लोकोत्तर, वि० అత్యంత రమ్యమైన; శ్రేష్ఠతమమైన

लोखर, पुं० మంగలిపొది; వ్రద్రంగి మంగలి మొ॥ వారియుపయ పనిముట్లు

लोग, पुं० ప్రజలు: मनुष्य

लोगवाग॰ पुं० సాధారణ ప్రజానీకము

लोगाई, स्त्री० భార్య: స్త్రీ
लोच, स्त्री० కోమలత్వము: అభిలాష: రుచి: మెత్తదనము: पुं० కన్నీరు
लोचक, वि० మూర్ఖుడు: पुं० కాటుక: కంటిలోని నల్ల గ్రుడ్డు
लोचन, पुं० కన్ను: आँख
लोचना, स० क्रि० కోరుట: ప్రకాశింపజేయుట: अ० क्रि० ఆసపడుట: శోభించుట
लोटना, अ० क्रि० పరుండుట: దొర్లుట: ముగ్ధుడగుట
लोटा, पुं० చెంబు
लोटिया, } स्त्री० చిన్న చెంబు
लोटी, }
लोडन, पुं० మధించుట: బాధించుట: కదుపుట
लोढ़ना, स० क्रि० ప్రత్తిగింజలుయేరుట: (పూవులు) తుంచుట अ० क्रि० పరుండుట
लोढ़ा, पुं० పచ్చడి నూరు బండ
लोथ, स्त्री० శవము: लाश
लोथड़ा, } पुं० మాంసపు ముద్ద
लोथरा, }
लोथि, स्त्री० శవము, लाश [ణ్యము
लोन, पुं० సౌందర్యము: ఉప్పు: లావ
लोनहरामी, वि० కృతఘ్నుడు: कृतघ्न
लोना, पुं० చౌటిమట్టి: वि० ఉప్పని: అందమైన: स्त्री० ఒక మంత్రకత్తె: स० क्रि० పైరుకోయుట
लोनाई, स्त्री० సౌందర్యము: सुंदरता
लोनिया, पुं० ఉప్పు వ్యాపారముచేయు జాతి
लोनी, स्त्री० ఒక కూర: క్షారము: వెన్న
लोप पुं० లోటు: నాశము: ఉపేక్ష: దాగుట: లేమి: భంగము
लोपना, स० क्रि० దాచుట: నాశము చేయుట: భంగముచేయుట: अ० क्रि० లోపించుట: దాగుట
लोबिया, पुं० అలచంద: బొబ్బర్లు
लोभ पुं० పిసినితనము: పేరాశ
लोभना, अ० क्रि० ఆసక్తుడగుట, अ० क्रि० మోహము కలిగించుట
लोभनीय, वि० ఆకర్షణీయమైన: मनोहर
लोभित, वि० పేరాశగల: लुब्ध
लोभी, वि० పిసినిగొట్టు: పేరాశగల వాడు
लोम, पुं० వెండ్రుక: గుంటనక్క
लोमड़ी, स्त्री० గుంటనక్క: लोम
लोय, पुं० ప్రజలు: లోకము: కన్ను: स्त्री० జ్వాల: अव्य० వరకు; పర్యంతము; సాటిగా: సమానముగా
लोयन, पुं० కన్ను: సౌందర్యము
लोर, पुं० లోలాకు; కర్ణకుండలము; वि० ఆతుర తగల: చంచలమైన
लोरी, स्त्री० జోలపాట
लोल, वि० లోభియైన: చంచలమైన: కదలుచున్న
लोलकी, स्त्री० చెవిలోలాకు: ललरी

लोलना, अ० क्रि० చలించుట; కదలుట; स० क्रि० ఊపుట
लोला, स्त्री० లక్ష్మి; నాలుక
लोलित, वि० కదలిన; ఊపబడిన
लोलुप, वि० లోభియైన; పేరాశగల
लोलुपता, स्त्री० } లౌల్యము; పేరాశ
लोलुपत्व, पु० }
लोलुपा, स्त्री० పేరాశ; लालसा
लोष्ट, } पु० మట్టిగడ్డ; మట్టిపెళ్ళ
लोष्टक, }
लोह, पु० ఇనుము; బంగారు మొ॥ ధాతువు
लोहसार, पु० ఉక్కు; ఉక్కుగొలుసు
लोहा, पु० ఇనుము; కత్తి; యుద్ధము; ప్రభావము; కఠోరమైన; ఎర్రని; (किसीका)-मानना, ఇతరుల గొప్పతనము ఒప్పుకొనుట; ఓటమి ఒప్పుకొనుట; (किसी से)-लेना ధైర్యముగా ఎదుర్కొనుట; యుద్ధము చేయుట; (हे) के चने चबाना, మిక్కిలి కఠినమైన పనిచేయుట
लोहाइन, स्त्री० కమ్మరి స్త్రీ; लुहारिन
लोहार, पु० కమ్మరి; लुहार
लोहारी, स्त्री० కమ్మరిపని; लुहारी
लोहित, पु० ఎరుపు; రక్తము; అంగారక గ్రహము; కుంకుమ పువ్వు; वि० ఎర్రని; రాగితో చేసిన
लोहू, पु० నెత్తురు; लहू
लौं, अव्य० పర్యంతము; వరకు; సమానముగా; సాటిగ
लौंकना, अ० क्रि० మెరయుట; అగపడుట [పుడక
लौंग, स्त्री० లవంగపు మొగ్గ; ముక్కు-
लौंडा, पु० బానిస బాలుడు; బాలుడు; वि० అమాయకుడైన
लौंड़ी, स्त्री० దాసి; दासी
लौंदा, पु० తడిపదార్థపు ముద్ద
लौ, स्त्री० దీపపు వెలుగు; కోరిక; ఆశ; అగ్నిజ్వాల
लौकिक, वि० లోక వ్యవహారపు; సామాన్యమైన; ऐहिक
लौकी, स्त्री० సొరకాయ; कद्दू
लौटना, अ० क्रि० తిరిగివచ్చుట
लौटफेर, पु० తారుమారు; గొప్పమార్పు
लौटान, स्त्री० తిరిగిరాక
लौटाना, स० क्रि० తారుమారుచేయుట; తిరిగి యిచ్చుట; వెనుకకుపంపుట
लौटानी, अव्य० తిరుగు ప్రయాణమున
लौन, पु० ఉప్పు; नमक
लौह, पु० ఆయుధము; ఇనుము; वि० ఎర్రని; ఇనుము లేక రాగితో తయారైన; स्त्री० కొయ్యపలక; పుస్తకపు పొరలు
लौहकार, पु० కమ్మరి; लोहार
ल्यौ, स्त्री० తలపు; కోరిక
ल्वारि, स्त्री० వడగాలి; लू

व

वंक, पु० నదిమలుపు; वि० వంకరైన; टेढा

वंकट, वि० वंक
वंकनाली, स्त्री० సుషుమ్నవాడి
वंग, पुं० బెంగాల్; తగరము
वंचक, पुं० నీచవ్యక్తి; నక్క; वि० మోసకాడు; దుర్మార్గుడు
वंचकता, स्त्री० మోసము; ఠగీ
वंचन, पुं० మోసము; అభావము; లేకుండ జేయుట
वंचना, स्त्री० మోసము; स० क्रि० మోసగించుట
वंचित, वि० మోసపోయిన; లేకుండజేయబడిన; రహితము
वंदक, पुं० భట్రాజు; భిక్షగాడు
वंदन, पुं० నమస్కారము; స్తుతి; वंदना
वंदनमाला, स्त्री० తోరణము; बंदनवार
वंदना, स्त्री० वंदन
वंदनीय, वि० నమస్కరింపదగిన
वंदित, वि० నమస్కరింపబడిన; గౌరవింపదగిన
वंदितव्य, वि० పూజింపదగిన; पूज्य, वंद्य
वंदिता, पुं० స్తుతించువాడు; ప్రశంసకుడు
वंदी, पुं० భట్రాజు; ఖైదీ; వందిజనులు
वंद्य, वि० గౌరవింపదగిన; పూజింపదగిన
वंध्य, वि० ఫలింపనిది; నిరుపయోగమైనది
वंध्या, स्त्री० గొడ్రాలు; గొడ్డుటావు
वंश, पुं० కులము; వెదురు; వెన్నెముక; సమూహము; పిల్లనగ్రోవి
वंशागत, वि० వంశపారంపర్యముగా లేక వార సత్వముగా లభించినది
वंशावली, स्त्री० వంశవృక్షము
वंशी, स्त्री० పిల్లనగ్రోవి; वि० వంశ విశేషపు
वंशीय, वि० వంశసంబంధమైన
वंश्य, पुं० పూర్వీకుడు; సంతానము
व, पुं० బాణము; గాలి; చేయి; वि० శక్తిశాలి; अव्य० మరియు, కూడ
वकालत, स्त्री० వకీలువృత్తి; ప్రాతినిధ్యము
वकालतनामा, पुं० వకీలు నియామకపు అధికార పత్రము
वकील, पुं० లాయరు; ప్రతినిధి; రాజదూత; దూత
वकुल, पुं० పొగడచెట్టు; बकुल
वकूफ़, पुं० అనుభవము; తెలివి
वकूफ़दार, वि० అనుభవముగల; తెలిసిన
वक्त, पुं० అదను; ఋతువు; సమయము; మరణకాలము
वक्तव्य, वि० నిందింపదగిన; చెప్పదగిన; पुं० కథనము; నింద
वक्ता, पुं० ఉపన్యాసమిచ్చువాడు; పండితుడు; మాట్లాడువాడు
वक्तृता, स्त्री०, वक्तृत्व, पुं० } వాగ్ధాటి; ఉపన్యాసము
वक्फ़, पुं० దేవుని మాన్యము; ధర్మార్థమై దాన మివ్వబడినది

वक्र, वि० క్రూరమైన: వంకరైన: पुं० నదివంపు

वक्रता, स्त्री० వంకర: మోసము

वक्रोक्ति, स्त्री० చమత్కార పూర్ణమైన కథనము: ఒక కావ్యాలంకారము

वक्ष, पुं० రొమ్ము: छाती

वक्षस्थल, पुं० రొమ్ము; గుండె;

वक्षोज, पुं० చన్ను: स्तन

वगैरह, अव्य० మొదలయిన; आदि

वचन, पुं० మాట; చెప్పుట; వాగ్దానము; ఏకబహువచనములు

वच्छ, पुं० రొమ్ము; బాలుడు; దూడ

वज़न, पुं० తూకము; బరువు; గౌరవము; గొప్పతనము

वज़नदार, } वि० గొప్పయైన;
वज़नी } బరువైన

वज़ा, पुं० ముజరా; షోకు; నడవడిక; నిర్మాణము; పద్ధతి; మినహాయింపు

वज़ादार, वि० అందమైన; షోకైన

वज़ारत, स्त्री० మంత్రిపదవి

वजाहत, स्त्री० సౌందర్యము: గొప్పతనము

वज़ाहत, स्त्री० స్పష్టముగా చెప్పుట

वज़ीफा, पुं० విద్యార్థికిచ్చు ఉపకార వేతనము; నిత్యకర్మము; గౌరవ వేతనము

वज़ीर, पुं० మంత్రి: मंत्री

वज़ीरी, स्त्री० మంత్రిపదవి

वज़ीरे आज़म, पुं० ప్రధాన మంత్రి

वजीह, वि० అందమైన: గౌరవింపబడిన

वज़ू, पुं० నమాజుకు పూర్వము కాలు చేతులు కడుగుకొనుట

वजूद, पुं० జీవితము; ఉనికి

